

RNI NO. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY
నిజం మా విజన్

తెలుగు దినపత్రిక

17వ వసంతంలోకి దిగ్విజయంగా..



అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను...
తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న "తెలంగాణ పత్రిక"కు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను. ఎలాంటి టార్గెట్స్ ఉండవు.ఆసక్తిగల వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం... వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు : 9177006871 - 8919586239



కరీంనగర్ | సంపుటి : 16 | సంచిక : 272 | ఎడిటర్ : బి. వెంకటేశం | శనివారం, జనవరి, 4, 2025 | పేజీలు : 12 | వెల : రూ. 5 /-




## ప్రయాగ్ రాజ్‌లో మొదలైన కుంభ ఏర్పాట్లు

**అఖాడాల రాకతో సర్వత్రా సందడి వాతావరణం**

లక్నో,జనవరి3: ప్రయాగరాజ్‌లో జరిగే మహాకుంభమేళాకు సంబంధించి సందడి మొదలయ్యింది. ఈ రోజుల్లో సూర్యోదయానికి ముందే నదిలో స్నానమాచరిస్తారు. స్వాతంత్ర్యానికి ముందు వరకూ అఖాడాలు, నాగ సాధువుల ఆధ్వర్యంలోనే మహా కుంభమేళా జరిగేది..కానీ స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ప్రభుత్వా ఆధ్వర్యంలో మహాకుంభమే ళా లాంటి ఆధ్యాత్మిక ఉత్సవాలు జరుగుతున్నాయి. అప్పటి నుంచి సాధువుల పాత్ర పరిమితం అయింది. జనవరి 13 భోగి నుంచి ఫిబ్రవరి ఆఖరివారం శివరాత్రి వరకూ ప్రయాగరాజ్ లో జరిగే మహాకుంభమేళాకి దేశం నలుమూలల నుంచి భక్తులు భారీగా తరలివస్తారు.



## ఢిల్లీపై ప్రధాని వరాల జల్లు

**రూ.4,500 కోట్ల విలువైన వివిధ పథకాల ప్రారంభం**

న్యూఢిల్లీ,జనవరి3 : ఢిల్లీ రాష్ట్ర ప్రజలకు ప్రధాని నరేంద్ర మోడీ నేడు రూ.4,500 కోట్ల విలువైన వివిధ పథకాలను కానుకగా అందించనున్నారు. ప్రధాని మోడీ శుక్రవారం వివిధ అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభిం చి, శంకుస్థాపన చేసారు. 'అందరికీ హౌసింగ్' ప్రతిజ్ఞలో భాగంగా, ఢిల్లీలోని అశోక్ విహార్‌లోని స్వాభిమాన్ అపార్ట్‌మెంట్‌లో ఇన్-సిటు స్లమ్ రిహాబిలిటేషన్ ప్రాజెక్ట్ కింద మురికివాడల కోసం నిర్మించిన కొత్త ఎలాట్‌లను ప్రధాని మోడీ శుక్రవారం సందర్శించారు.

ఢిల్లీలో ర్యాలీకి ముందు ప్రధాని మోడీ ఇన్‌స్టాగ్రామ్‌లో ఒక వీడియోను పోస్ట్ చేశారు. ఢిల్లీ ప్రజలకు మెరుగైన అవకాశాలు, నాణ్యమైన జీవితాన్ని అందించాలనే మా అచంచలమైన నిబద్ధత ఈ రోజు ప్రారంభించబడుతున్న ప్రాజెక్టులలో ప్రతిబింబిస్తుందని రాసుకొచ్చారు. ఢిల్లీలోని అశోక్ విహార్‌లో మురికివాడల కోసం కొత్తగా నిర్మించిన 1,675 ప్లాట్‌లను ప్రధాని మోడీ ప్రారంభించి, అర్హులైన లబ్ధిదారులకు స్వాభిమాన్ అపార్ట్‌మెంట్ల తాళాలను అందజేసారు.

## చదువుల తల్లి... సావిత్రిబాయి పూలే

**ప్రతి ఒక్కరూ పూలేను ఆదర్శంగా తీసుకోవాలి : సీఎం రేవంత్**



**హైదరాబాద్,జనవరి, 03,తెలంగాణ పత్రిక:** ప్రతి ఒక్కరూ చదువుల తల్లి,భారతదేశపు మొట్ట మొదటి మహిళా ఉపాధ్యాయురాలు, సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలేని ఆదర్శంగా తీసుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు.

ఆమె విద్యాభివృద్ధికి కెంతో కృషి చేశారని కొనియాడారు. ఆ రోజుల్లోనే మహిళా సాధికారిత కోసం ఎంతో కృషి చేశారని అన్నారు. శుక్రవారం ఆమె జయంతి సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ఆ మహనీయురాలికి నివాళులు అర్పించారు. జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసంలో సావిత్రీ బాయి పూలే చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.
సా మాజిక అసమానతలు, లింగ వివక్ష వంటి అనేక సామాజిక రుగ్మతలపై సావిత్రీబాయి పూలే అనేక పోరాటాలు చేశారని సీఎం రేవంత్ రెడ్డి కొనియాడారుసమాజ హితం కోసం ఆ మహనీయురాలు చేసిన సేవలు భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయకమన్నారు.

## రెండు వేల మెగావాట్ల గ్రీన్ ఎనర్జీ పెట్టుబడులే లక్ష్యం

**మల్లు భట్టి విక్రమార్క**




**సంగారెడ్డి,జనవరి, 03 , తెలంగాణ పత్రిక :** కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధి చెందుతుందని డిప్యూటీ స్పీకర్ మల్లు భట్టి విక్రమార్క అన్నారు. తెలంగాణలో 2030 నాటికి రెండు వేల మెగావాట్ల గ్రీన్ ఎనర్జీ పెట్టుబడులే లక్ష్యంగా తెలంగాణ సర్కార్ పనిచేస్తోందని తెలిపారు. కందిలోని ఐఐటీ హైదరాబాద్‌లో ఆస్ట్రేలియా-ఇండియా క్రిటికల్ మినరల్స్ హబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రెండ్రోజుల వర్క్‌షాప్ కార్యక్రమంలో భట్టి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వర్క్ షాప్‌ను ప్రారంభించిన డిప్యూటీ సీఎం అనంతరం ప్రసంగించారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ.. ఖనిజ ఉత్పత్తుల కోసం ఐఐటీ హైదరాబాద్‌తో సింగరేణి ఒప్పందం చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని ఆయన చెప్పారు. దేశ ప్రగతిలో ఐఐటీలది కీలక పాత్రని, మాజీ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ ఈ ఆధునిక దేవాలయాలైన ఐఐటీలకి అంకురార్పణ చేశారని డిప్యూటీ సీఎం గుర్తు చేశారు. ఐఐటీ హైదరాబాద్ విద్యాసంస్థ కాదని, ఆవిష్కరణలకు కేంద్ర బిందువని ఆయన కొనియాడారు.
ఈసందర్భంగా ఫ్లోటింగ్ సోలార్‌పై పెట్టుబడులు పెడుతామని, గ్రీన్ హైడ్రోజన్ హబ్‌గా తెలంగాణను మారుస్తామని ఆయన చెప్పుకొచ్చారు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో సంగారెడ్డికి ఐఐటీ వచ్చిందని భట్టి గుర్తు చేశారు. వైఎస్ రాజకీయ నేతే కాదు.. విజన్ ఉన్న గొప్ప నాయకుడు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కొనియాడారు.


## 6న చర్లపల్లి టర్మినల్ ప్రారంభోత్సవం

**వర్చువల్‌గా ప్రారంభించినున్న ప్రధాని మోడీ**




**హైదరాబాద్,జనవరి, 03,తెలంగాణ పత్రిక:** ఆధునికీకరించిన చర్లపల్లి రైల్వే టెర్మినల్ ప్రారంభోత్సవానికి ముహూర్తం ఖరారైంది. రూ.430 కోట్ల వ్యయంతో నిర్మించిన దీన్ని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఈ నెల 6వ తేదీన ఢిల్లీ నుంచి వర్చువల్‌గా ప్రారంభిస్తారు. దీంతో సికింద్రాబాద్‌పై భారం తగ్గనుంది. రైళ్లను ఇక చర్లపల్లి వరకు కొనసాగిస్తారు.
గత ఏడాది డిసెంబరు 28న ఈ టెర్మినల్‌ను కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, అశ్వినీ వైష్ణవ్‌ల చేతులమీదుగా ప్రారంభించేందుకు ఏర్పాట్లు జరిగాయి. అయితే మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణంతో ఆ కార్యక్రమం వాయిదా పడింది. కశ్మీర్‌ను దేశంలోని ఇతర ప్రాంతాలతో అనుసంధా నం చేసేందుకు చేపట్టిన ఉధంపూర్-శ్రీనగర్-బారాముల్లా ప్రాజెక్టులో కీలక పనులు గత నెలలో పూర్తయ్యాయి. దీంతో దేశంలో మిగతా ప్రాంతాల నుంచి కశ్మీర్ లోయకు రైళ్లు నడిపేందుకు మార్గం సుగమమైంది.

## ఆడబిడ్డల చదువుకై అక్షర సమరం చేసిన చదువుల తల్లి సావిత్రీబాయి: కేటీఆర్



**హైదరాబాద్,జనవరి, 03,తెలంగాణ పత్రిక:** స్త్రీవిద్య కోసం తనజీవితాన్ని ధారపోసిన మహనీయురాలు సావిత్రీబాయి పూలే జయంతి సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఘనంగానివాళులర్పించారు. ఆడబిడ్డల చదువుకైఅక్షర సమరం చేసిన చదువుల తల్లి సావిత్రీ బాయి అన్నారు. సామాజిక అసమానతల పై తిరుగుబాటు చేసిన పోరాటశీలి అని చెప్పారు. ఆమెకు ఎక్స్ వేదికగా పుష్పాంజలి ఘటించారు.

**నిరంకుశ పాలనపై నిప్పురవ్వలమవుదాం..:**
కాంగ్రెస్ పార్టీ తుగ్లక్ విధానాలపై, నిరంకుశ పాలనపై, హామీలను ఎగవేసిన మోసపూరిత ప్రభుత్వ తీరుపై మన పోరాటం కొనసాగిద్దామని గులాబీ శ్రేణులకు బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దిశానిర్దేశం చేశారు. గత ఏడాది కాలంగా కాంగ్రెస్ సర్కార్ పాలనా వైఫల్యాలను ఎండగట్టిన పార్టీ శ్రేణులకు ఆయన నూతన సంవత్సరం ప్రారంభం సందర్భంగా సందేశమిచ్చారు. 'ప్రాణ సమానులైన బీఆర్ఎస్ తోబుట్టువుల్లారా' అంటూ ప్రారంభించిన కేటీఆర్.. గత ఏడాదిపాటు చేసిన పోరాటాలను, నిరసన కార్యక్రమాలను కొనసాగిస్తూనే రానున్న రోజుల్లోనూ మోసపూరిత కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దెదించేదాకా పోరాటం కొనసాగిద్దామని పిలుపునిచ్చారు.
ఏడాది కాలంగా కాంగ్రెస్ నిరంకుశ పాలనపై గులాబీ సైనికులందరూ కనబరిచిన పోరాట స్ఫూర్తికి పేరుపేరునా, ప్రతి ఒకరికీ శిరస్సువంచి సలాం చేస్తున్నానని ఆయన పేర్కొన్నారు.
గెలుపు-ఓటములతో నిమిత్తం లేకుండా క్షేత్రస్థాయిలో పార్టీ శ్రేణులు కనబరిచిన కదనో త్సాహం.. రాష్ట్రస్థాయి నాయకత్వంలో మాటలకందని స్ఫూర్తిని నింపిందని చెప్పారు. రాష్ట్ర ప్రజల పక్షాన గులాబీ సైనికులు విరామం ఎరుగని పోరాటం చేస్తున్నారని పేర్కొన్నారు. అబద్ధాల పునాదులపై అధికారంలోకి వచ్చిన తుగ్లక్ పాలనతో ఇబ్బందులు పడుతున్న అన్ని వర్గాల పక్షాన అలుపెరుగని పోరాటం చేస్తున్న గులాబీ శ్రేణులను ఆయన అభినందించారు.
రైతన్నలు, నేతన్నలు, బడుగు బలహీనవర్గాలు, మహిళలు, ఎస్సీ,ఎస్టీ, మైనారిటీల పక్షాన బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు సమరభేరి మోగించారని కొనియాడారు. నిరుద్యోగుల హకుల కోసం కాంగ్రెస్ సరారును నిలదీసి, ఆరు గ్యారెంటీల గారడీని ప్రజాక్షేత్రంలో ఎండగట్టిన పార్టీ శ్రేణులను ఆయన అభినందించారు.

## జిల్లాలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి విస్తృత పర్యటన



**రెండు కోట్ల వ్యయంతో ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్ ను ప్రారంభించిన మంత్రి పొంగులేటి**

**భద్రాద్రి కొత్తగూడెం జనవరి 03,తెలంగాణ పత్రిక:** మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జిల్లా పర్యటన సందర్భంగా సుజాతనగర్ మండలంలోని వేపలగడ్డ గ్రామం నుండి బృందావనం వరకు ఆర్,బి నిధులతో రూ.2 కోట్ల వ్యయంతో మూడు కిలోమీటర్ల వరకు ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్ ను ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తో కలిసి శుక్రవారం ప్రారంభించారు. ఈసందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడం లో ముందు ఉందని అన్నారు. ఏజెన్సీ ప్రాంతమైన కొత్తగూడెం నియోజకవర్గం అభివృద్ధి లో వెనుకబడి ఉందని అన్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నిలుపుతామని తెలిపారు. కొత్తగూడెం శ్రీ రామచంద్ర కళాశాలలో సావిత్రిబాయి పూలే జన్మదినం సందర్భంగా నిర్వహించిన సభలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం జనవరి మూడో తారీఖున రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా సావిత్రిబాయి పూలే జన్మదినాన్ని మహిళా ఉపాధ్యాయుల దినోత్సవం గా ప్రకటించడం జరిగిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అమ్మ ఆదర్శ పాఠశాలల పథకం లో భాగంగా రూ.657 కోట్ల ఖర్చుతో అన్ని పాఠశాలల్లో మౌలిక వసతులను కల్పించామని తెలిపారు.

# జీవనశైలిని సైతం మార్చే శక్తి సైన్స్ కలదు

**- ప్రపంచంలో అన్నింటికీ మూలాధారం సైన్స్**
**- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**







**తెలంగాణ పత్రిక, నల్లగొండ జనవరి 03:**జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నల్గొండ జిల్లా కేంద్రంలోని ఎస్ఎల్బీసీ వద్ద ఉన్న డాన్ బోస్కో పాఠశాలలో రెండు రోజులపాటు నిర్వహించనున్న జిల్లా స్థాయి విద్యా, వైజ్ఞానిక ప్రదర్శనను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఎమ్మెల్సీ నర్సిరెడ్డి తో కలిసి జ్యోతి వెలిగించి ప్రారంభించారు. అంతేకాక సావిత్రిబాయి పూలే జయంతి మహిళా ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సైన్స్ అన్నది ప్రతిచోట, ప్రతిరోజు ఉంటుందని తెలిపారు. జీవనశైలిని సైతం మార్చే శక్తి సైన్స్ కు ఉందని, రిలేటివిటీ థియరీ కి సైన్స్ పునాది వేసిందని అన్నారు. ప్రపంచంలో ప్రతి అంశానికి సైన్సు, గణితాలు పునాది వంటివి అని తెలిపారు. విద్యార్థులు ప్రతిరోజు సైన్సు, గణితానికి సంబంధించి కనీసం ఒక్క పేజీ అయిన చదవడం అలవాటు చేసుకోవాలని, దీనివల్ల జీవనశైలిని మార్చుకోవచ్చని అన్నారు. కొన్ని రోజుల తర్వాత ఇదే జీవనశైలిగా మారుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సైన్స్ అభివృద్ధి కి మంచి వాతావరణం ఉందని ,విద్యార్థులు బాగా చదివి తల్లిదండ్రులకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఎమ్మెల్సీ నర్సిరెడ్డి మాట్లాడుతూ సైన్స్ ద్వారా శాంతి సమాజాన్ని సృష్టిద్దామని పిలుపునిచ్చారు. అందరూ సైన్స్ అభివృద్ధి కోసం కృషి చేయాలని, సైన్స్ టెంపర్ పెరగాల్సిన అవసరం ఉందని, సైన్స్ లో వస్తున్న చాలెంజీలను ఎదుర్కొనే విధంగా తయారు కావాలని తెలిపారు. సైన్స్ తోనే అన్ని అభివృద్ధి చెందుతున్నాయని, ముఖ్యంగా ఎంతో వెనుకబడిన నల్లగొండ ప్రాంతం సైన్స్ వల్లనే అభివృద్ధి అయిందని, ఇప్పుడు నల్గొండలో ఏటుచూసిన అభివృద్ధి స్పష్టంగా కళ్ళకు కట్టినట్లు కనిపిస్తుందని తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థుల మదిలో సైన్స్ బోధన చిరస్థాయిగా నిలిచిపోయే విధంగా బోధించాలని తెలిపారు. సివి రామన్ చెప్పిన కొటేషన్ ను ఆయన విద్యార్థులకు, ఉపాధ్యాయులకు తెలియజేస్తూ "నా మతం సైన్స్. నేను సైన్స్ ని నమ్ముతానని" సి వి రామన్ తెలియజేశారన్నారు. జనవరి 3 ను ప్రభుత్వం సావిత్రిబాయి పూలే జయంతితో పాటు, మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా ప్రకటించునందున ఉపాధ్యాయులందరూ సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో పని చేయాలని కోరారు. మున్సిపల్ లో చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల నైపుణ్యాలను బయటికి తీసేందుకు జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలు ఉపయోగపడతాయని, వినడం కన్నా ప్రాక్టికల్ గా చూడడం ద్వారా ఎక్కువగా నేర్చుకోవచ్చని, విద్యార్థులు చిన్నప్పటినుండి సైన్స్ పట్ల అవగాహన కలిగి ఉండాలని చెప్పారు. జిల్లా విద్యాశాఖ అధికారి బి. బిక్షపతి స్వాగతోపన్యాసం చేశారు. మార్కెట్ కమిటీ చైర్మన్ రమేష్, మాజీ జెడ్పిటిసి లక్ష్మయ్య, జెడ్పి సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి, డాన్ బోస్కో స్కూల్ ప్రిన్సిపల్ బాలశౌరి ,ఉప రవాణా కమిషనర్ వాణి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, ఎమ్మెల్సీలు రోడ్డు భద్రతపై రూపొందించిన గోడ పత్రికను ఆవిష్కరించారు. అనంతరం రెండు రోజుల పాటు నిర్వహించనున్న జిల్లా స్థాయి విధ్యా వైజ్ఞానిక ప్రదర్శనను ముఖ్య అతిథులు ప్రారంభించడమే కాకుండా విద్యార్థులు సైన్స్ ,గణితం, పర్యావరణం పై ఏర్పాటు చేసిన ప్రదర్శనలను తిలకించారు. కార్యక్రమం ప్రారంభం లో బాల భవన్ ఆధ్వర్యంలో విద్యార్థులు ఇచ్చిన నృత్య ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి.



## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

### నివాళులర్పించిన కలెక్టర్-ఇలా త్రిపాఠి



**తెలంగాణ పత్రిక,నల్లగొండ జనవరి 03:**సావిత్రిబాయి పూలే జయంతి,మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి శుక్రవారం నల్లగొండ జిల్లా కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సావిత్రి బాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి కలెక్టర్ కార్యాలయ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ మోతిలాల్ వివిధ విభాగాల అధిపతులు, కలెక్టర్ కార్యాలయ ఉద్యోగులు ,సిబ్బంది పాల్గొని సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు.

## ఉర్సు ఉత్సవాలకు రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ ను ఆహ్వానించిన దర్గా పూజారి అబ్దుల్ రహీం



**గంభీరావుపేట తెలంగాణ పత్రిక జనవరి 3**రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం ముస్తఫానగర్ లోని హజ్రత్ మీరా షాహ ఖాదిరి హాలై ఉర్సు ఉత్సవాలకు రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అజ్మతుల్లా హుసేని ను దర్గా పూజారి ( ముత్తావలి )అబ్దుల్ రహీం ఆహ్వానించారు శుక్రవారం రోజున హైదరాబాద్ లోని తన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి ఈనెల 11 12 వ తేదీలో నిర్వహిస్తున్న ఉర్సు ఉత్సవాలకు రావాలని ఆహ్వానించారు

## ఆర్డీఆర్ ను కలిసిన పిల్లలమర్రి నాయకులు



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జనవరి 03(తెలంగాణ పత్రిక ):** మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ సూర్యాపేట నియోజకవర్గ ఇన్చార్జి రాంరెడ్డి దామోదర్ రెడ్డి సూర్యాపేట మున్సిపల్ పరిధిలోని పిల్లలమర్రి గ్రామానికి చెందిన నాయకులు పీసీసీ సభ్యులు, పబ్లిక్ క్లబ్ సెక్రటరీ కొప్పుల వేణారెడ్డి తో కలిసి హైద్రాబాద్ లో శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కలిసిన వారిలో నాయకులు గవ్వా వెంకట్ రెడ్డి, మాలి మధుసూదన్ రెడ్డి, రాయల సైదులు తదితరులు ఉన్నారు.

# సంగారెడ్డి జిల్లా పోలీసుల సంయుక్త ఆపరేషన్లో గంజాయి అక్రమ రవాణాపై ఉక్కుపాదం

**జహీరాబాద్ సబ్-డివిజన్ పోలీసులు నిర్వహించిన మెగా వెహికిల్ చెక్కింగ్ లో సుమారు 30 లక్షల విలువ గల 110 కిలోల నిషేదిత ఎండు గంజాయి స్వాధీనం. వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్**

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 3**ఈ సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో జిల్లా ఎస్పీచెన్నూరి రూపేష్ మాట్లాడుతూ.. నమ్మదగిన సమాచారం మేరకు శుక్ర వరం తేది: 03-01-2025 నాడు తెల్లవారు జామున జిల్లా ఎస్పీ శ్రీ చెన్నూరి రూపేష్ ఆదేశాల మేరకు జహీరాబాద్ డిఎస్పి రామ్మోహన్ రెడ్డి, ఇన్స్పెక్టర్ శివలింగం, టౌన్ ఎస్ఐ కాశీనాథ్, రూరల్ ఎస్ఐ ప్రసాద్ రావ్, చిరాగ్ పల్లి ఎస్ఐ రాజేందర్ రెడ్డి మరియు సబ్-డివిజన్ సిబ్బందితో కలిసి జహీరాబాద్ శివారులో గల పాత ఆర్టీవో చెక్పోస్ట్ సమీపంలో యన్.హెచ్.65 బై పాస్ రోడ్డు పై మెగా వెహికిల్ చెక్కింగ్ చేస్తుండగా ఉదయం సుమారు 7:15 నిమిషాలకు సమయంలో హైదరాబాద్ నుండి ముంబై వైపు వెళ్తున్న ఒక కారు నెంబర్ %వీఎ43శ%4796 గల దానిని ఆపడానికి ప్రయత్నించగా అట్టి కార్ డ్రైవర్ తన కారును ఆపకుండా పారిపోతూ కొద్ది దూరం వెళ్ళి కారును వదిలి అందులో ముగ్గురు వ్యక్తులు పారిపోగా, ఇద్దరు వ్యక్తులను పట్టుకోన్నారు. 1) మహమ్మద్ అక్బర్ తండ్రి మహబూబ్, వయస్సు: 22 సంవత్సరాలు, వృత్తి: కూలిపని, నివాసము శాంతినగర్, జహీరాబాద్. 2) మహమ్మద్ సల్మాన్ తండ్రి మహబూబ్ వయస్సు: 24 సంవత్సరాలు, వృత్తి: కూలిపని, నివాసం: శాంతినగర్, జహీరాబాద్. పారిపోయిన వారిలో వీరి అన్న ఇస్మాయిల్ అతని అనుచరులు మహబూబ్, రజాక్ లు ఉన్నారు. పై వ్యక్తులు నవాజ్ మరియు షబ్బీర్ ల ఆదేశానుసారం, వారు ఇచ్చిన మారుతి షిఫ్ట్ కార్ నెంబర్ %వీఎ43శ%4796 గలదానిలో ఒరిస్సా బోర్డర్ ఉండి 110 కిలోల ఎండు గంజాయిని తీసుకొని వస్తూ ఉండగా, నవాజ్ మరియు షబ్బీర్ ముందు సిల్వర్ కలర్ ఇన్నోవా కారులో సిగ్నల్ ఇస్తూ వెళ్తుండగా వారిని వెంబడిస్తూ ముంబైకి గంజాయి అక్రమ రవాణా చేస్తుండగా ఈ రోజు మెగా వెహికిల్ చెక్కింగ్ నందు 110 కిలోల ఎండు గంజాయి, ఇద్దరు వ్యక్తులను పట్టుకోవడం జరిగింది అని అన్నారు. సీజ్ చేసిన గంజాయి 27-ప్యాకెట్లు, ఒక్కొక్క ప్యాకెట్ సుమారు 4-కిలోలు కలదు, పై వ్యక్తుల నుండి రెండు సెల్ ఫోన్ లను స్వాధీనం చేసుకొని, జహీరాబాద్ టౌన్ పోలీసు స్టేషన్ నందు కేసు నమోదు చేసి, నిందితులను రిమాండ్ కు తరలించరు. జిల్లాలో మాదక ద్రవ్యాల దుర్వినియోగంపై జిల్లా పోలీసు శాఖ ఉక్కు పాదం మోపడం జరుగుతుందని, ఎవరైనా గంజాయి లేదా ఇతర మాదక ద్రవ్యాలను సాగు, సరఫరా చేసిన సంగారెడ్డి జిల్లా లో ఈ నెంబర్ కు 8712656777 కు సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు. ఇట్టి కేసు చేదనలో కీలకంగా వ్యవహరించిన అధికారులను, సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినంచారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎ.సంజీవ రావ్, జహీరాబాద్ డియస్పి రామ్ మోహన్ రెడ్డి, %బ-ఛీఋఎ% డియస్పి పుష్పన్ కుమార్, జహీరాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ శివలింగం, ఎస్ఐ కాశీనాథ్, ప్రసాద్ రావ్ సిబ్బంది తదితరులు ఉన్నారు.




# మెగా జాబ్ మేళాను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**



**ఏటూరునాగారం (ములుగు) జనవరి 03 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా బ్యూరో:**ములుగు జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఈజిఎంఎం ఎంప్లాయ్మెంట్ జనరేషన్ మార్కెటింగ్ మిషన్ ద్వారా తేదీ. 07.01.2025 న పి ఎస్ ఆర్. గార్డెన్స్ సోమలగడ్డ క్రాస్ రోడ్ చల్వాయి గోవిందరావుపేట మండలం ములుగు జిల్లా నందు అర్హత ఆసక్తి గల యువతకు వివిధ ప్రైవేటు కంపెనీల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించుటకు మెగా జాబ్ మేళాను నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ దివాకర టి .ఎస్. శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ యొక్క మెగా జాబ్ మేళా రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క చేప్రారంభోత్సవం చేసి జిల్లాలో గల నిరుద్యోగ యువతీ యువకులు పదవ తరగతి నుండి పీజీ వరకు ఉత్తీర్ణత అయిన వారికి వివిధ 50 ప్రైవేటు కంపెనీల నందు నేరుగా ఉద్యోగాలు కల్పిస్తూ మరియు 30 రోజులు శిక్షణ ఇస్తూ అనంతరం ఉద్యోగ అవకాశం కల్పించే సంస్థలు ములుగు మెగా జాబ్ మేళాకు హాజరై వివిధ సెక్టార్లు అనగా ఐటీ సెక్టర్, నెట్వర్క్ ఇంజనీర్, బ్యాంకింగ్ సెక్టార్ ,ఫార్మసీ మెకానికల్ ఇంజనీర్, నెట్వర్క్ హాఇంజనీర్, క్వాలిటీ ఇంజనీర్, క్వాలిటీ మెకానికల్ ఇంజనీర్, అసెంబ్లీ ఆపరేటర్ఎం. ఐ .ఎస్. ఎగ్జిక్యూటివ్ బ్రాంచ్ రిలేషన్షిప్ ఎగ్జిక్యూటివ్ ఫైనాన్స్ ఇంటర్న్షిప్, ఆడిట్ అసిస్టెన్స్, సేల్స్ ఎగ్జిక్యూటివ్, మిషన్ ఆపరేటర్, జూనియర్ అసిస్టెంట్, ఫీల్డ్ టెలికాలర్, కస్టమర్ సేల్స్, సెక్యూరిటీ గార్డ్, సేల్స్ ఆఫీసర్, స్కాన్ కోడ్ అసిస్టెంట్, డెలివరీ బాయ్స్ మొదలగు సుమారు 15000 ఉద్యోగాలను ప్రైవేట్ సంస్థల ద్వారా భర్తీ చేసి రాష్ట్రంలోని వివిధ పట్టణ ప్రాంతాలలో నెలకొని ఉన్న ప్రైవేటు కంపెనీలలో ములుగు జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకుల ద్వారా ఈ యొక్క ఖాళీలను భర్తీ చేయుటకు కంపెనీహాప్రతినిధులు ముందుకొచ్చారనీ ఈ అవకాశాన్ని జిల్లా లోని నిరుద్యోగ యువత ఉపయోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

# ఘనంగా సావిత్రిబాయి పూలే 194వ జయంతి వేడుకలు...

**కోడిమ్యాల జనవరి 03.తెలంగాణ పత్రిక.**రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో శుక్రవారం సాయంత్రం 4 గంటలకు సంఘసంస్కర్త, భారత తొలి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే 194 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు హెచ్ ఎం విజయెంద్ర, ఉపాధ్యాయినులు ప్రణీత, రమాదేవి, విమల, మోహన, పద్మ ,విజయలక్ష్మి, అఫ్రోజ్ లను శాలువాతో ఘనంగా సత్కరించారు అంతకు ముందు సావిత్రి బాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఉపాధ్యాయులు మాట్లాడుతూ బాలిక విద్య అభివృద్ధి కొరకు ఎనలేని కృషిచేసిన మహోన్నతురాలు సావిత్రిబాయి పూలే అని ఆమె సేవలను కొనియాడారు. సావిత్రిబాయి పూలే భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలని ,బాలికల కొరకు పాఠశాలలు నెలకొల్పిన గొప్ప వ్యక్తి అని చెప్పారు. జ్యోతిరావు పూలే సతీమణి అయిన సావిత్రిబాయి పూలే 1873 నుండి 'సత్య శోధన' సంస్థ ద్వారా ఎన్నో సామాజిక సేవలు చేశారని తెలిపారు. చివరికి ఆమె 1897 సంవత్సరంలో పూణేలో ప్లేగు వ్యాధిగ్రస్తులకు సేవ చేస్తూ ఆమె కూడా ప్లేగు వ్యాధితో మరణించిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఆచి విజయేంద్ర ,ఉపాధ్యాయులు ప్రణీత పద్మ మోహన విమల విజయలక్ష్మి రమాదేవి అఫ్రోజ్,పీడీ బూట్ల రాజామల్లయ్య,ఉపాధ్యాయులు హమీదుల్లా ఖాన్,మన్మధ రెడ్డి,నరేందర్ రెడ్డి,తిరుపతిరెడ్డి, అంజయ్య, సంపత్ కుమార్, క్రాంతి కుమార్ ,రాజేంద్రప్రసాద్, కళ్యాణ్,లక్ష్మీరాజం,రయీజ్, మోహన్ తదితరులతోపాటు విద్యార్థిని విద్యార్థులు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.




# సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

ముస్తాబాద్ జనవరి 03 (తెలంగాణ పత్రిక)ముస్తాబాద్ మండల కేంద్రంలో కేసీఆర్ కాలనీ డబుల్ బెడ్ రూమ్ లో శుక్రవారం రోజున సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. చింతోజు బాలయ్య మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే గురించి సావిత్రీబాయి పూలే, భారతదేశంలోని మహారాష్ట్రలో జనవరి 3, 1831న జన్మించారు, ఒక మార్గదర్శక సంఘ సంస్కర్త, విద్యావేత్త మరియు కవయిత్రి. ఆమె భారతదేశపు మొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా మరియు 19వ శతాబ్దంలో మహిళల హక్కులు మరియు విద్య కోసం న్యాయవాదిగా జరుపుకుంటారు. పూలే, ఆమె భర్త జ్యోతిరావ్ పూలేతో కలిసి 1848లో పూణేలో మొదటి బాలికల పాఠశాలను స్థాపించారు, బాలికలు మరియు నిమ్న కులాల పిల్లలకు విద్యను అందించడం ద్వారా సామాజిక నిబంధనలను ఉల్లంఘించారు. ఆమె సాహిత్య రచనలలో కుల మరియు లింగ అసమానతలను ప్రస్తావిస్తూ శక్తివంతమైన కవితలు ఉన్నాయి. సావిత్రీబాయి పూలే యొక్క వారసత్వం సామాజిక సంస్కర్తగా మరియు మహిళా విద్య కోసం తరతరాలకు స్ఫూర్తినిస్తూనే ఉంది, మరియు ఆమె మార్గదర్శక పని భారతదేశంలో మరింత సమానమైన మరియు విద్యావంతులైన సమాజానికి పునాది వేసింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో చింతోజు బాలయ్య చింతోజు భాస్కర్ , మెగని లత, సు తరి ఆంజనేయులు, ఐరాన్ శేఖర్ , మల్లవ్వ, విజయ , రజిత , నితీష్ , ఇంద్ర , శివాని తదితరులు పాల్గొన్నారు.



# సావిత్రిబాయి పూలే సేవలు స్ఫూర్తి దాయకంహొ రవీందర్ యాదవ్

**మహిళల విద్యకు చేసిన కృషి మరవలేనిది, ఆమె పోరాట స్ఫూర్తి యువతకు ఆదర్శం. జయంతి సందర్భంగా నివాళులు అర్పించిన రవీందర్ యాదవ్.**

**రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, జనవరి 03,(తెలంగాణ పత్రిక)**మహిళల విద్యకు సావిత్రి బాయి పూలే చేసిన సేవలు స్ఫూర్తి దాయకమని భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్ అన్నారు, దేశ తొలి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే పోరాటాలను, ఆమె సేవలను కొనియాడారు. విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యమని నమ్మి, బాలికా విద్య ఉద్యమానికి పునాది వేసిన గొప్ప సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలే అన్నారు. సావిత్రిబాయి పూలే 194వ జయంతి సందర్భంగా ఆమెకు రవీందర్ యాదవ్ ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బాలికల విద్య కోసం ఎంతో కృషి చేశారన్నారు. మొట్టమొదటి బాలికల పాఠశాలను ఆమె నెలకొల్పారని గుర్తు చేశారు. విద్యతోనే మహిళలకు సముచిత గౌరవం దక్కుతుందని నమ్మిన వ్యక్తి సావిత్రి బాయి పూలే అని వెల్లడించారు. సామాజిక సంస్కర్తగా, రచయితగా, స్త్రీల హక్కుల కోసం పోరాడిన ధీశాలి అన్నారు. ఎన్ని కష్టాలు ఎదురైన నమ్మిన సిద్ధాంతం కోసం అలుపెరగని పోరాటం చేసిన యోధురాలని తెలిపారు. ఆనాడే వితంతు వివాహాలు జరిపి ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. ఆమె పోరాట పటిమ నేటి యువతకు ఆచరణీయమన్నారు. సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో బాలికలు విద్యలో రాణించాలని రవీందర్ యాదవ్ సూచించారు,ఈ కార్యక్రమం లో రవీందర్ యాదవ్ తో పాటు బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు హరీష్ రావు.. బాబు మెహన్ మల్లేష్హొ యాదగిరి దేవరాజ్హొ రాజు తదితరులు పాల్గొన్నారు..



# సంపాదకీయం

## అసద్ పతనం వెనుక..?

పశ్చిమాసియాలో అమెరికా ఆధిపత్యానికి వ్యతిరేకంగా పోరాడుతున్న సిరియా అధ్యక్షుడు బషర్ అల్ అసద్ పై జిహాదిస్టులు తిరుగుబాటు చేసి పదవీచ్యుతుణ్ణి గావించడం ప్రపంచాన్ని దిగ్భ్రాంతికి గురి చేసింది. చమురు సంపన్నమైన ఈ ప్రాంతంలో రష్యా, ఇరాన్ పలుకుబడిని దెబ్బతీసి, తన ఆధిపత్యానికి ఎదురు లేకుండా చూసుకోవాలన్న అమెరికా దుష్ట పన్నాగంలో భాగమే సిరియాలో అసద్‌పై తిరుగుబాటు. ఇంతకుముందు అరబ్ ప్రపంచంలో రంగు విప్లవాలను అమెరికా ఎలా ప్రోత్సహించినదీ చూశాం. సిరియాలో అసద్ ప్రభుత్వాన్ని కూలదోసేందుకు గత దశాబ్దన్నర కాలంగా అమెరికా కుట్రలు పన్నుతూనే ఉంది. ఉగ్రవాదంపై పోరాడుతున్నట్లు బయటకు పోజు పెట్టే అమెరికా, ఇతర పశ్చిమ దేశాల కపట వైఖరి సిరియాలో మరోసారి బట్టబయలైంది. అసద్ ప్రభుత్వాన్ని అస్థిరపరిచేందుకు అల్‌ఖైదా మూలాలున్న జిహాదిస్టు గ్రూపులకు సామ్రాజ్యవాద దేశాలు అధునాతన ఆయుధాలు, డబ్బు ఇచ్చి ఎలా ఎగదోసిందీ అందరికీ ఎరుకే. సిరియాలో అసద్ నిష్క్రమణ వెనుక ప్రాంతీయ, అంతర్జాతీయ శక్తుల పాత్ర తక్కువేమీ లేదు. ఈ తిరుగుబాటుకు నాయకత్వం వహించిన హయత్ తెహ్రీర్ అల్ షామ్ (హెచ్‌టిఎస్) అధినేత అబూ అహ్మద్ అల్ జొలాని అమెరికా కస్టడీలో అయిదేళ్లు ఉండి 2011లో సిరియాలో తలెత్తిన తిరుగుబాటుకు ముందు విడుదలయ్యాడు. ఆ తిరుగుబాటును లేవనెత్తడంలో జొలానీ పాత్ర ఉంది. హెచ్‌టిఎస్, ఫ్రీ సిరియన్ ఆర్మీ, స్థానిక తీవ్రవాద గ్రూపులను అన్నిటినీ కలుపుకుని సిరియన్ నేషనల్ అలయెన్స్ పేరుతో కూటమి ఏర్పాటు చేసి అసద్ ప్రభుత్వాన్ని కూల్చడమే ఏకైక ఎజెండాగా సిరియాలో అలజడి సృష్టించాడు. పదకొండు రోజుల క్రితం ఇడ్లిబ్‌లో మొదలైన తిరుగుబాటు అలెప్పో, హామ్ పట్టణాలను ఒక్కొక్కదానిని వశపరచుకుంటూ రాజధాని డమాస్కస్‌ను శనివారం రాత్రి ముట్టడించడంతో పారాకాష్టకు చేరింది. పరిస్థితి తీవ్రతను గమనించిన అధ్యక్షుడు అసద్ హింసను నివారించేందుకు శాంతియుతంగా అధికార బదలాయింపునకు వీలుగా దేశం వీడి కుటుంబంతో సహా రష్యాకు వెళ్లిపోయారు. సిరియా ప్రధాని జలీల్ అధికార మార్పిడిలో తిరుగుబాటు దారులకు సహకరించేందుకు సిద్ధంగా ఉన్నామని ప్రకటించడంతో రాజ్యాధికారం ఇప్పుడు జిహాదిస్టుల చేతుల్లోకి వచ్చింది. సిరియాపై ఆధిపత్యం కోసం విభిన్న గ్రూపుల మధ్య విభేదాలు ఎటువంటి మలుపు తీసుకుంటాయో చెప్పలేం. ఇంతలోనే సిరియాకు చెందిన గొలాన్ హైట్స్ భూభాగాన్ని ఆక్రమించుకోవడానికి ఇజ్రాయిల్ భీకర దాడులు ప్రారంభించింది. 1967లో యుద్ధం తరువాత కుదిరిన ఒప్పందం ప్రకారం ఏర్పాటైన గొలాన్ హైట్స్ బఫర్ జోన్‌లోకి ఇజ్రాయిల్ చొరబడడంపై అరబ్ లీగ్ దేశాలు ఆందోళన చెందుతున్నాయి. ఇజ్రాయిల్ దురాక్రమణను ఆపాలని ముక్త కంఠంతో అవి డిమాండ్ చేస్తున్నా అమెరికా, వాటి మిత్ర పక్షాలు ఏమీ పట్టనట్టు వ్యవహరిస్తున్నాయి. అసద్ పతనం తరువాత అమెరికా తదుపరి లక్ష్యం ఇరానేనని వార్తలొస్తున్నాయి. సిరియా పరిణామం తరువాత ఈ ప్రాంత రాజకీయ భౌగోళిక స్వరూపంలో పెను మార్పులు చోటుచేసుకునే అవకాశముంది. తిరోగామి శక్తుల చేతుల్లో సిరియా భవిష్యత్తు ఎలా ఉంటుందోనన్న భయాందోళనలు సర్వత్రా నెలకొన్నాయి. 1970లో అధికారంలోకి వచ్చిన హాఫీజ్ అల్ అసద్‌ను ఆధునిక సిరియా నిర్మాతగా పేర్కొంటారు. ఆయన వారసుడిగా 2000లో పగ్గాలు చేపట్టిన తనయుడు బషర్ అల్ అసద్ దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేశారు. అయితే, పశ్చిమ దేశాల ఆంక్షలు, అంతర్యుద్ధం వల్ల ఆర్థిక వ్యవస్థ చితికిపోయింది. సుమారు కోటీ 20 లక్షల మంది వలసపోయారు. ఇడ్లిబ్ ప్రావిన్స్‌లోనే సుమారు 20 లక్షల మంది శరణార్థులుగా రోజులు నెట్టుకొస్తున్నారు. తీవ్రవాద సంస్థ అల్‌ఖైదాకు ఒకనాటి శాఖ అయిన హెచ్‌టిఎస్ లక్ష్యం సిరియాను ఇస్లామిక్ రాజ్యంగా మార్చడమే. సున్నీలు, షియాలు, క్రైస్తవులు, అలవిలు, డ్రూజ్‌లు తదితర మతాల ప్రజలు సహజీవనం చేసే ప్రాంతాన్ని లౌకిక రాజ్యంగా తీర్చిదిద్దడంలో అసద్ నేతృత్వంలోని బాత్ పార్టీ విశేషమైన కృషి చేసింది. శాంతి, సౌభాగ్యం, ప్రజాస్వామ్యం, విభిన్న సంస్కృతులు, జాతులు, మతాలతో కూడిన వైవిధ్యాన్ని కాపాడుకుంటూ ఐక్యంగా ముందుకు సాగడం నేడు సిరియా ముందున్న అతి పెద్ద కర్తవ్యం. ఇందుకోసం సిరియాలోని లౌకిక, ప్రజాతంత్ర శక్తులు సాగించే పోరాటానికి అంతర్జాతీయ కార్మిక వర్గం బాసటగా నిలవాలి. ఈ పోరాటంలో అమెరికా ఒత్తిళ్లకు లొంగకుండా భారత్ సిరియా ప్రజల పక్షాన గట్టిగా నిలబడాలి.

# ఐఐటీలు కేవలం విద్యా సంస్థలు కాదు.దేశ నిర్మాణ కేంద్రాలు

**- ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క**

**అద్భుతమైన ఆవిష్కరణలకు వేదిక ఐఐటి హైదరాబాద్.**

**ఐఐటి హైదరాబాద్(కంది )లో ఆస్ట్రేలియా ఇండియా క్రిటికల్ మినరల్స్ వర్క్ షాప్ ని ప్రారంభించిన ఉపముఖ్యమంత్రి.**



**సంగారెడ్డి,జిల్లా ప్రతినిధి తెలంగాణ పత్రిక జనవరి 03:**–ఐఐటీలు అద్భుత ఆవిష్కరణలకు కేంద్రాలుగా మారాయి అని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క అన్నారు. శుక్రవారం ఐఐటి హైదరాబాద్ (కంది) లో నిర్వహించిన ఆస్ట్రేలియా– ఇండియా క్రిటికల్ మినరల్స్ రీసెర్చ్ హబ్ వర్క్ షాప్ కు ముఖ్యఅతిథిగాహాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఐఐటి హైదరాబాద్ అద్భుతమైనఆవిష్కరణల కు చిరునామా గా మారిందన్నారు. ఐఐటి హైదరాబాద్ విద్యార్థుల, దేశ భవిష్యత్తుకు కలల కర్మాగారం అన్నారు. ఐఐటీలు కేవలం విద్యాసంస్థలు మాత్రమే కాదు దేశ నిర్మాణానికి వేదికలు అని ఐఐటి హైదరాబాదులో ఇప్పటివరకు 11,500 పరిశోధన ప్రచురణలు, 320 పైగా పేటెంట్లు మరియు స్టార్టప్పుల ద్వారా 1500 కోట్ల ఆదాయాన్ని ఆర్జించడం గొప్ప విషయం అన్నారు. ఆస్ట్రేలియా–ఇండియా క్రిటికల్ మినరల్స్ రీసెర్చ్ హబ్ కింద మోనాష్ యూనివర్సిటీ సహకారంతో చేపట్టిన కార్యక్రమాలు కేవలం తెలంగాణకే కాదు భారతదేశానికే కాదు ప్రపంచానికే కీలకంగా మారనున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీని రూపొందించడంలో ఈ వర్క్ షాప్ సహకార స్ఫూర్తి కి అద్దం పడుతుంది అన్నారు. భారతదేశంలోఐఐటీలకు ఆద్యుడు మన దేశ మొట్టమొదటి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ అని అన్నారు. ఐఐటీల ను ఆధునిక భారతదేశ దేవాలయాలుగా నెహ్రు అభివర్ణించినట్లు తెలిపారు. భారతదేశంలోసైన్స్ అండ్ టెక్నాలజీ పేదరికం, అసమాన తలపై పోరాడడానికి అవసరమైన సాధనాలుగా ఐఐటీలను నెహ్రూ పేర్కొన్నారు అన్నారు. ఐఐటి హైదరాబాద్ ఏర్పాటులో అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, దివంగత కాంగ్రెస్ నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి కీలకపాత్ర పోషించారు.. వారి నాయకత్వంలో ఐఐటి హైదరాబాద్ కు పునాదులు పడ్డాయి అన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి ఒక గొప్ప రాజకీయ నాయకుడు తో పాటు గొప్ప సంఘసంస్కర్త అన్నారు రాష్ట్రంలో విద్య వైద్య సౌకర్యాల మెరుగు కోసం నిరుపేదల జీవితాల్లో వెలుగు నింపడం కోసం విద్యా వైద్య రంగాల అభివృద్ధికి ఎన్నో సంక్షేమ పథకాలు చేపట్టిన ఘనత వైయస్ రాజశేఖర్ రెడ్డి కి దక్కుతుందన్నారు. ఐఐటి హైదరాబాద్ ఏర్పాటు చేసే సమయంలో ఎమ్మెల్సీగా నేను భాగస్వామిని కావడం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణలో క్లిష్టమైన ఖనిజాలను వెలికి తీసేందుకు సమర్థవంతమైన మార్గాలు కనుగొనడం, స్థిరమైన మైనింగ్ పద్ధతులు అవసరమని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించిందన్నారు. అందుకోసమే తెలంగాణ ప్రభుత్వం క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ ద్వారా పరిశోధన. వాటి సంబంధిత సైన్స్ ఆధార కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. క్లిష్టమైన ఖనిజాలు పారిశ్రామిక ముడి పదార్థాలు మాత్రమే కాదు అని అవి హరిత ఆర్థిక వ్యవస్థ నిర్మాణానికి ఉపయోగపడతాయి అన్నారు. సోలార్ పవర్ ప్యానెల్స్, విండ్ టర్బైన్లు, ప్రతి ఎలక్ట్రిక్ వాహనం,



విద్యుత్తు నిల్వ బ్యాటరీలు వంటివి క్లిష్టమైన ఖనిజాల ద్వారానే తయారవుతాయన్నారు. 2030 నాటికి 20 వేల మెగావాట్ల గ్రీన్ ఎనర్జీని రాష్ట్రంలో ఉత్పత్తి చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలిపారు. గ్రీన్ హైడ్రోజన్ టెక్నాలజీని భవిష్యత్తు ఇంధనం గా ప్రభుత్వాలు భావిస్తున్నట్లు తెలిపారు . ఆవిష్కరణల ప్రోత్సాహానికి సుస్థిరతకు తెలంగాణ ప్రభుత్వం నిబద్ధతతో పనిచేస్తుంది అన్నారు. ఐఐటీల ఆలోచనలు పరిశ్రమలను పునర్ నిర్వచిస్తాయి, ఆర్థిక వ్యవస్థలను పునర్మిస్తాయి అన్నారు. గ్రీన్ ఎనర్జీ, స్థిరమైన టెక్నాలజీ, శాస్త్రీయ ఆవిష్కరణలలో దేశంలో మొదటి స్థానంలో నిలిచేందుకు తెలంగాణ ప్రభుత్వం నిబద్ధతతో పనిచేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ %దీ ూ% మూర్తి, డైరెక్టర్, %××ు% హైదరాబాద్, గౌరవ అతిథి, %వీం% హిల్లరీ మెక్‌గేచీ, కాన్సుల్ జనరల్, ఆస్ట్రేలియన్ కాన్సులేట్–జనరల్ బెంగళూరు, %వీతీ% గోపాల్ బాగ్లే, భారతదేశ హైకమిషనర్, ఆస్ట్రేలియా (ఆన్‌లైన్), %వీతీ% దినేష్ మహూర్, జాయింట్ సెక్రటరీ, గనుల మంత్రిత్వ శాఖ %వీతీ% బలరాం నాయక్, సింగరేణి కాలరీస్ %జవీణ%,ప్రొఫెసర్ మోహన్ యెల్లిశెట్టి, మోనాష్ విశ్వవిద్యాలయం, ప్రొఫెసర్ నరసింహ మంగదొడ్డి, %××ు% హైదరాబాద్, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**- సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు నీరటి మల్లేష్**





**శంషాబాద్ ప్రతినిధి,జనవరి 03,తెలంగాణ పత్రిక..**శంషాబాద్ మున్సిపాలిటీ కమిషనర్, చైర్మన్ కు మున్సిపల్ కార్మికుల సమస్యలపై వినతిపత్రాన్ని అందజేశారు. సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు నీరటి మల్లేష్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా జరిగే నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నాలుగు ఐదు తేదీలలో మున్సిపల్ కార్యాలయాల ముందు దీక్షలు చేపట్టాబోతున్నామని అన్నారు. మున్సిపల్ కార్మికుల సమస్యలను పట్టించుకోని ప్రభుత్వం దిగి రావాలని ఆయన అన్నారు మున్సిపల్ కార్మికులకు 26 వేల కనీస వేతనం ఇవ్వాలని, మున్సిపల్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించి పది లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికులకు 8 గంటల పని దినాలను ప్రతి రంగంలో అమలు చేయాలని అన్నారు. శంషాబాద్ మున్సిపాలిటీలో మాత్రం డ్రైవర్స్ గా ఉన్న వారిని వేధిస్తున్న శానిటైజర్ లక్ష్మయ్యపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బూతులు తిట్టుతూ బాధిస్తున్నాడని కార్మికులు తెలిపిన చర్యలు తీసుకోరా అని తీవ్రంగా మండిపడ్డారు. డ్రైవర్లకు 12 గంటల పని దినాలను అమలు చేస్తున్నారు ఈ విధానాన్ని వెంటనే
మానుకొని ఎనిమిది గంటల పని దినాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. సోమవారం 6 వ తేదీన చలో కలెక్టర్ కార్యక్రమానికి కార్మికులందరూ ఎక్కువ సంఖ్యలో పాల్గొని
జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ మండల అధ్యక్షుడు ప్రవీణ్, మున్సిపాలిటీ జిల్లా సలహాదారుడు డి నాగేష్, మున్సిపాలిటీ జిల్లా కమిటీ సభ్యుడు జయేందర్, మండల కమిటీ సభ్యులు యాదమ్మ, సుజాత,రావేలా,కోశాధికారి నర్సింగ్ రావు, రవి, రాజు తదితరులు పాల్గొన్నారు.

# పారా స్పోర్ట్స్ సీఎం కప్ లో ప్రతిభ కనబరిచిన గరిడే పల్లి క్రీడాకారులు



**గరిడేపల్లి,జనవరి 02(తెలంగాణ పత్రిక):**పారా స్పోర్ట్స్ సీఎం కప్ లో గరిడేపల్లి క్రీడాకారులు ప్రతిభ కనబరిచారు. 2024 డిసెంబర్ 31 నుండి 2025 జనవరి 02 వరకు గచ్చిబౌలి స్టేడియం లో జరిగిన పారా స్పోర్ట్స్ సీఎం కప్ లో గరిడేపల్లి మండలం కల్మల్ చెరువు గ్రామానికి చెందిన అమరారపు సైదులు, అప్పనపేట గ్రామానికి చెందిన గుర్రం నరేష్ రెడ్డి పారా వాలీ బాల్ లో రాష్ట్రస్థాయిలో సిల్వర్ మెడల్ సాధించగా వెంకట్రాంపురం గ్రామానికి చెందిన కుర్ర గోపి ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైకల్యం అనేది శరీరానికే కాని మనస్సుకు కాదని,దివ్యాంగులము సాధారణ వ్యక్తుల కంటే ఎంతో అసాధారణ ప్రతిభావంతులామన్నారు. మేము దృష్టి పెడితే సాధించలేనిది ఏదీ లేదని వారు సాధించిన ఈ మెడల్స్ నిదర్శనంగా నిలిచాయి. దీనికి ఎంతగానో సహకరించిన పారా స్పోర్ట్స్ అసోసియేషన్ సూర్యాపేట అధ్యక్ష,కార్యదర్శులకు ధన్యవాదాలు తెలిపారు.

# ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

**మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు శాత్రబోయిన లక్ష్మణ్**

**ముఖ్యఅతిథిగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు**



**గంభీరావుపేట తెలంగాణ పత్రిక జనవరి 3** అణగారణ వర్గాలకు సైతం విద్య కావాలని, మహిళలను చిన్న చూపు చూస్తున్న తరుణంలో తాను విద్య నేర్చుకోవడం ఏ కాకుండా దేశంలోని ప్రతి ఒక్క మహిళ విద్య నేర్చుకోవాలనే సంకల్పంతో మహిళలకు విద్యా నేర్పి ఆదర్శంగా నిలిచిన మహాత్మా సావిత్రిబాయి పూలే 194వ జయంతి వేడుకలను గంభీర్రావుపేట ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు చాత్రబోయిన లక్ష్మణ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతి పర్శ హనుమాన్లు హాజరై సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే అణగారిన వర్గాల కోసం చేసిన సేవలను ముఖ్యంగా మహిళలకు విద్యను నేర్పడంలో ఆమె చేసిన సేవలు మరువలేని వాని నేడు ప్రతి ఒక్కరూ విజన్ అభ్యసిస్తున్నారంటే ఆమె చేసిన సాహసమేనని సావిత్రిబాయి పూలెను ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని సూచించారు. సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఇప్పటివరకు మహాత్మ జ్యోతి సావిత్రిబాయి పూలే విగ్రహాలు సావిత్రిబాయి పూలే విగ్రహాలు లేవని కాంగ్రెస్ నాయకులు ముందుకు వచ్చి ఇప్పటికైనా జిల్లా కేంద్రంలో విగ్రహాల ఏర్పాటు చేయాలని కోరారు కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం ప్రధాన కార్యదర్శి పిట్ల బాబు, ఉపాధ్యక్షులు ముచ్చ ఆనందం పిట్ల నరసయ్య, నాయకులు పిట్ల నరసయ్య జజ్జరిరమేష్ శివంది దేవయ్య పెరిమెల్లి రమేష్ పాల్వంచ సంతోష్ పాల్వంచ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు

# లైన్స్ క్లబ్ వారిచే మహిళా ఉపాధ్యాయ దినోత్సవం ..




గరిడేపల్లి, జనవరి 03(తెలంగాణ పత్రిక):సామాజిక దురాచార్లను రూపమాపటంలో స్త్రీ విద్యాభివృద్ధికి కృషి చేసి ప్రముఖ పాత్ర పోషించడంలో సావిత్రిబాయి పూలే ఎంతో కృషి చేశారు .ఆమె జన్మదినం పురస్కరించుకొని పొనుగోడు పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరస కుమారిని ఎంతో ఘనంగా లైన్స్ క్లబ్ నే రెడిచర్ల వారు సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే వారిని ఆదర్శంగా తీసుకొని బాలికలు సమాజ అభివృద్ధికి పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శ్రీమతి నరస కుమారిని. కొండ జ్యోతిని .శాలువలు పూలమాలతో ఘనంగా సన్మానించుకున్నారు. క్లబ్ అధ్యక్షులు జిలకర రామస్వామి కందిబండ శీను పూర్ణచంద్రారెడ్డి .విశ్వనాథం. రాచకొండ శ్రీనివాస్. ఉపాధ్యాయులు కట్ట శ్రీను. మైనం ప్రభాకర్ .నిమ్మల శ్రీను. పంతంగి శ్రీనివాస్ .దొంతగాని నాగేష్. ముత్తినేని కోటేశ్వరరావు. రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి




( తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి జనవరి 3 : స్త్రీ విద్య కోసం కృషి చేసిన తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి వేడుకను అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రం ఇనుగుర్తి పెద్ద బస్టాండ్ వద్ద శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. వక్తలు సావిత్రిబాయి సమాజానికి చేసిన సేవలను, స్త్రీ విద్య కోసం చేసిన కృషిని కొనియాడారు. కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు పప్పుల వెంకన్న,కోశాధికారి,గోపందాస్ కృష్ణ , రిటైర్డ్ హెచ్‌ఎం సట్ల మల్లయ్య,దార్ల రామ్మూర్తి,శ్రీనివాస్,బాబురావు,మహేందర్ రెడ్డి,వెంకన్న,చంద్రయ్య,కట్టయ్య,రజిని,మంగ్య నాయక్, రమేష్,పప్పుల వెంకన్న (టీచర్) పసునూరి జంపయ్య ఏఎన్ఎం కవిత, రాజేష్,యాకయ్య,మురళి,నర్సయ్య,తదితరులు పాల్గొన్నారు.

# సమాజంలో అసమానతల మీద అలుపెరగని పోరాటం చేసి, మహిళా హక్కుల కోసం విశేష కృషి చేసిన సావిత్రిబాయి ఫూలే జయంతి




**రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం ,తెలంగాణ పత్రిక,** జనవరి 3 సందర్భంగా శుక్రవారం రోజున ఎల్లారెడ్డి పేట మండల కేంద్రంలో ని మాజీ జడ్పీటీసీ %ు% బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో నివాళులు అర్పించిన మండల బిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు నాయకులు ,మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు.

# జీ జీ హెచ్ లో నూతన సంవత్సర వేడుకలు..



**నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 03**ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి నిజామాబాద్ లో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి.. వైద్య సిబ్బంది, నర్సింగ్ సిబ్బంది, కార్యాలయ సిబ్బంది అందరూ కలిసి సామూహికంగా జీ జీ హెచ్ సూపరింటెండెంట్ ప్రతిమ రాజ్ ఆధ్వర్యంలో న్యూ ఇయర్ కేకు కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సంవత్సరం ప్రతి ఒక్కరు సుఖ సంతోషాలతో జీవించాలని ఈ సందర్భంగా ప్రతిమరాజ్ ఆకాంక్షించారు.

# హాలియ పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ

## జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐ.పి.యస్ ప్రజలకు అందుబాటులోకి ఉంటూ ఉత్తమ సేవలు అందించాలిసైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలి








**తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ జనవరి 03:**మిర్యాలగూడ సబ్ డివిజన్ పరిధిలోని హాలియా పోలీస్ స్టేషన్ ను సందర్శించి పోలీస్ స్టేషన్ లో సిబ్బంది పని తీరు,పోలీసు స్టేషన్ పరిధిలోని పరిసరాలు,స్థితిగతులు గురించి యస్.ఐ ను అడిగి తెలుసుకుని రిసెప్షన్ మేనేజ్మెంట్, ఉమెన్ హెల్ప్ డెస్క్,స్టేషన్ రైటర్, లాక్ అప్, యస్.హెచ్.ఓ రూమ్ తదితర ప్రదేశాలను పరిశీలించి రికార్డులు తనిఖీ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటూ సంవర్ధవంతమైన సేవలు అందజేస్తు సత్వర న్యాయం చేసేలా కృషి చేయాలని అన్నారు. కమ్యూనిటీ పోలిసింగ్ ద్వారా గ్రామాలలో సిసిటీవి లు ప్రాముఖ్యత అవగాహన కల్పిస్తూ ఏర్పాటుకు కృషి చేయాలని అన్నారు. సైబర్ క్రైమ్, డయల్ 100 వాటి వినియోగంపై విద్యార్థులు, ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రమాదాల నివారణకు ప్రతి రోజు డ్రంక్ అండ్ డ్రైవ్ లు నిర్వహించాలని అన్నారు.దొంగతనాలు జరగకుండా పగలు,రాత్రి సమయాల్లో పెట్రోలింగ్ లు చేస్తూ ముందస్తు నివారణ చర్యలు చేపట్టాలని పాత నేరస్థుల కదలికలపై నిఘా పెడుతూ విజిబుల్ పోలీసింగ్, పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. అసాంఘిక కార్యకలాపాలు గంజాయి, జూదం,అక్రమ ఇసుక,పి.డి.యస్ రవాణా లాంటి వాటిపై ప్రత్యేక దృష్టి సారించి పటిష్టమైన చర్యలు తీసుకోని నియంత్రించాలని అన్నారు.ప్రతి ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని,వారి ఫిర్యాదులను స్వీకరించి జవాబుదారీగా ఉంటూ బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా పని చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్పి వెంట మిర్యాలగూడ డిఎస్పి రాజశేఖర్ రాజు హాలియా సి.ఐ జనార్ధన్, హాలియా యస్.ఐ సతీష్ రెడ్డి,పోలీస్ స్టేషన్ సిబ్బంది ఉన్నారు.



## ఘనంగా సావిత్రి బాయి పూలే జయంతి -మహిళా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



**మల్లాపూర్ : జనవరి 3 2025 (తెలంగాణ పత్రిక)**మండలంలోని పాత దాంరాజ్ పల్లి గ్రామంలో స్థానిక ప్రాథమికోన్నత పాఠశాలలో సావిత్రి బాయి పూలే జయంతి, మహిళా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ కేతిరి దామోదర్ రెడ్డి మాట్లాడుతూ భారత దేశంలో తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా సావిత్రి బాయి పూలే చదువుకు దూరమైనా ఎందరో బాలికలను అక్కున చేర్చుకొని విద్యాబుద్ధులు నేర్పిన గొప్ప సంఘ సంస్కర్త అన్నారు. ఆమె ను స్ఫూర్తిగా తీసుకున్న మహిళలు ఉపాధ్యాయురాళ్లుగా రాణిస్తున్నారని తెలిపారు. అనంతరం మహిళా ఉపాధ్యాయురాలు భవాని ని ఘనంగా సన్మానించారు. విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వేణు, ఉపాధ్యాయులు భవాని, అరుణ్, విద్యార్థులు పాల్గొన్నారు.

## మందమర్రి లో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



చెన్నూర్ /జనవరి 3(తెలంగాణ పత్రిక): మందమర్రి లోసంఘసంస్కర్త ఉపాధ్యాయుని రచయిత్రి సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.పట్టణంలోని పాత బస్టాండ్ జయ శంకర్ చౌరస్తాలో శుక్రవారం బీసీ కుల సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా సావిత్రి బాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా బీసీ కుల సంఘాల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు,వి హెచ్ పిఎస్ జాతీయ నాయకులు పెద్దపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే ఉపాధ్యాయిని, రచయిత్రిగాకులమత భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమస్వరూపిణి.

ఆధునిక కవిత్వం విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మిన ఆమె, తన భర్తతో కలసి 1848 జనవరి 1న పూణేలో మొట్టమొదటీ సారిగా బాలికల పాఠశాలనుప్రారంభించిందన్నారు,కుల వ్యవస్థకు, పితృస్వామ్యానికి వ్యతిరేకంగా, శూద్రుల, అస్పృశ్యుల,

మహిళల సకల హక్కుల కోసం పోరాటం చేయటం తమ సామాజిక బాధ్యతగా ఆ దంపతులు విశ్వసించారన్నారు. సమాజంలోని కులతత్వం, మతతత్వాన్ని ఆపిన గొప్ప సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే అని ఆమే సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమం లో మంకు రమేష్, వెంకటేశ్వర గౌడ్, కొమురయ్య,లింగన్న, కొలిపాక రమేష్, సత్యనారాయణ తదితరలు పాల్గొన్నారు.

# పోలీసుల వేధింపులకు ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఊదరి గోపి

**సూర్యాపేట జిల్లా బ్యూరో తెలంగాణ పత్రిక జనవరి 03** సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ మున్సిపల్ పరిధిలోని రామస్వామి గట్టు వద్ద




రైతు వేదికలో కంప్యూటర్ సామాగ్రి దొంగతనం జరిగిందని ఏవో స్వర్ణ హుజూర్ నగర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు విచారణలో భాగంగా రైతు వేదికలో స్వీపర్ గా పనిచేస్తున్న ఊదరి పార్వతమ్మ కుమారుడు గోపిని పిలిచి గత రెండు నెలలుగా విచారణ చేపట్టారు. రైతు వేదికకు రెండు తాళాలు ఉండటంతో ఒక తాళపు చెవి పార్వతమ్మ వద్ద మరో తాళపు చెవి ఏఈఓ ప్రణవ్ వద్ద ఉండడంతో ఊదరి గోపిని విచారించిన పోలీసులు ఏఈఓ ప్రణవ్ ను విచారణ చేయలేదని ఏఈఓ ప్రణవ్ వద్ద కూడ మరో తాళపు చెవి ఉందని చెప్పినా పట్టించుకోని పోలీసులు తూతూ మత్రంగా ప్రణవ్ ను విచారించి పంపించడం జరిగిందని పార్వతమ్మ తెలిపారు తనను తన కుమారుడిని గురువారం పోలీస్ స్టేషన్ లో రాత్రి 9 గంటల వరకు ఉంచి పంపించారని శుక్రవారం పోలీసుల పిలుపుమేరకు పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఊదరి గోపి తనతోపాటు గన్నేరు పప్పు తెచ్చుకుని పోలీస్ స్టేషన్ లోనే ఆత్మహత్యాయత్నానికి పాల్పడడంతో హుటాహుటిన పోలీసులు



బలవంతంగానే హాస్పిటల్ తరలించారు. పోలీసులు చిత్రహింసలకు గురి చేస్తున్నారని తాను చేయని తప్పును తనపై రుద్ది రెండు నెలలగా విచారణ పేరుతో పోలీస్ స్టేషన్ చుట్టూ తిప్పుతూ తనపై చేయి చేసుకుంటూ హింసిస్తున్నారని చిత్ర హింసలు తట్టుకోలేక ఆత్మహత్య ప్రయత్నం చెయడం జరిగిందని తాను చేయని తప్పుకు తనపై తప్పుడు కేసు నమోదు చేశారని తాను చనిపోతానని బాధితుడు గోపి వైద్యం చేయించుకునేందుకు నిరాకరించడంతో స్థానిక మీడియా ప్రతినిధులు అండగా ఉంటామని సర్ది చెప్పి వైద్యం చేయించడంతో హుజూర్ నగర్ ఏరియా హాస్పిటల్ నందు ప్రాథమిక చికిత్స చేయడం జరిగింది పరిస్థితి విషమంగా ఉండడంతో ఏరియా ఆసుపత్రి నుండి గోపిని సూర్యాపేట జిల్లా ఆసుపత్రికి తరలించారు. దళిత సంఘాల నాయకుడు దగ్గుపాటి బాబురావు మాట్లాడుతూ దళితులపై తప్పుడు కేసులు పెట్టి హింసించటం తగదని తెలిపారు ఊదరి గోపికి ఏదైనా



జరిగితే పోలీసులే పూర్తి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. హుజూర్ నగర్ ఎస్ ఐ వివరణ హుజూర్ నగర్ ఏవో స్వర్ణ ఫిర్యాదు మేరకు రైతు వేదిక చోరీ ఘటనలో స్వీపర్ గా విధులు నిర్వహిస్తున్న ఊదరి పార్వతమ్మ ఆమె కుమారుడు ఊదర గోపి మరియు రైతు వేదిక ఏఈఓ ప్రణయ్ లను విచారించగా పోలీస్ విచారణకు భయపడి ఊదరి గోపి అనే యువకుడు గన్నేరు కాయల రసం తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పాడగా గమనించిన పోలీసులు అతనిని హుటాహుటిన ఆస్పత్రికి తరలించిన్నట్లు ఎస్.ఐ ముత్తయ్య తెలిపారు.



# రాయికోడ్ గురుకుల పాఠశాలలో సమతా సైనిక్ దళ్ ఆధ్వర్యంలో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

## భారతదేశ మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే మహిళా ఉపాధ్యాయులకు సన్మానం సావిత్రిబాయి పూలే జీవిత చరిత్రపై వ్యాసరచన పోటీలు

**తెలంగాణ దినపత్రిక ఆందోల్ నియోజకవర్గం (జనవరి 3)**భారతదేశ మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతిని రాయికోడ్ గురుకుల పాఠశాలలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సమతా సైనిక్ దళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలరాజు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే ఆనాటి సమాజంలో ఎన్నో అవమానాలను ఎదుర్కొని భర్త జ్యోతిరావు పూలే సహాయంతో విద్యానభ్యసించి భారతదేశ మహిళలందరి కోసం మొట్టమొదటగా 1848లో మొదటి పాఠశాలను స్థాపించి మహిళల జీవితాల్లో వెలుగులు నింపిన దీరవనిత అని ఆమె సేవలను కొని ఆడారు. సావిత్రిబాయి పూలే జీవిత కాలంలో 52 పాఠశాలలు స్థాపించి మహిళాభివృద్ధికి ఎంతో కృషి చేశారని చెప్పారు. అంతేగాకుండా బాల్య వివాహాలను, సతీ సగమనాన్ని, వితంతు పునర్వివాహాలను చేసి మహిళల జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే అన్నారు. మహిళ సేవ మండలి స్థాపించి మహిళలకు జరుగుతున్న అన్యాలను అక్రమాలను రూపుమాపిన విశాలి సావిత్రిబాయి అని కొనియాడారు. సత్యశోధకు సమాజ్ ద్వారా సమాజంలో జరుగుతున్న అన్యాయాలను, దురాచారాలను, మూఢనమ్మకాలను ఎదిరించిన గొప్ప యోధురాలు




అన్నారు. అంతేకాకుండా ఒక బ్రాహ్మణ వితంతు మహిళకు జన్మించిన బాలుని పెంచుకొని వారి ఆశయాల కనుగుణంగా పెంచి డాక్టర్ను చేసి పూణే నగరంలో ప్రబలిన పేగు వ్యాధికి ఎంతో సేవ చేయడం జరిగింది. అలాంటి దుర్భరమైన సమయంలో రోజుకు 2000 మందికి ఆహారాన్ని అందించి మానవత్వాన్ని చాటుకున్న గొప్ప సామాజిక విప్లవకార్లు సావిత్రిబాయి పూలే జ్యోతిరావు పూలే గారని తెలిపారు. సమాజ అభివృద్ధి కేవలం విద్య తోనే సాధ్యమని తన జీవితకాలం విద్య కోసం కృషి చేసిన మహనీయులు పూలే దంపతులని తెలిపారు విద్యతోపాటు పూణేలో ప్రబలిన పేగు వ్యాధికి ఎంతోమందికి సేవలందించి చివరికి ప్లేగు వ్యాధి సోకి మరణించిన తీశాలి మానవతా మూర్తి మత సావిత్రిబాయి పూలే అని వారి సేవలను కొనియాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో సమతా సైనిక్ దళ్ జిల్లా అధ్యక్షులు కర్ణం రవికుమార్ వికలాంగుల జిల్లా ప్రధాన కార్యదర్శి కొనింటి నర్సింలు, ఉస్మానియా విద్యార్థి మల్లేష్, సమతా సైనిక్ దళ్ నాయకులు ప్రేమ్ కుమార్, భీమ్ ఆర్మీ రైకోడ్ మండల అధ్యక్షులు అనిల్ పాఠశాల సిబ్బంది, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొని సావిత్రిబాయి పూలే కు ఘన నివాళులు అర్పించడం జరిగింది.

# అధికారుల చేతివాటంతో రైతులకు నష్టం

## - మూతపడ్డ పాల కేంద్రం - లబోదిబోమ్మంటున్న పాడి రైతులు - పట్టించుకోని ఉన్నతాధికారులు

**(సంగారెడ్డి జిల్లా ప్రతినిధి తెలంగాణ పత్రిక జనవరి 3)** పుల్కల్ మండల కేంద్రంలో అధికారుల చేతివాటంతో పాల కేంద్రం మూతబడింది. అయినా కిందిస్థాయి అధికారులపై చర్యలు తీసుకోకపోవడం పై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.తమకు రావాల్సిన డబ్బుల కోసం కలెక్టరేట్ కార్యాలయం చుట్టూ వందల సార్లు తిరిగిన కనికరం రావడం లేదు.పాడిని నమ్ముకున్న రైతులకు గిట్టుబాటు దక్కాలి. ప్రజలకు స్వచ్ఛమైన పాలు అందించాలని ఉద్దేశంతో ప్రభుత్వం విజయ డైరీ ని ఏర్పాటు చేసింది ఈ డేయిరీ ని పాలు పోసే రైతులకు రూ.4 చొప్పున ప్రోత్సాహం అందిస్తున్నారు. గత మూడేళ్ళుగా ప్రోత్సాహక నిధుల విడుదలలో జాప్యం జరుగుతుందనీ అధికారులు చెబుతున్నారు. కానీ వాస్తవానికి కొందరు రైతులకు 8 ఏళ్లుగా ఇన్వెంటివ్ డబ్బులు అందలేదంటే అధికారులు ఎంత నిర్లక్ష్యంగా వ్యవరిస్తున్నారో అర్థం చేసుకోవచ్చు జిల్లాలో ప్రస్తుతం రోజుకు 14 వేల లీటర్లు పాలు సేకరిస్తున్నారు. వెన్నశాతం ఆధారంగా లీటర్ పాలకు రూ.36.50 నుంచి రూ.72.27 వరకు చెల్లిస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు పాడి రైతులను మోసం చేస్తున్నారని వాదనతో విజయ డేయిరీ కి పోయకుండా ప్రైవేట్ గా



అమ్ముకుంటున్నామని కొందరు రైతులు తెలిపారు.నగదు బదిలీ జరగక అవస్థలుజిల్లాలోని నారాయణఖేడ్. జహీరాబాద్ పుల్కల్ లో పాల శీతలీకరణ కేంద్రాలు ఉన్నాయి ఇందులో పుల్కల్ కేంద్రం అధికారులు రైతులను మోసం చేయడంతో వారు పాలు పోయకపోవడంతో సంవత్సరం లోనే డెయిరీ మూతపడింది ఖాతాలు తప్పుగా ఇచ్చారని రైతులను ఇబ్బందులు పెట్టి వారి సొమ్మును కాజేస్తున్నారు. దీంతో ప్రభుత్వం నిధులు గత ఏడేళ్లుగా పలుమార్లు విడుదల చేసినా సకాలంలో పాల ఉత్పత్తిదారులకు అందక అక్రమాలు చేస్తున్న ఎవరు పట్టించుకోపోవడం లేదని రైతులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. దీనిని కట్టడి చేయాలన్న ఉద్దేశంతో పాల ఉత్పత్తిదారులకు ఇచ్చే ప్రోత్సాహానికి నగదు బదిలీ విధానం అమలు కాక రూ.5 కోట్లకు పైగా బకాయిలు ఉన్నాయని అధికారులే చెబుతున్నారు

# నిట్ లో సావిత్రి బాయి పూలే జన్మదిన వేడుకలు

**హన్మకొండ జిల్లా ప్రతినిధి : జనవరి 03(తెలంగాణ పత్రిక)**హన్మకొండ జిల్లా ఆర్ ఈ సి ఎన్ ఐ టి లో సావిత్రి బాయి పూలే జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా ఎన్ ఐ టి డైరెక్టర్ ప్రో.. బిద్యదర్ సుబుది సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతిని వెలిగించి ప్రారంభించినారు. ఈ సందర్భంగా డైరెక్టర్ ప్రసంగిస్తూ జ్యోతిరావు పూలే మరియు సావిత్రిబాయి పూలే జన్మదిన మరియు వర్ధంతిఅధికారంగా ఎన్ ఐ టి లో జరుగుతుందని తెలిపారు.దీనికి ఓబిసి అసోసియేషన్ అధ్యక్షులు వేణుగోపాల్ జనరల్ సెక్రెటరీ దిలీప్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. రిజిస్ట్రార్ ప్రో... ఎన్ వి ఉమ మహేష్ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు మహిళలకు ఎంతో స్ఫూర్తి దాయకమని మంచి మెసేజ్ ఇస్తుందని



కొనియాడారు.ఇట్టి కార్యక్రమానికి దీన్స్, అధికారులు, రాంచందర్, కుమారస్వామి, సాంబయ్య, బొట్టు శ్రీను, భాస్కర్, రాజు, కరుణాకర్, మల్లేశం పెద్ద ఎత్తున ఉద్యోగులు మరియు విద్యార్థులు హాజరై సావిత్రి బాయ్ పూలే కి ఘనంగా నివాళులు అర్పించారు.

# వసంత్ విహార్ పేస్ 1కాలనీలో డ్రైనేజ్ సమస్యలపై దృష్టి

## వసంత్ విహార్ పేస్ 1కాలనీ అభివృద్ధి చేస్తాం కార్పొరేటర్ బిఎంసి ఫ్లోర్ లీడర్ సూర్ణగంటి అర్జున్



తెలంగాణ పత్రిక / రంగారెడ్డి జిల్లా బ్యూరో బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని వసంత్ విహార్ ఫేస్ 1 కాలనీలో నెలకొన్న డ్రైనేజ్ సమస్యలపై కార్పొరేటర్ బిఎంసి ఫ్లోర్ లీడర్ సూర్ణగంటి అర్జున్ ప్రత్యేక శ్రద్ధ చూపించారు. కాలనీ వాసులతో కలిసి సమస్యలను పరిశీలించి, అవసరమైన బడ్జెట్ ఎస్టిమేట్ చేయడం కోసం ఏర్పాట్లు చేశారు.కార్యక్రమంలో పాల్గొన్నవారు.కాలనీ అధ్యక్షులు యెన్నం కిష్టా రెడ్డి,వై. భీమ్ రెడ్డి,ఆమడపురం రాజు గౌడ్,కె. శ్రీ హర్ష,నారిమళ్ళ శ్రీనివాస్,పోచయ్య,ఎస్. శ్రీనివాస్ రెడ్డి,బాల్ రెడ్డి,సాయి రామ్,రోహిత్,విజయ్,ఇతర కాలనీవా సులుముఖ్యాంశాలు.. కాలనీవాసుల సమస్యలు తెలుసుకోవడం, డ్రైనేజ్ సంబంధిత సమస్యలు, వాటి ప్రభావం, మరియు వెంటనే పరిష్కరించాల్సిన అంశాలపై కాలనీవాసుల నుంచి వివరాలను సేకరించారు.బడ్జెట్ అంచనా: సమస్యలను సమగ్రంగా అంచనా వేసి, వాటి పరిష్కారానికి తగిన బడ్జెట్ ప్రణాళికను సిద్ధం చేస్తున్నారు.సమస్యల పరిష్కారానికి హామీ:



డ్రైనేజ్ సమస్యలను త్వరగా పరిష్కరించేందుకు కార్పొరేటర్ అర్జున్,శాశ్వత పథకాలను అమలు చేస్తామని కాలనీవాసులకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమానికి కాలనీవాసులు ప్రశంసలు వ్యక్తం చేశారు. సూర్ణగంటి అర్జున్ నాయకత్వం ద్వారా సమస్యలపై వేగంగా చర్యలు తీసుకోవడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.సమస్యల పరిష్కారం కోసం వేగవంతమైన చర్యలు చేపడతామని కార్పొరేటర్ తెలిపారు, ఇది కాలనీలో నివసిస్తున్న ప్రజలకు మెరుగైన జీవన స్థితిని అందిస్తుందని ఆశిస్తున్నాం.

# మందమర్రి పట్టణంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 194వజయంతి వేడుకలు

**మందమర్రి టౌన్ జనవరి 3 (తెలంగాణ పత్రిక)**జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం రోజున అంబేద్కర్ చౌరస్తా వద్ద సావిత్రి భాపులే 194వ జయంతి ఘనంగా నిర్వహించారు. కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో సావిత్రిబా పూలే చిత్రపటానికి మాల వేసి, కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ కమిటీ అధ్యక్షుడు సకినాల శంకర్. మందమర్రి పట్టణ గౌరవాధ్యక్షుడు పోలు శ్రీనివాస్ లు మాట్లాడుతూ సావిత్రిబా పూలే భారతీయ సంఘ సంస్కర్త, ఉపాధ్యాయిని, రచయిత్రి. ఆమె నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషి చేసినారన్నారు. జ్యోతీరావ్ పూలే భార్య యాగు సావిత్రిభాపులే కులమత భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమస్వరూపిణి. ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మిన ఆమె, తన భర్తతో కలసి 1848 జనవరి 1న పూణేలో మొట్టమొదటగా బాలికల పాఠశాలను ప్రారంభించింది. కుల వ్యవస్థకు, పితృస్వామ్యానికి వ్యతిరేకంగా, శూద్రుల, అస్పృశ్యుల, మహిళల సకల హక్కుల కోసం పోరాటం చేయటం తమ సామాజిక బాధ్యతగా ఆ దంపతులు విశ్వసించారు. నూతన వ్యవస్థ కోసం, ప్రాణాల్ని సైతం పణంగా పెట్టి సమష్టిగా పోరాటం చేసింది. సమాజంలోని కులతత్వం, పురుషాధిక్య ధోరణులు కలిగిన చాలామంది పండిత మేధావులందరికీ కూడా ఆమె కేవలం జ్యోతిరావు పూలే భార్యగా మాత్రమే తెలుసు. కానీ ఆమె ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు. పీడిత ప్రజలు ముఖ్యంగా స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణి. ఈ కార్యక్రమంలో పట్టణ గౌరవ అధ్యక్షులు పోలు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి బత్తుల సతీష్ బాబు, కోశాధికారి కాదలి శ్రీనివాసరావు. జిల్లా ప్రధాన కార్యదర్శి. నేరెళ్ల వెంకటేష్. పట్టణ ముఖ్య సలహాదారుడు రామసాని. శేఖర్. మందమర్రి మండల అధ్యక్షుడు కుదిరె అంజయ్య వర్కింగ్ ప్రెసిడెంట్ బెర వేణుగోపాలరావు, వైస్ ప్రెసిడెంట్ దేవలపల్లి ప్రభాకర్. ఎదులపురం రాజు. పోలు సంపత్. గాండ్ల సంజీవ్. మాడగొని శంకర్. పోలు



కుమార్. కొక్కుల సారంగపాణి గట్ల సారంగపాణి. స్వచ్ఛంద సేవా అధ్యక్షులు ఇబ్రహీం సామాజిక కవి రచయిత సుందిళ్ల రాజయ్య రమేష్. కమిటీ సభ్యులు పాల్గొన్నారు

## ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కార్యదర్శిగా మాదాసి కుమారస్వామి ఎన్నిక



**ధర్మసాగర్ డిసెంబర్ 3 (తెలంగాణ పత్రిక ):** హనుమకొండ జిల్లా ధర్మసమాజ్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం చదువుల తల్లి సావిత్రిబాయి పూలే 194వ జయంతి ఉత్సవాలను ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ధర్మ సమాజ పార్టీ జిల్లా కమిటీ విస్తరణలో హనుమకొండ జిల్లా ధర్మ సమాజ పార్టీ జిల్లా అధ్యక్షులు మంద రమేష్ మహారాజు జిల్లా కమిటీ లోకి బొంకూరి రాజు మహారాజ్ మాదాసి కుమారస్వామి లను జిల్లా కార్యదర్శులుగా నియమించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శిగా ఎన్నికైన మాదాసి కుమారస్వామి మాట్లాడుతూ డిఎస్పి జిల్లా కమిటీలో జిల్లా కార్యదర్శిగా స్థానం కల్పించినందుకు గాను డిఎస్పి రాష్ట్ర కార్యదర్శి సాయి బాబా రాష్ట్ర కమిటీ సభ్యులు చుక్క రత్నాకర్ మహారాజ్ లకు జిల్లా కమిటీ సభ్యులందరికీ ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

# సావిత్రిబాయి పూలేను మహిళలు ఆదర్శంగా తీసుకోవాలి

### - ఉల్లంపల్లిలో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు...





**చిగురుమామిడి,జనవరి03 (తెలంగాణ పత్రిక)**:సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో మహిళలు అన్ని రంగాలలో ముందుండాలని హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి పిలుపునిచ్చారు. కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ఉల్లంపల్లి గ్రామంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మహాత్మ జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే విగ్రహాలకు పూలమాలలు వేసి,కేక్ కట్ చేసి జయంతి వేడుకలను నిర్వహించారు.అనంతరం చైర్మన్ కంది తిరుపతిరెడ్డి మాట్లాడుతూ అంధకార భారతావనిలో మెరిసిన వేగుచుక్క సావిత్రీబాయి పూలే అని కొనియాడారు.ఆమె బాలికా విద్యను ప్రోత్సహించి సమాజంలో ఉన్న అసమానతలను రూపుమాపడానికి విశేష కృషి చేశారని పేర్కొన్నారు.మహిళ విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిని సావిత్రిబాయి పూలే అని కొనియాడారు.ఎక్కడ లేని విధంగా మహాత్మ జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే దంపతుల విగ్రహాలను ఉల్లంపల్లిలో ఏర్పాటు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నిర్వాహకులు సుధగోని శ్రీనివాస్ గౌడ్,వీరన్న యాదవ్,పోలు స్వప్న,ఉల్లంపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి జ్యోతి,కానవేని శివకుమార్, గంపల శ్రీనివాస్,సుధగోని దినేష్, నాంపల్లి తిరుపతి,సుధగోని రాజు,స్కూల్ హెడ్ మాస్టర్ సాదిక్ మసారత్ అలీ,ఉపాధ్యాయులు లావుద్య కాళిదాసు,రచల్ ఇలియాన్ కరుణాకర్,లింగాల రాజు,అంగన్వాడీ టీచర్స్ నర్సింగోజు పద్మ,కోల శారద, బుర్ర శ్రీలత, కొత్తపల్లి సంధ్య, కొత్తపల్లి సుజాత, కానవేని మల్లయ్య, కొత్త తిరుపతి, కొత్తపల్లి వినోద్, నర్సింగోజు విజయ్, కానవేని ఒదయ్య,జేరిపోతుల రాజు, విద్యార్థి విద్యార్థినిలు,గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళ హక్కులకై పోరాడిన వీర వనిత సావిత్రిబాయి పూలే

### మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్టిపెల్లి వెంకటేశ్వర్లు

**మంగపేట,జనవరి,03(తెలంగాణ పత్రిక)** మహిళా హక్కులకై పోరాడిన వీర వనిత,చదువుల తల్లి సావిత్రిబాయి పూలే ఆశయాల సాధనలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం అవ్వాలని కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్టిపెల్లి వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో సావిత్రిబాయి పూలే 194వ జయంతిని నాయకులతో కలిసి ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం సావిత్రిబాయి పూలే జయంతి అధికారికంగా జరపడం అభినందనీయం భారతదేశంలో మొట్టమొదటి సారిగా మహిళలకు, దళితులకు, గిరిజనులకు, వెనకబడిన తరగతులకు అందరికీ విద్య అందించిన మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అన్నారు. బాలిక విద్య, వితంతు విద్య, కోసం ఎన్నో పాఠశాలల నెలకొల్పిందన్నారు. ఆమె మహిళ హక్కులకై



పోరాడిన వీర వనిత ఆమె ఆశయాలను కొనసాగించడం కోసం ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి అయ్యోరి యాణయ్య టి వి హిదాయతుల్లా గుగ్గిళ్ల సురేష్ రాజమల్లు సుకుమార్ పోలేబోయిన ఆదినారాయణ అన్నేబోయిన సమ్మయ్య భగవాన్ రెడ్డి

# తాను చదువుకున్న పాఠశాలకు ఇరువై బెంచిలను విరాళం

### జాతీయ మిర్చి టాస్క్ పోర్స్ డైరెక్టర్ నాసిరెడ్డి సాంబశివారెడ్డి

**మంగపేట,జనవరి,03(తెలంగాణ పత్రిక)**విద్యార్థిని విద్యార్థులు ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ డైరెక్టర్ నాసిరెడ్డి సాంబశివరెడ్డి అన్నారు శుక్రవారం సావిత్రిబాయి పూలే జయంతి మహిళా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఆయన మండలంలోని అకినేపల్లి మల్లారం ప్రాథమిక ఉన్నత పాఠశాలలో విద్యార్థిని విద్యార్థుల విద్యాభ్యాసన సౌకర్యం కోసం యాభై వేల విలువైన ఇరువై బెంచ్ లను పాఠశాల విద్యార్థులకు విరాళంగా అందజేశారు ఈ సందర్భంగా సాంబశివరెడ్డి మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే జయంతి మహిళా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా తాను విద్యను అభ్యసించిన పాఠశాల పేద విద్యార్థుల సౌకర్యార్థం బెంచిలను బహుకరించటం తనకు ఎంతో సంతోషంగా ఉందన్నారు విద్యార్థులు లక్ష్యాలను నిర్దేశించుకుని ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించి పుట్టి పెరిగిన ఊరు కోసం పాటుపడాలన్నారు పాఠశాల అభివృద్ధిలో తన భాగస్వామ్యం ఎప్పుడూ ఉంటుందని అంతేకాకుండా యాన్మార్ సంస్థ సహకారంతో పాఠశాలలో త్వరలో రక్షిత మంచినీటి



వాటర్ ఆర్వో ప్లాంట్ ని మంత్రి సీతక్క చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు సాంబశివరెడ్డి ప్రకటించారు ఈ సందర్భంగా పాఠశాల అభివృద్ధికి సహకరించిన సాంబశివరెడ్డిని పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు అభినందించారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బోదెబోయిన నరసింహారావు ఉపాధ్యాయులు సరోజ రామ్ సింగ్ దుర్గాప్రసాద్ ప్రవీణ్ కుమార్ పతాన్ అస్మా బేగం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# డఫోడిల్స్ సి.బి.యస్.సి పాఠశాలలో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

### మహిళా సాధికారతే సావిత్రిబాయి పూలే ఆశయంబాలికల సాధికారత రేపటి మహిళా సాధికారతకు పునాది

### ౹డఫోడిల్స్ (సి.బి.ఎస్. సి) పాఠశాల కరస్పాండెంట్ చింతల నరెందర్

**నర్సంపేట జనవరి 3( తెలంగాణ పత్రిక ప్రతినిధి)**మహిళా సాధికారతే సావిత్రిబాయి పూలే ఆశయమని ఆమె ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని డఫోడిల్స్ (సి.బి.ఎస్. సి) పాఠశాల కరస్పాండెంట్ చింతల నరెందర్ పిలుపునిచ్చారు. శుక్రవారం నర్సంపేట పట్టణానికి చెందిన డఫోడిల్స్ సి.బి.యస్.సి పాఠశాలలో కరస్పాండెంట్ చింతల నరెందర్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి ని ఘనంగా నిర్వహించి ఈ సందర్బంగా కరస్పాండెంట్ చింతల నరెందర్ మాట్లాడుతూ భారతదేశంలో సావిత్రిబాయి పూలే మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలని వారు బాలికల చదువుకోరకు తన భర్త మహాత్మ జ్యోతిబాపూలే తను చదువు నేర్చుకుని. బాలికల పాఠశాలను



ఏర్పాటు చేసి బాలికల చదువు నేర్పిన ఘన చరిత్ర ఉందని, సావిత్రిబాయి పూలే స్ఫూర్తిని తీసుకోవాలని ఆయన సూచించారు. బాలికల చదువు ప్రాధాన్యతను వారి ఎదుగుదల, భవిష్యత్తు గురించి నేటి బాలికల సాధికారత రేపటి మహిళా సాధికారతకు పునాది వంటిదని ఆయన అన్నారు. బాలికల చదువు కొరకు ప్రతి ఒక్కరూ అంకితభావంతో పనిచేయాలని అన్నారు.కల్పించారు.ఈ కార్యక్రమం లో పాఠశాల సెక్రటరీ సాయి కీర్తన రోహిత్ , ప్రధానోపాధ్యాయులు అజీముద్దీన్, ఉప ప్రధానోపాధ్యాయులు సి. హెచ్ రీటా,కో ఆర్డినేటర్ శశికల,హెచ్. ఆర్. డి విజయలక్ష్మి,మహిళా ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# కోటగిరిలో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

### మండల ఎమ్మార్పీఎస్ నాయకుల ఆధ్వర్యంలో..

**కోటగిరి (తెలంగాణ పత్రిక) జనవరి 3** .కోటగిరి మండల కేంద్రంలోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చౌరస్తాలో మండల ఎమ్మార్పీఎస్ నాయకుల ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 194వ. జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి నాయకులు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమం సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ... మహిళల అభివృద్ధికి దారి చూపిన మార్గదర్శి విద్యతోనే వనితకు విముక్తి సాధ్యమన్న సామాజిక సంస్కర్త ఆధునిక భారత దేశ మొదటి మహిళా ఉపాధ్యాయురాలు బహుజనుల పాలిట చదువుల తల్లి అని స్మరించుకున్నారు. మండల కేంద్రంలోని సావిత్రిబాయి పూలే జయంతిని జరుపుకోవడం చాలా అభినందనీయమని కొనియాడారు.... భారతదేశంలోనే మొట్టమొదటి మహిళ ఉపాధ్యాయురాలుగా ఎన్నిక కావడం హర్షించదగ్గ విషయమనన్నారు. ఆమె మహిళల తరఫున ఎన్నో పోరాటాలు చేస్తూ మహిళలకు సమాన హక్కులు కల్పించాలని ఉద్యమాలు చేశారని



గుర్తు చేశారు. ఆమె ఉపాధ్యాయురాలుగా పట్టా సాధించి మహిళలకు చదువు చెప్పి ఆమె జీవితాన్ని త్యాగం చేశారని గుర్తు చేశారు. ప్రతి సంవత్సరం సావిత్రిబాయి పూలే జయంతిని జనవరి 3న రాష్ట్ర ప్రభుత్వం అధికారంగా జయంతిని నిర్వహించే విధంగా జీవోను అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి కోరారు.ఈ కార్యక్రమంలో మండల ఎంఆర్పిఎస్ నాయకులు కన్నం శ్రీనివాస్ సోంపూర్ పోచిరాం పేగు నవీన్ కన్నం శ్రీకాంత్ ప్రవీణ్ సాయిలు నితిన్ అరవింద్ బన్నీ కిరణ్ పలు గ్రామాల ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు...

# టీ ఎస్ఎస్ఓ ఆధ్వర్యంలో ఘనంగా క్రాంతి జ్యోతి సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

### ముఖ్య అతిథులుగా టీఎస్ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మీనివాస్





**తెలంగాణ పత్రిక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో** శంషాబాద్ ప్రభుత్వ జూనియర్ మరియు డిగ్రీ కళాశాలలో టి.ఎస్.ఎస్.ఓ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా టీఎస్ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మీనివాస్ మాట్లాడుతూ, సావిత్రిబాయి పూలే మహిళల విద్యా హక్కులకు మార్గదర్శకురాలు, గొప్ప సంఘసంస్కర్తగా నిలిచారని తెలిపారు. సమాజంలో కుల వివక్ష, పితృస్వామిక వ్యవస్థ, మరియు పేదల సమస్యలపై పోరాడిన వీరనారి సావిత్రిబాయి, విద్యతోనే మహిళల విముక్తి సాధ్యమని విశ్వసించారని అన్నారు.ఆధునిక భారత మొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా ఆమె నైపుణ్యాలు, ఉద్యోగ అవకాశాలు పెంచేందుకు చేపట్టిన చర్యలు సమాజంలో మార్పుకు పునాది వేశాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళా విద్యకు ప్రాధాన్యం కల్పిస్తూ, వారి ఆశయాలను నెరవేర్చేందుకు కృషి చేయడం ఎంతో అవసరమని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, టి.ఎస్.ఎస్.ఓ శంషాబాద్ కమిటీ సభ్యులు, విద్యార్థులు, మరియు పలువురు పాల్గొన్నారు. మహిళా విద్యాభివృద్ధి పట్ల ఆమె చేసిన కృషికి స్మరించి, "చదువుల తల్లి" సావిత్రిబాయి పూలేకు ఘన నివాళులు అర్పించారు.

# సావిత్రి పూలే జయంతి . చదువుల తల్లి వేడుకలు

**రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట తెలంగాణ పత్రిక జనవరి 3**నారాయణపూర్ గ్రామంలో మహాత్మా సావిత్రి పూలే జయంతి వేడుకలను శుక్రవారం ముదిరాజ్ సంఘం సభ్యులు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఎస్కే సాబేర బేగం మహాత్మా జ్యోతిరావు సావిత్రి పూలే విగ్రహాలకు పూలమాలలు వేసి వారి సేవలను కొనియాడారు సావిత్రి పూలే ఉపాధ్యాయురాలుగా ఎనలేని సేవ చేయడం జరిగిందని లింగ వివక్ష బడుగు బలహీన వర్గాల కోసం తన ప్రాణాలను అర్పించిన మహా నేత అని అన్నారు ప్రభుత్వం వారి సేవలను గుర్తించి ఈరోజు మహిళా ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు వితంతు మహిళలకు చదువుకుని అవకాశం కల్పించిన మహనీయురాలు అన్నారు లింగ వివక్షను సమాజంలో ధైర్యంగా ఎదుర్కొన్న వీర వనిత అన్నారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ సత్యనారాయణ ఫుడ్ ఇన్స్పెక్టర్ ఏలు సాని ప్రవీణ్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య



జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు షేక్ గౌస్ గ్రామ కార్యదర్శి జాఫర్ నాయకులు మాజీ ఉపసర్పంచ్ మహేందర్ నాయకులు ఎండి మాజీద్ నిమ్మ నారాయణరెడ్డి మల్లారెడ్డి బత్తుల నర్సయ్య ఎలవేణి లింగం జెల్ల సత్తయ్య మామిండ్ల బాల నర్సు అనుప దుర్గయ్య నాంపల్లి. జెల్ల శ్రీనివాస్ ముదిరాజ్ సంఘం సభ్యులు తదితరులుపాల్గొన్నారు

# శ్రీ సిద్ధి వినాయకుడిని దర్శించుకున్న మాజీ మంత్రి వర్యులు జహీరాబాద్ ఇన్ చార్జి డాక్టర్ ఏ చంద్రశేఖర్ గారు

**జహీరాబాద్ తెలంగాణ పత్రిక ప్రతినిధి(జనవరి 3)** జహీరాబాద్ నియోజకవర్గం న్యాల్కల్ మండలం రేజింతల్: సిద్ధి వినాయకుడి 225 వ జయంతి ఉత్సవాలు



నాల్గవ రోజు మాజీ మంత్రి వర్యులు జహీరాబాద్ ఇన్ చార్జి డాక్టర్ ఏ చంద్రశేఖర్ గారు కాంగ్రెస్ నాయకులతో కలిసి దర్శించుకుని స్వామి వారికి హారతి, అభిషేకం చేసారు.ఆల యకమిటీ సభ్యులు తీర్థప్రసా దాలను అందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు హన్మంతరావు పటేల్ గారు,శ్రీనివాస్ రెడ్డి రామ లింగారె డ్డి గారు,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షు డు కండెం నర్సింహులు గారు, ఎఎంసి వైస్ చైర్మన్ తిరుపతి రెడ్డి గారు, మాజీ పిఎస్ఇస్సి చైర్మన్ సిద్ధి లింగయ్య స్వామి గారు,యుత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు నరేష్ గౌడ్ గారు, ఐన్టియుసి ప్రెసిడెంట్ రాజ్ కుమార్ గారు,న్యాల్కల్ యుత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ జివన్ రెడ్డి గారు, సంజీవ్ రెడ్డి గారు, ప్రేమ్ రాథోడ్ గారు, వేణుగోపాల్ రెడ్డి గారు, చంద్రప్ప గారు మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు





## ఘనంగా సావిత్రిబాయి పూలే 194వ జయంతి వేడుకలు..

హుజురాబాద్ జనవరి 03 (తెలంగాణ పత్రిక) పట్టణంలోని సావిత్రిబాయి పూలే 194 జయంతి వేడుకలు శుక్రవారం జయంతోత్సవ కమిటీ చైర్మన్ ఉప్పు శ్రీనివాస్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అవమానాల్ని అక్షరాలు గా మలిచి పీడిత తాడిత బ్రతుకులల్లో వెలుగులు ప్రసాదించిన మహాతల్లి మన భారత దేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు చదువు తల్లి సావిత్రి భాయ్ పూలే అని అన్నారు. ఈ కార్యక్రమంలో యస్సి కార్పోరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్ హుజురాబాద్ మున్సిపల్ చైర్మన్ గందె శ్రీను-రాధిక, మాజీ మున్సిపల్ చైర్మన్ వడ్లూరి విజయ్ కుమార్, తెలంగాణా రాష్ట్ర యస్సి యస్టి అట్రాసిటీ ఆప్ కన్వీనర్ తిప్పారపు సంపత్, అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ చైర్మన్ యండి ఖలీద్, హుస్సేన్ హనుమాన్ టెంపుల్ చైర్మెన్ కొలిపాక శంకర్, పట్టణ సిఐ తిరుమల్ గౌడ్, మేకల తిరుపతి, సొల్లు బాబు, ఖాజీపేట శ్రీనివాస్, చందుపట్ల జనార్ధన్,యూత్ నాయకులు చల్లూరి రాహుల్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ మిడిదొడ్డి రాజు, వేల్పుల రత్నం, వేల్పుల ప్రభాకర్, ఈశ్వర్ రెడ్డి, యండి అలీం, యండి(ఎస్ కె)జలీల్, యేముల పుష్పలత, యండి అఫ్సర్, యండి తౌసీఫ్, రియాజ్, బండారి సదానందం, శేఖర్, యువజన నాయకులు మేకల రాజు కుమార్, గోస్కుల నాగమణి-మదుకర్, జమదగ్ని, తుమ్మనపల్లి కుమార్, వెంకట్, ఇల్లందుల రమేష్, నడిగోటి రమేష్, సందీప్, చందు, బండ నవీన్, రేవంత్ సొల్లు సునితతో పాటు పూలే అంబేద్కర్ వాదులు మహిళ ఉపాధ్యాయురాల్లు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇండ్ల సర్వే సూపర్ చెకింగ్ చేసిన ఎంపీడీవో అనిల్ కుమార్

ధర్మసాగర్ డిసెంబర్ 3 (తెలంగాణ పత్రిక): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు పథకంలో భాగంగా ఇందిరమ్మ ఇండ్ల సర్వే రాష్ట్రవ్యాప్తంగా ప్రతి మండలంలోని మండల పరిషత్ అభివృద్ధి అధికారులకు ఇది వరకు తమ మండల పరిధిలోని గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్లకు సర్వే చేసినటువంటి జాబితా నుండి 5శాతం సూపర్ చెక్ చేయమని ఉత్తర్వులు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇదివరకు సర్వే చేసిన ఇందిరమ్మ ఇండ్ల సూపర్ చెకింగ్ ను శుక్రవారం ధర్మసాగర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి అనిల్ కుమార్ చేశారు. ధర్మసాగర్ గ్రామంలోని ఇందిరమ్మ ఇళ్లకు దరఖాస్తు చేసుకున్న వారి గృహాలను సందర్శించి గతంలో సర్వే చేసిన అధికారుల వివరాలు వాస్తవమా కాదా అని పూర్తి వివరాలు అడిగి తెలుసుకుంటూ రీ చెకింగ్ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో అనిల్ కుమార్ మాట్లాడుతూ రీ చెకింగ్ చేసిన ఇందిరమ్మ ఇండ్ల రిపోర్టును గవర్నమెంట్ కు సబ్మిట్ చేస్తామని తెలిపారు . ఈ కార్యక్రమంలో ధర్మసాగర్ ఎంపీడీవో అనిల్ కుమార్ గ్రామ పంచాయతీ సిబ్బంది బిల్ కలెక్టర్ ఆరూరి రాజు ఎలక్ట్రిషన్ సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.



## అంతర్జాతీయ కథల పోటీల్లో రామంచ విద్యార్థుల ప్రతిభ

చిన్నకోడూర్, జనవరి03,(తెలంగాణ పత్రిక) సిద్ధిపేట జిల్లా, చిన్నకోడూర్ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రామంచ విద్యార్థులు. తెలుగు భాష పరిరక్షణకు కెనడాలో ఉన్న తెలుగువారైనా చలవాడ జయశ్రీ,లక్ష్మీరాయవరపు తదితరులు నడిపిస్తున్న అంతర్జాతీయ పిల్లల మాస పత్రిక గడుగాయ్ ఆన్లైన్లో నిర్వహించిన సంక్రాంతి కథల పోటీల్లో పాల్గొని ప్రత్యేక బహుమతులకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు తెల్పి వారికి నగదు,ప్రశంసా పత్రాలు అందజేస్తారని తెలియజేస్తు... యస్. శృతి బి.ఐశ్వర్య,యస్.హిందు, ఆర్.అక్షిత(7 వ,తరగతి)బి.బ్లెస్సి (8 వ,తరగతి)ఇ.సాత్విక్,(9 వ తరగతి ), పి.వర్షిణి ,గాయత్రి(10వ తరగతి )విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు సత్తవ్వ ,ఉపాధ్యాయులు భాస్కర్, మల్లయ్య,నరేందర్,గంగాభవాని, శ్రీనివాస్, నిర్మల,సంతోషి, జమున గ్రామస్తులు అభినందించారు .




## ఘనంగా సావిత్రి భాయి పూలే జయంతి వేడుకలు

భీమారం జనవరి 03(తెలంగాణ పత్రిక ): భీమారం మండల కేంద్రంలోని ప్రయివేట్ పాఠశాల లో సావిత్రి భాయ్ పూలే 194వ జయంతి ని ఎల్ ఐ సి రేషవేణి శ్రీనివాస్ ఆధ్వర్యం లో మహిళా ఉపాధ్యాయి లను సన్మానించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ అనేక కష్టాలను ఎదురించి సమాజానికి సేవ చేయాలనే ఉద్దేశ్యంతో ఎంతో మందికి విద్యను అందించి మొదటి మహిళా ఉపాధ్యాయిరాలుగా సావిత్రి భాయ్ పూలే చరిత్ర లో నిలిచి పోయారు. ఎంతోమంది చదువుకొని మూఢ నమ్మకాలను లను వీడి అభివృద్ధి వైపు పాయనించాలని అన్నారు. మహిళల పేరు మీద ఒక పాఠశాలను స్థాపించారు. ఇలా స్థాపించిన ఈ పాఠశాల నే బాలికల కోసం స్థాపించిన మొట్టమొదటి పాఠశాల గా గుర్తించ బడింది. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాదాడి శ్రీధర్ , గుడిమల్ల సత్యం , కొమ్ము సురేందర్ , మహిళా ఉపాధ్యయరాల్లు గుగ్లోత్ బాలాజీ , పుట్ట అజయ్ , కొక్కుల నరేష్ తదితరులు పాల్గొన్నారు.




## నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్..

సుల్తానాబాద్,జనవరి-03 (తెలంగాణ పత్రిక) : సుల్తానాబాద్ మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ ఈ నెల 5,6 తేదీ ఆది,సోమవారం నిర్వహించడం జరుగుతున్నదని నెహ్రు యువ కేంద్రం వాలంటీర్ తెలిపారు. ఈ స్పోర్ట్స్ మీట్ లో కబడ్డీ, వాలీబాల్,బ్యాట్మెంటన్, రన్నింగ్ రేస్, షార్ట్ ఫుట్ క్రీడలు నిర్వహించనున్నారు. ఈ క్రీడల్లో విజేతలుగా నిలిచిన జట్టులకి 4000 రూపాయల విలువగల స్పోర్ట్స్ కిట్, మెడల్స్,సెంట్రల్ ప్రభుత్వం చే జారీ చేయబడ్డ సర్టిఫికెట్స్ ఇవ్వబడును. వివరాల కొరకు రేషవేణి మహేష్ (7993604489 సత్యనారాయణ(o91 93965 40067)సంప్రదించాలని తెలిపారు.

## కోదండ రామాలయంలో కుంకుమార్చన కార్యక్రమం

భీమారం జనవరి 03(తెలంగాణ పత్రిక ): భీమారం మండల కేంద్రంలోని కోదండ రామాలయంలో కుంకుమార్చన పూజ లు ఆలయ అర్చకులు కన్నయ్య, ప్రవీణ్ ఆచార్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రవీణ్చార్యులు మాట్లాడుతూ ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా కుంకుమార్చన పూజలు చేయడం ప్రతి సంవత్సరం ఆనందం గా జరిపిస్తామని ఆ దేవ దేవుని కృప కటాక్షాలు అందరి పైన ఉండాలని ఊరి ప్రజలు సుఖ శాంతులతో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమం లో మహిళా భక్తులు పెద్ద ఎత్తు పాల్గొన్నారు.




## సావిత్రి బాయ్ పులే జయంతి వేడుకలు

**- ఒక వీర వనిత**

**- పట్టభద్రుల %మీాజ% అభ్యర్థి జనార్ధన్ న్యాంతాబాద్**

కరీంనగర్ తెలంగాణ పత్రిక జనవరి 3బీ కరీంనగర్ కేంద్రంలో జనార్ధన్ మాట్లాడుతూ సావిత్రి బాయి పులే ఒక వీరనారి అని తను విద్యావ్యవస్థ కు మహిళా సాధికారతకు ఆమె చేసిన కృషి చిరస్మరణీయం అని. తను ధైర్యశాలి అని కులవ్యవస్థ కు పిత్రస్వామ్యనికి వ్యతిరేఖంగా పోరాటం చేశారు. తన జీవిత కాలం లో 52 పాఠశాల లను నిర్మించారు. మహిళల అభ్యున్నతి ధ్యేయం గా పని చేశారు.. దేశం లోని భర్త జ్యోతిరావు పూలే గారికి తనే దహన సంస్కారాలు చేసిన మొట్టమొదటి భారతీయ మహిళ. సత్యాసమాజ్ ను స్థాపించి ఎంతో మంది వితంతువులకు ఆశ్రయం ఇచ్చారు. ప్లేగు వ్యాధి ప్రబలిన తరుణం లో కొన్ని వేల మందికి నిర్భయ%శీ% గా సేవలందించి. అదే ప్లేగు వ్యాధితో తను ప్రాణాలు విడిచారు. వారి జయంతి సందర్భం గా ప్రభుత్వం మహిళ టీచర్స్ డే ప్రకటించడం హర్షణీయం అన్నారు. యువత, మహిళలు ఆమె స్పూర్తితో ముందుకు సాగాలని చెప్పారు. మహిళ ఉపాధ్యాలకి శాలువాతో సన్మానం చేసి వారి ఆశీర్వాదం తీసుకున్నారు. ఎప్పుడైతే విద్యార్థులు గురువులని తల్లితండ్రులను గౌరవిస్తారో అప్పుడే వారికి పూర్తి జ్ఞానం వస్తుంది అని చెప్పారు. ఈ కార్యక్రమం లో రామచంద్రారెడ్డి, కృష్ణ, మహేష్ ,శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## జూలపల్లి ఎస్సైగా సనత్ కుమార్

జూలపల్లి, జనవరి-03 (తెలంగాణ పత్రిక): పెద్దపల్లి జిల్లా కేంద్రం జూలపల్లి మండలం పోలీస్ స్టేషన్ ఎస్సైగా సనత్ కుమార్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి పౌరుడు బాధ్యతతో మెలగాలని,ఎవరికి అన్యాయం జరిగినా సహించేది లేదని అన్నారు.




## విద్యార్థులలో ఆత్మవిశ్వాసం పెంపొందించాలి...






**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**- కాఫీ విత్ టీచర్స్ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, జనవరి-03 (తెలంగాణ పత్రిక): ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులలో ఉపాధ్యాయులు ఆత్మవిశ్వాసం పెంపొందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ధర్మారం మండలాల ఉపాధ్యాయులతో నిర్వహించిన కాఫీ విత్ టీచర్స్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసి ప్రోత్సహించే ఉపాధ్యాయులు ప్రశంసనీయులని కలెక్టర్ అన్నారు. పాఠశాలకు హాజరైన విద్యార్థులలో ఉన్న ఆత్మ న్యూన్యత భావాన్ని తొలగించి వారిలో విశ్వాసం కలిగేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల మేలు కోసం ఉపాధ్యాయులు చేస్తున్న శ్రమ ను జిల్లా యంత్రాంగం గుర్తిస్తుందని, బాగా పని చేసే ఉపాధ్యాయులకు సిబ్బందికి జిల్లా యంత్రాంగం ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి మాధవి, జిల్లా అకాడమిక్ అధికారి పీఎం షేక్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారికి నిత్యకళ్యాణం

మఠంపల్లి,జనవరి3(తెలంగాణ పత్రిక) సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం మట్టపల్లి మహాక్షేత్రం నందు శుక్రవారం శ్రీ స్వామి వారికి నిత్య కళ్యాణం దేవాలయ అర్చకులు తూమాటి రామాచార్యులు, పద్మనాభా చార్యులు, లక్ష్మీనరసింహ మూర్తి, ఆంజినేయచార్యులు వార్లచే శాస్త్రోతముగా నిర్వహించబడినది.



## కొత్త రైల్వే లైన్ పై ఫుట్ పాత్ బ్రిడ్జి ఏర్పాటు చేయాలి..

**- రైల్వే అధికారులకు వినతిపత్రం**

హుజురాబాద్ జనవరి 03 (తెలంగాణ పత్రిక)జమ్మికుంటలో నూతనంగా ఏర్పాటు చేయబడిన రైల్వే లైన్ పై ఫుట్ ఫాత్ బ్రిడ్జ్ సౌకర్యం లేనందున జమ్మికుంట పరిసర ప్రాంతాల నుండి వచ్చే 50 గ్రామాల ప్రయాణికులు రైల్వే స్టేషన్ పరిసర ప్రాంత ప్రజలు అనగా కొత్తపల్లి గ్రామ ప్రజలు జమ్మికుంటకు రాకపోకలకు ప్రమాదకరమైన పరిస్థితి ఏర్పడిందని ఈ సమస్య పరిష్కారానికై రామగుండం దక్షిణ మధ్య రైల్వే ఏడిఈఎన్ అధికారికి రైల్వే బోర్డు మెంబర్ అనుమాస శ్రీనివాస్ వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో దూడం శ్రీనివాస్, ఎలుగూరి రమేష్, తదితరులు ఉన్నారు...



## మహిళా ఉపాధ్యాయురాలు వినీలకు ఘన సన్మానం

కోటగిరి (తెలంగాణ పత్రిక) జనవరి 3.కోటగిరి మండలంలోని కొత్తపల్లి ప్రభుత్వ ప్రాథమికొన్నత పాఠశాలలో సావిత్రిబాయి పూలే 194వ. జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ జయంతిని పురస్కరించుకొని మహిళ ఉపాధ్యాయురాలు వినీలకు పాఠశాల ఉపాధ్యాయ బృందం గ్రామ యువకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం సందర్భంగా పలువురు మాట్లాడుతూ... ఆమెకు జాతీయ మహిళా ఉపాధ్యాయుల దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ ఘనంగా సత్కరించారు. భారతదేశంలోని మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా సావిత్రిబాయి పూలే ఎంపికై దళిత బహుజన స్త్రీ జనోద్ధ రణకు మహిళ విద్యకు తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప త్యాగారాలు అని పేర్కొన్నారు ....సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఆమెను యువకులు స్మరించుకున్నారు. మహిళల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకొని మహిళలకు చదువు నేర్పించిన తల్లి సావిత్రిబాయి పూలే అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ ఉపాధ్యాయులు సంతోష్ వినోద్ నాగరాజు మాజీ వార్డ్ మెంబర్ పుప్పల రవికుమార్ సాయిరాం శంకర్ రేణి సాయిలు పల్లపు రాజు తదితరులు పాల్గొన్నారు.



# మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా?





### -కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
### -వేములవాడ బీసీ సంక్షేమ హాస్టల్ ఆకస్మిక తనిఖీ

వేములవాడ, జనవరి03,(తెలంగాణ పత్రిక )రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా? అని విద్యార్థులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆరా తీశారు. వేములవాడ పట్టణంలోని బీసీ సంక్షేమ హాస్టల్ ను శుక్రవారం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా హాస్టల్ లోని విద్యార్థుల వసతి గదులు, ఆవరణ, పరిసరాలు, స్టోర్ రూం, కిచెన్ గదిని పరిశీలించారు.డిప్లొమా పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులతో మాట్లాడారు. రోజూ మెనూ ప్రకారం భోజనాలు అందిస్తున్నారా? అని ఆరా తీశారు. రానున్న పరీక్షలకు ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని సూచించారు. ప్రతి సబ్జెక్టుపై పట్టు సాధించాలని పేర్కొన్నారు. హాస్టల్ లో ఎందరు విద్యార్థులు ఉంటున్నారో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ లక్ష్మీనారాయణను అడగగా, 97 మంది విద్యార్థులు ఉంటున్నారని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. నిత్యం విద్యార్థులతో ఆయా పాఠ్యాంశాలు చదివించాలని, రాయించాలని పేర్కొన్నారు.

# పట్టణంలో 16వ వార్డులో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే సంజయ్

జనవరి 3 (తెలంగాణ పత్రిక) జగిత్యాల పట్టణంజగిత్యాల పట్టణ 16వ వార్డు లో 20 లక్షల నిధులతో,1వ వార్డులో 20 లక్షల నిధులతో సీసీ రోడ్డు,డ్రైనేజీ అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ ,వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్,కమిషనర్ చిరంజీవి,స్థానిక కౌన్సిలర్ లు కూతురు రాజేష్, కూసరి అనిల్,వార్డు నాయకులు,తదితరులు పాల్గొన్నారు.



# మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా సావిత్రిబాయి పూలె జయంతి ఘనంగా నిర్వహించారు...

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, జనవరి 03, (తెలంగాణ పత్రికసావిత్రిబాయి ఆశయాల సాధనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్, అన్నారు. శేరిలింగంపల్లి డివిజన్ లోగల సురభి కాలనీ ఎంపిపిఎస్ పాఠశాలలో సామాజిక ఉద్యమకారిణి సావిత్రిభాయి పూలె గారి జయంతిని పురస్కరించుకుని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంను మదర్ సేవ సమితి ట్రస్ట్ ఛైర్మెన్ బద్దం కొండల్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్, ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపిపిఎస్ పాఠశాల మహిళా ఉపాధ్యాయులకు కార్పొరేటర్ శాలువా కప్పి, పూలమాల వేసి ఘనంగా సత్కరించారు కార్పొరేటర్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలె ఆశయాల సాధనకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కట్టుబడి ఉందని కార్పొరేటర్ పేర్కొన్నారు,భారతీయ సమాజంలో గొప్ప మార్పులకు సావిత్రిబాయి పూలే పునాది వేశారని, మహిళా విద్యకు ప్రాధాన్యత కల్పించారని, అణచివేతకు గురైన వర్గాలకు న్యాయం అందించేందుకు జీవితాన్ని అర్పించారని కొనియాడారు, రాష్ట్ర ప్రభుత్వం ఆడబిడ్డలకు అన్ని రంగాల్లో ఉద్యోగ అవకాశాలను కల్పించేందుకు వీలుగా వారిలో నైపుణ్యాల వృద్ధికి పలు కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు,మహిళలను విద్యావంతులను చేయడానికి సావిత్రిబాయి పూలె ఎంతో శ్రమించారని ఆమె త్యాగానికి, కృషికి గుర్తింపుగా రాష్ట్రవ్యాప్తంగా సీఎం ఆదేశాల మేరకు మహిళా టీచర్లు సావిత్రిబాయి జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ఏటా జరుపుకోవాలని కార్పొరేటర్ పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో పాపిరెడ్డి కాలనీ మదర్ సేవా సమితి ట్రస్ట్ చైర్మన్ బద్దం కొండల్



రెడ్డి, కేంద్ర సాహిత్య పురస్కార అవార్డు గ్రహిత ప్రొఫెసర్ పసునూరి రవీందర్, ఎంపిపిఎస్ పాఠశాల హెచ్ఎం పాండురంగ రెడ్డి, వార్డ్ మెంబర్ శ్రీకళ, ఎంపిపిఎస్ మాజీ ఎస్ఎంసీ ఛైర్మెన్ బస్వరాజ్, దేవదాస్, సురభి కాలనీ ప్రెసిడెంట్లు చంద్రశేఖర్, వెంకట్ రెడ్డి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అశ్రఫ్, మౌనిక, వనిత, మాధవి, విజయ, మహేశ్వరి, మల్లికాంబ, పూజిత, మరియు వేణు, గోపాల్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, షఫీ, ఎంకొండల్ రెడ్డి, కుమార్, ప్రవీణ్, రమణ రెడ్డి, నరసింహ, తుకారామ్ తదితరులు పాల్గొన్నారు..

# కొమురవెల్లి మల్లన్న స్వామి వారిని దర్శించుకున్న రాగం దంపతులు..

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, జనవరి 03, (తెలంగాణ పత్రిక)కొమురవెల్లి,శ్రీశ్రీశ్రీ కొమురవెల్లి మల్లన్న స్వామి వారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్న శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్,మాజీ స్టేట్ సోషల్ వెల్ఫేర్ బోర్డ్ ఛైర్పర్సన్ రాగం సుజాత యాదవ్, అనంతరం ఆలయ అర్చకులచే భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి మల్లన్న స్వామి ఆశీస్సులు అందుకున్నారు,అనంతరం కొండపోచమ్మ అమ్మవారిని దర్శించుకున్నానీ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీశ్రీశ్రీ కొమురవెల్లి మల్లన్న స్వామిని కుటుంబ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించడం చాలా ఆనందాన్ని అందించిందన్నారు, సకాలంలో వర్షాలు కురిసి పాడిపంటలతో తలతూగాలని మొక్కుకున్నట్లు తెలిపారు, రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ప్రార్థించారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన నాయకులు రాగం అనిరుధ్ యాదవ్, ఆనంద్ యాదవ్,



రాగం అభిషేక్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్, ప్రతాప్ యాదవ్, నర్సింలు యాదవ్, మహేష్ యాదవ్, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, గోపాల్ యాదవ్, నయీమ్, వినయ్, నదీమ్, గణేష్, విజయ్ సింగ్ మరియు రాగం వారి బంధువులు తదితరులు పాల్గొన్నారు..

# జమాతే ఇస్లామీ ఇ హింద్ ఆధ్వర్యంలో కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సంజయ్

జనవరి 3 (తెలంగాణ పత్రిక) జగిత్యాల పట్టణంజగిత్యాల పట్టణ జమాతే ఇస్లామి ఇ హింద్ కార్యాలయం లో జమాతే ఇస్లామి ఇ హింద్ ఆధ్వర్యం లో 9వ ఉచిత కుట్టు మిషన్ల శిక్షణ ప్రారంభోత్సవ కార్యక్రమం లో పాల్గొన్న జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్,మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ .అనంతరం 2025 క్యాలండర్,డైరీ ఆవిష్కరణ చేశారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గోలి శ్రీనివాన్,మహిళలు,వైనార్టీ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.



# సావిత్రి బాయి పూలే ఆశయ సాధనకు కృషి





### -కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
### -ఘనంగా సావిత్రి బాయి పూలే జయంతి

సిరిసిల్ల, జనవరి 03,(తెలంగాణ పత్రిక)రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల పట్టణంలోని సావిత్రి బాయి పూలే ఆశయ సాధనకు ప్రభుత్వం కృషి చేస్తున్నదని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పేర్కొన్నారు. సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఆమె చిత్రపటానికి కలెక్టర్, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ జిల్లా అధికారులతో కలిసి శుక్రవారం పూల మాలలు వేసి, నివాళులర్పించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడారు. మహిళల విద్యకు ఆద్యురాలిగా నిలిచి, సమానత్వానికి పోరాడారని వివరించారు. పూలె దంపతుల సేవలను త్యాగాలను గుర్తు చేసుకున్నారు. భారత సమాజంలో చారిత్రాత్మకమైన మార్పుకు సావిత్రిబాయి పూలే పునాది వేశారన్నారు. ఇక్కడ జిల్లా విద్యాధికారి జగన్ మోహన్ రెడ్డి, ఆయా శాఖల ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విజ్ఞాన వికాస కేంద్రంలో చదువుల తల్లి సావిత్రిబాయి పూలే జయంతి..

హుజూరాబాద్ జనవరి 03 (తెలంగాణ పత్రిక)మానవ వికాస వేదిక ఆధ్వర్యం లో తేదీ 03 -01 -2025 రోజున మహాత్మ జ్యోతిబాపూలే సతీమణి సావిత్రిబాయి పూలే జన్మదిన సందర్భంగా శుక్రవారం రోజు విజ్ఞాన వికాస కేంద్రంలో సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాల వేసి జయంతి కార్యక్రమం నిర్వహించారు. తర్వాత వారు మాట్లాడుతూ ఆనాటి కాలంలో బ్రాహ్మణ భావాజాలం కలిగి ఉన్న వారందరూ స్త్రీలను విద్యకు దూరంగా ఉంచిన కాలంలో స్త్రీలు చదివితే పురుషులకు నష్టం జరుగుతుందని చెప్పిన కాలం అది మహాత్మ జ్యోతిరావు పూలే తన సతీమణి అయిన సావిత్రిబాయి పూలే కి చదువు నేర్పించి అప్పుడు పాఠశాల ఏర్పాటు చేసి స్త్రీలను చదువుకోడానికి రమ్మన్నప్పుడు ఆచారానికి విరుద్ధమని వారు రాని సమయంలో నా భార్య చదివితే నాకేం కాలేదు కదా అని చెప్పి మీరు కూడా విద్య నేర్చుకోవాలని విద్యావంతులు కావాలని చెప్పి మొట్టమొదటి మహిళా టీచర్ గా సావిత్రిబాయి పూలే ద్వారా స్త్రీలకు చదువు నేర్పించడం జరిగింది. కొంతమంది బ్రాహ్మణులు ఆమెను అనేక విధాలుగా అవమానపరుస్తూ ఎన్ని ఇబ్బందులు పెట్టిన వారికి విద్యను బోధించడం జరిగింది. అలాంటి మహనీయురాలు యొక్క జయంతి శుక్రవారం రోజు జరుపుకోవడం గర్వకారణంగా ఉందని పలువురు నాయకులు కొనియాడారు శుక్రవారం రోజు రాష్ట్ర ప్రభుత్వం క్యాబినెట్లో చదువుల తల్లి సావిత్రిబాయి పూలే జన్మదిన సందర్భంగా ఉమెన్స్ డే గా సెలవు ప్రకటించడం రాష్ట్ర ప్రభుత్వానికి



ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూనినాదలతో జన్మదిన కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మానవ వికాస వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రొంటాల బుచ్చయ్య, సమన్వయకర్తగా మరియు కొంకటి స్వామి, జిల్లా ఉపాధ్యక్షులు మానవ వికాస వేదిక,మోలుగూరి ప్రభాకర్ మాజీ జెడ్పిటిసి, హుజురాబాద్,కల్వాల మల్లయ్య ఎం ఆర్ పి ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు,మారేపల్లి శ్రీనివాస్ ఎం ఆర్ పి ఎస్ నాయకులు,ఎండి రఫీ అడ్వకేట్,నారాయణ ఎలా బోతారం,రొంటాల రాజ్ కుమార్ హుజరాబాద్, ఎం అశోక్ వెనుకపల్లి, భోగం రమేష్ జిల్లా అధ్యక్షులు మానవ వికాస వేదిక కరీంనగర్, ఇల్లందుల రమేష్ అంబేద్కర్ నాయకులు, తదితరులు పాల్గొని పూలతో జన్మదిన కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

# ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, జనవరి,03)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల కేంద్రంలోని యువత ఈ రోజు సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఫోటోకు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు అనంతరం వాళ్ళు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే, బాల్య వివాహాలపై అలుపెరుగని పోరాటం చేసిన శివంగి,స్త్రీ విద్యాభివృద్ధి, హక్కుల కోసం తపించిన తపస్వి, మహిళా సాధికారత కోసం అహరహారం శ్రమించిన ధీశాలి జీవితమంతా స్త్రీ విద్యకై వెచ్చించిన చైతన్య శీలిదేశంలోనే తొలి బాలికల పాఠశాలను ప్రారంభించిన తొలి మహిళా ఉపాధ్యాయురాలు, సంఘ సంస్కర్త శ్రీమతి సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా బోయినిపల్లి మండలం లోని యువకులు ఘనంగా నివాళులు అర్పించారు.



# మండల కేంద్రంలో 50 పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేయాలి...

### -మండల సిపిఎం పార్టీ శాఖ డిమాండ్.
### -మండల రెవెన్యూ అధికారి కి వినతి పత్రం అందజేత.

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, జనవరి, 03)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల కేంద్రంలో పేద ప్రజల ఆరోగ్యలను దృష్టిలో పెట్టుకొని సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా 50 పడకల ఆసుపత్రిని ఏర్పటు చేయాలి. ఎందుకంటే ఈ మండలంలో ఉన్న 23 గ్రామాల ప్రజలకు సరైన వైద్యం అందుబాటులో లేక దూరప్రాంతాలకు వెళ్లలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఏదైనా సంఘటన జరిగిన, ఏదైనా రోగం వచ్చిన ప్రతి చిన్న సమస్యకు వేములవాడ, సిరిసిల్ల, కరీంనగర్ వెళ్లే అందుబాటులో లేని పరిస్థితులు ఏర్పడుతున్నాయి. అందుచేత ఈ చుట్టూ పక్కల గ్రామాల ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా బోయినిపల్లి మండల కేంద్రంలో 50 పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేస్తే మండల ప్రజలకు ఎంతో సౌకర్యంగా,ఉంటుంది మండల ప్రజలకు అందుబాటులో ఉంటుంది. మండల కేంద్రం అభివృద్ధి అయ్యేఅవకాశం కూడా ఉంటది కాబట్టి, మండల రెవెన్యూ అధికారి ప్రభుత్వం దృష్టికి, కలెక్టర్ దృష్టికి, మరియు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం,దృష్టికి తీసుకువెళ్లి సాధ్యమైనంత త్వరలో అభివృద్ధిలో భాగంగా 50, పడకల ఆస్పత్రిని ఏర్పాటు చేయాలని



మండల పేద ప్రజల పక్షాన మండల సిపిఎం పార్టీ శాఖ ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో మండల సిపిఎం పార్టీ కన్వీనర్ గురిజాల శ్రీధర్, మరియు పార్టీ మండల నాయకులు సింగిరెడ్డి శంకర్, అనుముల రవి, ఆవుల రాములు, కదుదుల రవి, సింగిరెడ్డి మల్లయ్య, తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా సావిత్రిబాయి పులే జయంతి వేడుకలు

తంగళ్ళపల్లి తెలంగాణ పత్రిక జనవరి 03రాజన్న సిరిసిల్ల జిల్లాతంగళ్ళపల్లి మండలం సారంపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం సావిత్రిబాయి పులే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ప్రతిభా పోటీలు నిర్వహించారు.ఇట్టి పోటీలలో గెలుపొందిన విద్యార్థులైన గుగ్గిళ్ళ శ్రీనిక, విహాన్, రిషిత, శ్రీ విద్య లకు బహుమతులు అందజేశారు. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజేష్, ఉపాధ్యాయురాలు ప్రశాంతి,వివో రేణుకా,పంచాయితీ కార్యదర్శి సమీర్,అంగన్వాడీ టీచర్లు ప్రభమ్మ,కవిత మరియు విద్యార్థుల తల్లి తండ్రులు పాల్గొన్నారు.



# విద్యార్థుల అభ్యున్నతికి చిత్తశుద్ధితో పని చేయాలి



-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- ప్రతి మండలం నుంచి ఒక ఉపాధ్యాయురాలికి సన్మానం
- ఘనంగా జరిగిన మహిళ ఉపాధ్యాయురాల దినోత్సవం వేడుకలు



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, జనవరి-03 (తెలంగాణ పత్రిక): ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థుల అభ్యున్నతికి చిత్తశుద్ధితో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా నిర్వహించిన వేడుకల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష కార్యక్రమాన్ని సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా మహిళా ఉపాధ్యాయుల దినోత్సవం గా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని, ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ప్రతి మండలం నుంచి ఒక మహిళా ఉపాధ్యాయులను ఎంపిక చేసి వారిని సత్కరించుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. బాలికల విద్య కోసం సావిత్రిబాయి పూలే చాలా కృషి చేశారని, దేశంలోనే మొట్టమొదటిసారిగా మహిళల విద్య కోసం ప్రత్యేకంగా పాఠశాలలు ప్రారంభించారని అన్నారు. సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో మనం ప్రభుత్వ పాఠశాలలకు వచ్చే విద్యార్థుల అభ్యున్నతి కోసం కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. విద్యార్థులలో విద్యా ప్రమాణాలు పెంచే దిశగా ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని అన్నారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలలోని మహిళా ఉపాధ్యాయులను జిల్లా కలెక్టర్ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, జిల్లా సమగ్ర శిక్ష సమన్వయకర్త పిఎం షేక్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళా చైతన్య హక్కుల పోరాటాలకు దిక్సూచి సావిత్రిబాయి పూలే

-ఏ ఐ ఎఫ్ డి డబ్ల్యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంగల రాగసుధ
-ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుక



నర్సంపేట జనవరి 3( తెలంగాణ పత్రిక ప్రతినిధి) పెట్టుబడి దారి పురుషాధిక్య పాశ్చాత్య పాలక సమాజంలో లింగ వివక్షకు వ్యతిరేకంగా మహిళ చైతన్యానికి హక్కుల ఉద్యమాలకు దిక్సూచిగా అమరజీవి సావిత్రిబాయి పూలే నిలిచారని అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సమాఖ్య (ఏ ఐ ఎఫ్ డి డబ్ల్యు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంగల రాగసుధ అన్నారు. సావిత్రిబాయి పూలే చైతన్యాన్ని ఆదర్శాలను త్యాగాలను పునికి పుచ్చుకొని మహిళా లోకం వివక్షత లేని సమాజం కోసం నడుం బిగించాలని పిలుపునిచ్చారు. ఈరోజు మహిళా ఉద్యమ చైతన్య గీతిక, వివక్షత లేని సమాజ స్వప్నిక అమరజీవి శ్రీమతి సావిత్రిబాయి పూలే 194వ జయంతిని పురస్కరించుకొని ఎంసిపిఐ(యు), ఏఐఎఫ్డిడబ్ల్యు ఆధ్వర్యంలో నర్సంపేట పట్టణంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వంగల రాగసుధ మాట్లాడుతూ... ఆనాటి రాచరికపు సమాజంలో మహిళలపై ఉన్న అనైతిక వివక్షతలను ఆంక్షలకు వ్యతిరేకంగా మహిళలను మేల్కొల్పేందుకు తను ఇంట్లో నుంచి బయటికి వచ్చి చదువుకొని మహిళలకు స్వేచ్ఛ కావాలని మహిళ లోకాన్ని చైతన్య పరిచేందుకు తొలి ఉపాధ్యాయురాలిగా తన శక్తివంచన లేకుండా అనేక అవమానాలను దాటుకొని తన భర్త మహాత్మ జ్యోతిరావు పూలే ప్రోత్సాహంతో మహిళా చైతన్యాన్ని కల్పించిన గొప్ప ఉద్యమకారిణి సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. సావిత్రిబాయి పూలే త్యాగాలను ఆదర్శాలను ఉనికిపుచ్చుకొని మహిళలను అణిచివేస్తున్న ప్రస్తుత దోపిడి పాలకులకు విధానాలకు వ్యతిరేకంగా లింగ వివక్షత లేని సమాజం కోసం రాజకీయాలకతీతంగా మహిళా లోకం ఐక్యంగా ముందుకు సాగి ఉద్యమాలను బలోపేతం చేయాలని మహిళను అణగద్రొక్కి అనచివేసే మనువాద పాలకులకు పాశ్చాత్య సంస్కృతికి వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాలలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. సావిత్రిబాయి పూలే జీవితాన్ని ఆమె అనుసరించిన త్యాగాలను ఆదర్శాలను ప్రతి మహిళకు తెలిసే విధంగా కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు చొప్పరి పద్మ, హరిత, అనిత, బిందు, పద్మ, ప్రియాంక, అరుణ, మైరుణ, పుష్ప, విజయ, లక్ష్మి, భవాని, సాంబ, లావణ్య వెన్నెల తదితరులు పాల్గొన్నారు.

# భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే

-మోకుదెబ్బ రమేష్ గౌడ్



నర్సంపేట జనవరి 3( తెలంగాణ పత్రిక ప్రతినిధి)భారతదేశ తొలి ఉపాధ్యాయురాలు, సంఘ సంస్కర్త సావిత్రి జ్యోతిబాయి పూలే అని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ అన్నారు. నర్సంపేట పట్టణంలో సావిత్రి బాయి పూలే 194 వ జయంతి కార్యక్రమం శుక్రవారం జరిగింది. మొదట సావిత్రి బాయి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం రమేష్ గౌడ్ మాట్లాడుతూ... దేశాభివృద్ధి జరగాలంటే అక్షరాస్యతతోనే సాధ్యమని అలుపెరుగని పోరాటం చేసిన వీర వనిత సావిత్రి బాయే నన్నారు. పెళ్ళికి ముందు నిరక్షరాస్యులైన సావిత్రి బాయి భర్త జ్యోతి బాపులే తో కలిసి కులం, మతం అనే తేడా లేకుండా అన్ని కులాల మహిళలకు విద్యా బోధన చేశారన్నారు. మహిళల పట్ల జరుగుతున్న అన్యాయాల్ని, మూఢ నమ్మకాల్ని ఎలా వ్యతిరేకించాలో మహిళల్ని చైతన్య పరిచిన దీశాలి అన్నారు. సావిత్రి బాయి పూలే కృషి ఫలితంగా ప్రస్తుత సమాజంలో మహిళా అభ్యున్నతి, అభివృద్ధి పొందిందని చెప్పడంలో అతిశయోక్తి లేదన్నారు. పూణే ప్రభుత్వం సావిత్రి బాయి పేరిట ఒక పోస్టల్ స్టాంప్, విశ్వ విద్యాలయానికి ఆమె పేరు పెట్టడం, ఆమె జన్మదినమైన జనవరి 3 న మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించి అధికారికంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. సావిత్రి బాయి పూలే బాటలో ప్రతి ఒక్కరు నడిచి దేశాభివృద్ధికి పాటుపడాలని రమేష్ గౌడ్ పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమం లో జాతీయ బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు సొల్తీ సారయ్య గౌడ్, సొల్తీ సాంబయ్య గౌడ్,గండు రవి గౌడ్, సొల్తీ రవి గౌడ్, నీలారపు నరేందర్, సాంబరాతి మల్లేశం, గుంటి ప్రకాష్,గడ్డం శ్రీనివాస్,సొల్తీ మధు గౌడ్,మనోహర్ గౌడ్,నాగరాజు,రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# సావిత్రి బాయి పూలే ఆశయ సాధనకు కృషి జిల్లా కలెక్టర్ బి, సత్య ప్రసాద్...



జనవరి 3 (తెలంగాణ పత్రిక) జగిత్యాల పట్టణం సావిత్రి బాయి పూలే ఆశయ సాధనకు ప్రభుత్వం కృషి చేస్తున్నదని కలెక్టర్ పేర్కొన్నారు. సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఆమె చిత్రపటానికి కలెక్టర్, అదనపు కలెక్టర్ హాజరై ముందుగా జ్యోతి ప్రజ్వలన చేశారు. జిల్లా అధికారులతో కలిసి శుక్రవారం పూల మాలలు వేసి, నివాళు లర్పించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడారు. మహిళల విద్యకు ఆద్యురాలిగా నిలిచి, సమానత్వానికి పోరాడారని వివరించారు. పూలె దంపతుల సేవలను త్యాగాలను గుర్తు చేసుకున్నారు. భారత సమాజంలో చారిత్రాత్మకమైన మార్పుకు సావిత్రిబాయి పూలే గారు పునాది వేశారన్నారు. అనంతరం మహిళ ఉపాధ్యాయులకు మండల ఎంఈఓ లకు సావిత్రిబాయి పూలే జయంతి పురస్కరించుకొని వారికి ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టరు బి ఎస్ లత,ఏవో, హన్మంతు రావ్, ఎస్సీ వెల్ఫేర్ రాజు కుమార్, డిఇఓ, రాము, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పిల్లోని గుడలో సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలు



శంషాబాద్ ప్రతినిధి, జనవరి 03, తెలంగాణ పత్రిక..పిల్లోనిగూడ ప్రైమరీ స్కూల్లో భారతదేశ తొలి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలేజయంతి సందర్భంగా వారి ఫోటోలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పిల్లోని గూడ గ్రామ సీనియర్ నాయకులు జూర్కి రమేష్ పటేల్ మాట్లాడుతూ పూలే దంపతులు మనువాద వ్యవస్థకు వ్యతిరేఖంగా స్త్రీలకు విద్యను అందించారని 1848 లోనే షేక్ ఫాతిమా సహకారంతో మొట్టమొదటి మహిళా పాఠశాలను స్థాపించారన్నారు . మహిళలకు మొట్టమొదటిగా విద్యను అందించడమే కాకుండా, బాల్యవివాహాల నిర్మూలన, వితంతు పునర్వివాహాలు వంటి అనేక కార్యక్రమాల ద్వారా మహిళలకు స్వేచ్ఛను అందించి వారి అభ్యున్నతికి కృషి చేశారన్నారు, నేడు మహిళలు అన్ని రంగాలలో ముందు ఉండడానికి కారణం పూలే దంపతులే అని అన్నారు. రాబోయే రోజుల్లో మహిళలు మాత సావిత్రిబాయి పూలే గారి అడుగుజాడల్లో నడిచి తెలంగాణ రాష్ట్రంలో బహుజన రాజ్యాధికారం కొరకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలోఉపాధ్యాయులు కిషోర్ సరితటీచర్ ,రమేష్ నరసిహజుర్కిరమేష్పటేల్. మహేష్. బాలు. రమేష్. యాదయ్య. తదితరులు పాల్గొన్నారు.

# కళాజాత అయోడిన్ పై అవగాహన...

-ఆశీర్వాద్ స్మార్ట్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఫర్ గ్లోబల్ డెవలప్ మెంట్ వారి ఆధ్వర్యంలో



గంబిరావుపేట తెలంగాణ పత్రిక జనవరి 03రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రం తోపాటు వివిధ గ్రామాలలో ఆశీర్వాద్ స్మార్ట్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఫర్ గ్లోబల్ డెవలప్మెంట్ స్వచ్ఛంద సంస్థ ద్వారా కళాజాత ప్రోగ్రాం నిర్వహించి అయోడిన్ లోపం ద్వారా యుక్త వయస్సు మహిళల్లో పిల్లల్లో మందబుద్ధి శారీరక ఎదుగుదల లోపిస్తుందని గాయిటర్ థైరాయిడ్ వంటి రుగ్మతలు వస్తాయని అందుకు గర్భవతులు పాలిచ్చే తల్లులు విద్యార్థులు అయోడిన్ ఉన్న సీ ఫుడ్ అయినటువంటి చేపలు రొయ్యలు మరియు కూరగాయలు పాలు నాణ్యమైన పౌష్టిక ఆహారం మంచి భోజనం తీసుకోవాలని కళాజాత ప్రోగ్రాం ద్వారా వివరించారు ఇట్టి కార్యక్రమంలో మండల కోఆర్డినేటర్ సంగీత మరియు రాయల ఓంకార్ కళాజాత బృందం గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన గడ్డం శేఖర్ యాదవ్..



శంషాబాద్ ప్రతినిధి, జనవరి03, తెలంగాణ పత్రిక..తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని శంషాబాద్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్ శుక్రవారం నాడు మర్యాదపూర్వకంగా ఆయన నివాసంలో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడిన వారికి తగిన ప్రాధాన్యం లభిస్తుందని తెలియజేయగా స్థానిక సమరంలో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని ముఖ్యమంత్రికి గడ్డం శేఖర్ యాదవ్ తెలియజేశామన్నారు.

# గోక లీలావతి ముగ్గుల పోటీల పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



నర్సంపేట జనవరి 3( తెలంగాణ పత్రిక ప్రతినిధి)గోక లీలావతి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ముగ్గుల పోటీల పోస్టర్ ఆవిష్కరించిన నర్సంపేట ఎమ్మెల్యే పెద్దలు దొంతి మాధవరెడ్డి .ముగ్గుల పోటీల పోస్టర్ ఆవిష్కరించిన అనంతరం ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ... గోక లీలావతి ట్రస్ట్ చైర్మన్ గోక వినోద్ బాబు, స్వప్న దంపతుల సమక్షంలో ముగ్గుల పోటీల పోస్టర్ నుఆవిష్కరించడంజరిగిందనిఅన్నారు.నర్సంపేట పట్టణంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా గత పది సంవత్సరాలుగా గోక లీలావతి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి 2025 ముగ్గుల పోటీల్లో స్థానిక మహిళలు ఉత్సాహంగా పాల్గొని ముగ్గుల పోటీలను విజయవంతం చేయాలని కోరారు. ఇలాంటి మంచి కార్యక్రమాలను మన నియోజకవర్గ పరిధిలో గత పదేళ్లుగా నిర్వహిస్తున్న గోక లీలావతి ట్రస్ట్ చైర్మన్ గోక వినోద్ బాబు, స్వప్న, దంపతులను గోక లీలావతి ట్రస్ట్ అధ్యక్షులు గోక రామస్వామి గార్లను అభినందించారు..

# ముస్తాబాద్ న్యూ ప్రెస్ క్లబ్ లో అధ్యక్షుల ఎన్నిక...


-న్యూ ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా జింక పవన్ ఏకగ్రీవం



ముస్తాబాద్ జనవరి 03 (తెలంగాణ పత్రిక)ముస్తాబాద్ మండల న్యూ ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక సమావేశం ఏర్పాటు చేసుకొని అధ్యక్షులుగా జింక పవన్ ను ఏకగ్రీవంగా సభ్యులు ఎన్నుకున్నారు ఈ సందర్భంగా అధ్యక్షులు పవన్ మాట్లాడుతూ తోటి పాత్రికేయులు నాపై నమ్మకంతో నన్ను అధ్యక్షులుగా ఎన్నుకున్నందుకు సంఘ సభ్యులకు కృతజ్ఞతలు తెలుపుతూ సమాజంలో జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి ప్రభుత్వం నుంచి అందే ఫలాలను జర్నలిస్టుల అందరికీ అందేలా కృషి చేస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో పాత్రికేయులు చింతల మహేశ్ , కొమ్ము బాబు ,కస్తూరి వెంకటరెడ్డి , రమేష్ , దొంతుల దినేష్ , తుపాకుల సంతోష్ , తదితరులు పాల్గొన్నారు.

# ముగ్గురు బాలికలు నవీపేట్ లో మిస్సింగ్

- ఒకరి ఆచూకీ లభ్యం, మరో ఇద్దరి ఆచూకీ కొరకు గాలింపు.



బోధన్ నియోజకవర్గం ప్రతి నిధి జనవరి 03 ( తెలంగాణ పత్రిక )బోధన్ నియోజకవర్గం లోని నవీపేట్ మండల కేంద్రం లో ముగ్గురు బాలికలు అదృశ్యం అయ్యారు. అక్కడే ఉన్న గర్ల్స్ హై స్కూల్ లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థినిలు స్కూల్ కి వెళ్లి వస్తాము అని వెళ్లగా సాయంత్రం సమయం తిరిగి ఇంటికి రాలేదు. కుటుంబ సభ్యులు గాలించి స్థానిక పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చెయ్యగా స్పందించిన ఎస్సై వినయ్ కుమార్ దర్యాప్తు చేసి ఒక్కరి ఆచూకీ కనుగొన్నారు మరో ఇద్దరి కొరకు ముమ్మర దర్యాప్తు చేస్తున్నాము అన్నారు.

## జడ్.పి.హెచ్.ఎస్. మాధవాపురంలో మహిళా ఉపాధ్యాయ దినోత్సవ సంబరాలు





మహబూబాబాద్ ప్రతినిధి, జనవరి 3( తెలంగాణ పత్రిక)భారతదేశ మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే 194వ జయంతి సందర్భంగా జడ్.పి.హెచ్.ఎస్ మాధవాపురం పాఠశాలలో మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంకా బద్రి నారాయణ సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పాఠశాల మహిళా ఉపాధ్యాయులు వి. స్నేహలత (ఎస్ ఏ.బయాలజీ), పి. రమాదేవి (ఎస్ ఏ. తెలుగు) బి. సౌభాగ్య (ఎస్జీటీ), ఎన్. హైమావతి(ఎస్జీటీ), ఎం.మమత(ఎస్జీటీ) లను శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు .ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంకా బద్రి నారాయణ మాట్లాడుతూ, " సావిత్రిబాయి పూలే ని ఆదర్శంగా తీసుకొని ప్రతి విద్యార్థిని చక్కగా చదువుకొని జీవితంలో గొప్ప స్థానానికి ఎదగాలని మరియు తమ చుట్టూ ఉన్న వాళ్ళని విద్యావంతులను చేయుటకు తమ వంతు కృషి చేయాలని విద్యార్థులకు సూచించారు" . ఇంకా ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఆర్. నాగయ్య , సిహెచ్. పరమాత్మ చారి మరియు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## సావిత్రి భాయ్ పూలే జయంతి సందర్భంగా మహిళ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు...

ప్రభుత్వ డిగ్రీ కళాశాల గంభీరావుపేటగంభీరావుపేట తెలంగాణ పత్రిక జనవరి 3రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారంగా సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి విజయలక్ష్మి అధ్యక్షతన ఎన్ఎస్ఎస్ పిఓ పాక ధర్మపురి మరియు డబ్ల్యూఈసి కోఆర్డినేటర్ వి వాణి విభాగాల సౌజన్యంతో మహిళా ఉపాధ్యాయ దినోత్స వ వేడుకను జరుపుకోవడం జరిగింది ఈ కార్యక్రమమును ఉద్దేశించి ప్రిన్సిపాల్ మాట్లాడుతూ భారతదేశంలో ఉన్న మూఢనమ్మకాలను బాల్యవివాహాలను సతీసహగమని దురాచారాన్ని, వెట్టి చాకిరిని బ్రాహ్మణ ఆధిపత్యాన్ని నిర్మూలించాలంటే కేవలం ఒక విద్య ద్వారా సాధ్యమని అందులో మహిళా విద్య ద్వారా సాధ్యమని గట్టిగా నమ్మి,



అనేకమంది మహిళలకు విద్యను అందించి చైతన్యపరిచిన గొప్ప వ్యక్తి మొట్టమొదటి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి అని తెలియజేశారు ఇట్టి కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ మరియు అధ్యాపక అధ్యాపకేతర విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## కిసాన్ నగర్ ప్రజలు నీటి కొరకు తీవ్ర అవస్థలు

కరీంనగర్ తెలంగాణ పత్రిక జనవరి 3బీకరీంనగర్ కేంద్రంలోని కిసాన్నగర్లోగత15రోజులుగావాటర్రావడంలేదు.ట్యాంకర్లద్వారాకూడా నీటినిఅందించలేకపోతున్నారు ముస్లింవాడ మరియు ఇతర ప్రాంతాలలో కూడా రోజు విడిచి రోజు వాటర్ రావడం అలాగే కనీసం ఒక బిందె నిండే వాటర్ కూడా రావడంలేదు 15 రోజులుగా నీటి సరఫరా సిబ్బంది వచ్చి చూడడం మినహా ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు ఈరోజు ఉదయం కార్పొరేటర్ కంసాల శ్రీనివాస్ ఆ ప్రాంతాలలో తిరిగి వాటర్ సప్లై ని పరిశీలించడం జరిగినది వెంటనే ప్రజలు పడుతున్నా బాధలను కమిషనర్చాహత్బాజ్పాయ్మెడంకుఫోన్ద్వారావివరించడంజరిగిందివెంటనేసమస్యనుపరిష్కరించిప్రజలకుసరియైనసక్రమమైననీటినిఅందించాలనికరుచున్నాము కార్పొరేటర్ తో పాటు డివిజన్ నాయకులు ఖలీంఅహ్మద్,కింగ్ సాజిద్ సలీం ఎజాజ్ మొదలగు వారు పాల్గొన్నారు



## సావిత్రిబాయి పూలే జీవితం చైతన్యానికి ప్రతీక..

**-బడుగు బలహీన వర్గాల బాలికల విద్యాభ్యాసానికి ఎనలేని కృషి - ఉపాధ్యాయులు సావిత్రిబాయి పూలే స్ఫూర్తిగా పని చేయాలి**

**-ఆమె జన్మదినాన్ని మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా ప్రకటించడం పట్ల హర్షం.**

**-టిపిటిఎఫ్ కేసముద్రం మండల శాఖ అధ్యక్షులు గుండు సురేందర్**



కేసముద్రం ప్రతినిధి, జనవరి 3( తెలంగాణ పత్రిక)సామాజిక ఉద్యమకారుడు మహాత్మ జ్యోతిబాపూలే అడుగుజాడల్లో నడుస్తూ బడుగు బలహీన వర్గాల బాలికల స్థితిగతులను చూసి చలించిపోయి వారి , విద్యాభ్యాసానికి కృషి చేసిన వ్యక్తి తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ కేసముద్రం మండల శాఖ అధ్యక్షులు గుండు సురేందర్ కొనియాడారు.జనవరి మూడో తేదీన సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని టిపిటిఎఫ్ కేసముద్రం మండల శాఖ ఆధ్వర్యంలోఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన అనంతరం మండల శాఖ అధ్యక్షులు గుండు సురేందర్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే తన భర్త నుండి ఉద్యమ స్ఫూర్తిని పొంది బడుగు బలహీన వర్గాల మహిళల వెనుకబడుతనానికి వారిలోని నిరక్షరాస్యత కారణమని గుర్తించి వారి బతుకులు మారాలంటే చదువు అవసరం అని గుర్తించి తన భర్త సూచన మేరకు ఉపాధ్యాయురాలుగా మారి ఆ బాలికల విద్యాభ్యాసానికి ఎనలేని కృషి చేసిందన్నారు. అంతేకాకుండా ఈ బాలికల కోసం బాలికల పాఠశాలను కూడా నెలకొల్పిందన్నారు. ఈ క్రమంలో అగ్రవర్ణాల నుంచి ఎన్ని అవమానాలు ఎదురైనప్పటికీ ధైర్యంతో , పట్టుదలతో లక్ష్యాన్ని చేరుకోవడానికి ముందుకే సాగిన దీశాలి అని పొగిడారు.అంతటితో ఆగకుండా అవసరానికిఅనుగుణంగా అనేక పాఠశాలలు నెలకొల్పి తన సేవలను విస్తరించిందన్నారు . అలాంటి సావిత్రిబాయి నేటి ఉపాధ్యాయులకు ఎంతో ఆదర్శమని అన్నారు .ఆమే స్ఫూర్తిగా అంకితభావంతో పనిచేసి విద్యార్థులను తీర్చిదిద్దాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఆ మహనీయురాలి జన్మదినాన్ని మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా ప్రభుత్వం ప్రకటించడం పట్ల సురేందర్ హర్షం వ్యక్తం చేశారు. నివాళులర్పించిన వారిలో కేసముద్రం మండల శాఖ కార్యదర్శి వీసం నర్సయ్య కూడా ఉన్నారు.

## స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన మహనీయరాలు సావిత్రిబాయి పూలే





బిప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్ కోడిమ్యాల జనవరి 03.తెలంగాణ పత్రిక.కొడిమ్యాల మండల కేంద్రం లోని అంబేద్కర్ విగ్రహం వద్ద సావిత్రిబాయి పూలే జయంతోత్సవాలను తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ,అంబేద్కర్ యువజన సంఘాల రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్ పిలుపుమేరకు శుక్రవారం సంఘం రాష్ట్ర కార్యదర్శి కొత్తూరి స్వామి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు.స్త్రీల విద్యాభివృద్ధికి ఎనలేని కృషి చేసిన మహానీయరాలు సావిత్రిబాయి పూలే అని వారి ఆశయాల కొనసాగింపులో నేటి యువత ముందుకు రావాలని.ఈకార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పేట భాస్కర్ మాట్లాడుతూ స్త్రీల విద్యాభివృద్ధికి ఎనలేని కృషి చేసిన మహానీయరాలు సావిత్రిబాయి పూలే అని వారి ఆశయాల కొనసాగింపులో నేటి యువత ముందుకు రావాలని సమసమాజ స్థాపనకు విద్యనే ప్రధాన ఆయుధమని నమ్మి ఉద్యమించిన మహాత్మ జ్యోతిరావు పూలే సతీమణి సావిత్రి బాయి పూలే అని మహిళలకు విద్యా అదించడంలో తొలి తరం ఉపాధ్యాయురాలుగా అనేక అవమానలకు గురైన.దిగమింగి చదువులు నేర్పిన చదువుల తల్లి సావిత్రి బాయి పూలే అని సమాజమే తమ పిల్లలుగా బావించి పిల్లలే వద్దనుకొన్న త్యాగమూర్తులు పూలే దంపతులు అని పేట భాస్కర్ కొనియాడారు.ఈకార్యక్రమంలో మాజీ వైస్ ఎం పి పి పర్లపెల్లి ప్రసాద్,జేఏసీ జిల్లా ఉపాధ్యక్షుడు కొలపురం రమేష్,రైతు విభాగం జిల్లా అధ్యక్షుడు ఎలిశెట్టి గంగారెడ్డి,టిఎవైఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు సిరిసిల్ల నర్సయ్య నాయకులు శనిగారపు రాజేష్,నేరెళ్ల మహేశ్,ఎలగూర్తి రవి,రాచకొండ చందు,దొంతరవేణి నర్సయ్య,పర్లపెల్లి ప్రభుదాస్,దుబ్బాక చందు,కట్ల శంకర్,అక్కినపల్లి మహిపాల్,కొండవేణి జలందర్ తదితరులు పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయుల దినోత్సవంగా ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేసిన బయ్యారపు రవీంద్ర

సూర్యాపేట జిల్లా బ్యూరో తెలంగాణ పత్రిక జనవరి 03 సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గం మేళ్లచెర్వు మండల కేంద్రంలో ఎంజేఎఫ్ నియోజకవర్గ అధ్యక్షుడు బయ్యారపు రవీంద్ర అధ్యక్షతన ఎం జె ఎఫ్ సూర్యాపేట జిల్లా సంయుక్త కార్యవర్గ సభ్యుడు కొమ్ము మహేష్ తో కలిసి సావిత్రిబాయి పూలే 195వ జయంతి వేడుకను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మేళ్లచెర్వు మండలం తహసీల్దార్ జ్యోతిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించారు.అనంతరం రవీంద్ర మాట్లాడుతూ తొలి మహిళా ఉపాధ్యాయిని సామాజిక ఉద్యమకారిణి సావిత్రి బాయి పూలే జయంతిని మహిళా ఉపాద్యాయుల దినోత్సవంగా ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మఠంపల్లి మండలం యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ విజయ్ సింహ రెడ్డి మహిళా



సంఘం నాయకురాలు జానమ్మ పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

**-ఎన్ టి ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అమ్మ వెంకటేష్ యాదవ్.**

హుజురాబాద్ జనవరి 03 (తెలంగాణ పత్రిక)శుక్రవారం రోజు జమ్మికుంట పట్టణం కేంద్రంలో సావిత్రిబాయిపూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించుకుని అనంతరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అమ్మ వెంకటేష్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల నిన్నజాతి కులాల నుండి ఒక గొప్ప సంఘ కర్తగా అప్పటి పాలకులను ఎదిరించి దేశానికే వన్నె తెచ్చే విధంగా దేశంలోని తొలి మహిళ ఉపాధ్యాయురాలుగా చరిత్రలో నిలిచినటువంటి ఆ మహనీయురాలి చరిత్రను గుర్తించి రేపటి భవిష్యత్తులో మహిళలకు మార్గదర్శకంగా తన పోరాట పటిమను చూపే గొప్ప యోదురాలనీ అలాంటి మహోన్నతమైన చరిత కలిగిన మహనీరాలి జయంతిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర మహిళ ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించడం ఆనందకరమైనటువంటి విషయమని ఈ రాష్ట్ర



ప్రభుత్వానికి ఎన్ టి ఎస్ ఎఫ్ పక్షాన మరియు రాష్ట్ర మహిళా సోదరీమణుల పక్షాన కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్ టి ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అమ్మ వెంకటేష్ యాదవ్ విద్యార్థులు మౌనిక శిరీష స్వప్న శ్వేత అనిత శృతి అనూష తదితరులు పాల్గొన్నారు...

## ఓల్డ్ ఏజ్ హెూమ్ ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలి

**-జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**

తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 3: శుక్రవారం స్థానికంగా ఓల్డ్ ఏజ్ హెూం నూతనముగా నిర్మించిన భవనాన్ని కలెక్టర్ సందర్శించి పరిశీలించారు. ఓల్డ్ ఏజ్ హెూం నిర్మాణ పనులు పూర్తయినందున ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు చేయాలని సూచించారు. నీటి సరఫరాకు పైప్ లైన్ బోరు నుండి వేయాలని ఇంజనీరింగ్ అధికారులకు తెలిపారు. భవనం చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ చైర్మన్ రాజన్న, మున్సిపల్ కమీషనర్ స్పందన, పంచాయతీ రాజ్ ఈఈ దుర్గా ప్రసాద్, మిషన్ భగీరథ ఈ ఈ రమేష్, సిడిపీఓ రోఛిష్మ, తహసీల్దార్ జనార్ధన్, ఇతర ఇంజనీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.



## మూడవ రోజుకు చేరిన హమాలీల సమ్మె...

ఏటూరునాగారం జనవరి03 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా బ్యూరో:ఏటూరునాగారం ఎమ్ ఎల్ ఎస్ పాయింట్ లో పనిచేస్తున్న హమాలీల సమ్మె మూడవ రోజుకు చేరుకున్నప్పటికీ అందించని ప్రభుత్వం. హమాలీల శ్రమణి దోచుకుంటున్న ప్రభుత్వం అని 2024వ సంవత్సరం జనవరి నెల నుండి పెంచిన రేట్లు జీవో మరియు 10 లక్షల హెల్త్ ఇన్సూరెన్స్ సౌకర్యం అమలు చేసి పీఎఫ్ సౌకర్యం ఆరోగ్య బీమా రక్షణ వెంటనే అమలు చేసి హమాలీల పని భద్రత కల్పించాలని రిటైర్డ్ హమాలీలకు పింఛన్ అమలు చేయాలని సిహెచ్ సుమన్ డీలర్ల మండల అధ్యక్షులు గద్దల జ్యోతి హమాలీల సమ్మెకు మద్దతు తెలిపారు. మూడవరోజు



సమ్మెలో పాల్గొన్న హమాలీలు కొమరయ్య, బిక్షపతి, రమేష్, కుమార్, రవి, శ్రీధర్, కుమార్, బాబు, సురేష్, శ్రీను ఉన్నారు.

## జిల్లా కలెక్టరేట్లో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

జిల్లా కలెక్టరేట్లో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు. ప్రముఖ సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్) లోనీ ప్రధాన సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు. సావిత్రిబాయి పూలే చిత్రపటానికి జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కే.వీరబ్రహ్మాచారి, ఇతర జిల్లా అధికారులు పూలమాలలు వేసిఘనంగానివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అట్టడుగు వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. అనేక ఆంక్షలతో కూడిన నాటి సమాజంలోనూ తన భర్త జ్యోతిరావు పూలే ప్రోత్సాహంతో సావిత్రిబాయి చదువు నేర్చుకుని ఉపాధ్యాయురాలు అయ్యారని గుర్తు చేశారు. విద్యను అభ్యసిస్తేనే స్త్రీ విముక్తి సాధ్యమవుతుందని గ్రహించిన సావిత్రిబాయి, సాటి మహిళలనువిద్యావంతులుగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో బాలికల పాఠశాలను ప్రారంభించి మహిళా చైతన్యానికి బాటలు వేశారని, తద్వారా ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా కీర్తి గడించారని అన్నారు. అస్పృశ్యత, అంటరానితనం, కులవివక్షత వంటి సామాజిక రుగ్మతలను నిర్మూలించేందుకు పూలే దంపతులు చేసిన పోరాటం, చూపిన తెగువ స్ఫూర్తిదాయకమని అన్నారు. ఆనాటి ఆధిపత్య వర్గాల సామాజిక కట్టుబాట్ల కారణంగా ఎన్ని అవాంతరాలు ఎదురైనా, వాటిని లెక్కచేయకుండా మహిళల విద్యాభివృద్ధికి అకుంఠిత దీక్షతో కృషి చేసిన ధీశాలి సావిత్రిబాయి పూలే అని ప్రశంసించారు. ఆ మహనీయురాలి స్ఫూర్తితో మహిళల అభ్యున్నతి కోసం కృషి చేయాలని, అప్పుడే ఆమె ఆశయ సాధనకు కృషి చేసినట్లు అవుతుందని అన్నారు. సావిత్రిబాయి సేవలను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం ఇకనుండి ఆమె జయంతిని పురస్కరించుకుని ప్రతియేటా జనవరి 3వ తేదీన మహిళా ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించాలని నిర్ణయించిందని తెలిపారు.

# సావిత్రి బాయి జీవిత చరిత్ర ను ఆదర్శంగా తీసుకోవాలి

**-జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**

తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 3: సావిత్రి బాయి పూలే జన్మదినం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం జనవరి 3 న మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా అధికారికంగా కార్యక్రమాన్ని నిర్వహించాలని ఉత్తర్వులు జారీచేసింది శు క్రవారం రోజున కలెక్టరేట్ సమావేశ మందిరంలో మహిళా దినోత్సవాన్ని జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మహిళల కోసం సావిత్రి బాయి ఎన్నో కార్యక్రమాలు నిర్వహించి మహిళలకు విద్యాబోధన చేయడం జరిగిందని తెలిపారు. తన భర్త జ్యోతిరావు పూలే సహకారంతో పాఠశాలలు ఏర్పాటు చేసి మహిళలకు విద్యాబోధన అందించడం జరిగిందని తెలిపారు. సావిత్రి బాయి నినాదర్శంగా తీసుకోవాలని అన్నారు. మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా సావిత్రి బాయి పనిచేశారని తెలిపారు. వెనుకబడిన తరగతుల కోసం ఆమె ఎంతో కృషి చేశారని వివరించారు. అదనపు కలెక్టర్ వి.విక్టర్ మాట్లాడుతూ,సామాజిక సేవా కార్యక్రమాలను సావిత్రి బాయి నిర్వహించారని, పెద వర్గాలవారికి విద్యను అందించిన వ్యక్తి అని అన్నారు. అనంతరం



విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ, మహిళా ఉపాద్యూరాళ్లను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా విద్య శాఖాధికారి రాజు, వివిధ సంఘాల ప్రతినిధులు, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు, టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

# బిసి సంక్షేమ హాస్టల్ ను ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్

వేములవాడ జనవరి 03తెలంగాణ దినపత్రికవేములవాడ పట్టణంలోని బీసీ సంక్షేమ హాస్టల్ ను శుక్రవారం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా హాస్టల్లోని విద్యార్థుల వసతి గదులు, ఆవరణ, పరిసరాలు, స్టోర్ రూం, కిచెన్ గదిని పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా? అని విద్యార్థులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆరా తీశారు. డిప్లొమా పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులతో మాట్లాడారు



# సి.ఎం.ఆర్. సరఫరా వేగవంతం చేయాలి





**-జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**

తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 3:శుక్రవారం పాల్వంచ మండలం భవానీపేట్ గ్రామంలోని గాయిత్రి అగ్రో ఇండస్ట్రీస్ రైస్ మిల్లు ను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సి.ఎం.ఆర్. సరఫరా త్వరితగతిన చేయాలని అన్నారు. ప్రభుత్వం కేటాయించిన ధాన్యం, సరఫరా చేయాల్సిన బియ్యం వివరాలను పౌరసరఫరాల అధికారులను అడిగి తెలుసుకున్నారు. రైస్ మిల్లును శుభ్రంగా ఉంచాలని మిల్లు యజమానికి తెలిపారు. ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ రాజేందర్, జిల్లా పౌరసరఫరాల అధికారి మల్లికార్జున్ బాబు, తహసీల్దార్ లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

# భారతదేశ మొదటి చదువుల తల్లి సావిత్రిబాయి పూలే..

**-నవాబుపేట ధర్మ సమాజ్ పార్టీ నాయకులు.**

తెలంగాణ పత్రిక 3 నవాబుపేట మండలం సావిత్రిబాయి పూలే జయంతి194 వ జయంతి సందర్భంగా నవాబుపేట మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ధర్మ సమాజ్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో చదువుల తల్లి సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ మహిళల విద్యకు ఆద్యురాలిగా నిలిచి, సమానత్వానికి పోరాడారని వివరించారు. పూలె దంపతుల సేవలను త్యాగాలను గుర్తు చేసుకున్నారు. భారత సమాజంలో చారిత్రాత్మకమైన మార్పుకు సావిత్రిబాయి పూలే పునాది వేశారన్నారు.సావిత్రీబాయి పూలే బాలికలకు విద్యను అందించడంలో మరియు సమాజంలోని బహిష్కరణకు గురైన భాగాలకు విద్యను అందించడంలో ముందుండి. ఆమె భారతదేశంలో మొదటి మహిళా ఉపాధ్యాయురాలు (1848) మరియు ఆమె భర్త జ్యోతిరావ్ పూలేతో కలిసి బాలికల కోసం పాఠశాలను ప్రారంభించిందిసావిత్రిబాయి పూలే జయంతి పురస్కరించుకొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి సమాజానికి విద్యతో పాటు సామాజిక విలువలను అందించిన సావిత్రిబాయి పూలే ను గురుపూజోత్సవం నాడు ఆమె



చిత్రపటానికి నివాళులు అర్పించాలని ధర్మ సమాజ్ పార్టీ నాయకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నవాబుపేట మండల ధర్మ సమాజ పార్టీ నాయకులు మండల కమిటీ సభ్యులు ప్రసాద్,రమేష్, కరుణాకర్,ఆంజనేయులు, అంబేద్కర్,రామకృష్ణ, రామస్వామి నర్సిములు పాల్గొన్నారు.

# ఈనెల 7వ తేదీన నిజామాబాద్ పార్లమెంట్ విస్తృత స్థాయి సమావేశం..

నిజామాబాద్ తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి జనవరి 02ఈనెల 7వ తేదీన మధ్యాహ్నం 3:00 గంటలకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో డిచ్పల్లి గ్రామం కేఎన్ఆర్ గార్డెన్ నందు కాంగ్రెస్ పార్టీ నిజామాబాద్ పార్లమెంట్ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించడం జరుగుతుంది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ , రాష్ట్ర కాంగ్రెస్ ఇంచార్జ్ దీప్ దాస్ మున్షీ , జిల్లా ఇన్చార్జి మినిస్టర్ జూపల్లి కృష్ణారావు ,మాజీ మంత్రి, బోధన్ నియోజకవర్గ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి , రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ ,ఎంఎల్సీ జీవన్ రెడ్డి ,రూరల్ ఎంఎల్ఏ భూపతి రెడ్డి హాజరవుతున్నారు.అదేవిధంగా ఈ కార్యక్రమంలోఎమ్మెల్యేగా పోటీ చేసిన అభ్యర్థులు, వివిధ రాష్ట్ర కార్పోరేషన్ చైర్మన్లు, పిసిసి డెలిగేట్స్, డిసిసి డెలిగేట్స్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, జిల్లా కార్యవర్గ సభ్యులు, వివిధ మార్కెట్ కమిటీ చైర్మన్ లు, మున్సిపల్ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు పాల్గొంటారు.మానాల మోహన్ రెడ్డి అధ్యక్షులు జిల్లా కాంగ్రెస్కమిటీ నిజామాబాద్ తెలిపారు

# తహసిల్దార్ ఉప తహసిల్దార్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన రెవెన్యూ సిబ్బంది

ధర్మసాగర్ డిసెంబర్ 2 (తెలంగాణ పత్రిక): హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం మండల రెవెన్యూ కార్యాలయంలో గురువారం సిబ్బంది తహసిల్దార్ జి సదానందం ఉప తహసిల్దార్ సంతోష్ లకు పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సర 2025 శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ కార్యాలయ సిబ్బంది ఆర్ ఐ అనిత జూనియర్ అసిస్టెంట్ శిరీష టైపిస్టు పద్మావతి ధరణి ఆపరేటర్ సాగరిక జూనియర్ అసిస్టెంట్ స్వాతి వీఆర్ఏ స్వరూప మండల సర్వేయర్ సదానందం సీనియర్ అసిస్టెంట్ ప్రవీణ్ కుమార్ రికార్డ్ అసిస్టెంట్లు గుండు రాజ్ కుమార్ అనిల్ జూనియర్ అసిస్టెంట్ లు రాకేష్ కౌశిక్ అఖిల్ చైన్మేన్ రాజు రవీందర్ అటెండర్లు కల్పన బిక్షపతి పాల్గొన్నారు.



# సావిత్రి బాయి పూలేకి ఘననివాళులు

**-కుంబాల లక్ష్మణ్ యాదవ్**
**-టీజేఎస్ జిల్లా అధ్యక్షులు**

తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 3:సావిత్రి బాయి పూలే జయంతి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం జనవరి 3 న మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా అధికారికంగా కార్యక్రమాన్ని నిర్వహించాలని ఉత్తర్వులు జారీ చేయడం హర్షణీయం అని,సావిత్రి బాయి జీవిత చరిత్ర ను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు.మహిళల కోసం సావిత్రి బాయి ఎన్నో కార్యక్రమాలు నిర్వహించి మహిళలకు విద్యాబోధన చేయడం జరిగిందని తెలిపారు.తన భర్త జ్యోతిరావు పూలే




సహకారంతో పాఠశాలలు ఏర్పాటు చేసి మహిళలకు విద్యాబోధన అందించడం జరిగిందని తెలిపారు. సావిత్రి బాయి నినాదర్శంగా తీసుకోవాలని అన్నారు. మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా సావిత్రి బాయి పనిచేశారని తెలిపారు. వెనుకబడిన తరగతుల కోసం ఆమె ఎంతో కృషి చేశారని వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పూల్ సింగ్,రాజేందర్,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బాలుర కళాశాలలో ఘనంగా సావిత్రి బాయి పూలె జయంతి వేడుకలు

గోదావరిఖని // జనవరి 03// తెలంగాణ పత్రిక గోదావరిఖని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో %చీూ% ఆధ్వర్యంలో చదువుల తల్లి సావిత్రి భాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ సంజీవ్ మాట్లాడుతూ...సావిత్రిబాయి పూలే ఆనాడు మహిళల చదువుల కోసం ఎంతగానో పోరాటం చేశారని, మహిళా విద్యా వ్యాప్తి కోసం పూలె ఎన్నో అవమానాలు, ఎన్నో చీత్కారాలు ఎదుర్కొన్నప్పటికీ ఆమె పట్టు వదలకుండా మహిళా విద్యా వ్యాప్తి కోసం ఎంతగానో పోరాటం చేసిన వీర వనిత అని ఆమె జీవితాన్ని నేటి మహిళ అధ్యాపకులు నేటి యువతరం ఆదర్శంగా తీసుకొని వారి బాటలో పయనించాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి జీడి కనకయ్య, అధ్యాపకులు అబ్దుల్ రెహమాన్,మంతెన శ్రీనివాస్, కే శ్రీనివాస్,రాజిరెడ్డి, శంకరయ్య, కళారాద, శారద, శ్రీగోద, భాగ్యలక్ష్మి, శైలజ,ప్రియదర్శిని, జగదీశ్వరి,



రమాదేవి, స్వప్న,ఎస్తేరు రాణి, అనూష,షహీన్, అస్మాసుల్తానా, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రాహిబిషన్ మరియు ఎక్సైజ్ శాఖ , నిజామాబాద్ డివిజన్ ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాలు మరియు మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా ..

జనవరి 4, 2025 న ఉమ్మడి నిజామాబాద్ జిల్లా స్థాయి సైన్స్ క్విజ్ - 2025 పోటీ ని నిజామాబాద్ ఖలీల్ వాడి లో గల రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో ఉదయం 9.00 గంటలకు ప్రారంభమవుతుంది. కామారెడ్డి మరియు నిజామాబాద్ జిల్లాల నుంచి 70 పాఠశాలల నుంచి 550 మంది విద్యార్థులు ఈ పోటీలకు రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరిగింది. జిల్లా కలెక్టర్



రాజీవ్ గాంధీ హనుమంతు , అడిషనల్ కలెక్టర్ అంకిత్ , కాకతీయ సాండ్ బాక్స్ వ్యవస్థాపకులు రాజు రెడ్డి , జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ , అడిషనల్ డిసిపి బస్వారెడ్డి , డాక్టర్: విశాల్ ముఖ్య అతిథులుగా పాల్గొనటం జరుగుతుంది. వి. సోమిరెడ్డడిప్యూటీ కమీషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ %ఀ% ఎక్సైజ్, నిజామాబాద్ డివిజన్ తెలిపారు.

# పట్టణంలోని 41వ పీఎంహెచ్ వార్డులోని నూతన బోర్ ను ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి

తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 3:శుక్రవారం కామారెడ్డి పట్టణంలోని 41వ, వార్డులో నీటి సమస్య ఉంది అని కౌన్సిలర్ చైర్ పర్సన్ దృష్టికి తీసుకురావడం వల్ల వెంటనే స్పందించి బోర్ వేయించడం జరిగింది. సమస్య తీర్చడానికి మున్సిపల్ చైర్మన్ కొబ్బరి కాయ కొట్టి బోర్ ప్రారంభించడం జరిగింది.అనంతరం చైర్ పర్సన్ మాట్లాడుతూ..చెట్లు నాటడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, పర్యావరణాన్ని కాపాడిన వారిమౌతామన్నారు. సీజనల్ వ్యాధులు వ్యాపిస్తుందున ప్రతి ఒక్కరు ఇంటి చుట్టుపక్కల పరిశుభ్రతను పాటించాలని పరిసరాలు నీటిగా ఉంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలోని,వార్డ్ కౌన్సిలర్, కాల రాజమణి గణేష్,కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



# లక్ష్మీపురం రైతుల'భూ'పట్టాలకు కృషి చేస్తా....

**-ఎమ్మెల్యే మురళి నాయక్.**

సమస్యలు వివరించిన శ్రీనివాస్ రెడ్డి ఎమ్మెల్యే,వెంకట్ రెడ్డి.

(తెలంగాణ పత్రిక)ఇనుగుర్తి జనవరి3: లక్ష్మీపురం రైతులకు భూపట్టాలు వచ్చే లా కృషి చేస్తామని ఎమ్మెల్యే డా.మురళి నాయక్ ప్రకటించారు.మండలంలోని లక్ష్మీపురం శివారు మంగలి తండా లో రక్షిత మంచినీటికి చెందిన బో రుకు ఎమ్మెల్యే మంజూరు చేసిన రూ. 2 లక్షల నూతనమోటర్నుప్రారంభించారు.అనంతరం జరిగిన సమావేశంలో కాంగ్రెస్ గ్రామాధ్యక్షులు ముదిరెడ్డి శ్రీనివాసరెడ్డి,కర్ణకటి వెంకటరెడ్డి చిన్న ముప్పారం నుంచి లక్ష్మీపురం వరకు తారు రోడ్డు, విద్యుత్ పోల్స్, సర్వన్ తండ నుంచి దారి,భూపట్టాలు, పైప్ లైన్ తదితర గ్రామ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు.దీంతో ఎమ్మెల్యే స్పందించి లక్ష్మీపురం నుంచి చిన్న ముప్పారం వరకు తారు రోడ్డు కోసం హామీ ఇచ్చారు.పెన్షన్లు రేషన్ కార్డులు త్వరలో మంజూరు చేస్తామన్నారు.కార్యక్రమంలో



ఎంపీడీవో బాలరాజు,ఎస్సై రమేష్ బాబు,డిఇ రాజశేఖర్,ఎం పి ఓ పద్మ జిపి కార్యదర్శి నరేష్ నాయకులు బైరు అశోక్ గౌడ్, సత్యపాల్ రెడ్డి లక్ష్మారెడ్డి బాలాజీ ముదిరెడ్డి శ్రీనివాసరెడ్డి,కర్ణ కంటి వెంకటరెడ్డి, మామిడి జనార్ధన్, కామినేని సురేష్, శివాజీ కొంతం శ్రీను వీరన్న నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఐపీఎస్ లో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు...

### -పూలమాలవేసి నివాళులర్పించిన పాఠశాల చైర్మన్ సంజీవ్ కుమార్



సుల్తానాబాద్,జనవరి-03 (తెలంగాణ పత్రిక): సావిత్రి బాయి పూలే 192 వ జయంతి వేడుకలు సుల్తానాబాద్ మండల కేంద్రంలోని ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఇండియన్ పబ్లిక్ పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్ ప్రిన్సిపల్ కృష్ణప్రియ సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సావిత్రి బాయి పూలే మహారాష్ట్ర లోని సతారా జిల్లా కందారా తాలూక లోని నయాగావ్ గ్రామంలో జన్మించారు. సావిత్రి బాయి పూలే భారతదేశం లోనే మొదటి మహిళా ఉపాధ్యాయురాలని, ఆడపిల్లల చదువు కోసం నిరంతరం పాటు పడిన సంఘ సంస్కర్త, మహిళా చైతన్య మూర్తి అని కొనియాడారు.అట్టడుగు వర్గాల్లో విజ్ఞానాన్ని నింపడానికి సర్వస్వం త్యాగం చేసిన మహోన్నత వ్యక్తి సావిత్రి బాయి పూలే అని,సామాజిక ఉద్యమకారిణి గా అంతకుమించిన మానవతా వాది గా సేవలందించిన సాహస వీర నారీమణి సావిత్రి బాయి పూలే ఆమె జీవితం నేటి మహిళా లోకానికి స్ఫూర్తిదాయకమని కొనియాడారు. ఆమె జన్మదినం రోజు మహిళ ఉపాధ్యాయినీల దినోత్సవం గా జరుపుకోవడం ఆనందనీయమని,తెలంగాణ ప్రభుత్వం అధికారంగా జన్మదినం నిర్వహించడం గొప్ప విషయమని అన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఆనందంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీల బృందం పాల్గొన్నారు.

# భారత దేశ స్త్రీవాద ఉద్యమానికి మార్గ దర్శకురాలు సావిత్రిబాయి పూలే

### -టీజేఏ జిల్లా అధ్యక్షులు షేక్ సైదా





సూర్యాపేట జిల్లా బ్యూరో తెలంగాణ పత్రిక జనవరి 03 తెలంగాణ ప్రభుత్వం సావిత్రిబాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించడం పట్ల టీజేఏ జిల్లా అధ్యక్షులు షేక్ సైదా హర్షం వ్యక్తం చేశారు.హుజూర్ నగర్ పట్టణ కేంద్రంలోని టీజేఏ సూర్యాపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో భారత దేశ స్త్రీవాద ఉద్యమానికి మార్గ దర్శకురాలు సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా టీజేఏ జిల్లా అధ్యక్షులు షేక్ సైదా మాట్లాడారు.విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మిన ఆమె 1848 జనవరి 1న పూణేలో మొట్టమొదటగా బాలికల పాఠశాలను ప్రారంభించి భారత దేశ తొలి ఉపాధ్యాయురాలిగా కుల వ్యవస్థకు, పితృస్వామ్యానికి వ్యతిరేకంగా,శూద్రుల, అస్పృశ్యుల,మహిళల సకల హక్కుల కోసం పోరాటం చేయటం తన సామాజిక బాధ్యతగా పోరాటం చేసిన ధీర వనిత సావిత్రిబాయి పూలే అని సైదా కొనియాడారు. ఆ మహనీయురాలి జయంతిని పురస్కరించుకొని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా అధికారికంగా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో టీజేఏ జిల్లా కమిటీ సభ్యులు షేక్ నవాబ్ జాని, కొత్తపల్లి మధుసూధన్, బయ్యారపు రవీంద్ర, మహమ్మద్ యాసిన్ బాబా, కొమ్ము మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర చాయ్ దునియా జమిందార్ క్యాలెండర్ ను ఆవిష్కరించిన కేఫ్ మేనేజింగ్ డైరెక్టర్ బండ సుదర్శన్




గంభీరావుపేట తెలంగాణ పత్రిక జనవరి 3 రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర చాయ్ దునియా జమీందార్ కేఫ్ మేనేజింగ్ డైరెక్టర్ బండ సుదర్శన్ నూతన సంవత్సర 2025 క్యాలెండర్ ను ఆవిష్కరించారు ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో గంభీరావుపేట మాజీ వార్డ్ నెంబర్ల ఫోరం అధ్యక్షులు బండ రమేష్ చాయ్ దునియా బృందం పాల్గొన్నారు

# కోతుల బీభత్సంతో పేద కుటుంబం రోడ్డు పాలు...



పాలకుర్తి, జనవరి03(తెలంగాణ పత్రిక):కోతులకేం తెలుసు వారు పేదవారని కనీసం తన ఇంటి దినసరి వస్తువులను కాపాడుకోవడం కోసం సరైన గూడు లేని ఆ పేదింటికి కోతుల రూపంలో పెద్ద కష్టమే వచ్చింది. ఈ రోజుల్లో పశువుల కొట్టాములు ఒక మాదిరిగా ఉంటున్న పరిస్థితి కానీ ఇప్పటికీ ఆ కుటుంబం జీవించడానికి సరైన వసతి లేకపోవడం అత్యంత విచారకరం. అభివృద్ధి అంటూ గొప్పలు చెప్పే పాలకుల కండ్లకు పేదల కష్టాలు కనపడవు. కేవలం ఓట్ల కోసం మాత్రమే పేదల జపం. వివరాల్లోకి వెళితే పాలకుర్తి మండలం మల్లేపల్లి గ్రామానికి చెందిన నిరుపేద దళిత కుటుంబం గంగారపు సోమయ్య (కుంటి), వీరమ్మ దంపతుల దీనగాథ, రెక్కాడితే డొక్కాడని ఆ కుటుంబం జీవించడానికి రేకుల షెడ్డు అది కూడా మామూలు తడకలు నాటుకొని జీవనం సాగిస్తున్న ఆ కుటుంబానికి కోతుల రూపంలో విధి వక్రీకరించింది. కూలి నాలి చేసుకుని సంపాదించుకున్న బియ్యం నిత్యవసర వస్తువులను కోతుల గుంపు ఇంట్లోకి చొరబడి వాటిని చెల్లాచెదురుగా పడవేశారు. మళ్లీ కొనుక్కోవాలంటే కొద్ది రోజులు కూలి పని చేస్తే గాని వాటిని కొలలేని పరిస్థితి. అలాంటి కుటుంబం ఈరోజు కోతుల వల్ల రోడ్డు పాలైంది. ప్రభుత్వాలు మారిన మారని పేదల బతుకులు. స్వాతంత్రం వచ్చిన కానుంచి ప్రభుత్వాలు, అభివృద్ధి, అభివృద్ధి అంటూ జపం చేస్తూనే ఉన్నాయి కానీ ఆ అభివృద్ధి అంతా కేవలం నీటి మీద రాతలు లాగానే కనిపిస్తున్నాయి. ప్రతి సంవత్సరం లక్షల కోట్లు ఖర్చు పెడుతున్న ప్రభుత్వాలు పేదలకు ఇప్పటికీ కనీస సౌకర్యాలు కల్పించడంలో విఫలమయ్యా అంటే వారు చేసిన అభివృద్ధి ఎవరికోసమో అర్థమవుతూనే ఉంది, ఇకనైనా ఇటువంటి పేదలు ఊరికి చాలామందిల్లీ కొనుక్కోవాలంటే కొద్ది రోజులు కూలి పని చేస్తే గాని వాటిని కొలలేని పరిస్థితి. అలాంటి కుటుంబం ఈరోజు కోతుల వల్ల రోడ్డు పాలైంది. ప్రభుత్వాలు మారిన మారని పేదల బతుకులు. స్వాతంత్రం వచ్చిన కానుంచి ప్రభుత్వాలు, అభివృద్ధి, అభివృద్ధి అంటూ జపం చేస్తూనే ఉన్నాయి కానీ ఆ అభివృద్ధి అంతా కేవలం నీటి మీద రాతలు లాగానే కనిపిస్తున్నాయి. ప్రతి సంవత్సరం లక్షల కోట్లు ఖర్చు పెడుతున్న ప్రభుత్వాలు పేదలకు ఇప్పటికీ కనీస సౌకర్యాలు కల్పించడంలో విఫలమయ్యా అంటే వారు చేసిన అభివృద్ధి ఎవరికోసమో అర్థమవుతూనే ఉంది, ఇకనైనా ఇటువంటి పేదలు ఊరికి చాలామంది గూడు లేక ఆరిగోస పడుతున్నారు తక్షణమే, అర్హులకు ఇల్లు మంజూరు చేసి యుద్ధ ప్రాతిపదికన ఇల్లు కట్టించి కోతులు బెడద నుంచి కాపాడాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# రెండు కోట్ల వ్యయంతో ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్‌ను ప్రారంభించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పర్యటన సందర్భంగా సుజాతనగర్ మండలంలోని వేపలగడ్డ గ్రామం నుండి బృందావనం వరకు ఆర్%డ%బి నిధులతో 2 కోట్ల వ్యయంతో మూడు కిలోమీటర్ల వరకు ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్ ను ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ..... ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడం లో ముందు ఉంది అని అన్నారు. ఏజెన్సీ ప్రాంతమైన కొత్తగూడెం నియోజకవర్గం అభివృద్ధి లో వెనుకబడి ఉందని అన్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నిలుపుతామని అన్నారు.

# పార్టీలకతీతంగా బీసీలు కలసి రావాలి..

### -ఈనెల 5న హైదరాబాద్ లో బీసీ సభను విజయవంతం చేయాలి :జనగామ జిల్లా కో కన్వీనర్



కాసోజు బ్రహ్మచారిపాలకుర్తి, జనవరి 03(తెలంగాణ పత్రిక): తీన్మార్ మల్లన్న ఆశించిన బీసీ రాజ్యాధికారమే లక్ష్యంగా ప్రజలను చైతన్యం చేస్తూ, నూతన రాజకీయల్లో క్రియ కీలకంగా పని చేస్తున్నట్లు తీన్మార్ మల్లన్న టీం జిల్లా,కో కన్వీనర్ కాసోజు బ్రహ్మచారి తెలిపారు.ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ తీన్మార్ మల్లన్న టీం రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు బీసీ వాదాన్ని బలోపేతం చేసే దిశగా జిల్లా కమిటీ సభ్యులు పనిచేస్తారని అన్నారు. జిల్లా రాజకీయాల్లో టీం కీలకంగా పనిచేస్తున్నట్లు తెలిపారు రానున్న రోజులలో, తీన్మార్ మల్లన్న ఆశించిన విధంగా అగ్రవర్గాల ఆధిపత్యం నుండి బహుజనుల రాజ్యాన్ని నిర్మూలించేలా ,బీసీ రాజ్యాధికారమే లక్ష్యంగా జనగామ జిల్లా టీం సభ్యులు పనిచేస్తున్నట్లు స్పష్టంగా తెలిపారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలు అధికారాన్ని సాధించేలా పార్టీలకు అతీతంగా బీసీ నినాదంతో ముందుకు రావాలని కోరారు. రానున్న ఎన్నికల్లో పోటీ చేసే ఆలోచనలో ఉన్నవారు సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ, కౌన్సిలర్లు , మేయర్ ఎన్నికల్లో, పోటీ, చేయదలచిన వారు, పార్టీలకు సంబంధం లేకుండా ఈనెల 5న హైదరాబాదులోని ఘట్కేసర్ సమీపంలో జె.కె కన్వెన్షన్ లో నిర్వహించునున్న బీసీ పొలిటికల్ మూమెంట్ సమావేశానికి రావాలని పిలుపునిచ్చారు.

# తిమ్మానగర్ పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు.



తెలంగాణ పత్రిక జుక్కల్ ప్రతినిధి: భారతదేశ మొదటి మహిళా ఉపాధ్యాయురాలు శ్రీమతి సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు తిమ్మానగర్ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు సందర్భాన్ని పురస్కరించుకుని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సి నారాయణ పాఠశాలలో పనిచేస్తున్న మహిళా ఉపాధ్యాయ సిబ్బందిని ఘనంగా శాలువా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు ఆనంతరం ప్రధానోపాధ్యాయులు సి నారాయణ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే మహారాష్ట్రలోని సతార జిల్లాలో ఒక బీద రైతు కుటుంబంలో పుట్టిన సాధారణ మహిళ అంటూ ఆమె తొమ్మిదవ సంవత్సర వయసులో జ్యోతిబాపూలే తో వివాహం చేసుకొని విద్య నేర్చుకుని ఉపాధ్యాయ వృత్తి శిక్షణ తర్వాత భారతదేశంలోనే తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా చరిత్ర సృష్టించిన గొప్ప సంఘసంస్కర్తమరియు రచయిత అని కొనియాడారుభారతదేశంలోనే తొలిసారిగా ఆడపిల్లల చదువు కొరకై బాలికల పాఠశాల ఏర్పాటుచేసిన ఘనత ఆమెకే దక్కిందని తెలిపారు సావిత్రిబాయి పూలే గారిని ఆదర్శంగా తీసుకుని ఆడపిల్లలందరూ మంచి చదువులు చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారుఇట్టి కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది గిరిజ, నవనీత, విజయలక్ష్మి,జ్యోతి, రవికుమార్ ,లక్ష్మి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# తొలి భారతీయ మహిళా ఉపాధ్యాయురాలు,సావిత్రి భాయి పూలె జయంతి వేడుకలు



నర్సంపేట జనవరి 3( తెలంగాణ పత్రిక ప్రతినిధి)నల్లబెల్లి మండలం కేంద్రం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో నర్సంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ఆదేశాల తో వీరవనిత సావిత్రిబాయి పూలేజయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన నల్లబెల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్యాల తిరుపతి రెడ్డి .ఈకార్యక్రమంలో నల్లబెల్లి మండలంకాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్లు వైనాలఅశోక్ ఇస్తారు శేఖర్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ మండలం ప్రధాన కార్యదర్శి చార్ల శివారెడ్డి వైస్ ప్రెసిడెంట్ మాలోత్ మోహన్ కొమురరెడ్డి నాయకులు వడ్లూరి రమేష్ అంగోత్ రఘు కొండ నారాయణ పోలుదాసరి శంకరయ్య బోట్ల మొగిలి రమేష్ చోటమియా ప్రభాకర్ రావు.

# ఆపరేషన్ స్మైల్ ను విజయవంతం చేద్దాం



కమీషనరేట్ పరిధి వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో సీపీ సమీక్షా సమావేశంప్రతి ఒక్క అధికారి ముగ్గురు పిల్లలను రెస్క్యూ చేయాలి ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడ జనవరి ఒకటో తారీకు నుండి 31 వ తారీకు వరకు నిర్వహిస్తున్న ఆపరేషన్ స్మైల్ -%ు×% ను ప్రతి ఒక్కరూ.. అంకిత భావంతో పని చేసి విజయవంతం చేయాలని రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్,ఐజి వివిధ డిపార్ట్మెంట్ లకు చెందిన అధికారులను కోరారు.రామగుండం పోలీస్ కమిషనరేట్ లో పోలీస్ కమీషనర్ అధ్యక్షత నా ఈరోజు వివిధ ప్రభుత్వ శాఖ లతో నిర్వహించిన సమన్వయ సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.... ఆపరేషన్ స్మైల్ -%ు×% లో పాలుపంచుకొంటున్న ఒక్క అధికారి ముగ్గురు పిల్లలను రెస్క్యూ చేయాలనీ కోరారు. ప్రతీ ఒక్కరి జీవితంలో బాల్యం అమూల్యమైనదని, దానిని అనుభవించటం ప్రతీ పౌరుని హక్కు అని అన్నారు. కానీ క్షణికావేషంలో పిల్లలు తొందరపాటులో చిన్న చిన్న విషయాలకే తల్లి దండ్రులను విడిచి ఇంటికి దూరంగా ఉంటున్నారని,ఇట్టి అవకాశాన్ని ఆసరాగా తీసుకొని కొందరు వారిని ప్రమాదకర పనుల్లో వారితో పనులు చేయిస్తూ వారి జీవితాలతో ఆడుకుంటున్నారని అలాంటి వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. తప్పి పోయిన పిల్లలను వెతికి 'దర్పణ్ 'అప్లికేషన్ ద్వారా వారిని గుర్తించి,చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ముందు హాజరు పరచి ,తిరిగి తల్లి దండ్రుల వద్దకు చేర్చి వారి శోకాన్ని తీర్చాలని అన్నారు. బిక్షాటన చేస్తున్న వారి గురించి, బాలకార్మికుల గురించి ఎప్పటి కప్పుడు సమాచారం ఇవ్వడానికి చైల్డ్ హెల్ప్ లైన్ కు చెందిన 1098,112 నెంబర్ల గురించి ప్రజల్లో విస్తృత ప్రచారం చేయాలని చెప్పారు.ప్రతీ పోలీస్ డివిజన్ స్థాయిలో ఒక సబ్-ఇన్స్పెక్టర్ తో పాటుగా ఒక మహిళా పోలీస్ అధికారి, నలుగురు సిబ్బంది, వివిధ డిపార్ట్మెంట్ అధికారులతో నెల రోజుల పాటు,ఇదే పనిపై ఇటుక బట్టి లు, వివిధ రకాల పరిశ్రమలు,రైల్వే స్టేషన్లు,బస్ స్టేషన్లు, ట్రాఫిక్ జంక్షన్లు, క్షుణ్ణంగా పరిశీలించి కుటుంబాలకు దూరంగా ఉంటున్న పిల్లలను గుర్తించాలని అన్నారు. స్కూల్స్ కు వెళ్లకుండా వివిధ కారణాల వల్ల డ్రాపౌట్ అయిన పిల్లల తల్లి దండ్రులకు నచ్చ చెప్పి తిరిగి వారిని పాఠశాల కు పంపే ఏర్పాటు చేసి వారికి కొత్త జీవితాన్ని ఇవ్వాలని అన్నారు.ఈ సమావేశం లో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి. రాజు ఎ.సి.పి. మల్లారెడ్డి, ఇన్స్పెక్టర్-రమేష్ బాబు,ఎస్.ఐ- రాజేష్, శైలజ, లచ్చన్న, శరణ్య,సి.డబ్లు.సి ఛైర్మెన్-శ్రీధర్,డీ.ఎం %డ% హెచ్.ఓ-అన్నప్రసన్న కుమారి,లేబర్ ఆఫీసర్- హేమలత %డ% సత్యనారాయణ, డి.సి.పి.ఓ-కమలాకర్ %డ% ఆనంద్, పి.ఓ- జితేందర్, డి.ఇ.ఓ సెక్టర్ ఆఫీసర్ - సత్యనారాయణమూర్తి %డ% అజీముద్దీన్ దబీర్, సంజీవయ్య, లీగల్ ప్రొబేషనరీ ఆఫీసర్- రజీత, చైల్డ్ లైన్-ఉమాదేవి, రమాదేవి %డ% ప్రవీణ్ కుమార్, సి.డబ్లు.సి మెంబర్-శ్యామ్ సుందర్, సుమలత మరియు సబ్ డివిజనల్ ఇన్చార్జి మరియు టీం సభ్యులు పాల్గొన్నారు.

# గోదావరిఖని సబ్ డివిజన్ పరిధిలో మాంజ వాడకం నిషేదం

### -నిబంధనలకు విరుద్ధంగా ఎవరి ప్రవర్తించిన కఠిన చర్యలు తప్పవు: ఎసిపి గోదావరిఖని





గోదావరిఖని సబ్ డివిజన్ పరిధిలో చైనా మాంజ పై నిషేధం. ఎవరైనా చైనా మాంజా అమ్మిన, దాని వలన ఎవరికైనా ప్రమాదం జరిగిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని ఎసీపీ హెచ్చరించారు. సంక్రాంతి సందర్భంగా చైనా మాంజ విక్రయించే దుకాణాలపై అధికారులు తనిఖీ లు నిర్వహించడం జరుగుతుందని, సంక్రాంతి పండుగ తర్వాత చైనా మంజా వ్యర్ధాల వల్ల పక్షులతోపాటు, మనుషులకు హాని కలుగుతోందని గోదావరిఖని ఎసిపి ఎం.రమేష్ తెలిపారు. చైనా మాంజా అమ్మినా,నిలువ, రవాణా చేసినా ఐదేళ్ల జైలు శిక్ష, జరిమానా ఉంటుందని హెచ్చరించారు.


# ఏజెన్సీలో వడ్డీల బకాసురుడు..?




- రైతులకు పంటల వడ్డీల పేరుతో పిక్కు తింటున్న వైనం
- వడ్డీలు తీరక పంట రేట్లు లేక వెట్టిచాకిరితో జీవిస్తున్న గిరిజనులు
- పంటలకు గిట్టుబాటు ధర తానే నిర్ణయించి జమ పేరుతో దోపిడీ
- ఏజెన్సీ చట్టాలను తూట్లు పొడుస్తున్న ఏజెన్సీ బకాసురుడు
- ఆంధ్ర నకిలీ మందులతో తెలంగాణలో వ్యాపారం కొనసాగిస్తున్న భూస్వామి
- మీడియాను సైతం తన కనుసైగల్లో శాసిస్తున్న కుబేరుడు
- ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజన భూములను వడ్డీల పేరుతో స్వాహా
- ప్రభుత్వం స్పందించాలంటూ ఆదివాసి నాయకులు డిమాండ్..



అశ్వారావుపేట జనవరి 3 (తెలంగాణ పత్రిక): ఏజెన్సీలో ఆయన ఒక కుబేరుడు రైతులకు పంటలకు వడ్డీల పేరుతో అమాయక గిరిజనుల రక్తాన్ని జలగల్లా పీకు తింటుంటారు. పంటలకు గిట్టుబాటు ధర తానే నిర్ణయించి జమా పేరుతో నిలువు దోపిడీలు చేస్తూ ఏజెన్సీ చట్టాలను తూట్లు పొడుస్తూ ఏజెన్సీ బకాసురుడుగా రాజమేలుతున్నాడు. ఆంధ్ర ప్రాంతాలనుండి నకిలీ మందులు పేరుతో తెలంగాణలో కోట్లాది రూపాయల వ్యాపారాన్ని కొనసాగిస్తున్న ఆయనొక భూస్వామి మీడియాను సైతం తన స్కలు సైగల్లోనే శాసిస్తున్న కుబేరుడు. ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజనుల భూములను వడ్డీల పేరుతో స్వాహాలు చేస్తూ దర్జాగా అనుభవిస్తుంటారు. అమాయక గిరిజనుల పంట చేతికొచ్చాక గిట్టుబాటు ధర లేక తనకే విక్రయించాలంటూ ఆంక్షలు పెడుతూ అమాయక గిరిజనులను వేధిస్తూ ఉంటారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట మండలంలోని ఆంధ్ర తెలంగాణ సరిహద్దు ప్రాంతమైన రామన్నగూడెం సమీపంలోని ఓ భూస్వామి కుబేరులు అవతారవెత్తిన ఉదాంతము మండల పరిధిలోని తిమ్మాపురం, జమ్మిగూడెం, రామన్నగూడెం, అనంతారం, కావిడగొల్ల , నారాయణపురం, వినాయకపురం, ఆసుపాక, రెడ్డిగూడెం. బచ్చు వారి గూడెం, గుమ్మడపల్లి, గాండ్ల గూడెం. వంటి గ్రామాలలో ఆయన మాట ఒక శాసనం. ఫలానా పంట కి పెట్టుబడి కావాలి అంటే కుబేరుని సంప్రదించాల్సిందే ! అక్షరాలగా ఆయన వ్యాపారాలు లక్షల కోట్లే ? వడ్డీ మాత్రం వ్యవసాయం మొదలు పెట్టే మాసానికి కేవలం నూటికి 25 పైసలు అని మొదలు పంట చేతికి పంట వచ్చిన పిమ్మట రెండు రూపాయల నుండి ఐదు రూపాయల వరకు వడ్డీలు పెంచుతూ దర్జాగా కోట్ల రూపాయలను కూడగట్టుకుంటున్నారు. ఇది ఎలా ఉండగా ఇంకొక కోణం పరిశీలన చేయగా ఆంధ్ర సరిహద్దు ప్రాంతంలో ఓ ఎరువుల దుకాణాన్ని ప్రారంభించి నాసిరకం ఎరువులను దిగుమతులు చేసుకొని అమాయక గిరిజనులకు అంటగట్టిఅధిక మొత్తంలో వడ్డీ వ్యాపారాలను కొనసాగిసుంటారు. వ్యవసాయం ప్రారంభం దిశలో అన్ని సదుపాయాలు రైతుల కొరకే అన్నట్లుగా వేల సంఖ్యలో రైతులకు కోట్ల రూపాయలను పెట్టుబడులు పెట్టి అధిక మొత్తంలో వడ్డీలను వసూలు చేస్తూ ఉంటారు. ఏజెన్సీ ప్రాంతంలోని పీసా చట్టం, 1/70 యాక్ట్ .వంటి చట్టాలకు తూట్లు పొడుస్తూ దర్జాగా వ్యాపారాలను కొనసాగిస్తున్నారు ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనేతరులు ఎలాంటి వ్యాపారాలు గాని విక్రయాలు గాని పూర్తిగా నిషేధం అని ప్రభుత్వ అధికారులు ప్రకటన రూపంలో తెలిపినప్పటికీ వీటిని ఏమాత్రం కుబేరుడు పట్టించుకున్న పాపాన లేదు. రామన్నగూడెం గ్రామం సమీపంలో ఉన్నఆంధ్ర తెలంగాణ సరిహద్దు ప్రాంతం కుబేరులకు కలిసొచ్చిన వరంగా మారింది. వ్యవసాయం పేరుతో అధిక మొత్తంలో అమాయక గిరిజనులను పట్టిపీడిస్తున్న పట్టించుకునే అధికారులు లేకపోవడం వారి వ్యాపారాలకు అడ్డు అదుపు లేకుండా పోయింది. మండలంలోని అపర కుబేరుల్లాగా కోట్లకు పడగెత్తిన బకాసురుడు పై ఇప్పటివరకు రికార్డులు తనిఖీలు చేసిన అధికారులు లేదని తెలుస్తుంది. మండలానికి ఏ అధికారులు గాని ఏ ప్రజాప్రతినిధులు గాని పర్యటించినప్పటికీ ముందుగా తమ అనుమతులు తీసుకునే స్థాయికి చేరుకోవటం కొసమెరుపు దీనివల్ల అనేక అక్రమాల కలిగి ఉన్న జమాబంది రికార్డులను తమ రహస్య గదులలో భద్రపరిచి వడ్డీ వ్యాపారాలను కొనసాగిస్తున్న నేటికీ వీరిపై దాడులు జరిగిన సంఘటనలు లేవని తెలుస్తుంది గత 20 సంవత్సరాల నుండి కోట్లాది కోట్ల రూపాయలను కూడగట్టిన కుబేరుడుపై నేటికీ ఒక్కసారి కూడా దాడి జరిగిన సంఘటన లేదంటే ఎంత ఆశ్చర్యకరంగా ఉందో ఏ గ్రామంలోని ప్రజలని అడిగినా చెప్తారు. ఇప్పటికైనా ఉన్నత స్థాయి అధికారుల స్పందించి ఏజెన్సీ కుబేరులపై చట్టపరమైనచర్యలు తీసుకొనిఅక్రమ వ్యాపారాలను నిషేధించే విధంగాప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఏజెన్సీ ప్రాంతాల్లో ప్రజలు కోరుకుంటున్నారు...





## రాష్ట్రమంతా రిజిస్ట్రేషన్లు ఆగిపోయిన ఇక్కడ మాత్రం

# రిజిస్ట్రేషన్ అవుతుంది..!!

## భైంసా రిజిస్ట్రేషన్ కార్యాలయంలో

# సబ్ రిజిస్ట్రార్ చేతివాటం..!?

- ఉన్నది లేనట్లు, లేనిది ఉన్నట్టు చేయడంలో వారికి సాటి ఎవరూ రారు..!
- పైఅధికారులకు సమాచారం అందినప్పటికీ ఆడిట్ విషయంలో జాప్యం ఎందుకు..!?
- అక్రమ రిజిస్ట్రేషన్ లతో మూడు పువ్వులు, ఆరు కాయలుగా విరాజిల్లుతున్న భైంసా రిజిస్ట్రేషన్ కార్యాలయం



**నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-జనవరి 3:**

తెలంగాణ రాష్ట్రంలో రిజిస్ట్రేషన్ల ప్రక్రియ దాదాపు కొద్ది రోజుల నుండి ఎక్కడ జరగడం లేదు దానికి గల కారణాలు ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలపై ఆధారపడి ఉంటుంది ముఖ్యంగా ధరణి ఆప్షన్ తీసేసి భూభారతిని ప్రవేశపెట్టే క్రమంలో రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో క్రయ విక్రయాలు దాదాపు నిలిచిపోయాయని చెప్పవచ్చు. అలాంటి సమయంలోనూ నిర్మల్ జిల్లా భైంసా రిజిస్ట్రేషన్ కార్యాలయంలో మాత్రం నిబంధనలను తుంగలో తొక్కి అక్రమ రిజిస్ట్రేషన్లు చేస్తూ చేతివాటం చూయిస్తున్న అధికారిపై ఓ వ్యక్తి కరీంనగర్ రిజిస్ట్రేషన్ అండ్ స్టాంపుల శాఖ డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ జనరల్ డిఐజి రవీందర్ కు ఫిర్యాదు చేసినట్లుగా తెలుస్తోంది. దాంతో నిబంధనలకు విరుద్ధంగా జరిగిన రిజిస్ట్రేషన్ ల ప్రక్రియపై డిఐజి సైతం వివరాలను తెలియపరచాల్సిందిగా జిల్లా డిఆర్ఓకి ఆదేశాలు జారీ చేసినట్లు తెలిసింది. దీంతో నిర్మల్ జిల్లా డిఆర్ఓ భైంసా సబ్ రిజిస్ట్రార్ కి నిబంధనలకు విరుద్ధంగా జరిగిన రిజిస్ట్రేషన్ల వివరాలు ఇవ్వాలని సూచించినట్లుగా సమాచారం. అందుకు తగినట్లు వివరాలు అందినట్లు శుక్రవారం అధికారులు కరీంనగర్ నుండి భైంసా రిజిస్ట్రేషన్ కార్యాలయానికి తనిఖీల నేపథ్యంలో వస్తున్నట్లు సమాచారం సైతం అందింది. కానీ శుక్రవారం అలాంటి కార్యక్రమం ఏది కనిపించకపోవడం విశేషం. వివరాల్లోకి వెళితే మునిసిపల్ శాఖ తరపు నుండి పర్మిషన్ మరియు లేఅవుట్ల క్రమబద్ధీకరణ విషయంలోనూ క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం రిజిస్ట్రేషన్లు అనగా క్రయ విక్రయాలు చేయాల్సి ఉంటుంది అలా దాదాపు రాష్ట్రంలో ఏ రిజిస్ట్రేషన్ ఆఫీసుల్లోనూ క్రయవిక్రయాలు జరగడం లేదని విషయం తెలిసిందే. కానీ నిర్మల్ జిల్లా బైంసా రిజిస్ట్రేషన్ కార్యాలయంలో సబ్ రిజిస్ట్రార్ మాత్రం ప్రభుత్వ ఆదేశాలను పక్కనపెట్టి 216/1/7లో 2024 సంవత్సరం నవంబర్ 28వ తేదీ నుంచి డిసెంబర్ 30వ తేదీ వరకు దాదాపు 5 ప్లాట్ లకు సంబంధించిన రిజిస్ట్రేషన్లు సంబంధిత సర్వే నెంబర్లు ఉన్న 84 గుంటల భూమికి లేఅవుట్ అనుమతి లేకపోయినా లింకు డాక్యుమెంట్లని ప్లాట్ ల క్రయ విక్రయాలకి చూయిస్తూ అక్రమ రిజిస్ట్రేషన్లు చేసినట్లు స్పష్టంగా “తెలంగాణ పత్రిక”కి ఆధారాలతో సహా ఓ అజ్ఞాత వ్యక్తి సమాచారాన్ని అందించాడు. ఇదే విషయమై డాక్యుమెంట్ పూర్తిగా పరిశీలిస్తే నిజంగానే అందులో డాక్యుమెంట్ కి సరిపోయే పర్మిషన్ లేకపోవడం అది కూడా మున్సిపల్ కార్యాలయం నుండి అసెస్మెంట్ కాకుండానే ప్లాట్ లకి ఇంటి నెంబర్లను కేటాయిస్తూ అక్రమ రిజిస్ట్రేషన్లు జరిగినట్లు అందులో స్పష్టంగా కనిపిస్తోంది. అలా రిజిస్ట్రేషన్ కార్యాలయంలో క్రయవిక్రయాలు జరుగుతున్నప్పుడు తప్పకుండా లేఅవుట్ లకి ముందు పర్మిషన్, మున్సిపల్ శాఖ పర్మిషన్లు తప్పకుండా ఉండి తీరాల్సిందే అయినప్పటికీ అవేవీ లేకున్నా రిజిస్ట్రేషన్ ల క్రయ విక్రయాలు జరిగినట్లు తెలుస్తోంది. ఇప్పటివరకు “తెలంగాణ పత్రిక”కి అందిన సమాచారం మేరకు కేవలం ఐదు ప్లాట్ లకు సంబంధించిన వివరాలు మాత్రమే ఉన్నప్పటికీ ఆధారాలను పంపించిన ఆ వ్యక్తి చెప్తున్నా వివరాల ప్రకారం ఐదు ప్లాట్ల కంటే ఎక్కువనే రిజిస్ట్రేషన్లు జరిపినట్లు చెప్పుకొస్తున్నారు. శుక్రవారం రిజిస్ట్రేషన్ల శాఖ అధికారి తనిఖీల నేపథ్యంలో కార్యాలయానికి రావాల్సి ఉన్నప్పటికీ అలాంటి దృశ్యం ఏది రిజిస్ట్రేషన్ కార్యాలయం వద్ద కనిపించకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో అవినీతి జరుగుతోందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ ఇప్పటికే సబ్ రిజిస్ట్రార్ లను మరియు సంబంధిత శాఖ అధికారులను ఉద్దేశించి తానే స్వయంగా తన దగ్గర ఉన్నటువంటి వివరాలను అవినీతి నిరోధక శాఖ అధికారులకు అప్పజెప్తానని మీడియాకు తెలపడం మరోవైపు ఇలాంటి అక్రమ రిజిస్ట్రేషన్ ల పర్వం కొనసాగడం రాష్ట్ర ప్రజలను అయోమయానికి గురిచేస్తుందని తెలుస్తోంది. ఏది ఏమైనప్పటికి భైంసా సబ్ రిజిస్ట్రార్ అక్రమ రిజిస్ట్రేషన్లు చేసిన తీరును చూస్తూ ఉంటే అన్ని కార్యాలయాల్లోనూ ఈ విధంగా ఎందుకు జరిగి ఉండకూడదు..! అనే ఆలోచన ప్రతి ఒక్కరి మదిలో మెదిలే ప్రశ్నగా మిగిలిపోతోంది. మరి ఈ అక్రమ రిజిస్ట్రేషన్ల విషయంలో అధికారులు తీసుకునే చర్యలు ఏ విధంగా ఉండు ఉన్నాయో వేచి చూడాల్సిన అవసరం ఉంది.




Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8941110143

## శబరిమలకు బయలుదేరిన అయ్యప్ప స్వాములు



తెలంగాణ పత్రికా. వలిగొండ మండలం జనవరి 3.వలిగొండ పట్టణ కేంద్రానికి చెందిన పలువురు అయ్యప్ప స్వాములు శుక్రవారం శబరిమలకు బయలు దేరారు.41 రోజుల దీక్షల అనంతరం స్థానిక శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో గురుస్వామి ఎల్లంకి మురళి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం స్వాములకు ఇరుముడి కట్టారు.ఈ సందర్భంగా అయ్యప్పస్వామికి ముడుపులు చెల్లించేందుకు పలువురు భక్తులు స్వాములకు కానుకలు ఇచ్చారు.అనంతరం ప్రత్యేక వాహనంలో శబరికి తరలివెళ్లారు.ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు దాసోజు వెంకటేశం చారి దాసోజు విష్ణుచారి బలుగురి నరేష్ రెడ్డి వేముల వెంకటేశం ఇటికల నరసింహచారి మైసొల్ల భరత్ మారగొని సతీష్ బుంగమట్ల బిక్షపతి మారోజు రవిచంద్ర చారి చిట్టోజు సాయిచారి ప్రజ్ఞాపురం విగ్నేష్ గోద అచ్చయ్య గౌడ్ గోగికార్ శ్యామ్ లాల్ తదితరులు పాల్గొన్నారు

# పోలీసులు ప్రజలకు ఉత్తమ సేవలందించాలి...





### - జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్

సూర్యాపేట జిల్లా బ్యూరో తెలంగాణ పత్రిక జనవరి 03నూతన సంవత్సర సందర్భంగా సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయం నందు నిర్వహించిన కార్యక్రమంలో మిఠాయిలు పంచి జిల్లా పోలీసులకు, పోలీసు సిబ్బంది కుటుంబాలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్ అనంతరం ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో శాంతి భద్రత పరిరక్షణలో జిల్లా పోలీసు బాగా పనిచేస్తున్నారని ప్రతి సంవత్సరం పురోగతి చెందుతూ ప్రజలకు ఉత్తమైన సేవలు అందించాలని, నేరాల నివారణలో బాగా కృషి చేయాలని కోరారు. సిబ్బంది ఆరోగ్యంగా ఉండాలి, కుటుంబాలు సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమం నందు అడ్మిన్ అదనపు ఎస్పి నాగేశ్వరరావు, ఏఆర్ అదనపు ఎస్పి జనార్దన్ రెడ్డి, డీఎస్పీలు రవి, శ్రీధర్ రెడ్డి, శ్రీనివాసరావు, మట్టయ్య, నరసింహ చారి, ఏవో మంజు భార్గవి, సిఐ లు వీరరాఘవులు, రాజశేఖర్, శ్రీను, రఘువీర్ రెడ్డి, రాము, రజిత రెడ్డి, రామకృష్ణారెడ్డి, చరమందరాజు, లక్ష్మీనారాయణ, నాగభూషణం, హరిబాబు, శివకుమార్, ఆర్ఐ నారాయణరాజు, ఎస్సైలు, ఆర్ఎస్ఐలు, సెక్షన్ సూపరింటెండెన్స్ శ్రీకాంత్, విజయ్, జిల్లా పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## మూఢ నమ్మకాలు లేని శాస్త్రియ సమాజం నిర్మిద్దాం



### - సి ఐ ప్రకాష్ గౌడ్
### - ఎస్ ఐ అనూష ఆధ్వర్యంలో మోడల్ స్కూల్ లో అవగాహన సదస్సు

చొప్పదండి తెలంగాణ పత్రిక, జనవరి 03 చొప్పదండి మండల పరిధిలోని రుక్మాపూర్ ప్రభుత్వ మోడల్ స్కూల్ కళాశాలలో ఎస్సై గొల్లపెల్లి అనూష ఆధ్వర్యంలో మహిళల రక్షణ- సైన్సు- డ్రగ్స్ మూఢనమ్మకాల నిర్మూలన అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సీఐ ప్రకాష్ గౌడ్ హాజరై మాట్లాడుతూ సమాజంలోని మూఢనమ్మకాలను విద్యార్థులు వదిలిపెట్టి శాస్త్రీయ సమాజ నిర్మాణానికి నడుం బిగించాలని, దొంగ స్వాములు భూత వైద్యులు ప్రజల అమాయకత్వాన్ని ఆసరా చేసుకొని ఆర్థికంగా సామాజికంగా మోసం చేస్తున్నారని మూఢనమ్మకాలు లేని శాస్త్రీయ సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని డ్రగ్స్ మత్తు పదార్థాలకు విద్యార్థులు దూరంగా ఉండి ఉన్నత లక్ష్యాలు చేరుకోవాలన్నారు. ఈ సందర్భంగా భారత నాస్తిక సమాజం రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పులేటి నరేష్ హాజరై మాట్లాడుతూ జ్ఞానమే విద్యార్థులకు నిజమైన ఆభరణమని,మాంత్రికులు భూత వైద్యులు మోసం చేసే కుట్రలను సైన్స్ మ్యాజిక్ షో ద్వారా విద్యార్థులకు వాటి వెనుక దాగి ఉన్న రహస్యాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రిన్సిపాల్ ఓం ప్రసాద్, పోలీస్ సిబ్బంది అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

# ఆధునిక విద్య ద్వారానే స్త్రీల విముక్తి సాధ్యం....

### -స్త్రీల విద్యాభివృద్ధి తొలి గురువు సావిత్రిబాయి పూలే
### -అణగారిన జీవితాల్లో అక్షర జ్యోతులు నింపిన పంతులమ్మ
### -విద్యార్థులు మహనీయులు స్ఫూర్తితో పట్టుదలతో చదవాలి
### -అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో మహిళా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు
### -లక్ష్మీ నారాయణ పురం పాఠశాలలో మహిళా పంతులమ్మలకు ఘనంగా శాలువాలతో సన్మానం



పాలకుర్తి,జనవరి03 (తెలంగాణ పత్రిక):ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మిన భారత దేశంలోనే తొలితరం మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే అని మాజీ ఉప సర్పంచ్ బోడిగే ప్రదీప్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ సినియర్ నాయకుడు మల్యాల పర్శ రాములు అన్నారు. శుక్రవారం దేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు 194 వ జయంతిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటించింది. ఈ జయంతి వేడుకలను పురస్కరించుకుని పాలకుర్తి మండలం లక్ష్మీ నారాయణ పురం గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు బండిపెల్లి యాదగిరి ఆధ్వర్యంలో పాఠశాల ఉపాధ్యాయులు మహమ్మద్ షరీఫ్ పాషా అధ్యక్షతన మహిళా ఉపాధ్యాయురాల్లు అనంత పద్మ, సునిత దేవి, క్రిష్ణవేణి లకు సన్మానం కార్యక్రమం నిర్వహించి విద్యార్థులతో కేకు కట్ చేయించిన అనంతరం శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యదర్శి జిలుకర రేణుక తో కలిసి వారు మాట్లాడుతూ భారతీయ సంఘ సంస్కర్త, ఉపాధ్యాయిని, రచయిత్రి. నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన జ్యోతీరావ్ పూలే భార్య అని కులమత భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమస్వరూపిణి అని కొనియాడారు. తన భర్తతో కలసి 1848 జనవరి 1న పూణేలో మొట్టమొదటగా బాలికల పాఠశాలను ప్రారంభించి కుల వ్యవస్థకు, పితృస్వామ్యానికి వ్యతిరేకంగా, శూద్రుల, అస్పృశ్యుల, మహిళల సకల హక్కుల కోసం పోరాటం చేయటం తమ సామాజిక బాధ్యతగా ఆ దంపతులు విశ్వసించారని గుర్తు చేశారు. నూతన వ్యవస్థ కోసం, ప్రాణాల్ని సైతం పణంగా పెట్టి సమష్టిగా పోరాటం చేసింది. సమాజంలోని కులతత్వం, పురుషాధిక్య ధోరణులు కలిగిన చాలామంది పండిత మేధావులందరికీ ఆమె కేవలం జ్యోతిరావు పూలే భార్యగా మాత్రమే తెలుసని కానీ ఆమె ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా పీడిత స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణి అని తెలిపారు. అణగారిన జీవితాల్లో అక్షర జ్యోతులు నింపిన పంతులమ్మ మహనీయుల స్ఫూర్తితో విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. జనం న్యూస్ రిపోర్టర్ గాదెపాక కిరణ్, బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు గుండెవెని శ్రీకాంత్ గౌడ్ దాతల సహకారంతో విద్యార్థులకు నోట్ బుక్కులు, పెన్నులు అందించి చికెన్ తో భోజనం పెట్టారు. పాఠశాలలో వంట మనిషిగా పని చేస్తున్న బండిపెల్లి శారదను ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడు సినియర్ జర్నలిస్టు బండిపెల్లి మధు, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు చీటూరి యాదగిరి, శివాజీ, గ్రామ యువజన నేత లొడ్డంగి అనిల్,బండిపెల్లి ఎల్లేష్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ స్మైల్‌ను విజయవంతం చేద్దాం,బాల కార్మిక వ్యవస్థను రూపుమాపుదాం...

### - చిన్న పిల్లలతో వెట్టి చాకిరి చెపిస్తే క్రిమినల్ కేసులు తప్పవు
### - బాలకార్మికులు కనిపిస్తే పోలీస్ వారికి సమాచారం అందించండి
### - జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్..





సిరిసిల్ల, జనవరి 03,(తెలంగాణ పత్రిక)రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల పట్టణంలోని ప్రతి సంవత్సరంలాగే ఈ సంవత్సరం కూడ జనవరి 01 నుండి 31వ తేదీ వరకు నిర్వహిస్తున్న ఆపరేషన్ స్మైల్ -%శ×% ను ప్రతి ఒక్కరూ అంకిత భావంతో పని చేసి విజయవంతం చేయాలని జిల్లా ఎస్పీ వివిధ డిపార్ట్మెంట్ లకు చెందిన అధికారులను ఆదేశించారు.జిల్లా పోలీస్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నందు అదనపు కలెక్టర్ ఖీమ్య నాయక్,అదనపు ఎస్పీ చంద్రయ్య,వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పీ.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఆపరేషన్ స్మైల్ -%శ×% లో పాలుపంచుకొంటున్న ప్రతి ఒక్క అధికారి సమన్వయంతో పక్కా ప్రణాళిక రుపొందించుకోని బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించేలా విధులు నిర్వహించాలన్నారు.ప్రతీ ఒక్కరి జీవితంలో బాల్యం అమూల్యమైనదని దానిని అనుభవించటం ప్రతీ పౌరుని హక్కు అని,క్షణికావేశంలో పిల్లలు తొందరపాటులో చిన్న చిన్న విషయాలకే తల్లి దండ్రులను విడిచి ఇంటికి దూరంగా ఉంటున్నారని,ఇట్టి అవకాశాన్ని ఆసరాగా తీసుకొని కొందరు వారిని ప్రమాదకర పనుల్లో వారితో పనులు చేయిస్తూ వారి జీవితాలతో ఆడుకుంటున్నారని అలాంటి వారిని గుర్తించి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని,గత సంవత్సరం నిర్వహించిన ఆపరేషన్ స్మైల్,ముస్కాన్ లో 21 మందిపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరిగిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు.తప్పిపోయిన పిల్లలను వెతికి 'దర్పణ్' అప్లికేషన్ ద్వారా వారిని గుర్తించి,చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ముందు హాజరు పరచి తిరిగి తల్లి దండ్రుల వద్దకు చేర్చి వారి శోకాన్ని తీర్చాలన్నారు. బిక్షాటన చేస్తున్న వారి గురించి,బాలకార్మికుల గురించి ఎప్పటి కప్పుడు సమాచారం ఇవ్వడానికి చైల్డ్ హెల్ప్ లైన్ కు చెందిన 1098,112 నెంబర్ల గురించి ప్రజల్లో విస్తృత ప్రచారం చేయాలని చెప్పారు.సిరిసిల్ల, వేములవాడ డివిజన్ స్థాయిలో ఒక సబ్-ఇన్స్పెక్టర్ తో పాటుగా ఒక మహిళా పోలీస్ అధికారి, నలుగురు సిబ్బంది, వివిధ డిపార్ట్మెంట్ అధికారులతో నెల రోజుల పాటు ఇదే పనిపై ఇటుక బట్టి లు,వివిధ రకాల పరిశ్రమలు,బస్ స్టేషన్లు, ట్రాఫిక్ జంక్షన్ల వద్ద క్షుణ్ణంగా పరిశీలించి కుటుంబాలకు దూరంగా ఉంటున్న పిల్లలను గుర్తించాలని అన్నారు. స్కూల్స్ కు వెళ్లకుండా వివిధ కారణాల వల్ల డ్రాపౌట్ అయిన పిల్లల తల్లి దండ్రులకు నచ్చ చెప్పి తిరిగి వారిని పాఠశాలకు పంపే ఏర్పాటు చేసి వారికి కొత్త జీవితాన్ని ఇవ్వాలన్నారు.ఎక్కడైనా బాల కార్మికుల కనిపిస్తే డయల్ 100కు ఫోన్ చేసి లేదా పోలీస్ లకు సమాచారం తెలపాలని విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి,%జఔజ% చైర్మన్ అంజయ్య,%ణవీడనూ% రజిత, ఎస్.ఐ రమేష్,షీ టీం ఏ. ఎస్.ఐ ప్రమీల, వివిధ డిపార్ట్మెంట్ ల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు

## సావిత్రిబాయి పూలే జయంతి నిర్వహించిన బహుజన నాయకులు

తెలంగాణ పత్రిక 3 మహబూబ్నగర్ జిల్లా.పాతపాలమూర్ చౌరస్తా దగ్గర బహుజన మహనీయుల విగ్రహాల ఏర్పాటు చేయుట గురించి. స్థానిక ఎమ్మెల్యే మహబూబ్నగర్ శాసనసభ్యులు యెన్నం శ్రీనివాసరెడ్డిని కలిసి న్యూ ఇయర్ శుభాకాంక్షలు, ముందుగా జన్మదిన శుభాకాంక్షలు కూడా తెలుపుతూ రేపు 3 తేదీ న సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఆహ్వానించి జ్ఞాన నీలి మెరుపు బహుజన మహనీయుల శోభాయాత్ర ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో భారత తొలి మహిళ ఉపాధ్యాయురాలు శ్రీమతి సావిత్రిబాయి పూలే గారి 194 వ జయంతి తేదీ మూడు ఒకటి 2025 నాడు నిర్వహించుచున్నాము ఈ సందర్భంగా మీకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం గత ఐదు సంవత్సరాల నుండి బహుజన మహనీయుల శోభాయాత్ర నిర్వహించుచున్నాము పాత పాలమూరు జై భీమ్ చౌరస్తా మహబూబ్నగర్ పట్టణంలో బహుజన మహనీయులు ఆధ్యాత్మికంగా సామాజికంగా రాజకీయ సమానత్వం కోరుకున్న మహనీయుల విగ్రహాలు మహాత్మ జ్యోతిరావు పూలే సంతు గురు రవి దాస్ సామ్రాట్ అశోక చక్రవర్తి సంతు గాడిగే బాబా బాబు జగ్జీవన్ రామ్ శ్రీరామ్ గారి విగ్రహాలు ఏర్పాటు చేయడానికి మా సంఘం సభ్యులు తీర్మానించడం జరిగింది తమరు పూర్తిస్థాయిలో ఆలోచించి విగ్రహాలకు స్థలము మరియు నిధులు కేటాయించి మంజూరు చేయగలరని మా యొక్క సంఘం నుండి విజ్ఞప్తి చేయుచున్నాము. బహుజన మహనీయుల శోభాయాత్ర ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షులు పాతూరు రమేష్, సలహాదారులు ప్రవీణ్ కుమార్ పడకంటి యాదగిరి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్, చెక్కల దినేష్ జిల్లా ప్రధాన కార్యదర్శి, శిరసనోళ్ళ నరసింహ, రవి కిరణ్, కొమ్మూరి గిరి, తదితరులు పాల్గొన్నారు.

# ఐటీ డి ఏ అధికారులు రాజీవ్ ఆరోగ్యశ్రీ ఆసుపత్రి ల సందర్శన



ఏటూరునాగారం జనవరి03 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా బ్యూరో: ఏటూర్ నాగారం ఐ టీడీఏ ప్రాజెక్టు అధికారి చిత్ర మిశ్రా ఐ. ఏ. ఎస్. ఆదేశాల మేరకు శుక్రవారం వరంగల్, హన్మకొండ లో ని కొన్ని రాజీవ్ ఆరోగ్యశ్రీ హాస్పిటల్ లను ఐ టి డి ఏ అధికారులు స%శీ%దర్శి%శీ%చటం జరిగింది.సంరక్ష హాస్పిటల్, శ్రీనివాస కిడ్నీ సెంటర్, అజరా హాస్పిటల్, గార్డియన్ హాస్పిటల్, ప్రతిమ క్యాన్సర్ హాస్పిటల్, రోహిణి హాస్పిటల్, ఎన్ యస్ ఆర్ అపోలో హాస్పిటల్, రిలీఫ్ హాస్పటల్, రెడ్ క్రాస్ తదితర హాస్పిటల్ ను సందర్శించటం జరిగింది.హాస్పటల్ లలో ఆరోగ్యశ్రీ పథకం ద్వారా అందిస్తున్న ఆరోగ్య సేవల గురించి హాస్పిటల్ యజమాన్యాలను, అడ్మిట్ అయిన రోగులు మరియు వారి బంధువులను అడిగి తెలుసుకున్నారు. అన్ని వసతులు ఉచితంగా పేషెంట్స్ కు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్యశ్రీ పేషెంట్స్ కు మరియు పేమెంట్ పేషెంట్స్ కు తేడాను పరిశీలించారు. గ్రామీణ నిరు పేదల కు ఆరోగ్యశ్రీ పథకం ఒక వరం అని, అర్హులు అందరూ వినియోగించు కోవాలని అన్నారు. ఆర్థోపెడిక్, న్యూరోలాజి, యురాలజి, కార్డియాలజీ, నెఫ్రాలజీ, పాలిట్రామా, తలసీమియా వంటి సేవలు ఉచితంగా రాజీవ్ ఆరోగ్యశ్రీ లో అందుబాటులో ఉన్నాయి.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి. ఎం.ఎచ్. ఓ. డాక్టర్ . కె. క్రాంతి కుమార్, ఐటీడీఏ స్టాటిస్టికల్ ఆఫీసర్ సురేష్ బాబు, ఎన్ ఎచ్ ఎం ప్రోగ్రామ్ మేనేజర్ మహేందర్, ఆరోగ్యశ్రీ జిల్లా మేనేజర్ పమ్మి విక్రమ్, టీ%శీ%లీడర్ సుమన్, టీం లీడర్ మధు, ఆరోగ్యమిత్ర కొండా రమేష్ లు పాల్గొన్నారు.

## ఆర్డిఓ నీ కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన టీఎన్జీఓ నాయకులు



నర్సంపేట జనవరి 3( తెలంగాణ పత్రిక ప్రతినిధి) నర్సంపేట ఆర్డిఓ నీ కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన టీఎన్జీఓ నాయకులు.ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ నూతన సంవత్సరం లో కొత్త ఉత్సాహం తో టీఎన్జీఓ ఉద్యోగులు కష్టపడి పని చేసి ప్రజల మెప్పుపొంది ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని కోరారు.ఈ కార్యక్రమం లో అధ్యకులు కడారి సురేష్ రెడ్డి, కార్యదర్శి హర్షవర్ధన్ రెడ్డి, జాయింట్ సెక్రెటరీ లక్ష్మణ్,యాకుబ్ పాషా, పబ్లిక్ సెక్రటరీ కుసుమ శివ, ఈసి మెంబర్ మీనా, అరుణ, మల్లిఖార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక విప్లవకారిణి సావిత్రి భాయి పూలే జయంతి వేడుకలు



కొడిమ్యాల జనవరి 03.తెలంగాణ పత్రిక.కొడిమ్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం సామాజిక విప్లవకారిణి సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ముందుగా కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ సిహెచ్.జైపాల్ రెడ్డి అధ్యాపకులతో కలిసి సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే ప్రోత్సాహంతో సావిత్రిబాయి పూలే బాలికల విద్య కోసం ఎనలేని కృషి చేసి చేసిందన్నారు.ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పి.తిరుపతి మాట్లాడుతూ దేశంలో తొలిసారిగా బేటి పడావో అంటూ బాలికల విద్య కోసం పరితపించి సావిత్రిబాయి పూలే తొలి మహిళా ఉపాధ్యాయురాలుగా ప్రసిద్ధికెక్కినారని కొనియాడారు.నాటి సమాజంలో సామాజిక రుగ్మతలకు వ్యతిరేకంగా పోరాటం చేసిన గొప్ప త్యాగశీలి సావిత్రిబాయి పూలేను నేటి విద్యార్థులు స్ఫూర్తి తీసుకోవాలని సూచించారు.తదనంతరం అధ్యాపకులు మహిళా ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని కళాశాలకు చెందిన మహిళ లెక్చరర్లు జయశీల,దీక్షిత లను శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు ప్రమోద్ కుమార్,బాలకృష్ణ రెడ్డి,అనిల్ కుమార్,నర్సయ్య, సుమన్ ప్రవీణ్,విద్యార్థులు,ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక విప్లవ క్రాంతి సావిత్రిబాయి పూలే 194 వ జయంతి వేడుకలు..



**- రాష్ట్రస్థాయి సావిత్రీ బాయి పూలే 2025 పురస్కారం**

**- రాజన్న సిరిసిల్ల జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలుగా తాళ్లపల్లి భాగ్యలక్ష్మి**

సిరిసిల్ల,జనవరి 03,(తెలంగాణ పత్రిక) భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు,సామాజిక సంఘ సేవకురాలు, అణగారిన వర్గాల ఆశాజ్యోతి, బడుగు బలహీన వర్గాల జీవితాల్లో అక్షరమనే ఆయుధంతో వెలుగులు నింపిన వేగుచుక్క శ్రీమతి సావిత్రీబాయి పూలే 194 జయంత ఉత్సవాలు హైదరాబాదులోని రవీంద్ర భారతిలో బీసీ మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు మణిమంజరి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ రంగాల్లో ఉత్తమ సేవలందించిన మహిళామణులను ఎంపిక చేసి ఘనంగా సన్మానించారు. దీనిలో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా నుండి ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ఎం.పి.పి.ఎస్ రాచర్ల బొప్పాపూర్ బీసీ కాలనీ ప్రాథమిక పాఠశాలలో ఎస్.జి.టి గా ఎల్లారెడ్డిపేట మండలంలో విశేష సేవలందిస్తున్నందుకుగాను తాళ్లపల్లి భాగ్యలక్ష్మి ని ఎంపిక చేసి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన టిపిసిసి ఛైర్మన్ శ్రీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ ప్రపంచగతిని మార్చే ఆయుధం చదువొక్కటేనని, విద్యతోనే సమాజంలోని సామాజిక ,రాజకీయ, ఆర్థిక అసమానతలను రూపుమాపవచ్చన్నారు. మహనీయుల చరిత్రలు భావితరాలకు అందించే బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని తెలియజేశారు.ప్రతి సంవత్సరం జనవరి 3 ను జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమం బీసీ సంఘాల జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ మార్గదర్శనంలో జరిగింది. విద్యకు వయసుతో సంబంధం లేదని ప్రతి ఒక్కరూ సమాజాన్ని విద్యతో పరిపుష్టం చేయాలని, ప్రభుత్వం విద్యకు ప్రథమ ప్రాధాన్యతను ఇస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో బిసి మహిళా విభాగం అధ్యక్షురాలు మణిమంజరి , బీసీ కమిషన్ సభ్యులు బాలలక్ష్మి వివిధ బీ.సీ సంఘాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, సభ్యులు, అవార్డు గ్రహీతలు పాల్గొన్నారు. ఈ పురస్కారానికి ఎంపిక కావడానికి వారి నాన్నగారి ప్రోత్సాహం ,కుటుంబ సభ్యుల మరియు వారి భర్త డాక్టర్ మోతుకుల నారాయణ గౌడ్ సహకారమేనని అన్నారు. బీసీ సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులకు నిర్వాహకులకు ధన్యవాదాలు తెలియజేశారు.

# కొడంగల్ ఇచ్చిన నిధుల్లో 25% తెచ్చిన కాంగ్రెస్ నాయకులకు బహిరంగంగా సన్మానం చేస్తా...

నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 03 కాంగ్రెస్ నాయకుల అవాస్తవ ప్రచారానికి దీటైన రీతిలో స్పందించిన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్.భారతీయ జనతా పార్టీ నిజామాబాద్ జిల్లా పార్టీ కార్యాలయంలో సావిత్రి బాయ్ పులే 194వ జయంతి సందర్భంగా అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం మీడియా సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతు..నిజామాబాద్ నియోజకవర్గం అభివృద్దే లక్ష్యంగా, నగరంలో ఆగిపోయిన పనులను ప్రారంభించే దిశగా, పెండింగ్ లో ఉన్న నిధుల మంజూరుకై నిరంతరం ప్రభుత్వంతో మాట్లాడుతు సంబంధిత మంత్రులకు, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుపోవడం జరుగుతుందని అలాగే నియోజకవర్గం అభివృద్ధి పై ఎప్పటికప్పుడు ఇక్కడ జిల్లా అధికారులతో సమీక్షలు నిర్వహించి డివిజన్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నానని తెలియజేసారు.నియోజకవర్గానికి రావలిసిన %ఖఖీ×ణజ% ఫండ్ 60 కోట్లు గత ప్రభుత్వం హయాంలో డివిజన్ కి కోటి రూపాయల చొప్పున మంజూరు చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక వాటిని నిలిపేసి అభివృద్ధికి అడ్డుగా నిలిచింది వాస్తవం అని అన్నారు.తను ఎమ్మెల్యేగా గెలిచిన నాటి నుండి పెండింగ్ లో ఉన్న %ఖఖీ×ణజ% ఫండ్ 60 కోట్ల బకాయి విడుదల చేయాలనీ ఇంచార్జ్ మంత్రి జూపల్లి , కలెక్టర్ కి, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుపోతే మన జిల్లాకు రావలిసిన ఫండ్ హక్కుగా కొట్లాడి తేవడం జరిగిందని అన్నారు దానికి సంబందించిన జీఓ కాపీ, తను ప్రభుత్వానికి ఇచ్చిన లేఖను మీడియకి చూపడం జరిగింది.దాన్ని కాంగ్రెస్ నాయకులు ఏదో కొత్తగా, కొత్త సంవత్సరంకి బహుమతి ఇచ్చినం అని మతి లేని మాటలు మాట్లాడటం సమంజసం కాదన్నారు.గత ప్రభుత్వం హయాంలో ఇచ్చిన ఉద్యోగ నోటిఫికేషన్ కు అపాయింట్మెంట్ లెటర్స్ ఇచ్చి 50వేల ఉద్యోగాలు ఇచ్చినం అని నిరుద్యోగులను మోసం చేస్తున్నారని అసలు కాగ్రెస్ ఏడాది లో ఇస్తానన్న 2లక్షల ఉద్యోగాలు ఎక్కడ పోయినాయి అని ప్రశ్నించారు.కాంగ్రెస్ నాయకులకు ఇచ్చిన హామీలు అమలు చేయడం చేత కాదు కాని ఎవరికో పుట్టిన బిడ్డ మాదే అని ఎత్తుకొని ముద్దాడటం బాగా వచ్చుని ఏద్దేవా చేసారు.స్పెషల్ ఫండ్ పేరుతో వచ్చిన 10 కోట్లు ఓడిపోయిన ఎమ్మెల్యే అభ్యర్థి చేతుల పెడితే దానికి లెక్క లేదు పత్రం లేదు ఎక్కడ అభివృద్ధి పనులకు వాటిని ఖర్చు చేసారో కాంగ్రెస్ నాయకులు సమాధానం చెప్పాలన్నారు.కాంగ్రెస్ నాయకులు చేసే కమిషన్ల దోపిడీకి కాంట్రాక్టర్లు ముందుకు వచ్చే పరిస్థితి లేదని పెండింగ్ లో ఉన్నకాంట్రాక్టర్ల బిల్లులు మంజూరుకి కమిషన్లు కసరత్తులు చేస్తున్నారని అన్నారు.కమిషన్ల పైన ఉన్న శ్రద్ద, రాష్ట్ర అభివృద్ధి పైన లేకపోవడం నిజంగా సిగ్గుచేటని పేర్కొన్నారు.నిజామాబాద్ జిల్లాలో పేరుకే కాంగ్రెస్ నాయకులు పెద్ద పదవుల్లో ఉన్నారు కాని జిల్లా అభివృద్ధికి తెచ్చిన నిధులు సూన్యం అని అన్నారుపీసీసీ అధ్యక్షులు ఒకాయన, కామారెడ్డి లో చెల్లని రూపాయి ఇక్కడ ఓడిపోయిన ఎమ్మెల్యే అభ్యర్థి ప్రభుత్వ సలహాదారుడు ఒకాయన, ఇందరు ఉన్న నిజామాబాద్ ను పట్టించుకునే సోయి లేదని మండిపడ్డారు నియోజకవర్గ అభివృద్ధికి పార్టీలకు అతీతంగా కలిసి రావడానికి తను సిద్ధంగా ఉన్నానని కాంగ్రెస్ నాయకులు ముఖ్యమంత్రి నియోజకవర్గనికి పోయిన నిధుల్లో కనీసం 25% తెచ్చే దమ్ము మీకు ఉందా అని సవాల్ చేసారు.కాంగ్రెస్ నాయకులు నిజంగా అలా నిధులు తెస్తే తను స్వయంగా కాంగ్రెస్ పెద్దలను బహిరంగ సభ పెట్టి సన్మానం చేస్తానని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో బిజెపి కార్పొరేటర్లు, మండల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఎస్సీ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు...

**- సావిత్రిబాయి పూలే జయంతి మహిళ ఉపాధ్యాయ దినోత్సవం ప్రకటించడం హర్షం వ్యక్తం చేసిన ఎస్సీ ఫెడరేషన్**

శ్రీరంగాపూర్ మండలం జనవరి 03సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఎస్సీ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు బీసీ నాయకులు, అన్ని కులాల పెద్దలు పాల్గొని పూలమాలలు లు సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగాచదువుల తల్లి, స్త్రీ సాధికార, సామ్య శీలి, రచయిత్రి, సమ సమాజ అసమానతల నిర్మూలన కార్యదర్శి, మాత సావిత్రిబాయి పూలే జన్మదినం జనవరి 3 న శ్రీరంగాపురం మదేవనవాళ్లలో ఎస్సీ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మహిళా భారతీయ సంఘ సంస్కర్త, ఉపాధ్యాయిని, రచయిత్రి. ఆమె నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన జ్యోతీరావ్ పూలే భార్య. కులమత భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమస్వరూపిణి. ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తికి సాధ్యపడుతుందని నమ్మిన ఆమె, తన భర్తతో కలసి 1847 జనవరి 1న పూణేలో మొట్ట మొదటిగా బాలికల పాఠశాలను ప్రారంభించింది. కుల వ్యవస్థకు, పితృస్వామ్యానికి వ్యతిరేకంగా, శూద్రుల,అస్పృశ్యుల మహిళల సకల హక్కుల కోసం పోరాటం చేయటం తమ సామాజిక బాధ్యతగా ఆ దంపతులు విశ్వసించారు. నూతన వ్యవస్థ కోసం, ప్రాణాల్ని సైతం పణంగా పెట్టి సమష్టిగా పోరాటం చేసింది. సమాజంలోని కులతత్వం, పురుషాధిక్య ధోరణులు కలిగిన చాలామంది పండిత మేధావులందరికీ కూడా ఆమె కేవలం జ్యోతిరావు పూలే సతీమణిగా మాత్రమే తెలుసు. కానీ ఆమె ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు. సంఘసంస్కర్త, పీడిత ప్రజలు ఆశాజ్యోతి, ముఖ్యంగా స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణి అని కొనియాడారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా లెక్చరర్ జె.కురుమూర్తి, మాజీ జడ్పిటిసి రాజేం



# వరంగల్ అడిషనల్ కలెక్టర్‌కి వినతి పత్రం అందజేసిన ఏబీవీపీ నాయకులు

**- సంక్షేమ హాస్టల్ ల పరిష్కారం కై**

నర్సంపేట జనవరి 3( తెలంగాణ పత్రిక ప్రతినిధి)అఖిల భారతీయ విద్యార్థి దళ పరిషత్ వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఏబీవీపీ వరంగల్ జిల్లా కరీంనగర్ గజ్జల దేవేందర్ మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రంలో సమగ్ర శిక్ష అభియాన్ లో పని చేస్తున్న ఉద్యోగులు గత 25 రోజులుగా సమ్మెచేస్తున్నారు, ఈ క్రమంలో విద్యార్థులకు పాఠాలు చెప్పే ఉపాధ్యాయులు లేక కె జి బి వి లలో విద్యార్థులకు బోర్డ్ ఎగ్జామ్స్ దగ్గర పడుతున్న సమయంలో దానికి ఏర్పాట్లు చేయకుండా ప్రభుత్వం చోద్యం చూస్తుందని మండి పడ్డారు, ఏం ఈ ఓ, డి ఈ ఓ ఆఫీసులలో పనిచేసే ఉద్యోగులు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు,దయచేసి విద్యార్థులపై దయ ఉంచి బోర్డ్ ఎగ్జామ్స్ కు వెంటనే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని కోరారు,అలాగే ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థులకు పబ్లిక్ ఎగ్జామ్స్ దగ్గరకు వస్తున్నాయనీ , రెండో సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు ప్రాక్టికల్స్ దగ్గరకు వస్తున్నాయనీ కాని ఇప్పటివరకు సెలబస్ పూర్తికాలేదని అన్నారు, ప్రాక్టికల్స్ కూడా పూర్తిచేయకపోవడంతో వచ్చే పరీక్షలలో విద్యార్థులు ఎలా పరీక్షలు రాయాలో ఆందోళన చెందుతున్నారని మాట్లాడారు, వెంటనే దీనికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలనికోరారు, రాష్ట్రంలో 400కు పైగా కస్తూరిబా హాస్టల్స్ ఉంటే అందులో లక్ష ఇరవై వేలకు పైగా పేద బలుగు బలహీన వర్గాల విద్యార్థినిలు చదువుతున్నారు , గురుకుల సంక్షేమ హాస్టల్లో కనీస మౌలిక వసతులు కరువయ్యాయని, కనీసం హాస్టల్లో స్కావెంజర్లు లేక విద్యార్థులు తీవ్ర అవస్తలు పడుతున్నారు, ఇకనైనా ప్రభుత్వం విద్యార్థులపై దయ చూపి వెంటనే విద్యార్థుల సమస్యలను పట్టించుకొని పరిష్కరించాలి .ఇప్పటివరకు గురుకుల సంక్షేమ హాస్టలలో పిట్టలు రాలినట్టు 52 మంది విద్యార్థులు చనిపోతే ఇప్పటివరకు రాష్ట్ర ముఖ్యమంత్రి కనీసం దీనిపై మాట్లాడలేదు ఈ చావులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పూర్తి నైతిక బాధ్యత వహించాలని, అలాగే వారి తల్లిదండ్రులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు, లేదంటే రాబోవు రోజులలో ఏబీవీపీ ఉద్యమాలు తీవ్రతం చేస్తామని హెచ్చరించారు, ఇకనైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మేలుకొని విద్యార్థులకు తగిన న్యాయం చేయాలని అన్నారు.



# మహనీయుల స్ఫూర్తి, ఆశయాలతో ముందుకు సాగాలి



**- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

**- కలెక్టరేట్ లో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు, మహిళా ఉపాధ్యాయ దినోత్సవం.**



ఏటూరునాగారం (ములుగు) జనవరి03 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా బ్యూరో:మహనీయుల స్ఫూర్తి, ఆశయాలతో ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు.ప్రముఖ సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఇంచార్జ్ సంపత్ రావు ఇతర అధికారులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అట్టడుగు వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. అనేక ఆంక్షలతో కూడిన నాటి సమాజంలోనూ తన భర్త జ్యోతిరావు పూలే ప్రోత్సాహంతో సావిత్రిబాయి చదువు నేర్చుకుని ఉపాధ్యాయురాలు అయ్యారని గుర్తు చేశారు. విద్యను అభ్యసిస్తేనే స్త్రీ విముక్తి సాధ్యమవుతుందని గ్రహించిన సావిత్రిబాయి, నాటి మహిళలను విద్యావంతులుగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో బాలికల పాఠశాలను ప్రారంభించి మహిళా చైతన్యానికి బాటలు వేశారని, తద్వారా ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా కీర్తి గడించారని అన్నారు. అస్పృశ్యత, అంటరానితనం, కులవివక్షత వంటి సామాజిక రుగ్మతలను నిర్మూలించేందుకు పూలే దంపతులు చేసిన పోరాటం, చూపిన తెగువ స్ఫూర్తిదాయకమని అన్నారు. ఆనాటి ఆధిపత్య వర్గాల సామాజిక కట్టుబాట్ల కారణంగా ఎన్ని అవాంతరాలు ఎదురైనా, వాటిని లెక్కచేయకుండా మహిళా విద్యాభివృద్ధికి అకుంఠిత దీక్షతో కృషి చేసిన ధీశాలి సావిత్రిబాయి పూలే అని ప్రశంసించారు. ఆ మహనీయురాలి స్ఫూర్తితో మహిళల అభ్యున్నతి కోసం కృషి చేయాలని, అప్పుడే ఆమె ఆశయ సాధనకు కృషి చేసినట్లు అవుతుందని అన్నారు. ఈ సమాజంలో ప్రస్తుత పరిస్థితుల్లో కూడా కొన్ని విషయాల్లో వివక్షకు గురవుతున్న క్రమంలో వాటిని రూపుమాపాల్సిన బాధ్యత కూడా అందరిపై ఉందని కలెక్టర్ తెలిపారు. సావిత్రిబాయి సేవలను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం ఇకనుండి ఆమె జయంతిని పురస్కరించుకుని ప్రతియేటా జనవరి 3 వ తేదీన మహిళా ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించాలని నిర్ణయించిందని తెలిపారు. ఈ సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయినులుగా ఎంపికైన జి. నీరజ, వి. జ్యోతి, జె. మమత, టి. రాధిక, కే. భాగ్యలక్ష్మి, కె. జయశ్రీ, సిహెచ్. రాణి, ఎల్. పద్మ, వి. రమాదేవి, పర్వతాల రమాదేవి, సిహెచ్. మాధురి దేవి, ఏ. మధురిమ, కే. సునీత, జి. లక్ష్మి, పద్మావతి, రిజ్వానా కౌసర్ బేగం, ఎం. సమ్మక్క, బి. సుమలతాదేవి లను ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో డిసిఇబి కార్యదర్శి ఈ సూర్యనారాయణ, జిల్లా సైన్స్ అధికారి అప్పని జయదేవ్, సమగ్ర శిక్ష కోఆర్డినేటర్లు అర్షం రాజు, కాటం మల్లారెడ్డి, గుల్లపల్లి సాంబయ్య, జి రమాదేవి, మండల విద్యాశాఖ అధికారులు సామల శ్రీనివాసులు, కేశవరావు, కొయ్యడ మల్లయ్య, మేనక, వెంకటేశ్వర్లు వివిధ ఉపాధ్యాయ సంఘాల జిల్లా బాధ్యులు మరియు జిల్లాలోని ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల, కళాశాలలకు వెళ్లే తమ పిల్లలపై తల్లిదండ్రులు నిఘా పెట్టాలి

**- తల్లిదండ్రులు పిల్లల్లో కలిగే మార్పులను తరచూ గమనిస్తూ ఉండాలి**

**- పాఠశాల, కళాశాల హెడ్మాస్టర్, ప్రిన్సిపల్ లతో పిల్లల ప్రవర్తనపై తల్లిదండ్రులు ఆరా తీయాలి**

**- గజ్వేల్ పోలీస్ ఇన్స్పెక్టర్ బానోతు సైదా**

**- గజ్వేల్ పట్టణంలోని ఒకటో వార్డులో పోలీస్ కళాబృందం ఆధ్వర్యంలో కనువిప్పు నిర్వహణ**



**గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 03, (తెలంగాణ పత్రిక):** గజ్వేల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఒకటో వార్డ్ ఎస్సీ కాలనీలో ప్రజల్ని చైతన్య పరిచేందుకు నిర్వహించే కనువిప్పు కార్యక్రమాన్ని గురువారం రాత్రి నిర్వహించారు. ఈ సందర్భంగా గజ్వేల్ పోలీస్ ఇన్స్పెక్టర్ బానోతు సైదా మాట్లాడుతూ స్కూలుకు, కాలేజీకి వెళ్లే యువతి యువకులపై తల్లిదండ్రులు ఒక కన్నేసి నిఘా ఉంచాలని, తరచుగా పిల్లల ప్రవర్తన గమనిస్తూ ఉండాలని, స్కూల్, కాలేజ్ హెడ్మాస్టర్, ప్రిన్సిపల్ లతో తల్లిదండ్రులు పిల్లల ప్రవర్తన గురించి ఆరా తీయాలని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించి వాహనాలు నడిపి క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని, మోటార్ సైకిల్ వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని, నాలుగు చక్రాల వాహనదారులు సీట్ బెల్ట్ పెట్టుకుని వాహనాన్ని డ్రైవ్ చేయాలని, చాలా రోడ్డు ప్రమాదాలు మానవ తప్పిదం వల్లే జరుగుతున్నాయని, ఒక రోడ్డు ప్రమాదం ఒక కుటుంబాన్ని ఆర్థికంగా మానసికంగా కృంగదీస్తుందని, రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ప్రతి ఒక్కరికి చాలా ముఖ్యమని సూచించారు. అవసరం మేరకే సెల్ ఫోన్ వాడాలని, గూగుల్ పే, ఫోన్ పే చేసేటప్పుడు తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, మానవ తప్పిదం వల్లే సైబర్ నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయని స్పష్టం చేశారు. ఏదైనా సైబర్ నేరం జరిగితే వెంటనే 1930 కాల్ చేసి ఫిర్యాదు చేయాలని తెలిపారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలపై ప్రజలు అప్రమత్తంగా



ఉండాలని, ఇంట్లో ఉన్న యువకులు, పిల్లలపై ఒక కన్నేసి ఉంచాలని, ఎక్కడికి వెళ్తున్నారు, ఏం చేస్తున్నారు, ఎలాంటి స్నేహితులతో తిరుగుతున్నారు అనే విషయాలను తల్లిదండ్రులు గమనిస్తూ ఉండాలని పేర్కొన్నారు. మూఢనమ్మకాలు, రోడ్డు ప్రమాదాలు, గంజాయి ఇతర మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలు, మంత్రాలు, తంత్రాలు, మూఢనమ్మకాలు, సామాజిక రుక్మతలపై సిద్దిపేట పోలీస్ కళాబృందం సభ్యులు బాలు, రాజు, తిరుమల, తెలంగాణ సాంస్కృతిక సారథి బృందం సభ్యులు శ్యాంసుందర్, కనకయ్య, ప్రకాష్, హరిప్రసాద్ లు నాటకం, పాటల రూపంలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఒకటో వార్డు కౌన్సిలర్ బొగ్గుల చంద్రం, వార్డు ప్రజలు, ప్రజాప్రతినిధులు, యువతి యువకులు పాల్గొన్నారు.

## కుకునూరుపల్లిలో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి





**కుకునూరుపల్లి, జనవరి 03,(తెలంగాణ పత్రిక):** గజ్వేల్ నియోజకవర్గం పరిధిలోని కుకునూరుపల్లి మండల కేంద్రంలో భారత దేశ మొదటి మహిళా ఉపాధ్యాయురాలు, చదువుల తల్లి సావిత్రి బాయి పూలె 194వ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బహుజన సమాజ్ పార్టీ ప్రతినిధులు కనక ప్రసాద్, హరికృష్ణ, కర్ణాకర్, రఘు, రాకేష్, భాస్కర్, కనకరాజు పాల్గొన్నారు.

# రాత్రికి రాత్రే రాష్ట్రం దాటుతున్న రేషన్ బియ్యం

**పిడిఎస్ రైస్ అక్రమ రవాణా నిందితుడిపై పిడి యాక్ట్ కేసు నమోదు**

**డిఎస్పి కె.రాజశేఖర్ రాజు**

**తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ జనవరి 03:** నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు రేషన్ బియ్యం వ్యాపారిపై పిడి యాక్ట్ కేసు నమోదు చేసిన మిర్యాలగూడ డిఎస్పీ కే.రాజశేఖర్ వివరాల ప్రకారం:దాచేపల్లి కి చెందిన రేషన్ బియ్యం వ్యాపారి మందపాటి నరసింహ రావు అను వ్యక్తి గత కొన్ని సంవత్సరాలుగా తెలంగాణ ప్రభుత్వ ఆదేశాలను దిక్కరించి అక్రమంగా తెలంగాణ నుండి రేషన్ బియ్యం ను తక్కువ దరకు కొనుగోలు చేసి తాను నియమించుకున్న వ్యక్తుల ద్వారా రాత్రి వేళ్ళల్లో బారి మొత్తంలో రేషన్ బియ్యం ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రనికి తరలిస్తు ప్రభుత్వ ఖజానా కు నష్టం వాటిల్లేవిదంగా వ్యవస్థీకృత నేరాలకు పాల్పడుతున్న సదరు మందపాటి నరసింహ రావు(41) అతని పై మిర్యాలగూడ సబ్ డివిజన్ పరిధిలోనే వివిధ పోలీస్ స్టేషన్లో పదుల సంఖ్య లో కేసులు నమోదు.అతని పై రౌడీ షీట్ కూడా ఓపెన్ చేయడం జరిగినది.డివిజన్ లోని సదరు మందపాటి నరసింహరావు 2015 నుండి ఇట్టి అక్రమ బియ్యం వ్యాపారం చేస్తూ పలు కేసులలో నిందితుడిగా ఉండి ఎవ్వరికీ పట్టుబడకుండా ఉండగా, ఇటీవల 2024 నవంబర్ 17వ తేదీన వాడపల్లి, మిర్యాలగూడ రూరల్, మిర్యాలగూడ టూ టౌన్ పట్టణ



పోలీస్ వారు పలు కేసులలో ఇతనిని అరెస్టు చేసి కోర్ట్ లో హాజరుపరచడం జరిగినది.(19) రోజుల జైలులో ఉండి అనంతరం సదరు మందపాటి నరసింహ రావు బెయిల్ పై విడుదల అయిన తర్వాత కూడా తన రేషన్ బియ్యం వ్యాపారం నుయాదేచ్చగా కొనసాగిస్తూ తెలంగాణ ప్రభుత్వ ప్రతిష్ట ను దెబ్బతీసేవిదంగా ప్రవర్తిస్తూ,ప్రభుత్వ ఖజానా కు భారీ నష్టం కలిగిస్తున్న సదరు వ్యక్తి పై ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇట్టి అక్రమ వ్యాపారాన్ని నిరోదించడానికి గాను నల్లగొండ ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు పిడి యాక్ట్ చట్టం ప్రకారం జనవరి 3వ తేదీన కేసు నమోదు చేసి చంచల్ గూడ జైలుకు పంపారు. కార్యక్రమంలో మిర్యాలగూడ రూరల్ సిఐ వీరబాబు ఎస్ఐలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవం వేడుకలు

**పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- డిసెంబర్ 3. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-** మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రం పరిధిలో సావిత్రిబాయి పూలే జన్మదినం సందర్భంగా, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తొలిసారిగా అధికారికంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించుకోవాలన్న సూచన మేరకు, నేడు అయోధ్యాపురం, తీగలవేణి, స్థానిక గూడూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలురు, బాలికల మొదలగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో, అదేవిధంగా కేజీబీవీలో మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కేజీబీవీలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల ఆవిష్కరణ చేసి, మహిళా ఉపాధ్యాయులను, గూడూరు ఎంఈఓ. జె. రవికుమార్ లను సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకొని, బాలికలు మంచి చదువులు చదువుకొని సమాజానికి సేవ చేయాలని, గురువుల మాట వినాలని, తల్లిదండ్రులను గౌరవించాలని, విద్యతోనే ఉన్నత





శిఖరాలను అధిరోహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మహిళా ఉపాధ్యాయులు ఇన్చార్జి స్పెషల్ ఆఫీసర్ రజిత, ఉపాధ్యాయులు రమాదేవి, యాకలక్ష్మి, రాణి, సంధ్యారాణి, సుహాసిని, సృజన,నిర్మల, కవితలతో పాటుగా, ఉన్నత పాఠశాలల లోని ఉపాధ్యాయిని ఉపాధ్యాయురాళ్లు పాల్గొన్నారు.

# మోటార్ సైకిల్ నడిపేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి

**- గజ్వేల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మురళి**

**- గజ్వేల్ పట్టణంలో హెల్మెట్ ర్యాలీ నిర్వహించిన సిబ్బంది**

**గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 03, (తెలంగాణ పత్రిక):** మోటార్ సైకిల్ నడిపే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని గజ్వేల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మురళి పేర్కొన్నారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం గజ్వేల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మురళి, సిబ్బందితో కలిసి శుక్రవారం గజ్వేల్ పట్టణంలో హెల్మెట్ ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వ హాస్పిటల్ చౌరస్థా నుండి, ఇందిరా పార్క్, నుండి పిడిచేడ్ రోడ్, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ వరకు హెల్మెట్ ర్యాలీ నిర్వహించారు. హాస్పిటల్ చౌరస్తా వద్ద హెల్మెట్ గురించి వాహనదారులకు అవగాహన కల్పించారు. హెల్మెట్ ధరించకుండా వాహనాలు నడిపిన వారికి పూలదండలు వేసి హెల్మెట్ ధరించాలని అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మురళి మాట్లాడుతూ జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. మోటార్ సైకిల్ వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని సూచించారు. ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనలు పాటిస్తూ వాహనాలు నడిపి రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయాలని సూచించారు. ఒక్క రోడ్డు ప్రమాదం కుటుంబాన్ని ఆర్థికంగా, మానసికంగా, శారీరకంగా,









కృంగదీస్తుందని తెలిపారు. మానవ తప్పిదం వల్లే రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని పేర్కొన్నారు. ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనలు పాటించి వాహనాలు నడిపినచో ప్రమాదాలు జరిగే అవకాశం తక్కువగా ఉంటుందని తెలిపారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం..! మహిళా ఉపాధ్యాయులకు దక్కిన గౌరవం..!

**- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు ఊడెం సారిక శ్రీనివాస్ రెడ్డి**

**గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 03, (తెలంగాణ పత్రిక):** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం మహిళా ఉపాధ్యాయులకు దక్కిన గౌరవంగా భావిస్తున్నామని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు ఊడెం సారిక శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. సావిత్రిబాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించడం పట్ల సారిక శ్రీనివాస్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ దేశ తొలి ఉపాధ్యాయురాలిగా మహిళలు చదువుకుంటేనే ఆ ఇంటికి వెలుగునిస్తుందని చాటిన ధీశాలి సావిత్రి భాయ్ పులే అని సారికారెడ్డి కొనియాడారు. సావిత్రిబాయి పూలే సాంఘిక దురాచారాలకు వ్యతిరేకంగా నిలబడి దేశంలో మొదటి మహిళా పాఠాలకు పునాదులు వేశారన్నారు. అత్యంత గౌరవనీయమైన మహిళా ఉపాధ్యాయుల్లో ఒకరైన సావిత్రీబాయి విద్య ద్వారా స్త్రీలు, అంటరానివారి అభ్యున్నతికి



తన జీవితాన్ని పూర్తిగా అంకితం చేసిందన్నారు. ఆ మహనీయురాలి జయంతిని పురస్కరించుకొని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా అధికారికంగా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సారిక శ్రీనివాస్ రెడ్డి ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలియజేశారు.

# ప్రత్యేక మండలం ఏర్పాటు చేయాల్సిందిగా వినతి

**మల్లాపూర్ జనవరి 3 2025 (తెలంగాణ పత్రిక )** మండలం లోని కొన్ని గ్రామాలను కలుపుతూ మరో మండలం ఏర్పాటు చేయాల్సిందిగా ఆయా గ్రామాల ప్రజలు, నాయకులు మెట్పల్లి ఆర్డీవో శ్రీనివాస్ కు విజ్ఞాపన పత్రం అందజేశారు మల్లాపూర్ మండలం భౌగోళికంగా జనాభాపరంగా చాలా పెద్దగా ఉందని పరిపాలన సౌ లభ్యం కోసం గతంలో ఉన్న పంచాయతీ సమితి స్థానంలో మండలాలు ఏర్పాటు చేశారని కానీ మండల వ్యవస్థ వచ్చాక కూడా మల్లాపూర్ అతిపెద్ద మండలం గా ఉండడం వల్ల కొన్ని గ్రామాల ప్రజలకు ఇబ్బందులు అవుతున్నాయని దాన్ని దృష్టిలో ఉంచుకొని మరో మండల ఏర్పాటు చేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలోకాంగ్రెస్ పార్టీ నాయకులు రాజోజు సదానందాచారీ బక్కురి చింతామణి తోర్తి పోచయ్య పోతు శేఖర్ కొత్తపల్లి రాజేందర్



ఇట్టెడిశంకర్ జెడి ముత్యం చెక్కపల్లి కిషన్ గౌడ్ అశోక్ గున్నల శ్రీనివాస్ కలాలిధర్మరాజు లతోపాటు ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు

# రోడ్డులిమరమ్మత్తులిపనులు త్వరగాలిపూర్తిలిచెయ్యాల

**నూగూరులివెంకటాపురం,( తెలంగాణలిపత్రిక )** జనవరిలి3 ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలో ఆదివాసి జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో 163 జాతీయ రహదారి పై రాస్తారోకో నిర్వహించడం సందర్భంగా ఆదివాసి సంఘాల నాయకులు పూనెం సాయి, ఉయిక శంకర్, కోర్స నరసింహమూర్తి,మాట్లాడుతూ అసంపూర్తిగా ఉన్న రోడ్లు వెంటనే మరమ్మతు పనులు పూర్తి చెయ్యాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక వాజేడు వెంకటాపురం మండలాల అభివృద్ధి పనులు గాలికి వదిలేసారని,మంత్రి సీతక్క సొంత జిల్లాలో ఈ రెండు మండలాల అభివృద్ధి పనులు ఆగిపోవటం దారుణం అని అన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు,సీతక్క ములుగు జిల్లాలోని అన్ని మండలాలను పర్యటించి ఇప్పుడు అధికారంలోకి వచ్చాక ఈ రెండు మండలాలను గాలికి వదిలి వచ్చారని మండిపడ్డారు వెంటనే రోడ్డు మరమ్మత్తు పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.ఈ మేరకు ఆర్ అండ్ బి అధికారి (ఎస్సి) వెంకటేశ్వర్లు సమాచారం



తెలుసుకొని రాస్తారోకో చేస్తున్న ఆదివాసి సంఘాల దగ్గరికి వెళ్లి రోడ్డు మరమ్మత్తు పనులు త్వరలో పూర్తి చేస్తామని హామీ ఇవ్వడంతో రాస్తారో విరమించడం జరిగింది.

# మద్యపాన నిషేధం.. గ్రామస్తుల ఏకగ్రీవ తీర్మానం

**గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి(జగదేవపూర్), జనవరి 03, (తెలంగాణ పత్రిక):** సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గంలోని జగదేవపూర్ మండల పరిధిలో గల తిమ్మాపూర్ గ్రామంలో మద్యపానాన్ని నిషేదిస్తూ గ్రామస్తులందరు శుక్రవారం ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. గ్రామంలో మద్యపానం అమ్మకాన్ని నిలిపివేస్తూ, బెల్టు షాపులు కూడా నడపవద్దని తీర్మానించారు. మద్యం క్రయ, విక్రయాలు జరిపితే జరిమాన విధించి చర్యలు తీస్కుంటామని గ్రామస్తులు తెలిపారు. ఈ నిర్ణయం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఈ మద్యపాన నిషేధం తీర్మాణంతో గ్రామస్తుల ఆశయం నెరవేరుతుందో లేదో చూడాలి.



## జ్ఞాన ఖడ్గధారణ కార్యక్రమములో పాల్గొని జ్ఞానకడ్గ అలంకరణ చేయించుకున్న భూక్య జంపన్న కూతురు షణ్ముఖప్రియ కుమారుడు నిద్విత్ రాథోడ్

**ఏటూరునాగారం(ములుగు) 03 జనవరి తెలంగాణ పత్రిక ములుగు జిల్లా బ్యూరో:** జనవరి మూడవ 3న చదువుల తల్లి సావిత్రిబాయి పూలే జయంతి జ్ఞాన దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా స్వేరో కుటుంబాలకు చెందిన బాల బాలికలకుచిన్నారులకు సుప్రీం స్వేరో డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఐపీఎస్ చేతులమీదుగా అత్యున్నత మహొన్నతమైన స్వేరోధర్మఆచారప్రకారంకార్యక్రమానికి స్వేరోకుటుంబ లందరూ కూడా ఆన్లైన్ ద్వారా వాట్సాప్ ద్వారా తమ కుటుంబాల పేరు నమోదు చేసుకోవాలని విజ్ఞప్తి ? జ్ఞాన ఖడ్గధారణ స్వేరో కుటుంబాలకు చెందిన 9 నుండి 13 సంవత్సరాల వయసు కలిగిన బాలబాలికలకు స్వేరోధర్మ ప్రకారం జ్ఞాన ఖడ్గ ధారణ కార్యక్రమం డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ చేతుల మీదుగా జరుగును.స్వేరో అక్షరాభ్యాసంలి స్వేరో కుటుంబాల చిన్నారులకు సుప్రీం స్వేరో డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ చే అక్షరాభ్యాసం చేయబడును .? స్వేరో నామకరణాలు స్వేరో కుటుంబానికి చెందిన





చిన్నారి బాలబాలికలకు స్వేరో పేర్లు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ చే నామకరణం చేయబడును.

# ఆమె రాజకీయ వ్యూహం..! మహిళలందరికి ఆదర్శం..!

**- సాధారణ గృహిణి..! అనూహ్య రాజకీయ అరంగేట్రం!- ప్రజా సేవ చేయాలనే పట్టుదల ఆమెకు గుర్తింపు తెచ్చి పెట్టిందా..!?**
**- మహిళలకు రాజకీయాలు కంఫర్ట్ గా ఉంటాయా..!?- నిరంతర శ్రామికురాలి నిర్ణయం ఎలా ఉండనుంది..!?**

కుకునూరుపల్లి, జనవరి 03,(తెలంగాణ పత్రిక):సాధారణంగా రాజకీయాలలో మహిళలు రాణించాలన్నా, ఎన్నికలలో పోటీ చేయాలన్నా అక్కడ మహిళా రిజర్వేషన్ ఆవశ్యకత ఉన్నప్పుడే మహిళలు రాజకీయాలలో ముందుకు వస్తుంటారు. వారు రావడంలో కూడా ఎన్నో నాటకీయ పరిణామాలు చోటుచేసుకుంటాయి. ఉమ్మడి కొండపాక మండలంలో కోల నద్దుణ అంటే తెలియనివారు ఎవరు ఉండరు. పెద్దగా రాజకీయాలతో పరిచయంలేని ఆమె తక్కువ సమయంలోనే ఉమ్మడి కొండపాక మండల రాజకీయాలలో తనదైన ముద్ర వేసిందనడంలో ఎలాంటి సందేహం లేదు.



**- సాధారణ గృహిణి..! అనూహ్య రాజకీయ అరంగేట్రం..!**

సాధారణ గృహిణిగా తన జీవితాన్ని ప్రారంభించిన ఆమె మొదట ఒక ప్రైవేటు స్కూల్లో పాఠాలు చెప్పడం ప్రారంభించి కాలక్రమేణా రాజకీయాలలో కూడా పాఠాలు చెప్పడం ప్రారంభించించారు. రాజకీయ అనుభవం లేకున్నా తొలి సారి ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీ చేసి, తన ప్రత్యర్థులకు ఓటమి పాఠాలు చవి చూపారు. 2014 తెలంగాణ రాష్ట్రంలో జరిగిన తొలి ఎంపీటీసీ ఎన్నికల్లో కుకునూరుపల్లి ఎంపీటీసీ గా టీడీపీ బి ఫారంపై ఆనాటి టీఆర్ఎస్ అభ్యర్థిని ఓడించి ఘన విజయం సాధించారు. పెద్దగా రాజకీయ నేపథ్యం ఉన్న కుటుంబం కాకపోయినా రాజకీయాలకు, కుకునూరుపల్లి ప్రజలకు పెద్దగా పరిచయం లేని ఆమె గెలుపు అందరి దృష్టిని ఆకర్షించింది. ప్రజలు ఐదు సంవత్సరాల కోసం ఇచ్చిన ఈ అవకాశాన్ని వినియోగించుకొని ప్రజలకు సేవ చేసి మండలంలోనే ఆదర్శ ఎంపీటీసీగా ఆమె పేరు సంపాదించుకున్నారు.

**- ప్రజాసేవ చేయాలన్న పట్టుదల ఆమెకు గుర్తింపు తెచ్చి పెట్టెనా..!?**

రాజకీయాలతో పెద్దగా సంబంధం లేని ఆమె రాజకీయ ప్రస్థానం. ప్రస్థానం లాగానే మిగిలి పోలేదు. ప్రజలకు సేవ చేయడంలో అంకితభావంతో ముందుకు సాగారు. మహిళా రిజర్వేషన్ దక్కితే తప్పని పరిస్థితిలో మహిళలు వచ్చి పోటీ చేసి గెలిచినా తర్వాత ప్రజాక్షేత్రం నుండి వెళ్లిపోయిన సందర్భాలు కోకొల్లలు ఉంటాయి. పదవి చిన్నదా..!? పెద్దదా..!? అని కాకుండా ప్రజలు ఇచ్చిన అధికారాన్ని, తీర్పును గౌరవిస్తూ నిరంతరం ప్రజల కోసమే పనిచేస్తుంటూ ముందుకు పోయిన ఆమె రాజకీయ స్ఫూర్తి అందరికి ఆదర్శప్రాయమే అని చెప్పక తప్పదు. ప్రజలకు సేవ చేయాలన్న ఉద్దేశ్యంతోనే మహిళలు ముందుకు రావాలి, వచ్చాక ప్రజలు అవకాశం ఇచ్చాక ప్రజలకు, పదవికి పూర్తి న్యాయం చేయాలన్న సంకేతం ఆమె పదేళ్ల కాలం నుండి బహిరంగంగా చెప్తకుండానే, పరోక్ష సంకేతాలు ఎన్నో సార్లు ఇచ్చారని ఈ సందర్భంగా చెప్పుకోవచ్చు. ఏదో సంపాదిద్దాం, ఆశిద్దాం, ప్రజలను శాశిద్దాం అనే సూత్రాలతో నడుస్తున్న నేటి రాజకీయాల్లో వాటికి భిన్నంగా నడుచుకుంటూ ప్రజలకు సేవ చేస్తుంటూ ముందుకు పోయిన ఆమె సేవనే.. ఆమెకు గుర్తింపు తెచ్చిపెట్టింది. టీడీపీ బి ఫారంపై గెలిచినప్పటికీ పార్టీ ప్రభావం తెలంగాణ ఆవిర్భావం తర్వాత పెద్దగా లేదు. 2014లో టీడీపీ నుండి గెలిచిన ఎమ్మెల్యేలు పార్టీ మారి నాటి అధికార టిఆర్ఎస్ లోకి చేరిపోయారు. సాధారణ ఎంపీటీసీ స్థాయిలో ఉండి అధికార పార్టీ



ఒత్తిడి ఉన్న ప్రజలు సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించారని ప్రజల నిర్ణయాన్ని గౌరవించి పదవీ కాలం పూర్తి అయ్యేవరకు అదే పార్టీలో ఉండి ప్రజలకు సేవ చేశారు. ప్రజాస్వామ్యంలో ప్రజల పాత్ర కీలకం. ప్రజాప్రతినిధి స్థాయి ఏదైనా ఉండవచ్చుగాక. ప్రజలతీర్పును శిరసావహిం చాలి. అధికారం పరమావధిగా పార్టీలు మారుతున్న నేటి దేశ రాజకీయ ముఖచిత్రంలో ఒక సాధారణ పదవిలో ఉండి కమిట్మెంట్ తో పని చేసిన ఈమె రాజకీయ ప్రయాణం మహిళలందరికి స్ఫూర్తిదాయం.

**మహిళలకు రాజకీయాలు కంఫర్ట్ గా ఉంటాయా..!?**

మహిళా రిజర్వేషన్లు, మహిళలకు రాజకీయాలలో ప్రాతినిధ్యం అనే అంశాలు ప్రతి రాజకీయ పార్టీ ప్రతినిధి నోటి వెంట వినబడే మాట. కానీ వాస్తవ రాజకీయ పరిస్థితులు అన్యంత సులువుగా ఉండవు. ఒక మహిళ రాజకీయాలలో రాణించడం అనే అంశాలు%-8% అంత ఆశామాషీగా ఉండదు. ఒక మహిళ రాజకీయాల్లోకి వచ్చిందంటే ఎన్నో సవాళ్లు వారి ముందుంటాయి. రాష్ట్ర రాజకీయాలకు, స్థానిక రాజకీయాలకు చాలా వ్యత్యాసాలు ఉంటాయి. ఒక మహిళ రోడ్డుపైకి వస్తేనే రకరకాలుగా చర్చించుకునే సమాజం. ఆమె రాజకీయ జీవితంలో కూడా చాలా జరిగాయని ఆమెకు సన్నిహితంగా ఉండేవారు చర్చించుకుంటారు. రాజకీయాలలోకి రావడం పోటీ చేయడం, గెలవడం తర్వాత ప్రజలకు టోపీ పెట్టి వెళ్లిపోయే వాళ్లను నేటి సమాజంలో తరచు చూస్తుంటాం. మహిళ రిజర్వేషన్ తో గెలిచి ప్రజలకు సేవ చేసిన అతి తక్కువ ప్రజాప్రతినిధులలో ఈమె ఒకరు. పర్యటనలు, ఆకస్మిక తనిఖీలతో ప్రజలు ఇచ్చిన ఒక పదవిని పదవిలాగ కాకుండా ప్రజలకు ఒక ఉద్యోగురాలిగ ఆమె నిత్యం ప్రజల్లో ఉండేవారు. సాధారణంగా నేటి రాజకీయాలలో భార్యను గెలిపించిన తరవాత రాజకీయం మొత్తం భర్తలదే ఉంటుంది. ఈమె రాజకీయ ప్రయాణంలో గెలుపు వరకే అలాంటి సంఘటన చోటుచేసుకుంది. తర్వాత మొత్తం ఆమె కేంద్రకంగానే రాజకీయం ముందుకు సాగింది. కార్యక్రమం ఏదైనా ఖచ్చితంగా ఈమెనే హాజరై ప్రజల సమస్యలు వినడం పరిష్కారం దిశగా అడుగులు వేయడం ఆమె నైజం. "ప్రతి మగాడి విజయం వెనకాల మహిళ పాత్ర ఉంటుంది అంటారు. ఈమె విజయం వెనకాల మాత్రం ఆమె భర్త పాత్ర ఉంటుందని" ఈ సందర్భంగా చెప్పుకోవచ్చు. రాజయాల్లో మహిళలు ఉంటే ఎంతోమంది ఎన్నోరకాలుగా మాట్లాడుతూ ఉంటారు. ఏ కార్యక్రమం అయినా పురుషులతో పోటీగా పాల్గొని మహిళల్లో స్ఫూర్తి నింపే ప్రయత్నం చేసిన ఆమె "దృశ్య సన్నివేశాలు" అద్భుతం, కమణీయం, రమణీయం.

**- నిరంతర శ్రామికురాలు.. "దిలీదర్"**

ఎంపీటీసీగా తన రాజకీయ ఇన్నింగ్స్ ప్రారంభం చేసిన "కోల సద్గుణ రవీందర్" గత పదేళ్లుగా చురుకుగా రాజకీయ కార్యక్రమాల్లో ముందుకు సాగుతున్నారు. ఎంపీటీసీగా కుకునూరుపల్లి గ్రామంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేయడంలో ఈమె పాత్ర కీలకంగా ఉంది. మండల ఏర్పాటుతో పాటుగా సిఎంఆర్ఎఫ్ చెక్కులు, ఎల్ఓసిలు ఇలా ప్రజలకు ఏ ఆపద వచ్చిన తన వ్యక్తిగత, కుటుంబ వ్యవహారాలను పక్కన పెట్టి ఒక మహిళగా ఎంతోమందికి సేవ చేసారు. కొన్ని నాటకీయ పరిణామాల మధ్య రెండవ సారి జరిగిన ఎంపీటీసీ ఎన్నికల్లో ప్రజలు ఆమెను ఓడించారు. అయినప్పటికీ ప్రజలకు అందుబాటులో ఉంటూ నాటి మంత్రి హరీష్ రావు సహకారంతో రాష్ట్ర స్థాయి నామినేటెడ్ పదవిలో ప్రజలకు మరింత సేవ చేసిన "కోల సద్గుణరవీందర్" నిరంతర శ్రామికురాలు. అధికారం ఉన్నంత వరకే కాకుండా పార్టీ ఓడిపోయాక కూడా ప్రజలకు సేవ చేస్తు ముందుకు సాగిపోతున్నారు. పార్టీ ఓడాక వ్యక్తిగత అవసరాలు ఉన్నవారు చాలా మంది అధికార పార్టీలోకి వెళ్లిపోయారు. ఈమె మాత్రం నాడు బి ఫారం ఇచ్చిన టీడీపీకి, నేడు ఓడిపోయాక గౌరవించిన బిఆర్ఎస్ కి వ్యక్తిగత అవసరాలు ఉన్నప్పటికీ వ్యక్తిత్వం చంపుకోకుండా అదే పార్టీలో కొనసాగుతున్నారు. ఇలా రాజకీయాలలో ఆదర్శ సూత్రాలను పాటిస్తూ ఇలా అందరికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తూ, ఇటు కుటుంబానికి, ఇటు ప్రజలకు సేవ చేస్తూ ముందుకు పోతున్న "కోల సద్గుణ రవీందర్" భవిష్యత్ రాజకీయ నిర్ణయం ఎలా ఉండబోతుందో చూద్దాం.

# గంజాయి విక్రయిస్తున్న ముఠా అరెస్టు

**మునగాల - (ప్రతినిధి, జనవరి 3, (తెలంగాణ పత్రిక)**గంజాయి విక్రయిస్తున్న ముఠాను మునగాల పోలీసులు గురువారం అరెస్టు చేశారు. కోదాడ డిఎస్పీ శ్రీధర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మునగాల మండలం నరసింహపురం శివారులో గల మిడ్ ల్యాండ్ హోటల్ వెనుక శ్రీ కృష్ణ హోమ్ వెంచారులో అమ్మకం చేస్తుండగా మునగాల పోలీసులు పట్టుకున్నారు. సీతా రామ పంగి ఒడిస్సా రాష్ట్రం నుండి తెలంగాణ కు సరఫరా చేస్తూ బుధవారం ప్రేమ్ కుమార్, మహేష్ లు అతని వద్ద నుంచి 1 కేజీ రు 2 వెలకు కొనుగోలు చేసి కొంత వారు ఉపయోగించి, మిగిలినది అమ్మకం చేయడం జరిగింది. ఈ నెల 2 న కేజీ రు. 10 వెలు కి ఒప్పందం చేసుకున్నారు. మహేష్, యశ్వంత్, శబరినాద్, మదు, సాయి నితీశ్, రాకేష్ లు కొనుగోలు చెయు సమయంలో మునగాల పోలీసు పట్టుకోవడం జరిగింది. ఎనిమిది మంది నిందితులను పట్టుకోగా ఒక్కరూ పరారీలో



ఉన్నట్లు తెలిపారు. నిందితులపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. మునగాల సిఐ రామ కృష్ణ రెడ్డి, మునగాల ఎస్ ఐ ప్రవీణ్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

# ఇంటిని పోషించే పెద్దదిక్కు కోల్పోయిన కుటుంబానికి...

**50 కిలోల %భియ% బియ్యం వితరణ చేసిన...**
**అమ్మ ఫౌండేషన్ చైర్మన్**
**ఆకుల మురళీమోహన్ గౌడ్**

**రాజన్న సిరిసిల్ల జిల్లా/ఎల్లారెడ్డిపేట మండలం తెలంగాణ పత్రిక జనవరి 3** మండలంలోనిఅల్మర్ల గొల్లపల్లి గ్రామం శాతవాహన కాలానికి చెందిన...పుట్టి కాశయ్య గత కొద్ది రోజుల క్రితం మృతిచెందడంతో. ..తన భార్య పుట్టి రేణుక %c% వారి చిన్న పిల్లల పరిస్థితి అర్థం చేసుకొని ఆ చెల్లెకు ఎంతో కొంత ఆసరాగా...50 కిలోల బియ్యం వితరణ చేసిన తన ఔదార్యం చాటుకున్నారు...ఆకుల మురళీమోహన్ గౌడ్ అమ్మ ఫౌండేషన్ చైర్మన్భారత రాష్ట్ర సమితిమండల ఉప అధ్యక్షులువారి కుటుంబానికి ఆపదలో ఆదుకునేందుకు నేనున్నానని



ధైర్యం... భరోసా ఇచ్చారు...ఈ కార్యక్రమంలో...ఆకుల ప్రవీణ్ గౌడ్ పాటిదేవయ్య చీకట్లసతీష్ గద్దమీదిసాయి చంద్ పాశంరామకృష్ణ బడేదేవేందర్ పాశం ప్రశాంత్ పాల్గొన్నారు

# లైన్స్ క్లబ్ వారిచే మహిళా ఉపాధ్యాయ దినోత్సవం ..

**గదిచెపల్లి, జనవరి 03(తెలంగాణ పత్రిక):**సామాజిక దురాచారాలను రూపుమాపటంలో స్త్రీ విద్యాభివృద్ధికి కృషి చేసి ప్రముఖ పాత్ర పోషించడంలో సావిత్రిబాయి పూలే ఎంతో కృషి చేశారు .ఆమె జన్మదినం పురస్కరించుకొని పొనుగోడు పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరస కుమారిని ఎంతో ఘనంగా లైన్స్ క్లబ్ నే రెడిచర్ల వారు సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే వారిని ఆదర్శంగా తీసుకొని బాలికలు సమాజ అభివృద్ధికి పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శ్రీమతి నరస కుమారిని. కొండ జ్యోతిని .శాలువలు పూలమాలలతో ఘనంగా సన్మానించుకున్నారు. క్లబ్ అధ్యక్షులు జిలకర రామస్వామి కందిబండ శీను పూర్వచంద్రారెడ్డి .విశ్వనాథం. రాచకొండ శ్రీనివాస్. ఉపాధ్యాయులు కట్ల శ్రీను. మైనం ప్రభాకర్ .నిమ్మల శ్రీను. పంతంగి




శ్రీనివాస్ .దొంతగాని నాగేష్. ముత్తినేని కోటేశ్వరరావు. రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఎరుకొండ అనసూయ కు మోకుదెబ్బ నాయకుల నివాళులు



**నర్సంపేట జనవరి 3( తెలంగాణ పత్రిక ప్రతినిధి)**నర్సంపేట మండలం లక్నెపల్లి గ్రామం లో ఎరుకొండ అనసూయ అనారోగ్యంతో స్వర్గస్తులయ్యారు. విషయం తెలిసిన గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ అనసూయ పార్థీవ దేహం పై పూలమాల వేసి నివాళులు అర్పించిన అనంతరం ఆమె కుమారులు శ్రీనివాస్ గౌడ్, రాజు గౌడ్ లను పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమం లో మోకుదెబ్బ జిల్లా అధ్యక్షులు గోపగాని వెంకట్ గౌడ్, జిల్లా నాయకులు ఎరుకొండ సదయ్య గౌడ్, బూర హేమచంద్ గౌడ్, గౌడ సంఘం అధ్యక్షులు మర్ల సురేష్ గౌడ్, జోరు వీరయ్య గౌడ్ , మర్ల మహేష్ గౌడ్, కత్తి రాజు గౌడ్, ఎరుకొండ కొమురయ్య గౌడ్,అశోక్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి యోగ పోటీలలో ప్రతిభ చాటిన విద్యార్థులను

**సన్మానించిన బిజెపి స్టేట్ కౌన్సిలర్**
**మెంబర్ ఎలె చంద్రశేఖర్.**

తెలంగాణ పత్రిక వలిగొండ మండలం.జనవరి 3.యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ఎలె చంద్రశేఖర్ రాష్ట్రస్థాయి యోగా పోటీలలో ప్రతిభ చాటిన విద్యార్థులను సన్మానించారు. మండలంలోని గోకారం గ్రామంలో శుక్రవారం రోజున జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని యోగాలో రాష్ట్రస్థాయిలో ప్రతిభ చాటిన విద్యార్థులను సన్మానించి అనంతరం వారు మాట్లాడుతూ చిన్నతనం నుండి యోగ చేయడం



ద్వారా ఎలాంటి చెడు అలవాటులకు పోకుండా జీవితంలో మంచి స్థాయికి ఎదగడానికి ఎంతోగా తోడుపడుతుందని అన్నారు.

# జాతీయ బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో పూలే కు ఘన నివాళిలు అర్పించడం జరిగింది..

**నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 03**సావిత్రిబాయి పూలే 194వ జయంతి సందర్భంగా స్థానిక ఐటిఐ గ్రౌండ్ లో గల గా సావిత్రిబాయి పూలే 194వ జయంతి సందర్భంగా విద్యార్థి సంఘం ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు నవాతే ప్రతాప్ మాట్లాడుతూ భారతదేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని, ఆనాడే మహిళలు చదువుకుంటే విజ్ఞానం పెరుగుతుందని పాఠశాలలు ప్రారంభించి ఎన్ని అడ్డంకులు, అవమానాలు వచ్చిన ఎదుర్కొని నిమ్న జాతి కోసం కుల మతాలకతీతంగా కృషి చేసిన సామాజిక ఉద్యమ నాయకురాలు సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. వారి ఆశయ సాధన కోసం బీసీ సంఘాలన్నీ సమిష్టిగా ఏకం కావాలని సామాజిక న్యాయం కోసం ఉద్యమించాలనిఅన్నారు. ఒక కార్యక్రమంలో శ్రీరామ్ నర్సింలు శేఖర్ ప్రవీణ్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు



# సీనియర్ కాంగ్రెస్ కార్యకర్త కూతురు వివాహ వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్.

**కోటగిరి (తెలంగాణ పత్రిక) జనవరి 3.**కోటగిరి మండల కేంద్రంలోని ఏబిఆర్ ఫంక్షన్ హాల్ లో సీనియర్ కాంగ్రెస్ కార్యకర్త అఫ్జల్ కూతురు వివాహ వేడుకల్లో ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజ్ పాల్గొని నూతన వధూవరులకు ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ వివాహ వేడుకలు పాల్గొన్నవారు. మాజీ జెడ్పిటిసి శంకర్ పటేల్ మాజీ ఎంపీటీసీ కొట్టం మనోహర్ సలీం బర్ల మధు రవి యాదగిర్ పూర్ అనంద్ కప్ప గణేష్ మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# బాల పురస్కారం అందుకున్న కొట్టాల భవిష్య..

నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 03నిజామాబాద్ జిల్లా డిచ్పల్లి మండలం అమృతపూర్ గ్రామానికి చెందిన కొట్టాల భవిష్య చెలిమెల నరసయ్య మనుమరాలు శ్రీకృష్ణ నట రాజాలయం తిరుమల తిరుపతి దేవస్థానం వారు నిర్వహించిన 2వ భారత్ కల్చరల్ డాన్స్ ఫెస్టివల్ 2024 కొట్టాల భవిష్య మంచి ప్రతిభ కనబరచి బాల పురస్కారం అందుకుంది.తిరుపతి లోని మహతి ఆడిటోరియంలో నిర్వహించిన డాన్స్ పోటీలలో 4వ తరగతికి చెందిన కొట్టాల భవిష్య బాల పురస్కారం అందుకోవడం పట్ల తల్లిదండ్రులు తాత అమ్మమ్మ హర్షం వ్యక్తం చేశారు.చదువుతోపాటు నాట్యంలో రాణిస్తున్న భవిష్యను గ్రామస్తులు కాంగ్రెస్ నాయకులు అభినందించారు.



# సావిత్రిబాయి పూలేను మహిళలు ఆదర్శంగా తీసుకోవాలి

మల్లాపూర్ జనవరి 3 2025 (తెలంగాణ పత్రిక) భారతదేశ మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సహసమస్త సావిత్రిబాయి పూలే జయంతి ఉత్సవాలను ప్రభుత్వ పాఠశాల గుండంపల్లిలో ఘనంగా నిర్వహించుకున్నారు ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. మహిళా ఉపాధ్యాయులందరూ ఆదర్శంగా తీసుకోవాలని ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శివప్రసాద్ మోహియోద్దీన్ స్వప్న రాధా అర్చనలు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



# మహిళ హక్కుల కోసం నిరంతరం పోరాడిన ధీశాలి సావిత్రిబాయి పూలే

**- మహిళా విముక్తి ఉద్యమ మార్గదర్శకురాలు సావిత్రీ బాయి పూలే**
**- సావిత్రిబాయి పూలే బాటలో ప్రయాణిద్దాం**
**- డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఏగొండ స్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శి వేణు**



**గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 03, (తెలంగాణ పత్రిక):**సాంఘిక సమానత్వం కోసం జీవితాంతం కృషి చేసిన సావిత్రిబాయి పూలే జయంతిని (జనవరి 3వ తేదీ) మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారీ చేసినందుకు సావిత్రబాయి పూలే 194వ జయంతిని గజ్వేల్ అంబేడ్కర్ భవన్లో శుక్రవారం దళిత బహుజన ఫ్రంట్ ఆద్వర్యంలో రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణులు ఘనంగా నిర్వహించి ప్రభుత్వ నిర్ణయం పట్ల హర్షం ప్రకటించారు. ఈ సందర్భంగా దాసరి ఏగొండ స్వామి, బ్యాగరి వేణులు మాట్లాడుతూ సావిత్రిబాయి ఆశయాల సాధనకు ప్రభుత్వం కట్టుబడి ఉండాలన్నారు. సాంఘిక సమానత్వం కోసం జీవితాంతం కృషి చేసి సమాజంలో గొప్ప మార్పులకు సావిత్రీబాయి పూలే పునాది వేశారని, మహిళా విద్యకు ప్రాధాన్యం కల్పించారని, అణచివేతకు గురైన వర్గాలకు న్యాయం అందించేందుకు జీవితాన్ని అర్పించారని కొనియాడారు. లింగ వివక్ష, కుల అసమానతలపై ఆమె చేసిన పోరాటం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమన్నారు. ఆడబిడ్డలకు అన్ని రంగాల్లో ఉద్యోగ అవకాశాలను కల్పించేందుకు వీలుగా వారిలో నైపుణ్యాల వృద్ధికి పలు కార్యక్రమాలు చేయాలన్నారు. మహిళలను విద్యావంతులను చేయడానికి సావిత్రిబాయి పూలే ఎంతో శ్రమించారని, ఆమె త్యాగానికి, కృషికి గుర్తింపుగా రాష్ట్ర వ్యాప్తంగా మహిళా టీచర్ల సావిత్రి భాయి జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ఏటా ఘనంగా జరుపుకోవాలన్నారు. ఎలాంటి చరిత్రలేని ఊహజనితమైన తల్లుల విగ్రహలకు బదులు తమ విలువైన జీవితాన్ని సమాజం కోసం త్యాగం చేసిన మెట్టమెదటి చదువులతల్లి సావిత్రిబాయి పూలే విగ్రహలు గ్రామ, గ్రామాన నెలకొల్పి బావి తరాలకు సావిత్రిబాయి పూలే చరిత్రను తెలిసేవిధంగా చేయాలన్నారు. దేశంలో సామాజిక వివక్ష,




పితృస్వామ్యానికి వ్యతిరేకంగా పోరాడిన వీర వనిత విద్య ద్వారానే బహుజనులకు విముక్తి లభిస్తుందని నమ్మి పేద విద్యార్థులు, బాలికల కోసం ప్రత్యేక పాఠశాలలు ఏర్పాటు చేసిన గొప్ప దీశాలి అన్నారు. మహిళల హక్కులు కోసం ఆమె చేసిన పోరాటం మరువలేనిదన్నారు. ఈ సదస్సులో మండల కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు దార ఊశి చంద్రం, ఉపాద్యక్షులు నూనె వెంకటేశ్, కార్యదర్శిగా లక్మాల్లా రాజు, ప్రధాన కార్యదర్శిగా నూనె జ్యోతి, కోశాధికారిగా దాసరి రాజలింగం, సభ్యులుగా లక్ష్మణ్, యాదమ్మ, కమలమ్మ, నర్సింలు, కిష్టయ్య, సాయిలు, రాజు, లచ్చయ్య, లక్ష్మి, బుజ్జి రాజు తదితరులు పాల్గొన్నారు.

## కాలకృత్యాలు తీర్చుకోవడానికి వెళ్లి ప్రమాదవశాత్తు బండారి చెరువులో వ్యక్తి మృతి



**తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 3:**కాలకృత్యాలు తీసుకోవడానికి వెళ్లి ప్రమాదవశాత్తు చెరువులో పడి వ్యక్తి మృతి చెందినట్లు మాచారెడ్డి ఎస్సై అనిల్ కుమార్ ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం గురువారం ఉదయం అందాగా నాలుగు గంటల సమయంలో గోదారి బాలయ్య, 66 సంవత్సరంలు, ముదిరాజ్, ఫరీద్ పెట్ గ్రామం అను వ్యక్తి తన ఇంటి నుంచి ఎటో వెళ్లిపోయి ఎక్కడ వెతికిన కనిపించలేదు. శుక్రవారం ఉదయం అందాజ ఆరు గంటల సమయంలో పరిధిపేట్ గ్రామంలోని బండారి చెరువులో బాలయ్య మరణించి పైకి కనబడుతున్నడని మృతుని కొడుకు వెళ్లి చూడగా నిజంగానే బాలయ్య మరణించి ఉన్నాడు. బాలయ్య తన కాలకృత్యాలు తీర్చుకోవడానికి వెళ్లి ప్రమాదవశాత్తు బండారి చెరువులో పడి మరణించి ఉండొచ్చు అని తన కొడుకు అయినా గోధురి స్వామి ఇచ్చిన దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించినట్లు ఆయన ప్రకటనలు తెలిపారు.

# న్యాయమూర్తుల తీర్పుల్లో అభ్యంతరాలు..!

ఈ మధ్య కాలంలో న్యాయవ్యవస్థ విపరీతమైన విమర్శకు గురవుతున్నదనేది వాస్తవం. ఇందుకు కారణం తీర్పులు వెలువరించటంలో జరిగే అసాధారణ జాప్యం. కోర్టు ఇరు పక్షాల వాదనలు విన్న తర్వాత కేసు తీర్పును రిజర్వు చేసి,నెలల తరబడి తీర్పు వెలువరించక పోవడంతో సంబంధిత కక్షిదారులకి ఎవరికీ చెప్పుకోలేని దుస్థితి ఏర్పడుతుంది. సంబంధిత పిటిషన్లో వాదనలు ముగిసిన పిదప ఎంత కాలంలోగా హైకోర్టులు తీర్పులు వెలువరించవలసి ఉంటుందనే దానిపై చట్టాలచే నిర్దేశించబడిన నిబంధనలు ఏవీ లేవు. కానీ, ఈ విషయంలో సుప్రీంకోర్టు తన తీర్పుల ద్వారా హైకోర్టులకు స్పష్టంగా ఎన్నోసార్లు మార్గదర్శకాలు సూచించింది. ఒక సందర్భంలో, అలహాబాద్ హైకోర్టు వాదనలు విని తీర్పు వెలువరించక అసాధారణ జాప్యం చేసిన విషయం సుప్రీంకోర్టు దృష్టికి తీసుకపోగా, ఏదేని హైకోర్టు న్యాయమూర్తి వాదనలు ముగిసిన కాలం నుండి ఆరు నెలల్లోగా తీర్పు చెప్పక పోయినట్లయితే, సంబంధిత ప్రధాన న్యాయమూర్తి ఆ కేసును మరో న్యాయమూర్తికి కేటాయించాలని ఉత్తర్వు లిచ్చింది. ఆ న్యాయమూర్తి వాదనలు విని తీర్పు చెప్పాలి. ఇంతవరకు బాగానే ఉంది కానీ, మరో న్యాయమూర్తి ముందు మరోసారి తాజాగా వాదనలు అంటే, కక్షిదారులకు ఖర్చుతో కూడుకున్న పని. ఉదాహరణకు గుజరాత్ హైకోర్టు వెలువరించిన ఒక తీర్పును సుప్రీంకోర్టు ముందుకు కక్షిదారుడు తీసుకుని వెళ్లాడు. ఆ వివరాల్లోకి వెళితే, గుజరాత్ హైకోర్టు న్యాయమూర్తి 2023 మార్చి 1న ఒక కేసులో వాదనలు విని ఈ కేసు 'కొట్టివేయబడింది' అంటూ ముగించారు. కానీ కేసును కొట్టివేయడానికి గల కారణాలతో కూడిన తీర్పు వెలువరించే తేదీ విషయం ప్రస్తావించలేదు. తీర్పును కోర్టులో నూ డిక్టేట్ చేయలేదు. ఇదిలా ఉండగా, దాదాపు సంవత్సరం తర్వాత అనగా 2024 ఏప్రిల్ 30 తేదీన కక్షిదారుడికి కారణాలతో కూడిన తీర్పు సాఫ్ట్ కాపీ హైకోర్టు ద్వారా అందించబడింది. అయితే అందులోని తీర్పు తేదీ 2023 మార్చి 1వ తేదీగా ఉంది. కక్షిదారుడు చెప్పిన ఈ వాదనలో నిజా నిజాలు తెలుసుకోడానికి సుప్రీంకోర్టు గుజరాత్ హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ నుండి నివేదిక తెప్పించుకుని పరిశీలించింది. అంతేకాకుండా 2023 సంబంధించి వీడియో రికార్డ్ చేయబడిన కోర్టు ప్రొసీడింగ్స్ను కూడా పరిక్షించి, పాత తేదీతో తీర్పును ఏప్రిల్ 30న వెలువరించినట్లు నిర్ధారించింది. దీంతో సుప్రీంకోర్టు ఆ ఆక్షేపిత తీర్పును పక్కకు పెడుతూ, కేసును తాజాగా విచారించి తీర్పు ఇవ్వటానికి మరో న్యాయమూర్తికి కేటాయించాల్సిందని ఉత్తర్వులు జారీ చేసింది. అలాగే హైకోర్టు కేసులోని వాదనలు ముగిసిన పిదప, సమయాభావం వల్లే, తీర్పులోని తుది ఫలితాన్ని మాత్రమే ప్రకటించాలనే అభిప్రాయానికి వచ్చినట్లయితే, కారణాలతో కూడిన పూర్తి తీర్పును రెండు నుండి ఐదు రోజుల్లో గా ప్రకటించాలని ఆదేశమిచ్చింది. లేదా తీర్పును రిజర్వు చేస్తూ,



6 నెలల్లోగా పూర్తి తీర్పును వెలువరించాలని పేర్కొంది. ఒకవేళ ఇలా జరగకపోతే కక్షిదారులకు భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ద్వారా ఒసగిన హక్కును కోర్టు ఉల్లంఘన చేసినట్లవుతుందని అభివర్ణించింది. పైగా హైకోర్టులకు గతంలోనే మార్గదర్శకాలను నిర్దేశించినప్పటికీ మరోసారి గుర్తు చేస్తున్నామని ఒక తీర్పులో ఆవేదన వ్యక్తపరచింది. ఇక కొందరు న్యాయమూర్తులు కేసుల విచారణ సందర్భంలో బహిరంగంగా అనవసర, అభ్యంతరకర వ్యాఖ్యానాలు చేస్తూ ప్రజల దృష్టిలో చిన్న చూపుకు గురవుతున్నారు. ఒకహైకోర్టు న్యాయ మూర్తి ఒక కేసు విచారణ సందర్భంలో, భారత దేశంలోని ఒక భూభాగాన్ని పాకిస్తాన్గా అభివర్ణించారు. ఈ వ్యాఖ్యలపై సుప్రీంకోర్టు ధర్మాసనం ప్రతిస్పందిస్తూ హైకోర్టు న్యాయమూర్తులు మాట్లాడే ప్రతి మాట ప్రజలకు కోర్టు ప్రొసీడింగ్స్ ప్రత్యక్ష ప్రసారం ద్వారా చేరుతుందని, ఒక మతాన్ని లేదా ఒక ప్రాంతాన్ని పక్షపాత వైఖరితోమాట్లాడటం భావ్యం కాదని సలహా ఇచ్చింది. అలాగే ఒక హైకోర్టు న్యాయమూర్తి యువతుల లైంగిక ప్రవర్తనపై తన వ్యక్తిగత అభిప్రాయాన్ని తీర్పులో ప్రస్తావించగా, న్యాయమూర్తులు తీర్పుల్లో కేసుకు సంబంధం లేనితమ వ్యక్తిగత అభిప్రాయాలు పేర్కొనడం సముచితం కాదని సుప్రీం కోర్టు ఆ హైకోర్టు తీర్పును తోసిపుచ్చింది.అయితే ఈ వ్యాఖ్యలు కేసుకు సంబంధించిన ఆరోగ్యకరమైన వ్యాఖ్యలు అయితే ఎవరూ తప్పు పట్టవలసిన అవసరంలేదని పేర్కొనింది. అదే విధంగా, ప్రతి విషయానికి ప్రభుత్వ అధికారులను కోర్టు ముందు హాజరు కావాల్సిందిగా ఆదేశాలివ్వ టం, తద్వారా ప్రభుత్వ అధికారులరోజువారీ కార్యకలాపాలకు భంగం కలగచేయటం తగదని,అత్యవసరమైతేనే హాజరుకు ఆదేశాలివ్వాలని కోర్టుల తీర్పులు ఉన్నాయి. అలాగే కోర్టులు వెలువరించిన తీర్పు కక్షిదారుడికి అర్థమయ్యే విధంగా ఉండాలే తప్ప,డాంబికమైన ఇంగ్లిషు భాష కాదని గౌరవ సర్వోన్నత న్యాయస్థానం నొక్కి వక్కాణించింది. ఇంగ్లిషు భాషపై పట్టు లేకుండానే ప్రతి ఒక్కరూ జస్టిస్ కృష్ణయ్యర్ను అనుకరించాలనుకోవడం లేదా పోటీపడటం ఏ విధంగానూ హర్షించదగిన విషయం కాదు.

## తెలంగాణ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్, సిఐటియు గజ్వేల్ డిఈ ఆఫీస్ ఎదుట జెండా ఆవిష్కరణ

గజ్వేల్ నియోజకవర్గంలో ప్రతినిధి, జనవరి 03, (తెలంగాణ పత్రిక):తెలంగాణ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ ఈ నెల 4,5 తేదీలలో సిద్దిపేటలో నిర్వహించే రాష్ట్ర మహాసభల సందర్భంగా గజ్వేల్ డివిజన్ ఆఫీస్ ముందు జెండావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా గజ్వేల్ డివిజన్ ప్రధాన కార్యదర్శి సిరినేని భూపతి రాజు మాట్లాడుతూ ఈ నెల 4,5 తేదీలలో తెలంగాణ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర నాలుగో మహాసభలు సిద్దిపేట జిల్లా కేంద్రంలో విపంచి కళానిలయంలో నిర్వహించడం జరుగుతుందని తెలిపా రు. కాబట్టి కార్మికుల సమస్యలపై సుదీర్ఘంగా చర్చించి 2022 విద్యుత్తు అమెండ్మెంట్ బిల్లును విద్యుత్ ప్రైవేటీకరణను వ్యతిరేకంగా చర్చించి భవిష్యత్తులో వాటి పరిష్కారానికి పోరాటాల రూపకల్పన చేయడం జరుగుతుందని చెప్పారు. కావున ఈ రాష్ట్ర మహాసభలకు ఈఈఎఫ్ఐ ఆల్ ఇండియా కార్యదర్శి సుదీప్ దత్, నవ తెలంగాణ తెలుగు దినపత్రిక




ఎడిటర్ సుధా భాస్కర్ లు ముఖ్యఅతిథిలుగా పాల్గొంటున్నారన్నారు. కార్మికులు అందరూ నాలుగవ తేదీన ఉదయం 9:30 గంటలకు ఓపెన్ సెషన్ మీటింగు ఉంటుంది కాబట్టి కార్మికులందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయగలరని కోరారు.

## రేబర్తి ఉన్నత పాఠశాలలో ఘనంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవం



మద్దూరు, జనవరి 03, (తెలంగాణ పత్రిక):సావిత్రిబాయి పూలే జన్మదినాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించమన్న మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని మద్దూరు మండలం రేబర్తి ఉన్నత పాఠశాలలో మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని మండల విద్యాధికారి వరదరాజు, ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు చంద్రభాను, ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ వరదరాజు మాట్లాడుతూ అనేక రకాల వెత్యాసాలు ఉన్న వ్యవస్థలో నిటారుగా నిలబడి మహిళలకు విద్య అవసరమని చెప్పి మొట్టమొదటిసారిగా 1848 జనవరి 1న మహిళలకు పాఠశాల ప్రారంభించారని తెలిపారు. ప్రతి మహిళ, ప్రతి బాలిక బాగా చదువుకొని వారి జీవితంలో గొప్ప స్థానంలో నిలబడాలని కోరారు. ఈ సందర్భంగా ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయులు బాకి చంద్రభాను మాట్లాడుతూ విద్య అనేది అజ్ఞాన తీరాలను తరమి వేసి విజ్ఞాన తీరాలకు దరిచేరేదిగాఉంటుందని తెలిపారు. సావిత్రిబాయి పూలే అనేక రకాలైనటువంటి అవమానాలను ఎదుర్కొని భారత దేశంలోనే మొట్టమొదటి ఉపాధ్యాయురాలుగా ప్రసిద్ధిగాంచిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళాఉపాధ్యాయురాలు శిరీష, కవితలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంపత్, చంద్రారెడ్డి, రవి, నర్సింలు, మల్లేశం, శ్రీనివాస్ రెడ్డి, రఫత్, ప్రశాంత్ విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఈ బెదిరింపులను ఉపేక్షిస్తే భారీ ప్రమాదమే!

గుర్తు తెలియని ఆగంతకుల నుండి మన విమా నాలకు ఒక్కసారిగా బాంబులున్నాయని బెదిరింపుకాల్స్ అదేపనిగావస్తూ ఉండటంతో ప్రయాణికులూ,వారి బంధుమిత్రులు,విమానయాన సిబ్బంది ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. ఈ బెదిరింపు కాల్స్ను ఫేక్ కాల్స్గా భావించి నిర్లక్ష్యమూ చేయలేం..అదే విధంగా పట్టించుకోకుండా ఉండలేం. ఇది ప్రయాణికు లభద్రతకూ,ప్రాణాలకు సంబంధించినది. ఇలా మన విమాన వ్యవస్థలకు సవాల్ విసురుతున్న శక్తులను మన పోలీసులు పసిగట్టి త్వరగా వారి ఆచూకీ కనుక్కోవాలి. ఇవి కేవలం ఆకతాయి చేష్టలుగా కనిపించడం లేదు. మన ప్రభుత్వాన్ని అస్థిరపరిచే, చికాకు పరిచే దుశ్చర్యలే. ఈ దుండగులు స్వదేశీయులైనా, విదేశీయులైనా ఈ విషయంలో ఉపేక్ష కూడదు. ఈ సవాల్ మన పాలనా యంత్రాంగం చురుకుతనానికి, రక్షణ సిబ్బంది సామర్థ్యానికి అగ్ని పరీక్షగా భావించాలి. ఒకటి రెండు బెదిరింపు కాల్స్ కావు... వందలాదిగా ఫేక్ బెదిరింపు కాల్స్ రావటం అందర్నీ కలవరపాటుకు గురి చేస్తోంది. పౌర విమానయానరంగం ఇప్పటికే వణికిపోతుండగా, ఒక్కరోజే యాభై బెదిరింపు కాల్స్ రావడంతో పరిస్థితి మరింత తీవ్రమైంది. బాంబు బెదిరింపు కాల్స్ చేసినవారిని వదిలేది లేదని, వారికి జీవిత ఖైదు విధించేలా కఠిన చట్టాలు చేస్తామని, మన ప్రభుత్వం తరపున కేంద్ర పౌర విమానయాన మంత్రి రామ్మోహన్ నాయుడు గట్టిగా చెప్పారు. ఒకపక్కన మన పోలీసులు కేసులు బుక్ చేస్తున్నా వారు బెదరడం లేదు. అంటే, బహుశా వారు శిక్షణ పొందిన తీవ్రవాదులై ఉంటారు. ఏది ఏమైనా వారి బెదిరింపులను తేలికగా తీసుకోలేం. మన ఉపేక్ష భారీ ప్రమాదానికి దారితీయవచ్చు. ప్రాణాలకు విలువకట్టలేము. ఈ విషయంలో నిశితంగాగాలించాల్సిందే. ఏ ప్రమాదం లేదని నిర్థారించుకున్నాకే విమానాలకు గ్రీన్సిగ్నల్ ఇవ్వాలి. మన నిఘా విభాలు,రక్షణ సిబ్బంది అవిశ్రాంతంగా కృషి చేస్తున్నారు. ఇది చిన్న విషయం కాదు. కాల్స్ రావడంతో పరిస్థితి మరింత తీవ్రమైంది. బాంబు బెదిరింపు కాల్స్ చేసినవారిని వదిలేది లేదని, వారికి జీవిత ఖైదు విధించేలా కఠిన చట్టాలు చేస్తామని, మన ప్రభుత్వం తరపున




కేంద్రపౌర విమానయాన మంత్రి రామ్మోహన్ నాయుడు గట్టిగా చెప్పారు. ఒకపక్కన మన పోలీసులు కేసులు బుక్ చేస్తున్నా వారు బెదరడం లేదు. పిల్లకాయ చేష్టలు కావు. బహుశా విదేశీ తీవ్రవాదుల కుట్రలు కావచ్చు. ఏది ఏమైనా మన రక్షణ సిబ్బంది క్షుణ్ణంగా ప్రయాణికులను, సిబ్బందిని,వారి లగేజీని తనిఖీ చెయ్యాలి. ఈమధ్యనే ఖలిస్తానీ తీవ్రవాది గురుపత్వంత్ సింగ్ పన్నూ..మన ఎయిరిండియా విమానాలలో ఎవరూ ప్రయాణం చేయవద్దు అని హెచ్చరించారు. ఇలాంటి ఖలిస్తానీ తీవ్రవాదులకు మద్ధతు, రక్షణ కల్పిస్తున్న కెనడా ప్రభుత్వం ఈ విషయంలో సిగ్గుపడాలి. ఇలాంటి వారిని పెంచి పోషించిన ప్రభుత్వాలు వారి చేతుల్లోనే భంగపడ్డ చారిత్రిక సత్యాలను మరువ కూడదు. ఈ చర్యలు మనకు ఆర్థికంగా నష్టపరచటమే కాక ప్రయాణికులకు భయమూ...వారి కుటుంబాలకు ఆందోళనా కలుగుతుంది. కేంద్ర ప్రభుత్వం చర్యలు, ప్రయత్నాలు త్వరగా ఫలించాలని కోరుకుందాం.


# మహిళా వ్యోమగామిని అంతరిక్షంలోకి పంపిన చైనా

చైనాతమ దేశం తరపున ఓ మహిళా వ్యోమగామిని తొలిసారి అంతరిక్షంలోకి పంపింది. తాజాగా గన్స్ప్రావిన్స్లోని జియుక్వియాన్ స్పేస్ సెంటర్నుంచి షెంఝూ-19 మిషన్లోభాగంగా నేడు ముగ్గురు యువ వ్యోమగాములను అంతరిక్ష కేంద్రం తియాంగాంగ్కు తరలించింది. ఇందుకోసం లాంగ్మార్చ్-2ఎఫ్ అనే భారీ రాకెట్ను వాడారు. వ్యోమగాముల్లో 34 ఏళ్ల మహిళా స్పేస్ ఫ్లైట్ ఇంజినీర్ వాంగ్ హవూజె కూడా ఉన్నారు. దాదాపు ఆరు గంటల పాటు ప్రయాణించిన వారు స్పేస్ స్టేషన్కు చేరుకొన్నారు. వీరు ప్రయాణించిన స్పేస్షిప్ అంతరిక్ష కేంద్రం కోర్మాడ్యూల్ తియాన్హేతో అనుసంధా నమైంది. ఈ ముగ్గురు వ్యోమగాములు ఆరు నెలలపాటు అక్కడే ఉండి వివిధ ప్రయోగాలను, స్పేస్వాక్ను నిర్వహిస్తారు. దీనినుంచి వచ్చిన అనుభవంతో 2030 నాటికి చంద్రుడి పైకి యాత్రను చేపడ తారు. ఈ ప్రయోగం విజయవంతమైందని చైనా మ్యాన్డ్ స్పేస్ ఏజెన్సీ (సీఎంఎస్ఏ) ప్రకటించింది.



"వీరు వివిధ రంగాలకు చెందిన మొత్తం 86 ప్రయోగాలు నిర్వహిస్తారు. మా మిత్రదేశాల వ్యోమగాములకు కూడా శిక్షణ ఇచ్చే అంశంపై చర్చలు జరుగుతున్నాయి" అని సీఎం ఎస్ఏ ప్రతినిధి చెప్పారు.

# స్పెయిన్లో వరద కొట్టుకుపోయిన వందలాది కార్లు



స్పెయిన్లో ఆకస్మిక వరదలు బీభత్సం సృష్టిస్తున్నాయి. దీని కారణంగా పలువురు మృతి చెందగా అనేకమంది ఆచూకీ తెలియరాలేదని అధికారులు పేర్కొన్నారు. మరోవైపు వరదల్లో వందలాది కార్లు కొట్టుకుపోతున్నాయి. ఇందుకు సంబంధించిన వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్గా మారాయి.
'స్పెయిన్లోని వాలెన్సియాలో ఆకస్మిక వరదలు సంభవించాయి. దీని కారణంగా ఎంతోమంది మృతిచెందారు. ఇప్పటికే వారి మృతదేహాలు కనుగొన్నాం. సహాయక చర్యలు కొనసాగుతున్నాయి' అని ప్రభుత్వ అధికారి కార్లోస్ మజోన్ పేర్కొన్నారు. మరోవైపు దక్షిణ స్పెయిన్లోనూ భారీ వర్షాలు కురిశాయి. దీంతో అక్కడి వీధులు బురద నీటితో నిండిపోయాయి. వరదల కారణంగా పలువురు తప్పిపోయినట్లు అధికార ప్రతినిధి పేర్కొ న్నారు. తప్పిపోయిన వారి కోసం డ్రోన్ల సహాయంతో గాలింపు చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. ఈనేపథ్యంలో స్పెయిన్ కేంద్రం ఓ సంక్షోభ కమిటీని ఏర్పాటుచేసింది.

## నిర్మల్ ఉత్సవాలకి అందరూ ఆహ్వానితులే- కలెక్టర్ అభిలాష అభినవ్






నిర్మల్ జిల్లా ప్రతినిధి–తెలంగాణ పత్రిక–జనవరి 3:– ఈనెల 5 నుండి 7తేదీ వరకు "నిర్మల్ ఉత్సవాలు" పేరిట జరగబోయే కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా జిల్లా ప్రజలకు ఆహ్వాన పత్రికను జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ శుక్రవారం విడుదల చేశారు. ఈనెల ఐదవ తేదీన పట్టణంలోని ఎన్టీఆర్ స్టేడియంలో నిర్మల్ యొక్క సాంస్కృతిక వారసత్వాన్ని "మన నిర్మల్" వేడుకలతో సాంస్కృతిక ఆవిష్కరణలతో మూడు రోజులపాటు అత్యంత వైభవంగా ఉత్సవాలను జరుపుకుందామని పిలుపునిస్తూ అందుకు జిల్లా నలుమూలల నుండి ప్రతి ఒక్కరు హాజరై ప్రదర్శనకు ఉంచబోయే అంశాలను జరగబోయే సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించేందుకు అందరూ ఆహ్వానితులే అంటూ ఆహ్వాన పత్రికను జిల్లా ప్రజల కోసం శుక్రవారం కలెక్టర్ అభిలాష అభినవ్ వేడుకలకు హాజరవ్వండి అంటూ పిలుపునివ్వడం జరిగింది.

## మహిమాన్విత మైసమ్మ జాతర ప్రారంభం



తెలంగాణ పత్రిక 3 నవాబ్ పేటమండల పరిధిలోని కాకర్ల పహాడ్ గ్రామ సమీపంలో ఉన్న పర్వతాపూర్ మైసమ్మ దేవాలయ జాతర మహోత్సవాల సందర్భంగా ఆలయ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి కార్యనిర్వహణాధికారి మధన్ ఈశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో మొదటి రోజు గ్రామంలో పట్టు వస్త్రాలు ఊరేగించి ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మైసమ్మ దేవాలయం వరకు డప్పు చప్పుల్లతో బ్యాండ్ బాజా బజంత్రీలతో గ్రామ పెద్దల సమక్షంలో తీసుకుని వచ్చి అమ్మవారికి సమర్పించారు.ఆలయ ఆవరణలో గణపతి పూజ,కలశ స్థాపన, ద్వజా రోహనం, అంకురార్పణ, మంటప మండల దేవత స్థాపన కార్యక్రమాలు చేపట్టారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మవారి జాతర మహోత్సవాలను ఐదు రోజుల పాటు అమ్మవారి ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మ వారి సేవలో పాత్రులు కావాలని పిలుపునిచ్చారు.అమ్మదయ ఉంటే అన్ని ఉన్నట్లు అనీ భక్తిశ్రద్దలతో జాతర మహోత్సవాలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు .

## మండల యూత్ కాంగ్రెస్ సెక్రటరీగా కాసు సతీష్ నియామకం

కేసముద్రం ప్రతినిధి, జనవరి 3( తెలంగాణ పత్రిక)యూత్ కాంగ్రెస్ ఎన్నికలలో కేసముద్రం మండల యూత్ కాంగ్రెస్ సెక్రటరీగా కాసు సతీష్ నకు అవకాశం కల్పించినటువంటి మహబూబాద్ డిసిసి అధ్యక్షులు జెన్నా రెడ్డి భారత్ చందర్ రెడ్డి కి మరియు శాసనసభ్యులు డాక్టర్ భూక్యా మురళి నాయక్ కు యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కంకర అయ్యప్ప రెడ్డి కి డిసిసి ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు ఈ ఎన్నికల్లో మహబూబాద్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా అజ్మీర సురేష్ నాయక్ మరియు మహబూబాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు గార్లపాటి సాయి తేజ మరియు కేసముద్రం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గొల్లపల్లి మహేందర్ కి సహకరించిన ప్రతి కాంగ్రెస్ కార్యకర్తకు ఓటు వేసి గెలిపించిన యువతి యువకులకు ప్రత్యేక ధన్యవాదాలు ఈ కార్యక్రమంలో పాల్గొన్న కేసముద్రం మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి,కి మరియు అమీనాపురం గ్రామ పార్టీ అధ్యక్షులు సామ సుధాకర్ రెడ్డి, కి అమీనాపురం గ్రామం కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు జన్ను కట్టయ్య, యూత్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు లింగాల నేతాజీ, యూత్ కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ రియాజ్ కు కొనకటి సందీప్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.



# వీడిన ముగ్గురు విద్యార్థినిల మిస్సింగ్ మిస్టరీ

## ఊపిరి పీల్చుకున్న తల్లిదండ్రులు. 24 గంటల్లో ఛేదించిన పోలీసులు..

నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి:03 నిజామాబాద్ జిల్లా నవీపేట్ లో ముగ్గురు పదవ తరగతి విద్యార్థినిల మిస్సింగ్ కలకలం రేపింది. ఈ కేసును సీరియస్ గా పరిగణించిన నవీపేట్ పోలీసులు విస్తృతంగా గా లించి మిస్సింగ్ కేసు మిస్టరీని చేదించారు.నవీపేట్ మండల కేంద్రంలోని స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న ముగ్గురు విద్యార్థినిలు గురువారం పాఠశాలకు వెళ్లి రాత్రి అయినా ఇంటికి తిరిగి రాకపోవడంతో తల్లిదండ్రులు ఆందోళనకు గురయ్యారు. వెంటనే నవీపేట్ పిఎస్ కు వెళ్లి ఫిర్యాదు చేశారు. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసుకున్న పోలీసులు తప్పిపోయిన బాలికల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. తప్పిపోయిన వారిలో కొండపల్లి శిరీష, మేడం వరలక్ష్మి, గడ్డం రవళిక అనే విద్యార్థినిలు తప్పిపోయినట్లు గుర్తించి వారి కోసం గాలింపు చర్యలు ముమ్మర%శీ% చేశారు. వారిలో కొండపల్లి శిరీష ఆచూకీ శుక్రవారం తెల్లవారుజామున ఒంటి గంట ప్రాంతంలో



నిజామాబాద్ బస్టాండ్ లో లభించింది. బాలిక ద్వారా ఆరా తీసిన పోలీసులు మిగిలిన ఇద్దరు బాలికలను వేములవాడ ప్రాంతంలో గుర్తించి వారి తల్లిదండ్రులకు అప్పగించడంతో మిస్సింగ్ కథ సుఖాంతమైంది. దీంతో పోలీసులు, విద్యార్థినుల తల్లిదండ్రులు ఊపిరి పీల్చుకున్నారు.

# హుజురాబాద్ జమ్మికుంట ప్రైవేట్ ఆస్పత్రుల పరిశీలన

**డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ చందు.**





హుజురాబాద్ జనవరి 03 (తెలంగాణ పత్రిక)శుక్రవారం రోజు డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ చందు జమ్మికుంట పట్టణంలోని ప్రైవేట్ ఆస్పత్రుల రిజిస్ట్రేషన్ కోసం దరఖాస్తు చేసుకున్న లలిత డెంటల్, బిట్లాస్ డెంటల్, మమత డెంటల్, పి ఆర్ కె డెంటల్, దుర్గ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లను పరిశీలించడం జరిగింది పరిశీలన లో భాగంగా ప్రభుత్వ నిబంధనలు ప్రకారం అనుమతి పత్రాలను వార్డులను మరియు పేషెంట్స్ కు అందిస్తున్న సేవలు వారికి కల్పిస్తున్న సౌకర్యాలు గురించి పరిశీలించడం జరిగింది, పేషెంట్స్ కు సరైన సౌకర్యాలు కల్పించాలని వారిని ఎటువంటి ఇబ్బందులకు గురి చేయరాదని ప్రభుత్వ నిబంధనలను అతిక్రమించకూ డదని ప్రభుత్వ నిబంధనలకు లోబడి వైద్యం అందించాలని,ప్రభుత్వ రిజిస్ట్రేషన్ లేకుండా ఆస్పత్రులు నడిపిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ప్రభుత్వ నిబంధనలు అతిక్రమిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆసుపత్రి ప్రతినిధులను హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శ్యాం నాయక్,డిస్ట్రిక్ట్ హెల్త్ ఎడ్యుకేటర్ పంజాల ప్రతాప్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# జైల్లో ఉండి, బెయిల్ పై బయటకు వచ్చి.. అయినా బుద్ధి మారలేదు

## వరుస దొంగతనాలకు పాల్పడుతున్న వ్యక్తికి రిమాండ్- సీఐ ప్రవీణ్ కుమార్

నిర్మల్ జిల్లా ప్రతినిధి–తెలంగాణ పత్రిక–జనవరి 3:– దొంగతనం కేసులో పోలీసులకు దొరికి ఊచలు లెక్కపెట్టినప్పటికీ ఆ వ్యక్తి బుద్ధి మారలేదు మరో మారు దొంగతనం చేసి మళ్లీ పోలీసులకు చిక్కి కటకటాల వెనక్కి వెళ్ళాడు. నిర్మల్ పట్టణ సీఐ ప్రవీణ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం నిర్మల్ పట్టణంలోని వివిధ షాపుల్లో దొంగతనం చేసిన నిర్మల్ మండలం న్యూ పోచంపాడు గ్రామం భాగ్యనగర్ కి చెందిన రాకేష్ రెడ్డి 32 సంవత్సరాలు అనే వ్యక్తి గతంలో బుధవార్ పేటలో 2024 నవంబర్ నెలలో హనుమాన్ ఆలయంలో ఉన్న విగ్రహం యొక్క కళ్ళకు అమర్చిన వెండి కన్నులను దొంగతనం చేయడంతో నిర్మల్ పోలీసులు అతని పట్టుకొని రిమాండ్ కి తరలించారు. దాంతో నేరం ఒప్పుకున్న అతను బెయిల్ పై బయటకు వచ్చాడు. ఇకనైనా బుద్ధిగా ఉంటాడు అనుకున్నా పోలీసులకు మరో మారు ముప్పుకాల రాకేష్ రెడ్డి మరో దొంగతనం కేసులో నిందితుడిగా దొరుకుతాడని అనుకోలేకపోవచ్చు. కారణం ఈనెల 1వ తేదీన రాత్రి 7 గంటల సమయంలో నిర్మల్ బస్టాండ్ ప్రాంతంలోని ఒక టైర్ల షాపు వద్ద రెండు కొత్త టైర్లు అనంతరం గాంధీ మార్కెట్లోకి



వెళ్లి స్టాండర్డ్ ఎలక్ట్రానిక్ షాప్ లో ఒక కొత్త ఫ్యాన్ మరియు అక్కడ మరొక షాపు యొక్క షట్టర్ పగలగొట్టి అందులోనే 50 కిలోల పచ్చిమిర పకాయల బ్యాగుని దొంగలించి ద్విచక్ర వాహనంపై పెట్టుకుని వెళు తుండగా కురాన్ పేటకు చెందిన సయ్యద్ యూసుఫ్ గమనించి పోలీసులకు సమాచారం అందించడంతో వెంటనే పోలీసులు అప్రమత్తమై దొంగలించిన వస్తువులతో సహా రాకేష్ రెడ్డిని అదుపులోకి తీసుకొని సయ్యద్ యూసుఫ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి రిమాండ్ కి తరలించినట్లు సీఐ ప్రవీణ్ కుమార్ తెలిపారు.

# ఆపరేషన్ స్మైల్ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహిస్తున్నాం

## ఆపరేషన్ స్మైల్ ఇంచార్జ్ సబ్ ఇన్స్ పెక్టర్ సాధిక్ హుస్సేన్

నిర్మల్ జిల్లా ప్రతినిధి–తెలంగాణ పత్రిక–జనవరి 3:– ఆపరేషన్ స్మైల్–11 కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కలెక్టరేట్ సమీపంలో గల ఐకె రెడ్డి చౌరస్తాలో మెకానిక్ దుకాణంలో సోదాలు నిర్వహించగా, ఇద్దరు మైనర్లు చట్ట విరుద్ధంగా పనిచేస్తున్నట్లు గుర్తించి వారికి కౌన్సిలింగ్ నిర్వహించి పాఠశాలల్లో చేర్పించడం జరిగిందని తెలిపారు. మైనర్లను పనిలో ఉంచుకున్న యజమాని అజీజ్ పై చట్ట ప్రకారం కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. చట్ట విరుద్ధంగా మైనర్లు పనిలో ఉంచుకుంటే యజమానులపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బాలల పరిరక్షణ అధికారులు ఎస్ నరేందర్, సగ్గం



రాజు, హెడ్ కానిస్టేబుల్ అబ్దుల్ జమీర్, కానిస్టేబుల్ లు ముత్యం, నరేష్, వజ్రమ్మ, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మహిళల చైతన్యవంతానికి మొదటి మైలురాయి సావిత్రిబాయి పూలే



నర్సంపేట జనవరి 3( తెలంగాణ పత్రిక ప్రతినిధి):దళిత బహుజన స్త్రీ జనోధారణకు అక్షరాభ్యాసాన్ని అందించడానికి జీవితాన్ని అంకితం చేసిన గొప్ప ఉపాధ్యాయురాలు..దళిత బహుజన మహిళ సాధికారత కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహిళలకు గురు వు మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే గారని తెలంగాణ గురుకుల పేరెంట్స్ కమిటీ వరంగల్ జిల్లా అధ్యక్షులు మేసి దేవేందర్ అన్నారు. శుక్రవారం నర్సంపేట పట్టణంలోని వరంగల్ రోడ్డు లోని తెలంగాణ ఉద్యమకారుల సెంటర్లో సావిత్రిబాయి జయంతినీ ప్రజా సంఘాల నాయకులు ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నారు

.సందర్భంగా బి.ఎస్.పి నర్సంపేట అధ్యక్షులు బుర్రి సాగర్ టి జి పి వరంగల్ అధ్యక్షులు మైసి దేవేందర్ మాట్లాడుతూ. సావిత్రిబాయి పూలే గొప్ప మహానీయురాలు మహిళలను సమాజంలో గుర్తుండి పోయేలా విద్యాభ్యాసం అందించి తన జీవితాన్ని అంకితం చేసిన మొదటి ఉపాధ్యాయురాలు అని తెలిపారు. దళిత ఉద్యమ నాయకులు జొన్న రవి మాట్లాడుతూ దళిత బహుజన మహిళల కోసం ఆధునిక సమాజంలో ఎన్నో కష్టనష్టాలను ఎదుర్కొనే స్త్రీ జాతిని మేల్కొల్పాలని పట్టుదలతో ఆనాడు సావిత్రిబాయి తల్లి మహిళా లోకానికి మొట్టమొదటిగా కుమారుడు మహా గొప్ప ఉపాధ్యాయురాలని కొనియాడారు. ఈనాటి సమాజంలో స్త్రీ విద్యాభివృద్ధికి కృషిచేసిన గొప్ప యోధురాలని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో టీజీపీఏ నాయకులు మంచాల వెంక తేశ్వర్లు, జొన్న శ్రీనివాస్, ఆటో యూనియన్ నాయకులు ఉపేందర్ రమేష్ గుర్రం రవి జంగిలి ప్రశాంత్ సంపత్, ఉపాధ్యాయ సంఘం నాయకులు వెంకటేశ్వర్లు, ఎమ్మార్పీఎస్, తెలంగాణ ఉద్యమ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సహస్ర గంటాభిషేకం



గంగాధర మండలం తెలంగాణ పత్రిక జనవరి 3: గంగాధర పరిధిలోమధురానగర్ లో ఆనందగిరి సుందర శాస్త్ర అయ్యప్ప దేవాలయంలో ఈరోజు అయ్యప్పఆలయ ధర్మకర్తలు శ్రీరామ్ శ్వేత – మధుకర్ చేతుల మీదుగా సహస్ర గంటాభిషేకం చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులు వెంకటేశ్వర శర్మ,చంద్రమౌళి గురు స్వామి,రాజేంద్ర నంబూద్రి గురు స్వామి, ( కేరళా) జీకే గురు స్వామి, వివేక్ కుమార్ మరియు శుక్ల పూజారి గారు పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీమతి సావిత్రిబాయి పూలే జయంతి కార్యక్రమం..



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 03:నిజామాబాదు జిల్లా కేంద్ర గ్రంథాలయం లో శ్రీమతి సావిత్రీబాయి పూలే జయంతి కార్యక్రమాన్ని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ శ్రీ అంత రెడ్డి రాజారెడ్డి , జ్యోతిప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు శ్రీమతి సావిత్రిబాయి పూలే అన్నారు వీరు సంఘసంస్కర్త, ప్రస్తుతం దేశంలో మహిళా విశ్వవిద్యాలయాలు, మహిళలకు ప్రత్యేక విద్యా సంస్థల సౌకర్యాలు ఉన్నాయంటే సావిత్రిబాయి పూలే గారి కృషి పలితం అన్నారు. ఈ కార్ర్యమంలో అసిస్టెంట్ లైబ్రేరియన్ శ్రీ బి.తారకం, కార్యాలయ జూనియర్ అసిస్టెంట్ శ్రీ సి. రాజేశ్వర్, శ్రీకాంత్, రికార్డ్ అసిస్టెంట్ శ్రీనివాస్, గ్రంథాలయ సిబ్బంది, పాఠకులు పాల్గొన్నారు

## సావిత్రి బాయి దేశం గర్వించదగిన వ్యక్తి



కరెస్పాండెంట్ శ్రీనివాస్:( తెలంగాణ పత్రిక)ఇనుగుర్తి జనవరి 3: తొలి మహిళ టీచర్ సావిత్రిబాయి దేశం గర్వించదగిన వ్యక్తులలో ప్రథమరాలని శ్రీ సాయి పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ కాలేరు శ్రీనివాస్ కొనియాడారు. మండలంలోని చిన్న ముప్పారం లో సంబంధిత పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. బాల బాలికలు ఉపాధ్యాయినీలను శాలువాలు పూలమాలతో సత్కరించారు.శ్రీనివాస్ మాట్లాడుతూ స్త్రీ విద్య కోసం, బడుగు బలహీన వర్గాల అభివృద్ధి, హక్కుల కోసం సావిత్రి కృషి చేశారన్నారు. ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు సరిత, రమ, జ్యోతి, సుస్మిత, భార్గవి,రంజిత్, మహేందర్, నరేష్, సత్యనారాయణ, అక్బర్, హరి ప్రసాద్, శ్రీనివాస్,యాకాంభ్రం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలే కు ఘననివాళులు:ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ జనవరి 03:భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి బాయ్ పూలే జయంతి సందర్భంగా మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి అధ్వర్యంలో ఎంఎల్ఏ క్యాంప్ కార్యాలయం నందు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.వారు మాట్లాడుతూ సావిత్రి బాయ్ పూలే అణగారిన వర్గాల హక్కుల కోసం జ్యోతి రావు పూలే తో కలిసి ఎంతోమందికి విద్యను అందించిన మహనీయులు మన దేశంలో మొట్ట మొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా పనిచేసి నేటికీ ఎంతో మంది మహిళలకు ఆదర్శనీయం వారి జీవితం పూలే ఇద్దరు దంపతులు సమాజంలో విద్య యొక్క ప్రాధాన్యతను తెలియజేస్తూ ఏన్నో పాఠశాలను ప్రారంభించి ప్రతిఒక్కరికీ అక్షర జ్ఞానం చేసారు అలాంటి మహానియురాలిని వారి జయంతి సందర్భంగా స్మరించుకోవడం చాలా గర్వంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# కలెక్టరేట్ లో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

## తరగతి గది కోసం ఎమ్మెల్యే కు వినతి



( తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి జనవరి 3: మండలంలోని లక్ష్మీపురం ప్రాథమిక పాఠశాల విద్యార్థుల కోసం అదనపు తరగతి గది మంజూరు చేయాలని కోరుతూ.. ఎమ్మెల్యే డా.మురళి నాయక్ కు శుక్రవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాజీ వార్డు సభ్యులు చిర్రగోని కిరణ్ పాఠశాలకు ఒకే గది ఉండడంతో విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని ఎమ్మెల్యేకు వివరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు మదిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, స్కూల్ టీచర్స్ చైతన్య, రాజశేఖర్,దాసరి మధు,సమ్మయ్య,గాడిపెల్లి శ్రీధర్,నాగరాజు,యాకన్న, మురళి,లచ్చయ్య పాల్గొన్నారు

నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-జనవరి 3:- ప్రముఖ సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను శుక్రవారం కలెక్టరేట్ లో ఘనంగా నిర్వహించారు. సమావేశ మందిరంలో జరిగిన ఈ కార్యక్రమంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఇతర జిల్లా అధికారులు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, అట్టడుగు వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. అనేక ఆంక్షలతో కూడిన నాటి సమాజంలోనూ తన భర్త జ్యోతిరావు పూలే ప్రోత్సాహంతో సావిత్రిబాయి చదువు నేర్చుకుని ఉపాధ్యాయురాలు అయ్యారని గుర్తు చేశారు. విద్యను అభ్యసిస్తేనే స్త్రీ విముక్తి సాధ్యమవుతుందని గ్రహించిన సావిత్రిబాయి, సాటి మహిళలను విద్యావంతులుగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో బాలికల పాఠశాలను ప్రారంభించి మహిళా చైతన్యానికి బాటలు వేశారని, తద్వారా ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా కీర్తి గడించారని అన్నారు. అస్పృశ్యత, అంటరానితనం, కులవివక్షత వంటి సామాజిక రుగ్మతలను నిర్మూలించేందుకు పూలే దంపతులు చేసిన పోరాటం, చూపిన తెగువ స్ఫూర్తిదాయకమని అన్నారు. ఆనాటి ఆధిపత్య వర్గాల సామాజిక కట్టుబాట్ల కారణంగా ఎన్ని అవాంతరాలు ఎదురైనా, వాటిని లెక్కచేయకుండా మహిళల విద్యాభివృద్ధికి అకుంఠిత దీక్షతో కృషి చేసిన ధీశాలి సావిత్రిబాయి పూలే అని ప్రశంసించారు. ఆ మహనీయురాలి



స్ఫూర్తితో మహిళల అభ్యున్నతి కోసం కృషి చేయాలని, అప్పుడే ఆమె ఆశయ సాధనకు కృషి చేసినట్లు అవుతుందని అన్నారు. సావిత్రిబాయి సేవలను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం ఇకనుండి ఆమె జయంతిని పురస్కరించుకుని ప్రతియేటా జనవరి 3 వ తేదీన మహిళా ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి రామారావు, సిపిఓ జీవరత్నం, డిఆర్డిఓ విజయలక్ష్మి, జిల్లా వెనుకబడిన తరగతుల అధికారి శ్రీనివాస్, పరిశ్రమల మేనేజర్ నరసింహ రెడ్డి, ఏవో సూర్యారావు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవము



నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-జనవరి 3:- మహిళల అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేసి వారి విద్యాభివృద్ధికి తోడ్పడిన సంఘ సంస్కర్త, ఉద్యమ శీలి, శ్రీమతి సావిత్రి బాయి పూలే జన్మ దినోత్సవాన్ని పురస్కరించుకుని సోన్ మండలంలోని సిద్దుల కుంట ఉన్నత పాఠశాలలో చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఆమె చేసిన కృషిని, త్యాగాన్ని కొనియాడారు. బాలికలు సావిత్రి బాయి పూలే ను స్ఫూర్తి తో ముందుకు నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు హరీష్ రెడ్డి, ఉపాధ్యాయులు కదారి దశరథ్, చంద్రశేఖర్ రావు,టి నరేందర్, బి నరేందర్ భూమా రెడ్డి, ముర్తుజాఖాన్ విద్యార్థులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న మద్యం పట్టివేత..



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 03 గురువారం రాత్రి %రాజ వలీ% సి ఐ బృందం యమ్చ చెక్‌పోస్ట్ వద్ద రూట్ వాచ్ నిర్వహించింది మరియు %చీఖాా% (మహారాష్ట్ర)కి కారులో అక్రమంగా రవాణా చేసిన కేసును గుర్తించి, స్వాధీనం చేసుకున్నారుబీ 1. సిఙస్ (ప్రీమియం పోర్ట్ వైన్- 15 సీసాలు(750మి.లీ), ౦-11.250లీ, 2. రాయల్ ఛాలెంజ్ ఫైనెస్ట్ ప్రీమియం విస్కీ2లీటర్లు,2బీటిల్స్‌4లీ, 3. దేశీదారు(4) సీసాలు4 లీటర్లు, మొత్తం 19.25 లీటర్ల %చీఖాా %4. స్విఫ్ట్ డిజైర్ కారు. ఒక వ్యక్తిని అరెస్టు చేసి, వ్యక్తితో పాటు కేసు పత్రాలను మరియు కార్ ను ,తదుపరి ప్రక్రియ కోసం నిజామాబాద్ స్టేషన్‌కు అప్పగించడం జరిగింది .... ఇలా ఎవరూ అయినా మహారాష్ట్ర కర్ణాటక మద్యం ను రవాణా చేసిన , కలిగి ఉన్న కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోబడును

## వెట్టిచాకిరీ నిర్మూలన సమాజ బాధ్యత

### పిల్లల బాల్యాన్ని చిదిమేసే బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు కట్టుదిట్టమైన చర్యలు,, సీపీ సుధీర్ బాబు ఐపీఎస్,



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 3 ( తెలంగాణ పత్రిక)సంతోషంగా చదువుకుంటూ ఆటపాటలతో సాగాల్సిన పిల్లల బాల్యాన్ని చిదిమేస్తున్న బాలకార్మిక వ్యవస్థను సమూలంగా నిర్మూలించాలని రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు ఐపీఎస్ పిలుపునిచ్చారు.


శుక్రవారం నేరేడ్ మెట్ లోని రాచకొండ కమిషనరేట్ కార్యాలయంలో ఆపరేషన్ స్మైల్ పదకొండవ సమన్వయ సమావేశం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో కమిషనర్ మాట్లాడుతూ, సమాజంలో బాలకార్మిక వ్యవస్థ ఒక వ్యాధిలాగా మారిందని, అది ఎంతోమంది అమాయక పిల్లల బాల్యాన్ని నాశనం చేస్తోందని పేర్కొన్నారు. ప్రధానంగా తల్లిదండ్రుల పేదరికం వల్ల పిల్లలు వెట్టిచాకిరీ కోరల్లో చిక్కుకుని తమ బంగారు భవిష్యత్తును కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. పేదరికం మూలంగా వెట్టిచాకిరీ కోరల్లో చిక్కుకునే పిల్లలు కొన్నిసార్లు బాల నేరస్తులుగా మారే ప్రమాదం ఉందని, సంఘ విద్రోహక శక్తులు చిన్న పిల్లలను నేరాలకు ఉపయోగించుకునే అవకాశం కూడా ఉందని తెలిపారు. తల్లిదండ్రుల ఆర్థిక పరిస్థితి ఎలా ఉన్నా, తమ పిల్లలను మాత్రం వెట్టి చాకిరీ కూపంలోకి నెట్టకూడదని, పిల్లల చదువు కోసం ప్రభుత్వం ఉచితంగా ఎన్నో కార్యక్రమాలు, పథకాలు అమలు చేస్తోందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వెట్టి చాకిరీ నిర్మూలనలో ప్రజా భాగస్వామ్యం ఉండాలని, ప్రజలు కూడా దాన్ని తమ నైతిక బాధ్యతగా భావించాలని పిలుపునిచ్చారు.

రాచకొండ పరిధిలో మానవ అక్రమ రవాణా బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని సీపీ పేర్కొన్నారు. మానవ అక్రమ రవాణా మీద ఉక్కు పాదం మోపుతున్నామని, ప్రత్యేక బృందాల ద్వారా ఎంతో మందిని రక్షించామని, కేసులు నమోదు చేశామని తెలిపారు. ఒడిషా, బీహార్ వంటి ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన ఇటుక బట్టి కార్మికుల పిల్లలు విద్యకు దూరం కాకూడదు అని వారి నివాస ప్రాంతం లోనే వర్క్ సైట్ పాఠశాలలను నడుపుతున్న విషయం గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో డీసీపీ క్రైమ్ అరవింద్ బాబు, డీసీపీ అడ్మిన్ ఇందిర, డీసీపీ ఉమెన్ సేఫ్టీ ఉషా విశ్వనాథ్, యాదాద్రి సిడబ్ల్యుసి చైర్ పర్సన్ జయశ్రీ, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ ప్రసాద్, బచ్ పన్ బచావో ఆందోళన్ ప్రతినిధి వెంకటేశ్వర్లు ఇతర రాచకొండ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు జిల్లా స్థాయి సాంఘిక శాస్త్ర ప్రతిభా పరీక్ష

నంగునూరు/సిద్దిపేట, జనవరి 3 (తెలంగాణ పత్రిక):పదవ తరగతి విద్యార్థులకు జిల్లాస్థాయి సాంఘిక శాస్త్ర ప్రతిభా పరీక్ష ఈనెల నాలుగవ తేదీన సిద్దిపేటలో నిర్వహిస్తున్నట్లు సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయ ఫోరం జిల్లా అధ్యక్షుడు మామిడి పూర్ణచందర్ రావు, ప్రధాన కార్యదర్శి గుండా వేణుమాధవ్, గౌరవాధ్యక్షుడు మామిండ్ల లక్ష్మారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. మండల స్థాయిలో గత నెల 30వ తేదీన నిర్వహించిన ప్రతిభా పరీక్షలో మొదటి మూడు స్థానాలలో నిలిచిన విద్యార్థులకు జిల్లాస్థాయి ప్రతిభాపరీక్షను సిద్దిపేటలోని టిటిసి భవన్ లో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల విద్యార్థులు ఒక విభాగం, గురుకుల పాఠశాల విభాగంలో మోడల్ స్కూల్స్, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలు, సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలకు చెందిన విద్యార్థులు మరో విభాగంగా జిల్లా స్థాయి ప్రతిభా పరీక్ష ఉంటుందన్నారు. రెండు కేటగిరీలలోనూ తెలుగు మాధ్యమం, ఆంగ్లమాధ్యమాలలో పరీక్ష నిర్వహిస్తామని తెలిపారు. పాఠశాల విద్యాశాఖ, ఎస్ సి ఈ ఆర్ టి సం చాలకులు, జిల్లా విద్యాశాఖ అధికారి అనుమతి ఉత్తర్వులతో గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ, గాంధీ జ్ఞాన్ ప్రతిష్ఠాన్ సౌజన్యంతో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయ ఫోరం ఆధ్వర్యంలో ఈ పరీక్ష నిర్వహిస్తున్నట్లు చెప్పారు. పరీక్షలో మొదటి మూడు స్థానాలు పొందిన విద్యార్థులకు బహుమతులను అందజేసి, వీరు ఈనెల 25 వ తేదీన జరిగే రాష్ట్రస్థాయి పరీక్షకు ఎంపిక అవుతారని తెలిపారు.

## సావిత్రిబాయి పూలే ఈ సమాజానికి స్ఫూర్తి ప్రదాత: ఆరేపల్లి మహదేవ్ గౌడ్



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, డిసెంబర్ 03, (తెలంగాణ పత్రిక): సావిత్రిబాయి పూలే ఈ సమాజానికి స్ఫూర్తి ప్రదాత అని, ఆ మహనీయురాలి అడుగుజాడల్లో మహిళలు, బాలికలు ముందుకు సాగాలని సిద్దిపేట జిల్లా సర్పంచ్ ల ఫోరం మాజీ అధ్యక్షులు ఆరేపల్లి మహదేవ్ గౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన గజ్వేల్ లో విలేకరులతో మాట్లాడుతూ సమాజంలో ఉన్న మూఢనమ్మకాలను, అసమానతలను పారదోలడంలో, బాలిక విద్యను అందించడంలో సావిత్రిబాయి పూలే విశేషంగా తీవ్రంగా కృషి చేశారని, వారి అడుగుజాడల్లో మహిళలు, బాలికలందరూ అందరూ నడవాలని ఆకాంక్షించారు. ఈ సమాజంలో విద్య అందరికీ అందే విధంగా కృషి చేసిన గొప్ప సంఘసంస్కర్త మానవతావాది అని కొనియాడారు. మహాత్మ జ్యోతిరావు బాపూలే అడుగుజాడల్లో ఆమె నడుస్తూ మహిళా లోకానికి ఎవరు మరిచిపోలేని సేవను అందించారన్నారు. సమాజాన్ని వారు కుటుంబంగా భావించి పిల్లలను కూడా కనలేదని గుర్తు చేశారు. నేటి సమాజం ఆ భార్యాభర్తలను ఆదర్శంగా తీసుకొని సమాజసేవ కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## చిల్కానగర్ డివిజన్ అభివృద్ధికి నిధులు కేటాయించండి : కార్పొరేటర్ బన్నాల





మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ జనవరి 3 (తెలంగాణ పత్రిక ) చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ తన కార్యాలయంలో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ చిల్కానగర్ డివిజన్ అభివృద్ధికి నిధులు కేటాయించాల్సిందిగా కోరడం జరిగింది - డివిజన్లోని చిలకనగర్ లో పలు సిసి రోడ్ల కు - బీరప్ప గడ్డ ప్రాంతంలో పలు స్టాం వాటర్ డ్రైన్ ల కు -అబ్బత్ నగర్ కమ్యూనిటీ హాల్ కొరకు -ఇందిరానగర్ నూతన బోర్ కు పైన వివరించిన అభివృద్ధి పనులకు వెంటనే నిధులు కేటాయించాలని కోరడం జరిగింది. అదేవిధంగా జిహెచ్ఎంసి మున్సిపల్ మైదానాలలో ఏటువంటి ప్రైవేట్ ఈవెం ట్ ఆర్గనైజర్లకు ముఖ్యంగా మద్యంతో కూడిన కార్యక్రమాలకు మున్సిపల్ గ్రౌండ్స్ లో పర్మిషన్ ఇవ్వకుండా చూడాలని మున్సిపల్ మైదానాలలో కేవలం స్పోర్ట్స్ కార్యక్రమాలకు తప్ప వేరే కార్యక్రమాలకి పర్మిషన్ ఇవ్వకుండా చూడాలని కోరడం జరిగింది

## జాతీయ రోడ్డు భద్రతా ఉత్సవాలు

### వారోత్సవాల బ్రోచర్ ఆవిష్కరణ:సబ్ కలెక్టర్ నారాయణ అమిత్









తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ జనవరి 03:యాక్సిడెంట్లు నియంత్రించేందుకు ప్రతి సంవత్సరం మొదటి నెల జనవరిలో రోడ్డు భద్రత వారోత్సవాలు..జాతీయ రహదారి భద్రతా మాసం జనవరి ఒకటి నుండి 31 వరకు అవగాహన కార్యక్రమాలు....జాతీయ రహదారి భద్రత మాసం సంబంధించి అవగాహన కార్యక్రమం యొక్క పోస్టర్, బ్రోచర్ ను మిర్యాలగూడ సబ్-కలెక్టర్ కార్యాలయంలో నారాయణ అమిత్ ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వీరస్వామి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలను అరికట్టడమే లక్ష్యంగా రోడ్డు భద్రత వారోత్సవాలు ప్రతి సంవత్సరం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తారు వాహనదారులకు అవగాహన కల్పించడమే ముఖ్య ఉద్దేశం గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం యాక్సిడెంట్ కేసులు జీరో శాతం వచ్చే విధంగా డ్రైవర్ల అందరికీ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ డ్రైవింగ్ చేసేటప్పుడు పలు జాగ్రత్తలు సూచనలు పాటిస్తూ అటు బాటసారులకు,ప్రయాణికులకు ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తగా గమ్యస్థానం చేరాలని డ్రైవర్లకు ట్రాఫిక్ నియమాలు పాటించి ప్రమాదాలను అరికట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ హరిబాబు ఆర్టీఓ అధికారులు పాల్గొన్నారు.

## వెంగలాయిపల్లి: టీబీ వ్యాధి నిర్ధారణ పై అవగాహన

తెలంగాణ పత్రిక : పానుగల్ మండలం ప్రతినిధి జనవరి 3 :పాన్ గల్ మండలం వెంగలాయపల్లి గ్రామంలోని క్షయ వ్యాధి గురించి మండల వైద్యాధికారి డాక్టర్ చంద్రశేఖర్ ఆదేశానుసారం వైద్య సిబ్బంది, హెల్త్ అసిస్టెంట్స్ రామచందర్ ఆధ్వర్యంలో టీబీ వ్యాధి నిర్ధారణ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు 16 మంది అనుమానితుల నుంచి తెమడ(కళ్లె)ను సేకరించి ల్యాబుకు పంపినట్లు తెలిపారు. ఈ వ్యాధి ఎక్కువగా పొగ తాగడం వలన వస్తుందన్నారు. ఈ వ్యాధి సోకిన వారు భయట తిరగరాదు, ఉమియ రాదు అన్నారు. గ్రామస్తులకు ఆరోగ్య సూత్రాలు సూచించారు.



## ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పరిశీలించి సర్వేయర్లకు ఆదేశాలు జారీ చేసిన ఏసీ (హౌసింగ్) జిహెచ్ఎంసి శ్రీ. కె. శివ కుమార్ నాయుడు, ఐఏఎస్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 3 (తెలంగాణ పత్రిక) 1) ప్రతి సర్వేయర్ ద్వారా రోజుకు కనీసం 50 గృహాలు/దరఖాస్తుదారులు ధృవీకరించబడాలి. 2) మొబైల్ ఫోన్ సిగ్నల్స్‌తో సమస్య ఉన్నట్లయితే, డేటాను పాక్షికంగా సేవ్ చేయవచ్చు మరియు బ్యాలెన్స్ వివరాలను కాగితంపై నమోదు చేయవచ్చు మరియు మొబైల్ నెట్‌వర్క్ అందుబాటులో ఉన్నప్పుడు ఈ వివరాలను నమోదు చేయాలి. 3) సర్వేయర్‌లు దరఖాస్తుదారులను ఒకరోజు ముందుగానే ఫోన్ కాల్ ద్వారా సంప్రదించాలి మరియు అతని లేదా ఆమె సందర్శించిన సమయాన్ని ముందుగానే తెలియజేయాలి, తద్వారా దరఖాస్తుదారులు వారి సంబంధిత స్థానాల్లో తక్షణమే అందుబాటులో ఉంటారు. 4) జిహెచ్ఎంసి యొక్క సంబంధిత డిప్యూటీ కమిషనర్ల సర్కిల్ యొక్క మొత్తం ఇంచార్జ్‌లు అవసరమైన నాయకత్వం %�d% సమన్వయాన్ని అందించాలి.

## ఏసీ (హౌసింగ్) జిహెచ్ఎంసి . కె. శివ కుమార్ నాయుడు, ఐఏఎస్ ., ఈ క్రింది ఆదేశాలు జారీ చేశారు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 3 (తెలంగాణ పత్రిక)1) ప్రతి సర్వేయర్ ద్వారా రోజుకు కనీసం 50 గృహాలు/ దరఖాస్తుదారులు ధృవీకరించబడాలి. 2) మొబైల్ ఫోన్ సిగ్నల్స్‌తో సమస్య ఉన్నట్లయితే, డేటాను పాక్షికంగా సేవ్ చేయవచ్చు మరియు బ్యాలెన్స్ వివరాలను కాగితంపై నమోదు చేయవచ్చు మరియు మొబైల్ నెట్‌వర్క్ అందుబాటులో ఉన్నప్పుడు ఈ వివరాలను నమోదు చేయాలి. 3) సర్వేయర్‌లు దరఖాస్తుదారులను ఒకరోజు ముందుగానే ఫోన్ కాల్ ద్వారా సంప్రదించాలి మరియు అతని లేదా ఆమె సందర్శించిన సమయాన్ని ముందుగానే తెలియజేయాలి, తద్వారా దరఖాస్తుదారులు వారి సంబంధిత స్థానాల్లో తక్షణమే అందుబాటులో ఉంటారు. 4) %+విజి% యొక్క సంబంధిత డిప్యూటీ కమిషనర్ల సర్కిల్ యొక్క మొత్తం ఇంచార్జ్‌లు మరియు అవసరమైన నాయకత్వం %d% సమన్వయాన్ని అందించాలి.



## సావిత్రిబాయి పూలే జయంతి పుష్పాంజలి ఘటించిన రాచకొండ కమిషనర్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 3 ( తెలంగాణ పత్రిక):ఆధునిక భారత తొలి మహిళా ఉపాధ్యాయురాలు, మహిళల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణి, ప్రముఖ సంఘ సేవకురాలు, దళిత, బహుజన స్త్రీ జనోద్ధరణకు తన జీవితాన్ని త్యాగం చేసిన త్యాగమయి సావిత్రి బాయి పూలే జయంతి సందర్భంగా రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు ఐపీఎస్ నేరేడ్ మెట్ లోని రాచకొండ కార్యాలయంలో పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ సావిత్రి బాయి పూలే తన జీవితాన్ని మహిళలకు విద్య అందించడం కోసం, మహిళా సాధికారత కోసం అంకితం చేసిన గొప్ప మహిళా సంఘసంస్కర్త అని కొనియాడారు. వారి జీవితం ప్రతీ ఒక్కరికీ స్ఫూర్తి అని పేర్కొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లు అర్హులకు అందేలా చూడాలి

### కార్పొరేటర్ రజితాపరమేశ్వర్ రెడ్డి,



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 3 ( తెలంగాణ పత్రిక) : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేసేందుకు అందరూ కృషి చేయాలని ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజితాపరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద అర్హులకు మాత్రమే ఇచ్చే విధంగా చూసుకోవాలని సూచించారు. ఉప్పల్ వార్డ్ ఆఫీస్ లోమున్సిపల్ అధికారులు, కాంగ్రెస్ కార్యకర్తలతో రజిత పరమేశ్వర్ రెడ్డి శుక్రవారం సమావేశాన్ని నిర్వహించారు. పథకానికి సంబంధించి అర్హులు ఎంపిక విషయంలో అధికారులకు తోడుగా కాంగ్రెస్ కార్యకర్తలు కూడా ఉండాలని కార్పొరేటర్ సూచించారు. రాజకీయాలకు అతీతంగా, అర్హతలే ప్రామాణికంగా ఇందిరమ్మ ఇళ్లకు లబ్ధిదారుల ఎంపిక జరగాలని రజిత పరమేశ్వర్ రెడ్డి ఆదేశించారు. లబ్ధిదారులు ఎంపికకు సంబంధించిన సర్వేను సైతం వేగవంతంగా చేయాలని జిహెచ్ఎంసి అధికారులకు సూచించారు.

## పిర్జాదిగూడలో ఘనంగా సంఘసంస్కృత సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ జనవరి 3 ( తెలంగాణ పత్రిక):భారతదేశపు మొట్టమొదటి మహిళాఉపాధ్యాయురాలు,సంఘ సంస్కర్త అయిన సావిత్రి భాయ్ పూలే జయంతి వేడుకలు పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్,మేడిపల్లి పోలీస్ స్టేషన్ ఎదురుగా పాశం బుచ్చి యాదవ్,సుక్క దయానంద్, పంగా ప్రణయ్,పాశం సత్యం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ అమర్ సింగ్ ముఖ్య అతిథిగాహాజరై సావిత్రి భాయ్ పూలే చిత్ర పటానికి నివాళులు అర్పించారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాశం బుచ్చి యాదవ్, శ్రీకాంత్ గౌడ్,కో అప్షన్ మెంబర్ ఇర్ఫాన్,సుక్క దయానంద్,పంగా ప్రణయ్,పాశం సత్యం,కొల్తూరి సాయి పలువురు పాల్గొన్నారు.

## నిర్మల్ డిగ్రీ కళాశాలలో ఘనంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

నిర్మల్ జిల్లా ప్రతినిధి–తెలంగాణ పత్రిక–జనవరి 3:– : మహిళా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం ఘనంగా నిర్వహించడం జరిగింది. దేశంలోనే తొలి మహిళ ఉపాధ్యాయురాలుగా శ్రీమతి పూలే సావిత్రి బాయి సమాజాన్ని చైతన్య పరిచిందని ప్రిన్సిపాల్ డా. ఎం సుధాకర్ అన్నారు. ఈ కార్యక్రమంలో డా యు గంగాధర్, డా హేమలత, డా రజిత, అర్చన, ఆఫ్రీన్, మెహరాస్, ఉమేష్, రహమాన్, సూర్య సాగర్, సుభాష్, శ్రీహరి, పవన్, దిలీప్, రవీందర్, నరేందర్, మురహరి, మున్నావ్వర్, జగదీశ్, దీవెన, డా రంజిత్ కుమార్ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.







## ఆశన్న గారి జీవన్ రెడ్డి,బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు సూచనల మేరకు...

నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి03 దాదన్న గారి విఠల్ రావు, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, మాజీ జడ్పీ చైర్మన్, నిజామాబాద్ ఆధ్వర్యంలో... ఈరోజు (03-01-2025) శుక్రవారము ఉదయం 11:00 గంటలకు బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా కార్యాలయం, ఎల్లమ్మ గుట్ట, నిజామాబాద్. నందు సావిత్రి బాయి పూలే గారి జయంతి ని పురస్కరించుకొని ముందుగా వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి దాదన్న గారి విఠల్ రావు మాట్లాడుతూ... సావిత్రీబాయి పూలే (3 జనవరి 1831 – 10 మార్చి 1897) భారతదేశ సంఘ సంస్కర్త . ఆమె మహారాష్ట్రకు చెం దిన కవయిత్రి మరియు భారతదేశపు మొదటి మహిళా ఉపాధ్యాయురాలు గా ప్రసిద్ధి చెందింది. ఆమె తన భర్తతో కలిసి భారతదేశంలో మహిళల హక్కులను మెరుగుపరిచేందుకు కృషి చేసింది. ముఖ్యంగా ఈరోజు సావిత్రీబాయి జయంతి సందర్భంగా శ్రీమతి కల్వకుంట్ల కవిత, ఎమ్మెల్సీ ఇందిరా పార్క్ వద్ద రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో 42% బీసీ రిజర్వేషన్ అమలుకోసం తలపెట్టిన కార్యక్రమానికి మా నిజామాబాద్ జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ నాయకులందరం ఇక్కడినుండి మద్దతు తెలియజేస్తున్నాము. ఈ సందర్భంగా మేము కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేస్తున్న అంశాలు సావిత్రీ బాయి పూలే గారి స్మృతి వనం ఏర్పాటు చేయాలి. సావిత్రీ బాయి పూలే గారి జీవిత చరిత్రను పాఠ్య పుస్తకాలలో చేర్చాలి. సావిత్రీ బాయి పూలే గారి విగ్రహాలను ప్రతీ జిల్లా హెడ్ క్వర్టర్లలో పెట్టాలి. కేంద్రప్రభుత్వం పూలే



యూనివర్సిటీ ఏర్పాటు చేయాలి. పార్లమెంట్ భవన్ ముందు పూలే దంపతుల విగ్రహాలను ఏర్పాటుచేయాలి.

ల చివరగా పూలే దంపతులకు భారత రత్న ఇవ్వాలి అంటూ అంటూ మీడియాతో ప్రధాన డిమాండ్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో... దాదన్నగారి విఠల్ రావు, బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, మాజీ జడ్పీ చైర్మన్, నగర మేయర్ శ్రీమతి దండు నీతూ కిరణ్, నగర అధ్యక్షులు సిర్ప రాజు, కేసీఆర్ సేవాదళ్ జిల్లా అధ్యక్షులు డి. రమణ రావు, ఆదివాసీ న్యకపోల్ సంగం జిల్లా ఉపాధ్యక్షులు టీ. అంజయ్య బి ఆర్ ఎస్ నాయకులు చింతకాయల రాజు, ఎండల ప్రసాద్, అగ్గు సంతోష్, మీసాల శంకర్, బిళ్ళ మహేష్, బారి, జమల్ పూర్ రమేష్, సాదిక్ తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

## తొలితరం మహిళా ఉద్యమ కారిణి సావిత్రిబాయి పూలే

### - జిల్లా కలెక్టర్ ఎం.మనుచౌదరి



సిద్దిపేట జిల్లా ప్రతినిధి, జనవరి 03 (తెలంగాణ పత్రిక): పీడిత ప్రజలు ముఖ్యంగా స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమ కారిణి సావిత్రిబాయి పూలే అని జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి అన్నారు.సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలో సమావేశ మందిరంలో శుక్రవారం నిర్వహించిన సావిత్రిబాయి పూలే జయంతి వేడుకల్లో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ అబ్దుల్ హమిద్ తో కలిసి జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారతీయ సంఘ సంస్కర్త, ఉపాధ్యాయిని, రచయిత్రిగా కులమత భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమస్వరూపిణి అని కొనియాడారు. ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మిన ఆమె, కుల వ్యవస్థకు, పితృస్వామ్యానికి వ్యతిరేకంగా, శూద్రుల, అస్పృశ్యుల, మహిళల సకల హక్కుల కోసం పోరాటం చేయటం తమ సామాజిక బాధ్యతగా విశ్వసించారని చెప్పారు. నూతన వ్యవస్థ కోసం, ప్రాణాల్ని సైతం పణంగా పెట్టి సమిష్టిగా పోరాటం చేశారు. సమాజంలోని కులతత్వం, పురుషాధిక్య ధోరణులు కలిగిన చాలామంది పండిత మేధావులందరికీ కూడా ఆమె కేవలం జ్యోతిరావు పూలే భార్యగా మాత్రమే తెలుసు... కానీ ఆమె ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు అని అన్నారు. పీడిత ప్రజలు ముఖ్యంగా స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణి. ఈమే జయంతి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ రోజును మహిళ ఉపాధ్యాయ దినోత్సవంగా గుర్తించిందని ఈ సందర్భంగా సావిత్రి బాయి పూలేను స్మరించుకోవడం అందరి భాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఈఓ శ్రీనివాస్ రెడ్డి, మహిళా ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## నేర పరిశోధన, విచారణలో అధికారులు నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలి

### - సీపీ సుధీర్ బాబు ఐపీఎస్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 3 ( తెలంగాణ పత్రిక):ఈ నూతన సంవత్సరంలో రాచకొండ కమిషనరేట్ పరిధిలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి నేరాల శాతం తగ్గింపుకు శాంతి భద్రతల పరిరక్షణ కోసం తీసుకోవాల్సిన ప్రత్యేక చర్యలలో భాగంగా కమిషనర్ సుధీర్ బాబు ఐపీఎస్ రాచకొండ పరిధిలోని డీసీపీలు, ఏడీసీపీలు ఇతర అన్ని స్థాయిల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నేర పరిశోధనలో ఉపయోగిస్తున్న పలు రకాల టెక్నాలజీ పద్ధతులను క్షేత్రస్థాయి సిబ్బందికి విధి నిర్వహణ మరింత సులభతరం అయ్యేందుకు ఉపయోగపడే నూతన టెక్నాలజీ గురించి కమిషనర్ చర్చించారు. నేర పరిశోధనలో విచారణలో నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని అందుబాటులోకి వస్తున్న నూతన విచారణ విధానాలను అవలంబించాలని



అధికారులకు కమిషనర్ సూచించారు. రాచకొండ పరిధిలోని అన్ని విభాగాల పోలీసు సిబ్బంది నేర విచారణలో నూతన సాంకేతిక వినియోగం పట్ల అవగాహన పెంచుకోవాలని, అందుకోసం ఐటీ సెల్ వారి సహాయాన్ని తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిసిపి సైబర్ క్రైమ్ అరవింద్ బాబు, డిసిపి అడ్మిన్ ఇందిర, ఏసిపి సి.సి.ఆర్.బి రమేష్, ఏసిపి ఐటి సెల్ నరేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మామిడిలో ఎగుమతి కొరకు అవలంబించవలసిన యాజమాన్య పద్ధతులపై శిక్షణ కార్యక్రమం

వరంగల్ జిల్లా ప్రతినిధి : జనవరి 3:(తెలంగాణ పత్రిక) జిల్లాలోని వర్ధన్నపేట మండలం దమ్మన్న పేట రైతు వేదికలో శుక్రవారం హార్టి కల్చర్ ఆధ్వర్యంలో నిర్వహించిన మామిడి రైతుల అవగాహన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పాల్గొని మామిడి ఎగుమతులకు అవగాహన కల్పించాలని సంబంధిత అధికారులను అదేశించడమైనది. మామిడి ఎగుమతులకు కావలసిన అవగాహన అంశాలను పవర్ ప్రెజెంటేషన్ ద్వారా డా .. జ్యోతి సైంటిస్, మామిడి రైతులకు మరియు వ్యాపారస్తులకు, వివరించడమైనది. దమ్మన్నపేట, వర్ధన్నపేట మండలం రైతు వేదికలో ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో సమగ్ర ఉద్యాన పంటల అభి వృద్ధి మిషన్ లో భాగంగా మామిడిలో నాణ్యత ప్రమాణాలు పెంచడానికి మరియు పూత మరియు పిందె సమయంలో తీసుకోవాల్సిన యాజమాన్య పద్ధతుల పైన రైతు సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ముందస్తు చర్యలు నిమిత్తం ఈ అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడమైనదని, కూరగాయలు పండుచుటకు చిన్న సన్నకారు రైతులకు డ్రిప్ ఇరిగేషన్ కు దరఖాస్తు చేసినట్లు అయితే యూనిట్ సరఫరా చేయుటకు చిన్న సన్నకారు రైతుకు 90%,పెద్ద రైతులకు 80% ఎస్సీ ఎస్టీ లకు 100% జీఎస్టీ లేకుండా సబ్సిడీ వర్తిస్తుందని ఉత్సాహవంతులైన రైతులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ అన్నారు. మిరప పత్తి మామిడి పంటలలో రైతులకు మార్కెటింగ్ సమయంలో జరిగే అటువంటి అసౌకర్యాల గురించి మరియు ఎగుమతి చేసుకోవడానికి పాటించవలసిన నాణ్యత ప్రమాణాలు ఏ విధంగా పెంపొందించాలో ఇలాంటి అవగాహన సదస్సు లు వివిధ పంటల్లో ఉద్యాన శాఖ వ్యవసాయ శాఖ, మార్కెటింగ్ శాఖల, సమన్వయంతో రైతులకు అవగాహన కల్పించాలని, వరంగల్ ప్రాంతా రైతులకు మార్కెట్లో మంచి ధర వచ్చే విధంగా మెలుకులు నేర్పించాలని మామిడి మార్కెటింగ్ సంబంధించినటువంటి అంశాలను పరిశీలించి తగు చర్యలు తీసుకుంటానని రైతులకు తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం రాయపర్తి పర్వతగిరి వర్ధన్నపేట మండలాల్లో గల



మామిడి సాగు చేసే సుమారు రెండు వందల మంది రైతులతో మామిడి పంటపైన ఎన్ఐపిహెచ్ఎం శాస్త్రవేత్త డాక్టర్ జ్యోతి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా చీడపీడల గురించి అదేవిధంగా రైతులకు వచ్చినటువంటి సందేహాలను నివృత్తి చేయడం జరిగింది. ఆపేడా హైదరాబాద్ నుండి వచ్చిన శాస్త్రవేత్త డి స్వామి వరంగల్ ప్రాంతం నుంచి నుండి మామిడి విదేశాలకు ఎగుమతి చేయడానికి ఆచరించవలసిన టువంటి పద్ధతులను, దానికి సంబంధించి నటువంటి పథకాల గురించి రైతులకు వివరించడం జరిగింది. చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రసిడెంట్ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ మామిడి కోత సమయంలో కూడా ఇలాంటి మీటింగ్ పెట్టి రైతులు పడుతున్నటువంటి ఇబ్బందులపై చర్చించి మా వంతుగా ఎలాంటి నిర్ణయం తీసుకోవాలో తెలియపరచడం మంచి ఆలోచన అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన శాఖ అధికారి వరంగల్ రాకేష్ మాట్లాడుతూ ప్రస్తుతం పూత పింద దశలో అవలంబించవలసిన సస్యరక్షణ చర్యల గురించి వివరించారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి విజయకుమార్ ఉద్యాన అధికారులు తిరుపతి తరుణ్ మరియు మామిడి సాంబయ్య అమర్, మరియు గ్రామ పెద్దలు రైతులు పాల్గొన్నారు.

## సినిమా డైరెక్టర్ బోయపాటి శ్రీనుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన గడ్డం రవికుమార్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ , జనవరి 3 ( తెలంగాణ పత్రిక):ప్రముఖ సినిమా డైరెక్టర్ బోయపాటి శ్రీను ను రాష్ట్ర యువ కాపు నాయుడు వైస్ ప్రెసిడెంట్ గడ్డం రవికుమార్ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గడ్డం రవికుమార్ మాట్లాడుతూ 2025 నూతన సంవత్సరంలో బోయపాటి శ్రీను ఆధ్వర్యంలో ఎన్నో సృజనాత్మక చిత్రాలు రావాలని ఆకాంక్షించారు. చలనచిత్ర రంగంలో బోయపాటి శ్రీనుకు ప్రత్యేక స్థానం ఉందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు.

## ఉప్పల్ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర ఓబిసి కన్వీనర్ గరిక సుధాకర్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 3 ( తెలంగాణ పత్రిక)ఉప్పల్ నియోజకవర్గ ఇన్చార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి కి . నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర ఓబిసి కన్వీనర్ గరిక సుధాకర్ శ్రీధర్ రెడ్డి బండ వినేష్.. ఏరువ అశోక్..శ్రీలత యాదవ్ తదితరులు శుభాకాంక్షలు తెలిపారు

## ఇసుక తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు



రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేటమండలం తెలంగాణ పత్రిక :ఈరోజు అనగా తేదీ 3 1 వనెల 2025 శుక్రవారంరోజున సాయంత్రం అందా దా మూడు గంటలకు రమాకాంత్ఎస్ఐ గారికి వచ్చిన నమ్మదగిన సమాచారంపై సింగారం మానేరు వాగు వద్ద పెట్రోలింగ్ డ్యూటీ చేస్తుండగా పోలీస్ వాహనానికి ఎదురుగా ఒక ఇసుక లోడుతో ట్రాక్టర్ రాగా దానిని ఆపి అట్టి డ్రైవర్ అయినా ఆలకుంట రవి తండ్రి రాజనర్సయ్య 41 సంవత్సరాలు కులం వడ్డెర నివాసం సింగారం అను అతను తన ట్రాక్టర్ యజమాని అయిన అల్లపు కృష్ణయ్య నివాసం బండలింగంపల్లి అను అతని ఆదేశాల మేరకు మానేరు వాగు నుండి ఎల్లారెడ్డిపేట గ్రామం కు అక్రమంగా ఇసుక తరలిస్తున్నామని తెలుపగా వెంటనే ఎస్ఐ గారు ఆర్టి ఇసుకలోడుతో ఉన్న ట్రాక్టర్ బిఎన్ నెంబర్ టిఎస్ 21 టి 79 38, ట్రాలీ నెంబర్ టీఎస్ 21 79 37 గలదారిని డ్రైవర్ యుక్తంగా పోలీస్ స్టేషన్ తీసుకొని వచ్చి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న తెలపడం జరిగింది

## కలెక్టర్ కు శుభాకాంక్షలు తెలిపిన కమిషనర్



సిద్దిపేట జిల్లా ప్రతినిధి, జనవరి 03 (తెలంగాణ పత్రిక): జిల్లా కలెక్టర్ మను చౌదరిని సిద్దిపేట మున్సిపల్ కమిషనర్ అశ్రిత్ కుమార్ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. అదేవిధంగా 2025 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఉప్పల్ ఆర్టిఏ ఆఫీస్ లో రోడ్డు భద్రత కార్యక్రమం,

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 3 ( నిజం చెబుతాం)ఉప్పల్ ఆర్టీఏ కార్యాలయంలో రోడ్డు భద్రత కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ వాహనదారులు రోడ్డు భద్రత విషయాలను

పాటించాలని హెల్మెట్ ధరించాలని స్పీడును తగ్గించాలని సేఫ్టీ గా ఉండాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఎంవీ ఉమా కార్యాలయ సిబ్బంది వాహన చోదకులు తదితరులు పాల్గొన్నారు

# శ్మశాన వాటికలో అస్థికల ముంతలు మాయం:ఇది ఎవరు పని?

నర్సంపేట జనవరి 3( తెలంగాణ పత్రిక ప్రతినిధి) నర్సంపేట పట్టణంలోని శ్మశానవాటికలో దారుణ ఘటన చోటుచేసుకుంది. నదిలో కలపడానికి చిన్న ముంతలో భద్రపరిచే అస్థికలు మాయం అవుతుండటం కలకలం రేపుతోంది. దహన సంస్కారాల అనంతరం దినాల రోజు సదరు వ్యక్తుల అస్థికలను జాగ్రత్తగా భద్రపరిచి నదిలో కలవడం ఆనవాయితీగా వస్తున్న సంగతి తెలిసిందే. తమ స్థోమతను బట్టి అస్థికలను గోదావరి (కాళేశ్వరం), గంగా (కాశీ) వంటి వివిధ నదుల్లో కలపడం వల్ల చనిపోయిన వారి ఆత్మ తృప్తి చెందుతుందన్న నమ్మకం మెజారిటీ ప్రజల్లో ఉందనేది కాదనలేం. ఇదిలా ఉండగా... తమ ఆప్తులు మృతి చెందిన బాధ ఒకవైపు ఉండగా మరోవైపు భద్రపరిచిన వారి అస్థికలు మాయం అవుతుండటం వారిని మరింత కృంగదీస్తోన్న పరిస్థితి నెలకొంది. వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలోని శ్మశాన వాటిక ఈ సంఘటనలకు వేదికైంది. మనోవేదనకు గురవుతున్న కుటుంబాలు..! నర్సంపేట పట్టణంలోని పోలీస్ స్టేషన్ ఎదురుగా గల మాదన్నపేట గ్రామానికి వెళ్లే వైపుగా శ్మశాన వాటిక ఉంది. ఇందులో అస్థికలు భద్రపరిచిన ముంతలు పగలగొట్టేస్తున్న ఆనవాళ్లు ఉన్నాయి. సాధారణంగా చనిపోయిన వారి కుటుంబీకులు దినాల రోజున భద్రపరిచి, నెల తిరిగేలోగా అస్థికలను నదిలో కలపడం ఆనవాయితీ. ఇది ఏండ్లుగా పాతుకుపోయిన సెంటిమెంట్. అస్థికలు మాయం అవుతుండటంతో సదరు కుటుంబీకులు మనోవేదనకు గురవుతున్నట్లు ఆరోపణలున్నాయి. ఏమీ చేయలేని పరిస్థితిలో తీవ్ర నైరాశ్యానికి లోనవుతున్నారు. నర్సంపేట నుండి మాదన్నపేట గ్రామం వెళ్లే వైపుగా శ్మశాన వాటిక, పోస్ట్ మార్టం గది ఒకే దగ్గర ఉన్నాయి. ఈ నేపథ్యంలో పగలు, రాత్రిళ్ళు చనిపోయిన వారి పోస్ట్ మార్టం కోసం



జనాలు వస్తుంటారు. ఈ క్రమంలో రాకపోకలు రాత్రిళ్ళు సైతం ఉండటం ఆకతాయిలకు, మందుబాబులకు వీలు కలిగేలా ఉంటోందన్న ఆరోపణలు ఉన్నాయి. నదిలో కలపడం కోసం చెట్లకు వేలాడదీసిన అస్థికల ముంతలు స్మశాన ఆవరణలోనే ఓ వైపుగా పగిలి ఉండటం అనుమానాలకు తావిస్తోంది. ముంతలో వేసే చిల్లర కోసం ఈ ఘటనలు జరుగుతున్నాయన్న వాదన బలంగా వినిపిస్తోంది. పోలీస్ స్టేషన్ కి కూతవేటు దూరంలో ఉన్న ఈ శ్మశాన వాటిక చుట్టూ బెల్ట్ షాపులతో సహా, గుడుంబా విక్రయం జరుగుతున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ క్రమంలోనే తాగుడుకు బానిసైన వాళ్ళు చేస్తున్న పనేనని చర్చ జరుగుతోంది. ఏదేమైనా చనిపోయిన వ్యక్తి చివరి కార్యం కాస్త ఇలా అవుతుండటం స్థానికులను సైతం మనోవేదనకు గురయ్యేలా చేస్తోంది. ఈ ఘటనపై అధికారులు స్పందించి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

# జిల్లా సమగ్రాభివృద్ధి లో పాత్రికేయుల సహకారం అవసరం

## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ జిల్లా ప్రతినిధి: జనవరి 3(తెలంగాణ పత్రిక) నూతన సంవత్సరంలో జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తాం. జిల్లా సమగ్రాభివృద్ధి లో పాత్రికేయుల సహకారం అవసరమని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అన్నారు. నూతన ఆంగ్ల సంవత్సరాన్ని పురస్కరించుకొని శుక్రవారం జిల్లా కలెక్టరేట్ లో, సమావేశ మందిరం లో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో ఉద్యోగులు, పాత్రికేయులు కలెక్టర్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కలెక్టర్ పాత్రికేయులతో (ముఖా ముఖి) మాట్లాడుతూ ప్రభుత్వ మార్గ నిర్దేశకాల ప్రకారం జిల్లా ఇంచార్జి మంత్రి, జిల్లా మంత్రులు, ప్రజా ప్రతినిధుల విజన్ మేరకు జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి చేయడానికి జిల్లా యంత్రాంగం పటిష్ట ప్రణాళికతో, కట్టుదిట్టమైన లక్ష్యాలతో ముందుకు సాగుతున్నదని వివరించారు. తాము చేస్తున్న కార్యక్ర మాలకు ప్రజలు, పాత్రికేయులు సహకరించాలని కోరారు. పాత్రికేయులు ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా ఉంటూ నిరంతరం



ప్రజాశ్రేయస్సే లక్ష్యంగా పనిచేస్తున్నారని జిల్లాలో ప్రజలు ఎలాంటి సమస్యలకు గురైన పాత్రికేయులు తన దృష్టికి తీసుకురావాలని తాను నిత్యం అందుబాటులో ఉంటు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఈ సందర్భం గా కలెక్టర్ తెలిపారు. జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి ఎండి. ఆయుబ్ అలీ, అదనపు పీఆర్ ఓ ప్రేమలత, ప్రింట్ , ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# పట్టణంలోని పర్యటించిన మున్సిపల్ కమిషనర్



సిద్దిపేట జిల్లా ప్రతినిధి, జనవరి 03 (తెలంగాణ పత్రిక): సిద్దిపేట పట్టణం లో మున్సిపల్ కమిషనర్ అశోక్ కుమార్ శుక్రవారం వివిధ ప్రాంతాల్లో పర్యటించారు. ఉదయాన్నే లో లెవెల్ వాటర్ ట్యాంక్ యందు నీటి సరఫరా లైన్ మెన్ ల యొక్క హాజరు పరిశీలించి.. ఉదయం పట్టణ ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలవకుండా నీటి సరఫరా జరపాలని పట్టణంలో ఎవరు కూడా మంచి నీటి నల్లాలకు మోటార్లు బిగించకుండా చూడాలని నీటి సరఫరా లైన్మెన్లను ఆదేశించారు. మంచినీటిని పట్టణ ప్రజలకు సరఫరా చేయడానికి మున్సిపల్ సిబ్బంది ఎంతో కృషి చేయాల్సి వస్తుందని... పట్టణ ప్రజలు ఎవరు కూడా నీటిని వృధా చేయకుండా చూడాలన్నారు. అనంతరం పట్టణంలోని పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. పట్టణ నివాసులతో మాట్లాడుతూ ప్రతిరోజు ఉదయం ఇంటి వద్దకు చెత్త సేకరణ వాహనం వస్తుందా అని అడిగి తెలుసుకున్నారు. మున్సిపల్ చెత్త వాహనానికి అందిస్తున్న చెత్తను తడి, పొడి, హానికర చెత్తగా వేరు చేసి ఇస్తున్నారా లేదా అని అడిగి.. చెత్తను కింద పోయించి పరిశీలించి ప్రజలకు అవగాహన కల్పించారు. చెత్తను ఎవరు కూడా బహిరంగ ప్రదేశాలు వేయకుండా చూడాలని పారిశుద్ధ్య సిబ్బందిని ఆదేశించారు. మురికి కాలువలో ఉన్నటువంటి సిల్టు, చెత్తను తొలగించాలని.. ఎవరైనా చెత్తను బహిరంగ ప్రదేశాలు వేసినట్లయితే సిసి కెమెరాల ద్వారా గుర్తించి వారికి అవగాహన కల్పించి మరోసారి చెత్త వేయకుండా చూడాలన్నారు. రైతు బజార్ లో పర్యటించి నిత్యం రైతు బజార్లు వెలుగుబడేటటువంటి తడి చెత్తను సేంద్రియ ఎరువు తయారికి తరలించాలని ఆదేశించారు.

# రియల్ ఎస్టేట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా కాటేపల్లి జనార్ధన్

## నియమంక పత్రం అందజేసిన రాష్ట్ర అధ్యక్షుడు నారగోని ప్రవీణ్

తెలంగాణ పత్రిక ప్రతినిధి/ ఖమ్మం: రియల్ ఎస్టేట్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడిగా కాటేపల్లి జనార్ధన్ ని ను ఆ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు నారగోని ప్రవీణ్, ప్రధాన కార్యదర్శి పగడాల రంగారావు నియమించారు. శుక్రవారం బల్లేపల్లిలోని పుష్ప ఫ్యామిలీ రెస్టారెంట్లో ఖమ్మం జిల్లా రియల్ ఎస్టేట్ యూనియన్ ఆధ్వర్యంలో కాటేపల్లి జనార్ధన్ ను సన్మానించారు. ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నారగోని ప్రవీణ్, పగడాల రంగారావు మాట్లాడుతూ రియల్ ఎస్టేట్ రంగంలో ఏజెంట్లకు అనేక సమస్యలు ఉన్నాయని వాటి పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని అన్నారు. సంఘ సభ్యులు ఐక్యంగా ఉండి తమ సమస్యలను పరిష్కరించుకోవాలని కోరారు. సంఘంలో రాష్ట్ర స్థాయి నుంచి జిల్లా, నగర, మండల, గ్రామ స్థాయి వరకు ప్రతి ఒక్కరికీ తమ వంతు సహాయం చేస్తామని చెప్పారు. ముందుగా తెలంగాణ రియల్ ఎస్టేట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా నియమితులైన కాటేపల్లి జనార్ధన్



ను సన్మానించి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కాటేపల్లి జనార

# అడిషనల్ కలెక్టర్ సిసి పై దాడిని ఖండిస్తున్నాం

## - గ్రామ రెవెన్యూ అధికారుల రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు దుబాసి మాణిక్యం

తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 3:అడిషనల్ కలెక్టర్. సిసి.రాజశేఖర్ పై బిక్నూర్ టోల్ప్లాజా సిబ్బంది దాడిచేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నం అని గ్రామ రెవెన్యూ అధికారుల రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు దుబాసి మాణిక్యం అన్నారు. శుక్రవారం అయిన విలేకరులతో మాట్లాడుతూ టోల్ ప్లాజా సిబ్బంది వచ్చిపోయే ప్రయాణికులను రక్షించే వారిగా ఉండాలి గాని శిక్షించే వారికి ఉండకూడదన్నారు. టోల్ ప్లాజా సిబ్బంది ప్రయాణికులకు ఇబ్బంది కలిగినప్పుడు ఒక వేళ ప్రమాదం జరిగి మనుషులు తీవ్ర గాయాల గురైతే డాక్టర్ దగ్గరికి తీసుకెళ్లి చూపించాలనీ, ఒకవేళ వాహనము చెడిపోతే ఆ ఏరియాలో ఉన్న మెకానికులకు ఫోన్ చేసి పిలిపించి సహాయపడాలి గాని వారే ప్రయాణికుల మీద దాడి చేయడం అది సహించరాని నేరంగా భావిస్తున్నాము అన్నారు. రోడ్డు మీద ప్రయాణిస్తున్నప్పుడు.ఎన్నో ప్రమాదాలు జరుగుతాయనీ, చాలామంది ప్రయాణికులకు ఇబ్బందులు కలుగుతాయనీ, వాహనాలు చెడిపోతాయి వారికి సహాయం చేసే వారిగా ఉండాలి సరైన పద్ధతిలో సమాచారం ఇవ్వాలన్నారు. అవసరమైతే ఆ టోల్ ప్లాజా దగ్గరలో ఉన్నటువంటి వారికి సమాచారం ఇవ్వాలి, స్థానికంగా ఉన్న పోలీసులకు సమాచారం ఇవ్వాలి ఇంకా ఎమర్జెన్సీ ఉంటే 108 అంబులెన్స్ కూడా సమాచారం ఇవ్వాలన్నారు. ఇప్పటికైనా టోల్ ప్లాజా సిబ్బంది వాళ్ళ యజమాన్యం పద్ధతి మార్చుకొని ప్రయాణికులకు



సౌకర్యార్థంగా ఉండాలని, మా రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ సిసి మీద చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ అన్నారు. మున్ముందు ఇలాంటి దాడులు గనుక జరిగితే పెద్ద ఎత్తున ఆందోళన చేసే పరిస్థితి వస్తదన్నారు. అలాంటి దాడులు జరగకుండా యజమాన్యం సరైన చొరవ చూపి ఆ రోడ్ల వెళ్తన్న ప్రయాణికులకు సహాయ సహకారాలు అందించాలని మా సంఘం తరఫున నేను డిమాండ్ చేస్తున్నాను అన్నారు.

## సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

# ఇంగ్లీష్ లో ప్రావీణ్యం సంపాదించాలి

మండల విద్యాధికారి ఎ శ్రీనివాస్ కొడిమ్యాల జనవరి 03.తెలంగాణ పత్రిక..కొడిమ్యాల మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్ లో ఇంగ్లీష్ భాష ఉపాధ్యాయుల అసోసియేషన్ సహకారంతో విద్యార్థులకు ఉపన్యస,ఒలంపియాడ్ భాషా పరమైన పోటీల కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమాన్ని మండల విద్యాధికారి ఏ.శ్రీనివాస్ ప్రారంభించి సావిత్రి బాయి పులే 194.వ.జయంతి సందర్భంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవ పురస్కరించుకొని సావిత్రిబాయిపులే చిత్ర పటానికి పూలమాల వేసారు.ఆనంతరం వారు మాట్లాడుతూ విద్యార్తులు ఇంగ్లీష్ లో ప్రావీణ్యం, సాదించాలని కోడిమ్యాల మండల విద్యాధికారి ఐత శ్రీనివాస్ అన్నారు.ఇంగ్లీష్ భాష నేర్చుకుని ప్రపంచంలో ఎక్కడైనా బతకవచ్చని విద్యార్థులు భాషా పరిజ్ఞానం పెంచుకోవాలన్నారు.పోటీలలో పాల్గొని గెలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రణీత, వివిధ పాఠశాలల ఇంగ్లీష్ భాష ఉపాధ్యాయులు



వెంకట రమణ,రాజేశం,ఐలయ్య, అయోద్యం,ఆఫ్రోజ్ జహన్,హరిత, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యానికేతన్ స్కూల్లో రోడ్డు భద్రతపై అవగాహన



తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 3:జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా శుక్రవారం కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని నరసన్నపల్లి వద్ద గల విద్యా నికేతన్ స్కూల్ లో రోడ్డు భద్రత పై 850 మంది విద్యార్థులకు జిల్లా రవాణా శాఖ అధికారులు అవగాహన కల్పించరు. ఈ అవగాహన కార్యక్రమములో జిల్లా రవాణా అధికారి కే. శ్రీనివాస్ రెడ్డి తో పాటు మోటార్ వాహన తనిఖీ అధికారి, నాగలక్ష్మి , సహాయక మోటార్ వాహన తనిఖీ అధికారులు, ట్రాన్స్పోర్ట్ కానిస్టేబుల్స్, హోమ్ గార్డ్స్ తదితరులు పాల్గొన్నారు.

## మండల విద్యాధికారి ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి నిర్వహణ

తెలంగాణ పత్రిక 3 జనవరి నవాబుపేట మండలం.సావిత్రి బాయి పులే ఒక వీరనారి అని తను విద్యావ్యవస్థ కు మహిళా సాధికారతకు ఆమె చేసిన కృషి చిరస్మరణీయం అని తను ధైర్యశాలి అని కులవ్యవస్థ కు పిత్రస్వామ్యనికి వ్యతిరేఖంగా పోరాటం చేశారని మండల విద్యాధికారి నాగ్య నాయక్ తెలియజేశారు .తన జీవిత కాలం లో 52 పాఠశాలలను నిర్మించారు. మహిళల అభ్యున్నతి ధ్యేయం గా పని చేశారు.దేశంలోని భర్త జ్యోతిరావు పూలే కి తనే దహన సంస్కారాలు చేసిన మొట్టమొదటి భారతీయ మహిళ. సత్యాసమాజ్ ను స్థాపించి ఎంతో మంది వితంతువులకు ఆశ్రయం ఇచ్చారు.వారి జయంతి సందర్భం గా ప్రభుత్వం మహిళ టీచర్స్ డే ప్రకటించడం హర్షణీయం అన్నారు. అనంతరం మహిళా ఉపాధ్యాయురాలను శాలువాలతో సన్మానించారు. యువత, మహిళలు ఆమె స్ఫూర్తితో ముందుకు సాగాలని చెప్పారు. ఎప్పుడైతే విద్యార్థులు గురువులని తల్లితండ్రులను గౌరవిస్తారో అప్పుడే వారికి పూర్తి జ్ఞానం వస్తుంది అని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్కూలు ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు మండల విద్యాధికారి భాగ్య నాయక్ తో పాటు విద్యార్థులు విద్యార్థులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారతకి కృషి చేసిన మహనీయులు.

## శికారి గోపికృష్ణరాష్ట్ర కార్యదర్శి,బీసి యువజన సంఘం

కోరుట్ల జనవరి 3(తెలంగాణ పత్రిక ) కోరుట్ల పట్టణములోని రామకృష్ణ డిగ్రీ పి జీ కళాశాలలో వీరనారి మహాత్మా సావిత్రీ బాయి పూలే 194 వ జయంతి తెలంగాణ రాష్ట్ర బి.సి.యువజన సంఘ ము అధ్వర్యం లో ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భం గా బి సి యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి శికారి గోపి కృష్ణ మాట్లాడుతూ .... గొప్ప మానవతా మూర్తి ,సంఘ సంస్కర్త సావిత్రీ భాయ్ పూలే వారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. బడుగు బలహీన వర్గాల ఉన్నతికి,విద్యార్థుల విద్యా భ్యాసం కోసం అలు పెరుగని కృషి చేసిన యోధులు,మహానుభావులు,వీరనారి సావిత్రీ భాయ్ పూలే సామాజిక ఉద్యమ స్ఫూర్తి ని ఆదర్శంగా తీసుకొని సమాజాన్ని చైతన్య పరచాల్సిన బాధ్యత యువ భారతీయుల భుజస్కంధాలపై ఉంది అని ఆశిస్తూ అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన మహానీయులని అన్నారు.అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ బిజ్జారపు ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సావిత్రీ భాయ్ పూలే జయంతి ని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించడం హర్షనీయమని కొనియాడారు సావిత్రీ భాయ్ పూలే 194వ జయంతి సందర్భంగా వారి చిత్ర పటానికి ఘన నివాళులు అర్పిస్తూ.ఇట్టి జయంతి కార్య క్రమంలో బి సి యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర సం యుక్త కార్యదర్శి తుమ్మనపెల్లి రాజేంద్రప్రసాద్,రాజ్ కుమార్, నాగరాజు,భూమారెడ్డి,రాజ గణేష్,నరేందర్,నాగభూషణ్, మనోహర్, శ్రీనివాస్,జితేంద్ర చారి.బి సి సంఘం నాయ కులు పాల్గొన్నారు .

## ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 03, (తెలంగాణ పత్రిక):సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణం స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల నందు మహిళా సాధికారిక విభాగం కన్వీనర్ డాక్టర్ సుజాత మహిళ ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వం సావిత్రిబాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా జనవరి మూడున అధికారికంగా ప్రకటించడంతో మహిళా అధ్యాపకులు ఆనందం వ్యక్తం చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అనిత అబ్రహం మాట్లాడుతూ విద్యార్థులు అందరూ సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకొని విద్యతో పాటుగా అన్ని రంగాలలో ముందుకు వెళ్లాలని సూచించారు. అకాడమిక్ కోఆర్డినేటర్ చరిత్ర ఉపన్యాసకులు డాక్టర్ జయరాజ్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే ఎదుర్కొన్న అవమానాలు బాల్యం యశ్వంత్ రావు అనే బాలుడిని దత్తత తీసుకోవడం గురించి సవివరంగా వివరించారు. అలాగే స్టాఫ్ క్లబ్ సెక్రటరీ డాక్టర్ వీరయ్య మాట్లాడుతూ సాంఘిక దురాచారాలను ఏ విధంగా మట్టు పెట్టింది అనేటటువంటి విషయాలను వివరించారు. మహిళా సాధికారిక విభాగాధిపతి డాక్టర్ డి సుజాత సావిత్రిబాయి పూలే గురించిన విషయాలను క్షుణ్ణంగా వివరించారు. ఆంగ్ల ఉపన్యాసకురాలు డాక్టర్ శోభరాణి మాట్లాడుతూ వివక్షతను ఎదుర్కొని ఏ విధంగా స్ఫూర్తిగా నిలిచిందో తెలియజేశారు. మహిళా అధ్యాపకులను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కమలా క్రిస్టియాన, డాక్టర్ శ్రీలత, ఐక్యూఐసి కోఆర్డినేటర్ డాక్టర్ ఎంఎం లక్ష్మి, అధ్యాపకులు, అధ్యాపకేతర బృందం, విద్యార్థినిలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి..

తెలంగాణ పత్రిక) నెల్లికుదురు జనవరి 3: ప్రజా సంక్షేమం,అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని ఎమ్మెల్యే డా.భూక్య మురళి నాయక్ పిలుపునిచ్చారు.ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.60 లక్షలతో మండలంలో సిసి రోడ్లు నిర్మాణ పనులు చేపడుతున్నట్లు ఆయన చెప్పారు.శుక్రవారం కాస్య తండా శివారు సంధ్యా తండా,బంజర, రావిరాల,బ్రాహ్మణ కొత్తపల్లి,నెల్లికుదురు,బడి తండ,సొల్లతండ,పెద్ద తండా శివారు కొత్తూరు తండ లలోఎంపీడీవో బాలరాజు,డి ఈ రాజశేఖర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆయా గ్రామాల నాయకులతో కలిసి సీసీ రోడ్ల పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఆయా గ్రామాలలో ఎమ్మెల్యే సావిత్రిబాయి పూలే జయంతి పురస్కరించుకొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఆమె సేవలను కొనియాడుతూ మాట్లాడారు. కార్యక్రమాలలో ఎంపీ ఓ పద్మ, ఏఎంసీ డైరెక్టర్లు నరేందర్,భాస్కర్, నాయకులు ప్రభాకర్ గౌడ్ సత్యపాల్ రెడ్డి లక్ష్మారెడ్డి బాలాజీ నాయక్ జెల్ల వెంకటేష్ వెంకటరెడ్డి బాలాజీ అశోక్ గౌడ్ అనిల్ అర్జున్ శంకర్



గొట్టిముక్కుల నరేందర్ రెడ్డి పులి చిన్న నర్సయ్య మల్లేశం శంకర్ బండారు మల్లయ్య దేవేందర్ రావు శివలాల్ దేశగాని బలరాం వివిధ గ్రామాల నాయకులు ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# శ్మశాన వాటికలో అస్థికల ముంతలు మాయం:ఇది ఎవరు పని?

నర్సంపేట జనవరి 3( తెలంగాణ పత్రిక ప్రతినిధి) నర్సంపేట పట్టణంలోని శ్మశానవాటికలో దారుణ ఘటన చోటుచేసుకుంది. నదిలో కలపడానికి చిన్న ముంతలో భద్రపరిచే అస్థికలు మాయం అవుతుండటం కలకలం రేపుతోంది. దహన సంస్కారాల అనంతరం దినాల రోజు సదరు వ్యక్తుల అస్థికలను జాగ్రత్తగా భద్రపరిచి నదిలో కలవడం ఆనవాయితీగా వస్తున్న సంగతి తెలిసిందే. తమ స్థోమతను బట్టి అస్థికలను గోదావరి (కాళేశ్వరం), గంగా (కాశీ) వంటి వివిధ నదుల్లో కలపడం వల్ల చనిపోయిన వారి ఆత్మ తృప్తి చెందుతుందన్న నమ్మకం మెజారిటీ ప్రజల్లో ఉందనేది కాదనలేం. ఇదిలా ఉండగా... తమ ఆప్తులు మృతి చెందిన బాధ ఒకవైపు ఉండగా మరోవైపు భద్రపరిచిన వారి అస్థికలు మాయం అవుతుండటం వారిని మరింత కృంగదీస్తోన్న పరిస్థితి నెలకొంది. వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలోని శ్మశాన వాటిక ఈ సంఘటనలకు వేదికైంది. మనోవేదనకు గురవుతున్న కుటుంబాలు..! నర్సంపేట పట్టణంలోని పోలీస్ స్టేషన్ ఎదురుగా గల మాదన్నపేట గ్రామానికి వెళ్లే వైపుగా శ్మశాన వాటిక ఉంది. ఇందులో అస్థికలు భద్రపరిచిన ముంతలు పగలగొట్టేస్తున్న ఆనవాళ్లు ఉన్నాయి. సాధారణంగా చనిపోయిన వారి కుటుంబీకులు దినాల రోజున భద్రపరిచి, నెల తిరిగేలోగా అస్థికలను నదిలో కలపడం ఆనవాయితీ. ఇది ఏండ్లుగా పాతుకుపోయిన సెంటిమెంట్. అస్థికలు మాయం అవుతుండటంతో సదరు కుటుంబీకులు మనోవేదనకు గురవుతున్నట్లు ఆరోపణలున్నాయి. ఏమీ చేయలేని పరిస్థితిలో తీవ్ర నైరాశ్యానికి లోనవుతున్నారు. నర్సంపేట నుండి మాదన్నపేట గ్రామం వెళ్లే వైపుగా శ్మశాన వాటిక, పోస్ట్ మార్టం గది ఒకే దగ్గర ఉన్నాయి. ఈ నేపథ్యంలో పగలు, రాత్రిళ్ళు చనిపోయిన వారి పోస్ట్ మార్టం కోసం



జనాలు వస్తుంటారు. ఈ క్రమంలో రాకపోకలు రాత్రిళ్ళు సైతం ఉ ండటం ఆకతాయిలకు, మందుబాబులకు వీలు కలిగేలా ఉంటోందన్న ఆరోపణలు ఉన్నాయి. నదిలో కలపడం కోసం చెట్లకు వేలాడదీసిన అస్థికల ముంతలు స్మశాన ఆవరణలోనే ఓ వైపుగా పగిలి ఉండటం అనుమానాలకు తావిస్తోంది. ముంతలో వేసే చిల్లర కోసం ఈ ఘటనలు జరుగుతున్నాయన్న వాదన బలంగా వినిపిస్తోంది. పోలీస్ స్టేషన్ కి కూతవేటు దూరంలో ఉన్న ఈ శ్మశాన వాటిక చుట్టూ బెల్ట్ షాపులతో సహా, గుడుంబా విక్రయం జరుగుతున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ క్రమంలోనే తాగుడుకు బానిసైన వాళ్ళు చేస్తున్న పనేనని చర్చ జరుగుతోంది. ఏదేమైనా చనిపోయిన వ్యక్తి చివరి కార్యం కాస్త ఇలా అవుతుండటం స్థానికులను సైతం మనోవేదనకు గురయ్యేలా చేస్తోంది. ఈ ఘటనపై అధికారులు స్పందించి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

# జిల్లా సమగ్రాభివృద్ధి లో పాత్రికేయుల సహకారం అవసరం

## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ జిల్లా ప్రతినిధి: జనవరి 3(తెలంగాణ పత్రిక) నూతన సంవత్సరంలో జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తాం. జిల్లా సమగ్రాభివృద్ధి లో పాత్రికేయుల సహకారం అవసరమని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అన్నారు.నూతన ఆంగ్ల సంవత్సరాన్ని పురస్కరించుకొనిశుక్రవారం జిల్లా కలెక్టరేట్ లో, సమావేశ మందిరం లో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో ఉద్యోగులు, పాత్రికేయులు కలెక్టర్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కలెక్టర్ పాత్రికేయులతో (ముఖా ముఖి) మాట్లాడుతూ ప్రభుత్వ మార్గ నిర్దేశకాల ప్రకారం జిల్లా ఇంచార్జి మంత్రి, జిల్లా మంత్రులు, ప్రజా ప్రతినిధుల విజన్ మేరకు జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి చేయడానికి జిల్లా యంత్రాంగం పటిష్ట ప్రణాళికతో, కట్టుదిట్టమైన లక్ష్యాలతో ముందుకు సాగుతున్నదని వివరించారు. తాము చేస్తున్న కార్యక్ర మాలకు ప్రజలు, పాత్రికేయులు సహకరించాలని కోరారు. పాత్రికేయులు ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా ఉంటూ నిరంతరం



ప్రజాశ్రేయస్సే లక్ష్యంగా పనిచేస్తున్నారని జిల్లాలో ప్రజలు ఎలాంటి సమస్యలకు గురైన పాత్రికేయులు తన దృష్టికి తీసుకురావాలని తాను నిత్యం అందుబాటులో ఉంటు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఈ సందర్భం గా కలెక్టర్ తెలిపారు. జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి ఎండి. ఆయుబ్ అలీ, అదనపు పీఆర్ ఓ ప్రేమలత, ప్రింట్ , ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# పట్టణంలోని పర్యటించిన మున్సిపల్ కమిషనర్



సిద్దిపేట జిల్లా ప్రతినిధి, జనవరి 03 (తెలంగాణ పత్రిక): సిద్దిపేట పట్టణం లో మున్సిపల్ కమిషనర్ అశోక్ కుమార్ శుక్రవారం వివిధ ప్రాంతాల్లో పర్యటించారు. ఉదయాన్నే లో లెవెల్ వాటర్ ట్యాంక్ యందు నీటి సరఫరా లైన్ మెన్ ల యొక్క హాజరు పరిశీలించి.. ఉదయం పట్టణ ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలవకుండా నీటి సరఫరా జరపాలని పట్టణంలో ఎవరు కూడా మంచి నీటి నల్లాలకు మోటార్లు బిగించకుండా చూడాలని నీటి సరఫరా లైన్మెన్లను ఆదేశించారు. మంచినీటిని పట్టణ ప్రజలకు సరఫరా చేయడానికి మున్సిపల్ సిబ్బంది ఎంతో కృషి చేయాల్సి వస్తుందని... పట్టణ ప్రజలు ఎవరు కూడా నీటిని వృధా చేయకుండా చూడాలన్నారు. అనంతరం పట్టణంలోని పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. పట్టణ నివాసులతో మాట్లాడుతూ ప్రతిరోజు ఉదయం ఇంటి వద్దకు చెత్త సేకరణ వాహనం వస్తుందా అని అడిగి తెలుసుకున్నారు. మున్సిపల్ చెత్త వాహనానికి అందిస్తున్న చెత్తను తడి, పొడి, హానికర చెత్తగా వేరు చేసి ఇస్తున్నారా లేదా అని అడిగి.. చెత్తను కింద పోయించి పరిశీలించి ప్రజలకు అవగాహన కల్పించారు. చెత్తను ఎవరు కూడా బహిరంగ ప్రదేశాలు వేయకుండా చూడాలని పారిశుద్ధ్య సిబ్బందిని ఆదేశించారు. మురికి కాలువలో ఉన్నటువంటి సిల్టు, చెత్తను తొలగించాలని.. ఎవరైనా చెత్తను బహిరంగ ప్రదేశాలు వేసినట్లయితే సిసి కెమెరాల ద్వారా గుర్తించి వారికి అవగాహన కల్పించి మరోసారి చెత్త వేయకుండా చూడాలన్నారు. రైతు బజార్ లో పర్యటించి నిత్యం రైతు బజార్లు వెలుగుబడేటటువంటి తడి చెత్తను సేంద్రియ ఎరువు తయారికి తరలించాలని ఆదేశించారు.

# రియల్ ఎస్టేట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా కాటేపల్లి జనార్ధన్

## నియమంక పత్రం అందజేసిన రాష్ట్ర అధ్యక్షుడు నారగోని ప్రవీణ్

తెలంగాణ పత్రిక ప్రతినిధి/ ఖమ్మం: రియల్ ఎస్టేట్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడిగా కాటేపల్లి జనార్ధన్ ని ను ఆ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు నారగోని ప్రవీణ్, ప్రధాన కార్యదర్శి పగడాల రంగారావు నియమించారు. శుక్రవారం బల్లేపల్లిలోని పుష్ప ఫ్యామిలీ రెస్టారెంట్లో ఖమ్మం జిల్లా రియల్ ఎస్టేట్ యూనియన్ ఆధ్వర్యంలో కాటేపల్లి జనార్ధన్ ను సన్మానించారు. ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నారగోని ప్రవీణ్, పగడాల రంగారావు మాట్లాడుతూ రియల్ ఎస్టేట్ రంగంలో ఏజెంట్లకు అనేక సమస్యలు ఉన్నాయని వాటి పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని అన్నారు. సంఘ సభ్యులు ఐక్యంగా ఉండి తమ సమస్యలను పరిష్కరించుకోవాలని కోరారు. సంఘంలో రాష్ట్ర స్థాయి నుంచి జిల్లా, నగర, మండల, గ్రామ స్థాయి వరకు ప్రతి ఒక్కరికీ తమ వంతు సహాయం చేస్తామని చెప్పారు. ముందుగా తెలంగాణ రియల్ ఎస్టేట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా నియమితులైన కాటేపల్లి జనార్ధన్



ను సన్మానించి పుష్పగుచ్చం అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కాటేపల్లి జనార

# అడిషనల్ కలెక్టర్ సిసి పై దాడిని ఖండిస్తున్నాం

## - గ్రామ రెవెన్యూ అధికారుల రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు దుబాసి మాణిక్యం

తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 3:అడిషనల్ కలెక్టర్. సిసి.రాజశేఖర్ పై బిక్నూర్ టొల్ప్లాజా సిబ్బంది దాడిచేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నం అని గ్రామ రెవెన్యూ అధికారుల రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు దుబాసి మాణిక్యం అన్నారు. శుక్రవారం అయిన విలేకరులతో మాట్లాడుతూ టోల్ ప్లాజా సిబ్బంది వచ్చిపోయే ప్రయాణికులను రక్షించే వారిగా ఉండాలి గాని శిక్షించే వారికి ఉ ండకూడదన్నారు. టోల్ ప్లాజా సిబ్బంది ప్రయాణికులకు ఇబ్బంది కలిగినప్పుడు ఒక వేళ ప్రమాదం జరిగి మనుషులు తీవ్ర గాయాల గురైతే డాక్టర్ దగ్గరికి తీసుకెళ్లి చూపించాలనీ, ఒకవేళ వాహనము చెడిపోతే ఆ ఏరియాలో ఉన్న మెకానికులకు ఫోన్ చేసి పిలిపించి సహాయపడాలి గాని వారే ప్రయాణికుల మీద దాడి చేయడం అది సహించరాని నేరంగా భావిస్తున్నాము అన్నారు. రోడ్డు మీద ప్రయాణిస్తున్నప్పుడు.ఎన్నో ప్రమాదాలు జరుగుతాయనీ, చాలామంది ప్రయాణికులకు ఇబ్బందులు కలుగుతాయనీ, వాహనాలు చెడిపోతాయి వారికి సహాయం చేసే వారిగా ఉండాలి సరైన పద్ధతిలో సమాచారం ఇవ్వాలన్నారు. అవసరమైతే ఆ టోల్ ప్లాజా దగ్గరలో ఉన్నటువంటి వారికి సమాచారం ఇవ్వాలి, స్థానికంగా ఉన్న పోలీసులకు సమాచారం ఇవ్వాలి ఇంకా ఎమర్జెన్సీ ఉంటే 108 అంబులెన్స్ కూడా సమాచారం ఇవ్వాలన్నారు. ఇప్పటికైనా టోల్ ప్లాజా సిబ్బంది వాళ్ళ యజమాన్యం పద్ధతి మార్చుకొని ప్రయాణికులకు



సౌకర్యార్థంగా ఉండాలని, మా రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ సిసి మీద చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ అన్నారు. మున్ముందు ఇలాంటి దాడులు గనుక జరిగితే పెద్ద ఎత్తున ఆందోళన చేసే పరిస్థితి వస్తదన్నారు. అలాంటి దాడులు జరగకుండా యజమాన్యం సరైన చొరవ చూపి ఆ రోడ్ల వెళ్తన్న ప్రయాణికులకు సహాయ సహకారాలు అందించాలని మా సంఘం తరఫున నేను డిమాండ్ చేస్తున్నాను అన్నారు.

## సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

# ఇంగ్లీష్ లో ప్రావీణ్యం సంపాదించాలి

మండల విద్యాధికారి ఎ శ్రీనివాస్ కొడిమ్యాల జనవరి 03.తెలంగాణ పత్రిక..కొడిమ్యాల మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్ లో ఇంగ్లీష్ భాష ఉపాద్యాయుల అసోసియేషన్ సహకారంతో విద్యార్థులకు ఉపన్యస,ఒలంపియాడ్ భాషా పరమైన పోటీల కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమాన్ని మండల విద్యాధికారి ఏ.శ్రీనివాస్ ప్రారంభించి సావిత్రి బాయి పులే 194.వ.జయంతి సందర్భంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవ పురస్కరించుకొని సావిత్రిబాయిపులే చిత్ర పటానికి పూలమాల వేసారు.ఆనంతరం వారు మాట్లాడుతూ విద్యార్తులు ఇంగ్లీష్ లో ప్రావీణ్యం, సాదించాలని కోడిమ్యాల మండల విద్యాధికారి ఐత శ్రీనివాస్ అన్నారు.ఇంగ్లీష్ భాష నేర్చుకుని ప్రపంచంలో ఎక్కడైనా బతకవచ్చని విద్యార్థులు భాషా పరిజ్ఞానం పెంచుకోవాలన్నారు.పోటీలలో పాల్గొని గెలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.కార్యక్రమంలో ఉ పాధ్యాయులు ప్రణీత, వివిధ పాఠశాలల ఇంగ్లీష్ భాష ఉపాధ్యాయులు



వెంకట రమణ,రాజేశం,ఐలయ్య, అయోధ్యం,అఫ్రొజ్ జహన్,హరిత, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యానికేతన్ స్కూల్లో రోడ్డు భద్రతపై అవగాహన



తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 3:జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా శుక్రవారం కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని నరసన్నపల్లి వద్ద గల విద్యా నికేతన్ స్కూల్ లో రోడ్డు భద్రత పై 850 మంది విద్యార్థులకు జిల్లా రవాణా శాఖ అధికారులు అవగాహన కల్పించరు. ఈ అవగాహన కార్యక్రమములో జిల్లా రవాణా అధికారి కే. శ్రీనివాస్ రెడ్డి తో పాటు మోటార్ వాహన తనిఖీ అధికారి, నాగలక్ష్మి , సహాయక మోటార్ వాహన తనిఖీ అధికారులు, ట్రాన్స్పోర్ట్ కానిస్టేబుల్స్, హెూమ్ గార్డ్స్ తదితరులు పాల్గొన్నారు.

## మండల విద్యాధికారి ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి నిర్వహణ

తెలంగాణ పత్రిక 3 జనవరి నవాబుపేట మండలం.సావిత్రి బాయి పులే ఒక వీరనారి అని తను విద్యావ్యవస్థ కు మహిళా సాధికారతకు ఆమె చేసిన కృషి చిరస్మరణీయం అని తను ధైర్యశాలి అని కులవ్యవస్థ కు పితృస్వామ్యనికి వ్యతిరేఖంగా పోరాటం చేశారని మండల విద్యాధికారి నాగ్య నాయక్ తెలియజేశారు .తన జీవిత కాలం లో 52 పాఠశాలలను నిర్మించారు. మహిళల అభ్యున్నతి ధ్యేయం గా పని చేశారు.దేశంలోని భర్త జ్యోతిరావు పూలే కి తనే దహన సంస్కారాలు చేసిన మొట్టమొదటి భారతీయ మహిళ. సత్యాసమాజ్ ను స్థాపించి ఎంతో మంది వితంతువులకు ఆశ్రయం ఇచ్చారు.వారి జయంతి సందర్భం గా ప్రభుత్వం మహిళ టీచర్స్ డే ప్రకటించడం హర్షణీయం అన్నారు. అనంతరం మహిళా ఉపాధ్యాయురాలను శాలువాలతో సన్మానించారు. యువత, మహిళలు ఆమె స్ఫూర్తితో ముందుకు సాగాలని చెప్పారు. ఎప్పుడైతే విద్యార్థులు గురువులని తల్లితండ్రులను గౌరవిస్తారో అప్పుడే వారికి పూర్తి జ్ఞానం వస్తుంది అని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్కూలు ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు మండల విద్యాధికారి భాగ్య నాయక్ తో పాటు విద్యార్థులు విద్యార్థులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారతకి కృషి చేసిన మహనీయులు.

## శికారి గోపికృష్ణరాష్ట్ర కార్యదర్శి,బీసి యువజన సంఘం

కోరుట్ల జనవరి 3(తెలంగాణ పత్రిక ) కోరుట్ల పట్టణములోని రామకృష్ణ డిగ్రీ పి జీ కళాశాలలో వీరనారి మహాత్మా సావిత్రీ బాయి పూలే 194 వ జయంతి తెలంగాణ రాష్ట్ర బి.సి.యువజన సంఘ ము అధ్వర్యం లో ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భం గా బి సి యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి శికారి గోపి కృష్ణ మాట్లాడుతూ .... గొప్ప మానవతా మూర్తి ,సంఘ సంస్కర్త సావిత్రీ భాయ్ పూలే వారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. బడుగు బలహీన వర్గాల ఉన్నతికి,విద్యార్థుల విద్యా భ్యాసం కోసం అలు పెరుగని కృషి చేసిన యోధులు,మహానుభావులు,వీరనారి సావిత్రీ భాయ్ పూలే సామాజిక ఉద్యమ స్ఫూర్తి ని ఆదర్శంగా తీసుకొని సమాజాన్ని చైతన్య పరచాల్సిన బాధ్యత యువ భారతీయుల భుజస్కంధాలపై ఉంది అని ఆశిస్తూ అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన మహనీయులని అన్నారు.అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ బిజ్జారపు ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సావిత్రీ భాయ్ పూలే జయంతి ని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించడం హర్షనీయమని కొనియాడారు సావిత్రీ భాయ్ పూలే 194వ జయంతి సందర్భంగా వారి చిత్ర పటానికి ఘన నివాళులు అర్పిస్తూ.ఇట్టి జయంతి కార్య క్రమంలో బి సి యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర సం యుక్త కార్యదర్శి తుమ్మనపెల్లి రాజేంద్రప్రసాద్,రాజ్ కుమార్, నాగరాజు,భూమారెడ్డి,రాజ గణేష్,నరేందర్,నాగభూషణ్, మనోహర్, శ్రీనివాస్,జితేంద్ర చారి.బి సి సంఘం నాయ కులు పాల్గొన్నారు .

## ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 03, (తెలంగాణ పత్రిక):సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణం స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల నందు మహిళా సాధికారిక విభాగం కన్వీనర్ డాక్టర్ సుజాత మహిళ ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వం సావిత్రిబాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా జనవరి మూడున అధికారికంగా ప్రకటించడంతో మహిళా అధ్యాపకులు ఆనందం వ్యక్తం చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అనిత అబ్రహం మాట్లాడుతూ విద్యార్థులు అందరూ సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకొని విద్యతో పాటుగా అన్ని రంగాలలో ముందుకు వెళ్లాలని సూచించారు. అకాడమిక్ కోఆర్డినేటర్ చరిత్ర ఉపన్యాసకులు డాక్టర్ జయరాజ్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే ఎదుర్కొన్న అవమానాలు బాల్యం యశ్వంత్ రావు అనే బాలుడిని దత్తత తీసుకోవడం గురించి సవివరంగా వివరించారు. అలాగే స్టాఫ్ క్లబ్ సెక్రటరీ డాక్టర్ వీరయ్య మాట్లాడుతూ సాంఘిక దురాచారాలను ఏ విధంగా మట్టు పెట్టింది అనేటటువంటి విషయాలను వివరించారు. మహిళా సాధికారిక విభాగాధిపతి డాక్టర్ డి సుజాత సావిత్రిబాయి పూలే గురించిన విషయాలను క్షుణ్ణంగా వివరించారు. ఆంగ్ల ఉపన్యాసకురాలు డాక్టర్ శోభరాణి మాట్లాడుతూ వివక్షతను ఎదుర్కొని ఏ విధంగా స్ఫూర్తిగా నిలిచిందో తెలియజేశారు. మహిళా అధ్యాపకులను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కమలా క్రిస్టియాన, డాక్టర్ శ్రీలత, ఐక్యూఏసి కోఆర్డినేటర్ డాక్టర్ ఎంఎం లక్ష్మి, అధ్యాపకులు, అధ్యాపకేతర బృందం, విద్యార్థినిలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి..

తెలంగాణ పత్రిక) నెల్లికుదురు జనవరి 3: ప్రజా సంక్షేమం,అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని ఎమ్మెల్యే డా.భూక్య మురళి నాయక్ పిలుపునిచ్చారు.ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.60 లక్షలతో మండలంలో సిసి రోడ్లు నిర్మాణ పనులు చేపడుతున్నట్లు ఆయన చెప్పారు.శుక్రవారం కాస్య తండా శివారు సంధ్యా తండా,బంజర, రావిరాల,బ్రాహ్మణ కొత్తపల్లి,నెల్లికుదురు,బడి తండ,సొల్లతండ,పెద్ద తండా శివారు కొత్తూరు తండ లలోఎంపీడీవో బాలరాజు,డి ఈ రాజశేఖర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆయా గ్రామాల నాయకులతో కలిసి సీసీ రోడ్ల పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఆయా గ్రామాలలో ఎమ్మెల్యే సావిత్రిబాయి పూలే జయంతి పురస్కరించుకొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఆమె సేవలను కొనియాడుతూ మాట్లాడారు. కార్యక్రమాలలో ఎంపీ ఓ పద్మ, ఏఎంసీ డైరెక్టర్లు నరేందర్,భాస్కర్, నాయకులు ప్రభాకర్ గౌడ్ సత్యపాల్ రెడ్డి లక్ష్మారెడ్డి బాలాజీ నాయక్ జెల్ల వెంకటేష్ వెంకటరెడ్డి బాలాజీ అశోక్ గౌడ్ అనిల్ అర్జున్ శంకర్



గొట్టిముక్కుల నరేందర్ రెడ్డి పులి చిన్న నర్సయ్య మల్లేశం శంకర్ బండారు మల్లయ్య దేవేందర్ రావు శివలాల్ దేశగాని బలరాం వివిధ గ్రామాల నాయకులు ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక ఉద్యమకారుని సావిత్రి పూలే 194వ జయంతి

మహిళ అక్కులే మానవ హక్కులను తొలిసారిగా వినందించినది సావిత్రిభాయ్పూలే కుల వ్యవస్థకు పితృ సౌమ్యానికి వ్యతిరేకంగా శూద్రుల అస్పృశ్యుల మహిళల సకల హక్కుల కోసం పోరాటం చనిపోయిన అభ్యుదవాది ఆమె కులమత భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమ మూర్తి సమాజపు కట్టుబాట్లను బ్రాహ్మణవాద సాంప్రదాయాలను ఆధిపత్య వర్గాలను ధిక్కరించి భారతదేశపు మొట్టమొదటి ఉపాధ్యాయులుగా పాఠశాలను ప్రారంభించిన దీశాలి అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాటం చేసిన సమ న్యాయవాది మహిళా శిరోముండ నానికి వ్యతిరేకంగా పోరాడిన సాంప్రదాయ వ్యతిరేకి భర్త పూలే స్థితికి తానే స్వయంగా నిప్పు పెట్టి కొత్త సాంప్రదాయానికి తెలియలేపిన సంస్కరణ వాది భారత దేశ చరిత్రలో భర్త చితికి భార్య దెబ్బ పెట్టిన తొలి సంఘటన ఇదే సావిత్రి పూలే (3 జనవరి 1831 నా జన్మించి 10మార్చి 1897 నా మరణించింది ) గొప్ప సంఘసంస్కర్త నిన్న వర్గాల అభ్యున్నతికి కృషిచేసిన జ్యోతిరావుపూలే భార్య ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మిన ఆమె తన భర్తతో కలిసి 1848 జనవరి ఒకటిన పూణేలో మొదటిసారిగా బాలికల పాఠశాలను ప్రారంభించారు కుల వ్యవస్థకు పితృ స్వామ్యానికి వ్యతిరేకంగా శూద్రుల అస్పృశ్యుల మహిళల సకల హక్కుల కోసం పోరాటం చేయడం తన సామాజిక బాధ్యతగా ఈ దంపతులు విశ్వసించారు, నూతన వ్యవస్థ కోసం ప్రాణాలు సైతం ఫణంగా పెట్టి సమాజంలోని కులతత్వం పురుషాధిక్యత ధోరణులకు వ్యతిరేకంగా సమిష్టిగా పోరాటం చేశారు, చాలా మందికి ఆమె కేవలం జ్యోతిరావు పూలేభార్య గా మాత్రమే తెలుసు కానీ ఆమె ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా పీడిత ప్రజలు ముఖ్యంగా స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలి తరం మహిళ ఉద్యమకారిణి సావిత్రిబాయి మహారాష్ట్ర సతారా జిల్లాలో దయాగ్గం అనే గ్రామంలో 1831 జనవరి 3న ఒక రైతు కుటుంబంలో జన్మించారు ఏమి కుటుంబానికి తెలంగాణ ప్రాంతంలో బంధుత్వం ఉంది బంధువులు నిజామాబాద్ జిల్లాలో బోధన్ నాందేడ్ కొండలవాడి ప్రాంతంలో అదిలాబాద్ ప్రాంతపు చుట్టుపక్కల మున్నూరు కాపులు వీరికి చుట్టాలు,, ఆమె 9వ డేటా 12 ఏళ్ల జ్యోతిరావు పూలేను 1840లో వివాహ మాడారు నిరక్షరాస్యులుగా ఉన్న ఆమె భర్త జ్యోతిరావు పూలే మొదటి గురువు భక్త ప్రహ్లాద ఇంట్లోనే అక్షరాభ్యాసం చేసి విద్యావంతురాలు అయినారు, హమ్మద్ నగర్ లో ఉపాధ్యాయ శిక్షణ పొంది పద్ధతి వందల నలభై ఎనిమిదిలో భర్త జ్యోతి రావు తో కలిసి క్రింది కులాల బాలికల కోసం పూణేలో మొదటి పాఠశాలను ప్రారంభించారు, ఆ పాఠశాల నడపడం ఉన్నత అగ్రవర్ణాలకు నచ్చలేదు దీంతో ఆమెపై వేధింపులకు భౌతిక దాడులకు పూనుకున్నారు పాఠశాలకు నడిచే దారిలో ఆమెపై బురద జల్లడం రాళ్లు విసలడం అసభ్య పదజాలాన్ని వాడటం వంటివి చేశారు బురదతో బలినమైన చేరను పాఠశాలకు వెళ్లిన తర్వాత మార్చుకొని మరలా వచ్చేటప్పుడు బురదచేయడం కట్టుకొని వచ్చేవారు ఎవరైనా అడిగినప్పుడు ధైర్యంగా నిర్వహిస్తున్నారు అని చెప్పేవారు ఆమె సాధించిన విద్య ఉద్యమానికి తక్కువ సమయంలోనే సహకారము గుర్తింపును లభించాయి ఒక ముస్లిం వ్యక్తి తన ఇంటిని బడీ గా కేటాయించాడు, కొంతమంది పుస్తకాలు సేకరించారు మరో విట్టల్ వాల్ మేకర్ జియోరావు వంటి ప్రముఖుల్లో పాఠశాల నిర్వహణకు సహకరించారు 1851 మరో పాఠశాలను ప్రారంభించారు ఉపాధ్యాయురాలు గా అట్టడుగు వర్గాలు మహిళలకు చదువు లాంటి హక్కులు నిరాకరింపబడడం దేశంలో ఆనాటి సమాజపు కట్టుబాట్లను సనాతన సంప్రదాయాలను ఆధిపత్య వర్గాలను దిక్కరించి భారత దేశపు మొట్టమొదటి ఉపాధ్యాయురాలుగా పాఠశాలను ప్రారంభించి 12 మే 1848లో దేశంలో బహుజనులకు మొట్టమొదటి పాఠశాల ప్రారంభించారు సమాజంలో ఎన్ని అవమానాలు ఎదురైన మడమతిప్పని దేశాలు ఆమె కేవలం నాలుగు సంవత్సరాల లోనే గ్రామీణ ప్రాంతాలలో 20 పాఠశాలలను ప్రారంభించి ఉచిత విద్యను అందించారు దళితుల స్త్రీల విద్య వ్యాప్తికి కృషి ప్రారంభించడానికి ఆమె వయస్సు 18 ఏళ్లు మాత్రమే, ఆమె జీవిత కాలంలో ఏ మొత్తం 52 పాఠశాలలను ప్రారంభించారు, అయితే ఈ క్రమంలో అనేక దాడులకు అవమానాలను ఎదుర్కొనడమే కాక అద్దెనిమిది వందల నలభై తొమ్మిదిలో పూలే సావిత్రిబాయి దంపతులు గృహ బహిష్కరణకు గురి అయినారు, సామాజిక విప్లవకారిణిగా ఆమె మానవ హక్కుల గురించి ఇతర సామాజిక సమస్యల గురించి స్త్రీలను చైతన్య పరచడానికి 1852లో మహిళా సేవ మండల పేరున మహిళా సంఘాన్ని కూడా స్థాపించింది లింగ సమస్యలకు తోడుగా కుల పితృస్వామ్య వ్యవస్థల అణిచివేతకు అణచివేతకు వ్యతిరేకంగా స్త్రీల సాధికారిత కోసం ఆ సమస్త కృషి చేసింది, కుల వ్యవస్థగా నిర్మాణమైన సమాజంలో సత్యాన్ని శోధించటానికి 1873లో తన భర్త మహాత్మ పూలేతో కలిసి సత్యశోధకు ప్రారంభించి బాల్యవివాహాలకు మూఢనమ్మకాలకు సతీసహగమనానికి వ్యతిరేకంగా వెతంతువు పునర్వివాళ్ళ కొరకు అసమాన వ్యవస్థకు వ్యతిరేకంగా బలమైన ఉద్యమం నడిపారు బాల్యంలోనే వైధవ్యాన్ని అనుభవించే ఎంతో మంది ఆడపిల్లలకు అన్నం పెట్టి ఆశ్రయం కల్పించారు, గర్భవతులైన వారికి పురుగులు పోసి వారి కళ్ళల్లో వెలుగు చూశారు అలా పురుడు పోసుకొని తన వద్ద వదిలేసి పోయిన ఓ బిడ్డను అక్కున చేర్చుకున్నారు, యశ్వంత్ గా నామకరణం చేసి తమ ఆశయాలకు ఆకాంక్షలకు అనుగుణంగా పెంచి పెద్ద చేశారు, వితంతువులకు శిరోమండలం చేయడానికి తీవ్రంగా ఖండించి క్షురకులను చైతన్యపరిచి వితంతువులకు శిరోమండనం చేయబోమంటూ క్షురాకుల చేత 1860లో సమ్మె చేయించారు సెప్టెంబర్ 24న సత్యశోధకు అనే సామాజిక ఆధ్యాత్మిక సంస్థలు ప్రారంభించి ఉద్యమాన్ని నడిపారు ఈ సత్యశోధక్ సమాజ్ విభాగము సావిత్రిబాయి నేతృత్వంలో నడిచేది, వివాహాలు వంటి శుభకార్యాలను పురోహితులు లేకుండా నిర్వహించే విధానాన్ని ఈ సమస్త ప్రారంభించింది 1873 డిసెంబర్ 25న భార్యను కోల్పోయిన ఒక యువకునికి తన స్నేహితురాలి కుమార్తెతో సత్యశోధకు ఆధ్వర్యంలో సావిత్రిబాయి వివాహం జరిపించారు 1868 నుంచి సావిత్రిబాయి అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాడారు, 1870లో ఒకసారి 1896లో మరోసారి దేశంలో తీవ్ర దుర్భిక్షం ఏర్పడినప్పుడు పూలే దంపతులు చేసిన కృషి అనన్య సామాన్యము కరువు వాత పడిన కుటుంబాలలోని అనాధ బాలలను దాదాపు 200 మందిని అక్కున చేర్చుకున్నారు తమ పాఠశాలల్లో విద్యార్థులకు మధ్యాహ్న భోజన ప్రారంభించారు సావిత్రిబాయి సంఘసంస్కర్తపై కాక రచయిత్రిగా పేరుగాంచారు, ఆమె తన కవిత సంపుటి కావ్య పూలేను మరో కవిత సంపుటి పావన కాశీ శుభోదయం 1891లో ప్రచురించారు ఆమె ఉపన్యాసాలలో కొన్ని 1892లో పుస్తక రూపంలో వచ్చాయి, జ్యోతిరావు పూలే 1890 నవంబర్ 28న మరణించడంతో సావిత్రిబాయి అంతులేని దుఃఖ సాగరంలో మునిగిపోయి కూడా దుఃఖంలో నుంచే మరో ఆదర్శానికి శ్రీకారం చుట్టారు. తన భర్త పూలే చితికి తానె స్వయంగా నిప్పు పెట్టి కొత్త సాంప్రదాయానికి తెర లేపారు, భారత దేశ చరిత్రలో భర్త చితికి భార్య నిప్పు పెట్టిన తొలి సంఘటన ఇదే పూలే మరణాంతరము సత్యశోధకు బాధ్యతను స్వీకరించి నడిపించారు 1897లో ప్లేగ్ వ్యాధి పూణే నగరాన్ని వనికించింది, నగరమంతా ఎడారిగా మారింది జనమంతా దగ్గరలోనే అడవుల్లోకి పారిపోయారు అయినా సావిత్రిబాయి పూలే కొడుకు యశ్వంత్ తో కలిసి వ్యాధిగ్రస్తులకు సేవ చేశారు, 1876 97లో సంభవించిన తీవ్ర కరువు ప్లేగు వ్యాధి మహారాష్ట్ర జనజీవనాన్ని వదలా కుతలం చేశాయి ఈ పరిస్థితుల్లో కరువు ప్రాంతంలోని దళితులు పేదలకు జోల పట్టి విరాళాలు సేకరించి అందించారు ప్లేగు వ్యాధి సోకిన పేదలకు దగ్గరుండి సేవలందించారు 1891 దశంలో ప్లేగు వ్యాధి బారిన పడిన పిల్లల కోసం బయట శిబిరాలు నిర్వహించారు దుర్భరమైన కరువు పరిస్థితుల్లో కూడా రోజుకు 2000 మంది పిల్లలకు భోజనం పెట్టించారు ఇలాంటి కులానికి చెందిన దళిత చిన్నపిల్ల వేసుకొని చికిత్స చేసి కాపాడారు చివరకు మరణించారు, ఆమె దత్తపుత్రుడు యశ్వంత్ హత్యక్రియలు జరిపించాడు సావిత్రిబాయి జయంతిని భారతదేశం మహిళా ఉపాధ్యాయుల ఉత్సవముగా జరుపుకుంటారు 1997లో భారత ప్రభుత్వం సావిత్రిబాయి జ్ఞాపకార్థం తపాలా స్టాప్ ను విడుదల చేసింది పూలే విశ్వవిద్యాలయాని కి సావిత్రిబాయి పూలే పేరు పెట్టారు,



-ఆనంద అనుదీప్ జర్నలిస్ట తెలంగాణ పత్రిక మేడ్చల్ జిల్లా ప్రతినిధి,

## ఉప్పల్ మినీ శిల్పారామం లో సాంస్కృతిక కార్యక్రమాలు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 3 ( తెలంగాణ పత్రిక)ఉప్పల్ మినీ శిల్పారామం లో ఈరోజు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా అభినయ కూచిపూడి డాన్స్ అకాడమీ టెక్సాస్ , యు ఎస్ ఏ నాట్య గురువులు కళ్యాణి ఆవుల శిష్య బృందం చే కూచి పూడి నృత్య ప్రదర్శన ఆధ్యంతం అలరించింది. గణేశా కౌతం, ప్రదోష శివపాదం, రామనాటకం,భావములోన, హిందువుల తిల్లాన, కంజదళయాదాక్షి , రావేలారా, రారా న సామీ,,ధనశ్రీ తిల్లాన, గణేశా పంచరత్న మొదలైన అంశాలను యు ఎస్ ఏ నుండి విచ్చేసిన కళాకారులూ అభినయ్, శైవి, హనుమాన్ రవి,సన్నుత, కిరణ్మయి, సీయోను, ఇషితా, స్నేహ, అన్య శ్రీనిధి, అక్షయ, శ్రద్ధ లు చక్కని ప్రదర్శనతో అలరించారు.

## ఆర్మూర్ సర్వసమాజ్ అధ్యక్షుడు గా కొట్టల సుమన్ ప్రమాణస్వీకారం శుక్రవారం నాడు జరిగింది..



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 03: దీనికి ముఖ్య అతిథిగా ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సర్వాసమాజ్ అంటే ఆర్మూర్ ప్రజాప్రతినిధులకు ప్రతిరూపమని ఇక్కడ అవినీతి జరిగిన వెంటనే సర్వ సమాజ్ స్పందించాలని పార్టీలకతీతంగా సర్వ సమాజం ఉండాలని సర్వ సమాజ్ అభివృద్ధి పై వస్తె ఎల్లపుడూ సహకరిస్తారని సర్వ సమాజ్ కొట్టాల సుమన్ కు శుభాకాంక్షలు అని ఎమ్మెల్యే అన్నారు.

## టెర్రస్ పై వాకింగ్ చేస్తూ హైబీపీతో నాలుగో ఫ్లోర్ నుండి కింద పడి చనిపోయిన బిగ్ బాబ్జి గౌడ్ (కార్తీక్)



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ జనవరి 3 ( తెలంగాణ పత్రిక )శుక్రవారం 03.01.2025 నాడు ఉదయం 6:30 గంటల సమయంలో బింగి బాబ్జి గౌడ్ (కార్తీక్ గౌడ్) వయస్సు 45, వృత్తి రియల్ ఎస్టేట్ మాతృప్రియ హాస్పిటల్ దగ్గర శాంతినగర్ ఉప్పల్ వ్యక్తి ఉదయము తన ఉండే మూడో ఫ్లోర్ నుండి నాలుగో ఫ్లోర్ లో ఉన్న టెర్రస్ మీదకు వాకింగ్ కోసం వెల్లి హైబీపీతో కళ్ళు తిరిగి పైనుండి క్రింద ఉన్న రోడ్డు మీద పడిపోవడంతో అక్కడికక్కడే మృతి చెందినాడు. మృతుని భార్య స్వప్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేయడం జరుగుతున్నది మృతుడికి 11 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది వీరికి ఇద్దరు కుమారులు, 10 సంవత్సరాలు 8 సంవత్సరాలు వయస్సు ఉండి 5వ తరగతి మూడో తరగతి చదువుతున్నట్లుగా చెప్పారు

## విఠల్ దాస్ గురు స్వామి కిట్టు ఆధ్వర్యంలో, ఇరుముడి కార్యక్రమం

తెలంగాణ పత్రిక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో :మహేశ్వరం మండలం కొలపడకల్ గ్రామంలోని వేణుగోపాల స్వామి దేవాలయంలో విఠల్ దాస్ స్వామి, గురు స్వామి కిట్టు ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి పూజ, ఇరుముడి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. హరికిషన్ గౌడ్ గురుస్వామి, శ్రీశైలం గురు స్వామి, నరసింహ గౌడ్ గురు స్వామి, ఆధ్వర్యంలో 41 రోజులు అయ్యప్ప మాల ధరించి దీక్షను పూర్తిచేసిన భక్తులు శబరిమలకు ఇరుముడి పూజతో బయలుదేరారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు అయ్యప్ప స్వామికి విజయయాత్ర సాఫల్యంగా పూర్తి చేసుకుని తిరిగి రావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు, బంధుమిత్రులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని, అయ్యప్ప స్వామి ఇరుముడి కార్యక్రమం లో పాల్గొన్నారు. భక్తులంతా అయ్యప్ప స్వామి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ పూజ కార్యక్రమానికి పలువురు ప్రముఖులు



హాజరై భక్తులకు మద్దతు అందించారు. భక్తి భావంతో జరిగిన ఈ కార్యక్రమం గ్రామంలో ఆధ్యాత్మికతను మరింతగా పెంచింది.

## మహిళా హక్కులే మానవ హక్కులు సావిత్రిబాయి పూలే



తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ జనవరి 03:జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జప్తి వీరప్ప గూడెం నందు సావిత్రిబాయి పూలే 194వ జయంతి సందర్భంగా మహిళ ఉపాధ్యాయ దినోత్సవాన్ని వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి.శిరీష మాట్లాడుతూ అగ్రవర్ణ ఆదిపత్య బ్రాహ్మణ భావజాలానికి వ్యతిరేకంగా వెనకబడిన, శుద్ర, నిరాశ్రయ, నిరుద్ధ జాతుల చైతన్యం కోసం మొట్టమొదటి బాలిక పాఠశాలలను ఏర్పాటు చేసి సమాజాన్ని సంస్కరించడం కోసం వితంతు పునర్వివాహాలను జరిపించి, వితంతు మహిళలు స్వశక్తి మీద బ్రతికేలాగా వారికి శిక్షణ ఇచ్చారని, బాలిక హత్య ప్రతిబంధక గృహాలను ఏర్పాటు చేసి ఆనాటి సమాజంలో వెళ్ళూనుకొని ఉన్న మూఢనమ్మకాలను, దురాచారాలను రూపుమాపడానికి కృషిచేసి మహిళలు విద్యావంతులై వారి హక్కులు వారు వినియోగించుకున్నప్పుడే నిజమైనటువంటి హక్కులు వస్తాయని తెలిపి తన భర్త జ్యోతిబాపూలే తో కలిసి సత్యశోధక సమాజాన్ని ఏర్పాటు చేసి ఎంతోమందిని చైతన్యవంతం చేసిన సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకుని వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ఈ సందర్భంగా మహిళ ఉపాధ్యాయులు శిరీష, మాధవి, చంద్రకళ లకు సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గుడిపాటి కోటయ్య, వై దామోదర్ రెడ్డి, పి.జగదీశ్వర్ రెడ్డి, వి.మాధవి, టి.శ్రీనివాసరెడ్డి, జల్ రాం, చంద్రకళ, సీతారాములు, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలే జయంతిని అధికారికంగా జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా జరపాలి

### - యుఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా సెమినాం- యుఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు తాటికొండ రవి

గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 03, (తెలంగాణ పత్రిక): భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ (యుఎస్ఎఫ్ఐ) గజ్వేల్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా గజ్వేల్ డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ బాలికల వసతి గృహంలో సెమినార్ నిర్వహించారు. ఈ సెమినార్ కి యుఎస్ఎఫ్ఐ గజ్వేల్ డివిజన్ కార్యదర్శి నాచారం శేఖర్ అధ్యక్షత వహించారు. దీనికి ముఖ్య అతిథులుగా యూఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు తాటికొండ రవి, హాస్టల్ వార్డెన్స్ లక్ష్మి, స్వప్నలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే భారత దేశంలోనే స్వాతంత్రం రాక ముందు నుంచే మహిళల అభ్యున్నతి కోసం, మహిళలు ముఖ్యంగా చదువుకున్నప్పుడే వారి జీవితాలు అభివృద్ధి చెందుతాయని బలంగా నమ్మి చివరి శ్వాస వరకు పోరాడారని, మహాత్మ జ్యోతిరావుబాపూలే అడుగుజాడల్లో నడుస్తూ వితంతువుల కోసం, ఒంటరి మహిళల కోసం, సతిసహగమనానికి వ్యతిరేకంగా మహిళల స్వేచ్ఛకై ఎనలేని కృషి చేశారని అన్నారు. ప్రస్తుతం భారతదేశంలోని అమ్మాయిలు సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకొని సమాజ అభివృద్ధికై పాటుపడాలని అన్నారు. సావిత్రిబాయి పూలే, జ్యోతి రావు పూలే దంపతులు పిల్లల్ని కూడా కనకుండా ఈ సమాజ అభివృద్ధి కోసం పాటుపడ్డారని అన్నారు. చట్టసభల్లో మహిళలకు ప్రత్యేక రిజర్వేషన్ కల్పించాలని, మహిళల రక్షణ కోసం ఎన్నో చట్టాలు తీసుకువచ్చిన కూడా మహిళలపై దాడులు ఆగడం లేదని, కాబట్టి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు




ప్రత్యేక చొరవతో ఈ దాడులను అరికట్టే విధంగా పనిచేయాలని, దేశంలో హాస్టల్లో చదువుకుంటున్న అమ్మాయిలకు ప్రత్యేకమైనటువంటి హెల్త్, కాస్మోటిక్ కిట్లను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందించాలని డిమాండ్ చేశారు. సావిత్రిబాయి పూలే జయంతిని అధికారికంగా దేశవ్యాప్తంగా జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా జరపాలని అన్నారు. అలాగే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సావిత్రిబాయి పూలే జయంతిని రాష్ట్రవ్యాప్తంగా అధికారికంగా రాష్ట్ర మహిళ ఉపాధ్యాయ దినోత్సవంగా నిర్వహిస్తున్నందుకు రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో యూఎస్ఎఫ్ఐ డివిజన్ నాయకులు రంజిత్, కార్తీక్, ప్రవీణ్ విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు మంత్రి సీతక్క పర్యటనను విజయవంతం చేదాం

### కేశంపేట మాజీ జడ్పీటీసీ తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి



తెలంగాణ పత్రిక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో షాద్ నగర్ నియోజకవర్గంలో కేశంపేట మాజీ జడ్పీటీసీ తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలందరికీ తెలియజేస్తూ, నేడు ఉదయం 9 గంటలకు ప్రారంభమయ్యే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క , షాద్ నగర్ ఎమ్మెల్యే వర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో షాద్ నగర్ నియోజకవర్గంలోని వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారు. ఈ పర్యటన షాద్ నగర్ బైపాస్ రోడ్డులోని కేశంపేట్ ఎక్స్ రోడ్ వద్ద ప్రారంభమై, నియోజకవర్గంలోని వివిధ గ్రామాల్లో కొనసాగుతుంది. తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి ఈ పర్యటనను విజయవంతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలందరికీ పిలుపునిచ్చారు. పెద్ద సంఖ్యలో తరలివచ్చి అభివృద్ధి కార్యక్రమాలకు మద్దతు తెలుపుతూ ఈ కార్యక్రమాన్ని ఘనంగా చేయాలని విజ్ఞప్తి చేశారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాల గురుకుల పాఠశాలను మంజూరు చేయాలని వినతి పత్రం అందజేత

పోతంగల్( తెలంగాణ పత్రిక) జనవరి 3. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయ సిబ్బందికి బిజెపి నాయకులు బజరంగ్ హనుమాన్లు ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎస్సీ బీసీ మైనార్టీ గురుకుల పాఠశాలను మంజూరు చేయాలని వినతి పత్రం అందజేశారు .ఈ కార్యక్రమం సందర్భంగా హనుమాన్లు మాట్లాడుతూ... నూతనంగా మండలం ఏర్పడి ఏడాది దాటిన విద్య వ్యవస్థ పై రాష్ట్ర ప్రభుత్వం పోతంగల్ మండలంలోని విద్యార్థిని విద్యార్థులకు ప్రభుత్వ జూనియర్ కళాశాల మంజూరు చేయ లేదన్నారు. మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత సెకండరీ పాఠశాలలు నాలుగు ఉన్నాయి వాటిలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు దృష్టిలో పెట్టుకొని జూనియర్ కళాశాలను గురుకుల పాఠశాలలను మంజూరు చేయాలని ప్రభుత్వానికి కోరారు. ఈ కార్యక్రమంలో అశోక్ నాగ్ నాథ్ శంకర్ ఎర్రయ్య హన్మండ్లు గ్రామ యువకుకు తదితరులు పాల్గొన్నారు.



## సావిత్రి భాయి పూలే గారి 194వ జయంతి శుభాకాంక్షలు పంజాల శ్రవణ్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 3 ( తెలంగాణ పత్రిక)ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మిముళ్ళ బాటలు, ఎదురు దాడులు ఎదుర్కొని తమ జీవితాలను ప్రజల కోసం, అణిచివేతకు గురవుతున్న వారి హక్కుల కోసం అంకితం చేసి, వెలివాడ బ్రతుకుల్లో వెలుగులు నింపిన ఈ దేశ మొట్టమొదటి ఉపాధ్యాయురాలు సావిత్రి భాయి పూలే జయంతి శుభాకాంక్షలు..

## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి



వెల్దుర్తి మండలం జనవరి 3 తెలంగాణ పత్రిక:మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం సావిత్రిబాయి పూలే జయంతి, మహిళ ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. సావిత్రిబాయి పూలే 194వ జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి ప్రధానోపాధ్యాయులు సాంబయ్య పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పాఠశాలలో పనిచేస్తున్న 12 మంది మహిళా ఉపాధ్యాయురాలను శాలువాలతో ఘనంగా సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి యాదగిరి ,పాఠశాల ఉపాధ్యాయురాలు అర్చన, వనిత , అమూల్య జయసుధ, రాధిక, ప్రియదర్శిని ,తదితరులు పాల్గొన్నారు

## ఇంగ్లీష్ టాలెంట్ టెస్టులో జాహ్నవి మండల్ ఫస్ట్



నూతనకల్ జనవరి 3 (తెలంగాణ పత్రిక)నూతనకల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నూతనకల్ లో నేడు జరిగిన ఇంగ్లీష్ టాలెంట్ టెస్ట్,ఉపన్యాస పోటీలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెదనెమిలకు చెందిన తొమ్మిదో తరగతి విద్యార్థిని గడ్డమీది జాహ్నవి రెండింటిలోనూ మొదటి స్థానంలో నిలిచి జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ కి ఎంపికైంది. మండల విద్యాధికారి రాములు నాయక్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివయ్య చేతుల మీదుగా షీల్డ్,ప్రశంసా పత్రం అందుకున్నారు. మండల స్థాయిలో మొదటి బహుమతి సాధించిన జాహ్నవి ని,ప్రోత్సహించిన ఇంగ్లీష్ ఉపాధ్యాయులు చెవగాని వెంకయ్య ను,పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి శివయ్య, ఉపాధ్యాయులు హరికృష్ణ,ఉమారాణి, సువర్ణ లక్ష్మి, షమీం సుల్తాన, ప్రశాంతి, సుధీర్ కుమార్, విజయలక్ష్మి, సైదయ్య , విద్యార్థిని- విద్యార్థులు అభినందించారు.

## ఇసుక అక్రమ రవాణాలో ఎస్సై..!

నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 03: ఇందల్వాయి ఎస్సై మనోజ్ అవినీతికి పాల్పడుతున్నట్లు ఐజీకి ఫిర్యాదు అందింది. ఈ అంశం జిల్లాలో చర్చనీయాంశంగా మారింది. ఎస్సై మనోజ్ సొంతంగా జేసీబీలను ఏర్పాటు చేసి లింగాపూర్, గౌరారం వాగులలో ఇసుక తవ్వించి.. జైపాల్ నాయక్, శ్రీను, రమేశ్ అనే వ్యక్తుల ద్వారా అక్రమంగా రవాణా చేస్తున్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ విషయమై గతంలోనే ఎస్సైకి మెమో కూడా ఇచ్చారని ఫిర్యాదులో పేర్కొన్నారు. అయినా ఆయనపై ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. అంతేకాకుండా ప్రతి కేసులో డబ్బులు డిమాండ్ చేస్తూ భారీగా వసూళ్లకు పాల్పడుతున్నారని ఐజీ దృష్టికి తీసుకెళ్లారు. నల్లవెల్లి రైతుల వద్ద ఓ కేసు విషయంలో రూ.50 వేలు వసూలు చేశారని.. అలాగే మట్టిని తరలించే వారిని కూడా భయపెట్టి డబ్బులు వసూలు చేస్తున్నారని పేర్కొన్నారు. సదరు ఎస్సైపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు

## బావిలో పడి వ్యక్తి మృతి

నంగునూరు, జనవరి 3 (తెలంగాణ పత్రిక):సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం ముంద్రాయి గ్రామంలో ప్రమాదవశాత్తు బావిలో పడి యువకుడు మృతి చెందాడు. శుక్రవారం జరిగిన ఈ ఘటన వివరాలు గ్రామస్తుల కథనం ప్రకారం... భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అనంతారం పిటి మల్లూర్ గ్రామానికి చెందిన పోలెబోయిన మహేశ్ (30) బ్రతుకుదెరువు కోసం ముంద్రాయికి వచ్చి ఎలక్ట్రీషియన్ గా పనిచేస్తున్నాడు. మరో ముగ్గురితో కలసి అద్దె ఇంటిలో ఉన్నాడు. శుక్రవారం తెల్లవారు జామున నిద్ర లేచి చూసే సరికి మహేశ్ కనిపించ లేదు. దీంతో మహేశ్ తో పాటు అద్దెకు ఉంటున్న వ్యక్తులు చుట్టు పక్కల వెతికారు. వారు ఉండే ఇంటి సమీపంలో వ్యవసాయ బావి వద్ద అతని చెప్పులు కనబడగా బావిలో పడ్డట్లు గుర్తించి, గ్రామస్తుల ద్వారా పోలీసులకు సమాచారం ఇచ్చారు. రాజగోపాల్ పేట ఎస్ఐ అసీఫ్ సంఘటన స్థలానికి చేరుకొని కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు.



# ఏజెన్సీలో దగా పడుతున్న రైతన్న!

### - పండిన పంటకు గిట్టుబాటు ధర లేక భారీ నష్టం-నిష్పత్తి పేరుతో భారీగా కోతలు విధిస్తున్న వ్యాపారస్తులు-పంటలకు భారీగా పెట్టుబడులు అంటూ ఆవేదనలో రైతులు-ఏజెన్సీ ప్రాంతాల్లో మార్కెట్లు తెరవాలంటూ ప్రభుత్వాన్ని డిమాండ్





అశ్వారావుపేట జనవరి 3 (తెలంగాణ పత్రిక) నాడు వ్యవసాయం రంగం ఓ పెద్ద పెట్టుబడితో కూడుకున్న వ్యవహారంలా అనిపిస్తుందని పెరుగుతున్న ఎరువుల రేట్లు అలాగే వ్యవసాయ రంగానికి సంబంధించి ప్రతి ఒక్కటి పెరుగుతూ వేల నుంచి లక్షల రూపాయలు ఖర్చులు అవుతున్న పంట పండిన తరువాత వివిధ రకాల సాకులతో వ్యాపారస్తులు భారీగా కోతల విధించడంతో రైతన్నలు నష్టాలను సరిచూస్తున్న సంఘటనలను నిత్యం మనకు దర్శనమిస్తూనే ఉన్నాయి. అశ్వరావుపేట నియోజకవర్గం లోని దమ్మపేట, ములకలపల్లి, చంద్రుగొండ, అన్నపరెడ్డిపల్లి. వంటి మండలాలలో ఎక్కువగా వివిధ రకాల పంటలకు ప్రాధాన్యత ఇస్తారు. ముఖ్యంగా ఏజెన్సీలోని శనగ, మొక్కజొన్న, మిరప. వంటి పంటలను రైతులు భారీ స్థాయిలో పండిస్తున్న పెట్టుబడిదారులు మాత్రం పండిన పంటకు అనేక రకాల సాకులతో భారీగా నష్టాలకు దారితీస్తుందని ఏజెన్సీ ప్రాంతాల్లో ప్రస్తుతం రైతులకు వివిధ బ్యాంకుల సహకారాలు రైతులకు లేకపోవడంతో చేసేదేమీ లేక రైతన్నలు పెట్టుబడిదారులను నమ్ముకొని వ్యవసాయం చేయటం అదే అదనగా చూసుకొని కొందరు బడాబాబులు పండిన పంటపై పలు రకాల ఆంక్షలు విధిస్తూ భారీగా దోపిడీకి పాల్పడుతున్న కనీసం అధికారులు సైతం పట్టించుకునే పరిస్థితి లేదు. ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాల్లో వ్యవసాయ మార్కెట్లు విస్తరణ తక్కువ కావడం ఎక్కువగా దమ్మపేట, అశ్వరావుపేట .వంటి ప్రాంతాల్లో వ్యవసాయ మార్కెట్లు ఉండటం ఒకరకంగా రైతులకు మేలు కలిగినప్పటికీ పంటను కొనుగోలు మాత్రం కేవలం బడా బాబులు కనుసైగల్లోనే కొనసాగుతున్న స్పందించాల్సిన అధికారులు మాత్రం జాడ లేదన్నది నగ్న సత్యం. ఏది ఏమైనా రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర ప్రకటించడంలో అధికార యంత్రాంగాలు విఫలమయ్యారని



కొనుగోలు కేంద్రాలు లేకపోవడంతో చేసేదేమీ లేక కొందరు బడా బాబులకు తక్కువ రేట్లకే విక్రయాలు జరుపుకోవడం నిత్యం గ్రామాలలో దర్శనమిస్తూనే ఉన్నాయి. ఏది ఏమైనా ఇటువంటి సంఘటన వల్ల ఆరు నెలల కాలంలో పండించిన పంటను రైతన్న నష్టాలలో అమ్ముకోవడం దురదృష్టకరంగా మారిందని ప్రధానంగా రైతులను పట్టించుకునే పరిస్థితిలో ప్రస్తుతం అధికారులు లేకపోవడం నియోజకవర్గంలో చర్చిని అంశంగా మారింది. ఏజెన్సీ ప్రాంతాల్లో మినీ మార్కెట్ యార్డులను ఏర్పాటులు చేసి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని అలాగే రైతులకు గిట్టుబాటు ధరలను పట్టికలలో ఏర్పాటు చేస్తే కొంతమేరకు రైతులు లాభం పడే అవకాశాలు ఉన్నాయని గత బిఆర్ఎస్ ప్రభుత్వం సంవత్సరాలు పాలన జరిగినప్పటికీ రైతులకు లాభం చేకూర్చే అవకాశాలు ఉన్నప్పటికీ పట్టించుకున్న పాపాన లేదని నేటికీ ఏజెన్సీలలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం దురదృష్టకరమని ఇప్పటికైనా అధికారులు స్పందించి ఏజెన్సీ ప్రాంతాల్లో మినీ మార్కెట్ యార్డులను ఏర్పాటు చేసి వాటిలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని అశ్వరావుపేట నియోజకవర్గం ప్రజలు కోరుకుంటున్నారు.

# సమగ్ర శిక్షా ఉద్యోగుల సమస్యలు పరిష్కరించండి

### - రాష్ట్ర డిప్యూటీ కలెక్టర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి



తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 3: తెలంగాణ విద్యాశాఖ సమగ్ర శిక్ష ఉద్యోగుల నిరవధిక సమ్మెలో భాగంగా 25వ రోజు సావిత్రిబాయి పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర డిప్యూటీ కలెక్టర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి సమగ్ర శిక్ష ఉద్యోగులు చేస్తున్న సమ్మెకు మద్దతు తెలిపి మాట్లాడుతూ పెద్దగా వేతనాలు రావడం లేదని అయినప్పటికీ సమగ్ర శిక్ష ఉద్యోగులు చేస్తున్న సేవలు మరువలేనివని గత కొన్ని రోజుల నుంచి చేస్తున్న పోరాటం న్యాయమైనదని ప్రభుత్వం గుర్తించి సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. ఉద్యోగుల సమస్యలు పరిష్కారం అయ్యేవరకు తమ సంఘం మద్దతు ఉంటుందని తెలిపారు. అనంతరం జిల్లా ఉపాధ్యాయుల ఐక్యవేదిక కమిటీ సభ్యులు మాట్లాడుతూ ప్రభుత్వం మొండి వైఖరి మానాలని విద్యా బోధన బంద్ అయిన ఎమ్మార్సీలకు తాళాలు పడిన ప్రభుత్వం పట్టించుకోక పోవడం బాధాకరమన్నారు. సందర్భంగా టి పి టి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు అనిల్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని చేశారు. ఉద్యోగులు మాట్లాడుతూ రాబోయే క్యాబినెట్ సమావేశంలో తమ సమస్యలు లేవనెత్తి పరిష్కరించకుంటే సమ్మెను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. మద్దతు తెలిపిన వారిలోటి పి టి ఎఫ్ జిల్లా అధ్యక్షులు లింగం, యస్ సి, యస్ టీ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శిలు ప్రవీణ్, సంగయ్య, డిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎంసీ ప్రభాకర్, టిపిఆర్ టు జిల్లా అధ్యక్షులు అంబిర్ మనోహర్, ప్రధాన కార్యదర్శి లక్ష్మీరాజ్యం, పిఆర్టియు జిల్లా అధ్యక్షులు కుశాల్, ఎస్టియు జిల్లా అధ్యక్షులు ఆకుల బాబు, బార అసోసియేషన్ మాజీ అధ్యక్షులు, క్యాతం సిద్ధిరాములు, ప్రాథమిక ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుల జిల్లా అధ్యక్షులు పందిరి రాజేష్, యు ఎస్ ఎస్ జిల్లా అధ్యక్షులు, ఉపాధ్యాయ సంఘ నాయకులు శ్రీహరి, సత్యం, ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు యాదయ్య, అయ్యల సంతోష్, ఉపాధ్యాయ ఉపాధ్యాయ సంఘాల జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మరియు ఉపాధ్యాయ సంఘాల జాక్టో కామారెడ్డి శాఖ సమగ్ర శిక్ష కుటుంబ సభ్యులు చేస్తున్న నిరవధిక సమ్మెకు పూర్తిస్థాయి మద్దతు తెలుపుతూ వారి డిమాండ్ ను ప్రభుత్వము పరిగణలోకి తీసుకొని తక్షణమే పరిష్కరించాలని కామారెడ్డి జిల్లా శిబిరం వేదికగా డిమాండ్ చేశారు. జిల్లా సంఘం అధ్యక్షులు సత్యనారాయణ నాయకులు సంపత్, వాసంతి, రాములు, సంతోష్ రెడ్డి,వనజ, కాళిదాస్, వీణ,మాధవి,శైలజ, సంధ్య,దినేష్, జిల్లా ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఓ వ్యక్తి దాడి చేసిన సంఘటనలో ఇద్దరిపై కేసు నమోదు

ఎల్లారెడ్డిపేట మండలం తెలంగాణ పత్రిక జనవరి 3 మండల కేంద్రానికి చెందిన వ్యక్తిపై ఇద్దరు వ్యక్తులు దాడి చేసి గాయపరిచిగా బాధితుని ఫిర్యాదు మేరకు ఇద్దరు పై కేసు నమోదు చేశామని ఎస్ఐ రమాకాంత్ తెలిపారు. పోలీసుల వివరాల ప్రకారం మండల కేంద్రంలోని రాజన్నపేటవడ్డెర కాలనీకి చెందిన శివరాత్రి పరశురాములు నూతన సంవత్సర వేడుకల సందర్భంగా బుధవారం అర్ధరాత్రి సుమారు ఒంటిగంట ప్రాంతంలో డిజె సౌండ్ పెట్టి డాన్సులు చేస్తున్నారు.

## టిఎస్ యుటిఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ



మునగాల - ప్రతినిధి, జనవరి 3, (తెలంగాణ పత్రిక ):టిఎస్ యుటిఎఫ్ నూతన సంవత్సర క్యాలెండరు, డైరీ ని మునగాల ఉన్నత పాఠశాలలో మండల విద్యాధికారి వెంకటేశ్వర్లు, మోడల్ స్కూల్ లో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సైదయ్య గౌడ్ శుక్రవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా కార్యదర్శి పాండురంగ చారి, మునగాల అధ్యక్షప్రధాన కార్యదర్శులు వై.విక్రమ్ రెడ్డి, హుస్సేన్, కోశాధికారి, ప్రవీణ్ మహిళా అధ్యక్షురాలు వాణి, ఉపాధ్యాయులు గోవర్ధన్, రమేష్, శ్రీధర్ రెడ్డి, వెంకటా చారి, వీరస్వామి, లక్ష్మి మొదలగు వారు పాల్గొన్నారు.

## ఎంపియుపిఎస్ ఆర్అండ్ఆర్ కాలనీ వన్ పాఠశాలలో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి

### - సావిత్రిబాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా నిర్వహణ

గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిది, జనవరి 03, (తెలంగాణ పత్రిక): మహిళల అభ్యున్నతికి దారి చూపిన మార్గదర్శి, కుల వివక్ష, పితృస్వామిక పీడలపై పోరాడిన వీరనారి, సామాజిక సంస్కర్త సావిత్రిబాయి పూలే 194వ జయంతి సందర్భంగా ఎంఈఓ కృష్ణ, కాంప్లెక్స్ హెచ్ఎం శ్రీనివాస్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు మహాదేవుని భాస్కర్, ఉపాధ్యాయులు శుక్రవారం ఆ మహనీయురాలికి ఘనంగా నివాళులు అర్పించారు. మహిళల విద్యకు ఆద్యురాలిగా నిలిచి, సమానత్వానికి పోరాడిన సావిత్రిబాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటున్న తరుణంలో మహిళా ఉపాధ్యాయులందరికీ ఎంఈఓ కృష్ణ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే ఆశయాలను, పూలే దంపతుల సేవలను త్యాగాలను గుర్తు చేసుకున్నారు. భారత సమాజంలో చారిత్రాత్మకమైన మార్పుకు సావిత్రిబాయి పూలే పునాది వేశారని అన్నారు. లింగ వివక్ష, కుల అసమానతలపై ఆమె చేసిన పోరాటం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమని అన్నారు. పూలే ఆశయాలను ముందు తరాలకు కూడా అందించాలి అన్నారు. విద్యార్థులు



శ్రద్ధతో చదువుకోవాలని తెలిపారు. అదేవిధంగా పాఠశాల ఉపాధ్యాయుల బృందం యొక్క పనితీరును చూసి అభినందించారు. అనంతరం విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ పంపిణీ చేశారు. పాఠశాలలో మహిళా ఉపాధ్యాయులందరినీ సన్మానించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, మంజుల, ఆర్ రేణుక, ఎం ప్రభావతి, బి గీతా మాధురి, సిహెచ్ శ్వేత, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మండల విద్యాధికారి ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి నిర్వహణ

తెలంగాణ పత్రిక 3 జనవరి నవాబుపేట మండలం.సావిత్రి బాయి పులే ఒక వీరనారి అని తను విద్యావ్యవస్థ కు మహిళా సాధికారతకు ఆమె చేసిన కృషి చిరస్మరణీయం అని తను ధైర్యశాలి అని కులవ్యవస్థ కు పిత్రస్వామ్యనికి వ్యతిరేఖంగా పోరాటం చేశారని మండల విద్యాధికారి నాగ్య నాయక్ తెలియజేశారు .తన జీవిత కాలం లో 52 పాఠశాలలను నిర్మించారు. మహిళల అభ్యున్నతి ధ్యేయం గా పని చేశారు.దేశంలోని భర్త జ్యోతిరావు పూలే కి తనే దహన సంస్కారాలు చేసిన మొట్టమొదటి భారతీయ మహిళ. సత్యాసమాజ్ ను స్థాపించి ఎంతో మంది వితంతువులకు ఆశ్రయం ఇచ్చారు.వారి జయంతి సందర్భం గా ప్రభుత్వం మహిళ టీచర్స్ డే ప్రకటించడం హర్షణీయం అన్నారు. అనంతరం మహిళా ఉపాధ్యాయురాలను శాలువాలతో సన్మానించారు. యువత, మహిళలు ఆమె స్ఫూర్తితో ముందుకు సాగాలని చెప్పారు. ఎప్పుడైతే విద్యార్థులు గురువులని తల్లితండ్రులను గౌరవిస్తారో అప్పుడే వారికి పూర్తి జ్ఞానం వస్తుంది అని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్కూలు ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు మండల విద్యాధికారి భాగ్య నాయక్ తో పాటు విద్యార్థులు విద్యార్థులు పాల్గొన్నారు.

## సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగుల సమ్మెకు సంఘీభావం తెలిపిన ప్రతాప్ రెడ్డి

గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 03, (తెలంగాణ పత్రిక): సిద్దిపేట కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్న సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగుల సమ్మెకు గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ ఇన్చార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ అబద్ధపు అసత్య హామీలతో గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి సర్కార్ సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులకు ఇచ్చిన సమాన పనికి సమాన వేతనంతో పాటు వారి క్రమబద్ధీకరణ హామీని వెంటనే రేవంత్ రెడ్డి అమలు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వంటేరు ప్రతాపరెడ్డి డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రా గానే టీ, కాఫీ తాగే సమయంలో మీ సమస్యలు పరిష్కరిస్తామని చెప్పిన రేవంత్ రెడ్డి మాట తప్పాడని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం గడుస్తున్న లక్ష కాఫీలు తాగినా కానీ రేవంత్ రెడ్డి ఉద్యోగులకు ఇచ్చిన మాటను మాత్రము నిలబెట్టుకోలేదని అన్నారు. ఉద్యోగులకు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అన్ని సమస్యలను పరిష్క రిస్తామని చెప్పిన రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని తెలిపారు. మొన్నటికి మొన్న ఆశా వర్కర్లు రోడ్



ఎక్కారన్నారు. నేడు సర్వ శిక్షణ ఉద్యోగస్తులు సమ్మెలు చేయడం కాంగ్రెస్ అసమర్థ ప్రభుత్వానికి నిదర్శనం అన్నారు. గత కేసీఆర్ ప్రభుత్వం ఏర్పడగానే ఉద్యోగులకు జీతాలను పెంచిందని గుర్తు చేశారు. కేసీఆర్ ప్రభుత్వం కరోనావచ్చిన రెండు సంవత్సరాల కాలంలో రాష్ట్ర ఆదాయం తగ్గిన కూడా ఉద్యోగులను అన్ని విధాలుగా వేతనాలను పెంచి గౌరవించిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ విధానాల వల్ల సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగస్తులు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాల కలెక్టరేట్ల ముందు దాదాపు 19,500 మంది సమ్మె చేస్తున్నా కనీసం రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడా లేదని ఆరోపించారు. ప్రజల్ని నమ్మించి ఎలా మోసం చేయాలో రేవంత్ రెడ్డికి వెన్నతో పెట్టిన విద్య అని అన్నారు. రేవంత్ రెడ్డి మార్పు అంటే తెలంగాణ రాష్ట్రం ధర్నాలతో రాస్తారోకోలతో సమ్మెలతో దద్దరిల్లుతోందని వంటేరు ప్రతాపరెడ్డి అన్నారు. బిఆర్ఎస్ తరఫున పూర్తి సంఘీభావం ఉద్యోగస్తులకు ఉంటుందని వంటేరు ప్రతాపరెడ్డి భరోసాని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్వ శిక్ష అభియాన్ సంఘ అధ్యక్షులు బాలకృష్ణ, కర్ణాకర్, నవీన్ కుమార్, ఉద్యోగస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక విప్లవానికి నాంది పలికిన సావిత్రి బాయి పూలే

**- డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్**

దుబ్బాక ప్రతినిధి,జనవరి03(తెలంగాణ పత్రిక):అణగారినవర్గాలకు, బాలికలకు,మహిళలకు దేశంలో మొట్ట మొదటి సారి పాఠశాలలు ప్రారంభించి సామాజిక విప్లవానికి సావిత్రి బాయి పూలే నాంది పలికినదని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ అన్నారు. శుక్రవారం సికింద్రా బాద్ రెజిమెంటల్ బజార్ లో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల లో సావిత్రి బాయిపూలే 194 వ జయంతిని నిర్వహించి సావిత్రి బాయి పూలే చిత్ర పటానికి జ్ఞాన మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లా డుతూ తెలంగాణ ప్రభుత్వం సావిత్రి బాయిపూలే జయంతి ని మహిళ ఉపాధ్యాయ దినో త్సవంగా పాటించి జరపడం పట్ల డిబిఎఫ్ హర్షం వ్యక్తం చేసింది.గత కొన్ని సంవత్స రాలుగా సావిత్రి బాయిపూలే జయంతిని జాతీయ ఉపా ధ్యాయ దినోత్సవంగా జరపాలనే డిమాండ్ ను రాష్ట్ర ప్రభుత్వం పరిగణ లోకి



కి తీసుకొని మహిళ ఉపాధ్యాయ దినోత్సవంగా జరపాలని ప్రకటించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా మహిళ ఉపాధ్యాయురాలు లకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పులి కల్పన, మహిళ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సామజిక,ఆర్థిక,అసమానతలకు విరుగుడు విద్యే

## ఘనంగా సావిత్రి బాయిపులే జయంతి

**-పాలడుగు నాగార్జున జిల్లా ప్రధాన కార్యదర్శి**

తెలంగాణ పత్రిక,నల్లగొండ జనవరి 03:సామజిక రాజకీయ ఆర్థిక అసమానతలకు విరుగుడు విద్య మాత్రమే నని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున అన్నారు. కెవిపిఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో దొడ్డికొమురయ్య భవనంలో జరిగింది. ఈ సందర్భంగా పాలడుగు నాగార్జున మాట్లాడుతూ మనుధర్మశాస్త్రం శాసనంగా ఆరోజుల్లో వేదాలు చదివితే నాలుక తెగ్గొసేదని వింటే చెవులలో సీసం పోషారణి అంతిమంగా నిమ్నజాతులకు విద్యకు దూరం చేశారని అన్నారు.విద్యా లేకుంటే అజ్ఞానులుగా బానిసలుగా మూఢచ్చారులు గా ప్రజలను ఉంచడమే బ్రాహ్మణ ఆధిపత్య కులాల శాసనం అన్నారు. అది గ్రహించిన మహాత్మా జ్యోతిభపులే సావిత్రి బయికి చదువులు నేర్పించి పాఠశాలని స్థాపించి స్త్రీలకు విద్యానందించిన దిశాలి విరవనితా సావిత్రి బాయి పూలే అన్నారు. అవమానాలు ఎన్ని ఎదురయినా వెనుకడుగు



వేయలేదున్నారు. నేటి పాలకులు భారత రాజ్యాంగం ప్రకారంగా నిర్బంధా ఉచిత విద్యా అందించుటకు బడ్జెట్ కేటాఇంపు చేయడం లేదని అన్నారు. సావిత్రి బాయి పూలే ఆశయాలు సాధించుటకు ప్రతి ఒక్కరు సిద్ధం కావాలన్నారు.కేవీపీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి గాదె నర్సింహా బొల్లు రవీందర్.నాయకులు పరిపూర్ణాచారి ఏరపుల యాదయ్య పుప్పాల మట్టయ్య పాలడుగు ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# అనంతరావుపల్లిలో ఉచిత పశువైద్య శిబిరం

గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 03, (తెలంగాణ పత్రిక):జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జిల్లా పశువైద్య, పశుసంవర్ధక శాఖ వారి సహకారంతో గజ్వేల్ మండలం అనంతరావుపల్లి గ్రామంలో శుక్రవారం ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించి పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రాంజీ, డాక్టర్ రాజిరెడ్డి గోపాలమిత్ర గౌరీ శంకర్ మాట్లాడుతూ పశువులను జాగ్రత్తగా చూసుకోవాలని, పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పశువులకు వైద్యం అందజేయడం జరుగుతుందని పేర్కొన్నారు. పాడి రైతులు, జబ్బు చేసిన పశువులను పశువుల డాక్టర్లకు చూపించాలని కోరారు. ఉచిత పశు వైద్య శిబిరం విజయవంతం చేయడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నిహాల్



రెడ్డి, సింగాటం పశు వైద్యశాల డాక్టర్, విపి కిరణ్, విపి మహేందర్, గోపాలమిత్ర సూపర్వైజర్ భాస్కర్ గౌడ్, ఓఎస్ శంకర్, మహేందర్, యాదగిరి, మల్లేష్, పాడి రైతులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# డిబిఎఫ్ గజ్వేల్ మండలం కమిటీ ఏర్పాటు

**- డిబిఎఫ్ మండల అధ్యక్షులుగా దారఊశి చంద్రం- కార్యదర్శి లక్కల్లా రాజు**

గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 03, (తెలంగాణ పత్రిక):మహిళా విముక్తికోసం నిరంతరం పోరాటం చేసిన మాతా సావిత్రి బాయి పూలే 194 వ జయంతి సందర్భంగా శుక్రవారం గజ్వేల్ అంబేద్కర్ భవన్ లో డిబిఎఫ్ మండల కమిటి సదస్సును నిర్వహించారు. ఈ సదస్సులో నూతనంగా గజ్వేల్ డిబిఎఫ్ మండల కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా దారఊశి చంద్రం, కార్యదర్శిగా లక్కల్లా రాజును ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వారిని ఎన్నుకున్నందుకు డిబిఎఫ్ నాయకత్వానికి వారు కృతజ్ఞతలు తెలిపారు. మాకు ఇచ్చిన బాధ్యతను సాధ్యమైనంత వరకు సద్వినియోగం చేసుకొని కష్టజీవుల కోసం నిరంతరం పనిచేస్తామని తెలిపారు. అదేవిధంగా ఉపాధ్యక్షులుగా నూనె వెంకటేష్, ప్రధాన కార్యదర్శిగా నూనె జ్యోతి, కోశాధికారిగా దాసరి రాజ లింగం,





సభ్యులుగా లక్ష్మణ్, యాదమ్మ, కమలమ్మ, నరసింహులు, కిష్టయ్య, సాయిలు, రాజు, లచ్చయ్య, లక్ష్మీ, బుజ్జి, రాజు తదితరులను ఎన్నుకున్నారు.

# మహిళల అభ్యున్నతికి దారి చూపిన మార్గదర్శి సావిత్రిబాయి పూలే

**- సాదుల పవన్ కుమార్**



నంగునూరు , జనవరి 3 (తెలంగాణ పత్రిక):స్త్రీ విద్యపై ప్రప్రథమంగా గళమెత్తి, మహిళల అభ్యున్నతికి దారి చూపిన మార్గదర్శి, సామాజిక సంస్కర్త సావిత్రిబాయి పూలే అని సిద్దిపేట జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సాదుల పవన్ కుమార్ అన్నారు. సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలో శుక్రవారం ఘనంగా జరిగాయి. యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో సావిత్రిబాయి పూలే చిత్ర పటానికి సాదుల పవన్ కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎం డీ ఇమ్రాన్ పూలమాలు వేశారు. ఈ సందర్భంగా సాదుల పవన్ కుమార్ మాట్లాడుతూ స్త్రీ విద్యపై ప్రప్రథమంగా గళమెత్తిన ఉద్యమకారిణి, ఆదర్శ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని తెలిపారు. కుల వ్యవస్థకు, పితృస్వామ్యానికి, అంటరానితనానికి వ్యతిరేకంగా ఉద్యమించిన సావిత్రిబాయి స్ఫూర్తి మనకు ఆదర్శమని అన్నారు. మహిళల హక్కులు, సామాజిక సమస్యలపై కూడా అలుపెరుగని పోరాటం చేశారని గుర్తు చేశారు. సావిత్రిబాయి పూల జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ.. సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఎం డీ ఇమ్రాన్ మాట్లాడుతూ భారతీయ సంఘ సంస్కర్త, ఉపాధ్యాయురాలు, రచయిత్రి, బడుగు బలహీన వర్గాల మహిళల విద్య అభివృద్ధి కోసం విశేష కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమం లో బడే అశోక్, నాగేష్, రాజు, బడే నవీన్, యాదగిరి, బద్దుల అజయ్, బొజ్జ గోపి, కృష్ణ, దాసరి నర్సింలు, రాజయ్య, శంకరయ్య, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సావిత్రిబాయి పూలే జయంతోత్సవం

కోరుట్ల జనవరి 3(తెలంగాణ పత్రిక ) కోరుట్లలో ని. ప్రభాకర్ గ్రంథాలయం లోన సావిత్రిబాయి పూలే గారి జయంతోత్సవం జరుపటం జంగింది. అధికారికంగా ప్రభుత్వం సావిత్రిబాయి పూలే జయంతి జరుపాలని జీవో జారీ చేసిన సందర్భంగా ప్రభుత్వానికి అభినందనలు తెలియచేసింది సభావేదిక. మొట్టమొదటి భారతదేశ మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి. పూలే అయినందుకు దేశమే హర్షించదగ్గ విషయమని వక్తలు పేర్కొన్నారు. సావిత్రి బాయిపూలే ను అందరు ఆదర్శంగా తీసుకోవాలని, వక్తలు పేర్కొన్నారు. అధ్యక్షులు చెన్న విశ్వనాథం, అధ్యక్షులు ఉపాధ్యక్షులు రాస భూమయ్య, సుతారిరాములు, సభ్యులు సుతారిగంగమణి , రామిళ్ళ రాంబాబు, మచ్చకవిత, రాస గీత, సాంబార్ సంతోష, సాంబార్ మహేష్, ఎన్నం రాధా, రామిండ్ల రాంబాబు, గోపం లక్ష్మీనారాయణ, రాచకొండ పెద్ద దేవన్న, తుమ్మనపల్లిశ్రీనివాస్, బింగి లక్ష్మీకాంతం, కొండబత్తిని శ్రీహరి, కొక్కుల గంగాధర్, ఏ. మౌనిక, వి.శ్రావణి, కే. మధుకర్, తదితరులు పాల్గొన్నారు.



# భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మంత్రి పొంగులేటి విస్తృత పర్యటన

## 2 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్ ను ప్రారంభించిన మంత్రి పొంగులేటి, ఎంపీ రఘురాంరెడ్డి, ఎమ్మెల్యే కూనంనేని.



భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి జనవరి 3 (తెలంగాణ పత్రిక) కొత్తగూడెం : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పర్యటన సందర్భంగా సుజాతనగర్ మండలంలోని వేపలగడ్డ గ్రామం నుండి బృందావనం వరకు ఆర్%డ%బి నిధులతో 2 కోట్ల వ్యయంతో మూడు కిలోమీటర్ల వరకు ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్ ను ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మరియు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ..... ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడం లో ముందు ఉంది అని అన్నారు. ఏజెన్సీ ప్రాంతమైన కొత్తగూడెం నియోజకవర్గం అభివృద్ధి లో వెనుకబడి ఉందని అన్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నిలుపుతామని అన్నారు. కొత్తగూడెం శ్రీ రామచంద్ర కళాశాలలో సావిత్రిబాయి పూలే జన్మదినం సందర్భంగా నిర్వహించిన సభలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ... ప్రతి సంవత్సరం జనవరి 3 వ తారీఖున రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా సావిత్రిబాయి పూలే జన్మదినాన్ని మహిళా ఉపాధ్యాయుల దినోత్సవం గా ప్రకటించడం జరిగిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అమ్మ ఆదర్శ పాఠశాలల పథకం లో భాగంగా 657 కోట్ల రూపాయలు ఖర్చుతో అన్ని పాఠశాలల్లో మౌలిక వసతులను కల్పించామని గత ప్రభుత్వం హాస్టల్ పిల్లలకు ఇవ్వని మౌలిక వసతులు మా ప్రభుత్వంలో ఇందిరమ్మ రాజ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని హాస్టల్స్ లో 200 శాతం కాస్మొటిక్ చార్జీలు పెంచడం జరిగింది... భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని రామవరం ప్రాంతంలో ఎయిర్పోర్ట్ ఏర్పాటు కోసం కృషి చేస్తాను, అందుకోసం కొత్తగూడెం రుద్రంపూర్ ప్రాంతంలోని సింగరేణి, అటవీ, ప్రవేట్ భూములను ఏర్పాటు చేసుకొని రాబోయే ఆరు నెలల్లో కొత్తగూడెంలో ఎయిర్ పోర్ట్ ఏర్పాటు చేస్తాం. సింగరేణి కొత్తగూడెం ప్రాంతంలో అన్ని రకాల మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేస్తాను. కొత్తగూడెంలో ఇండోర్ స్పోర్ట్స్ స్టేడియం కోసం కృషి చేస్తాం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఇందిరమ్మ రాజ్యం సాధించుకొని ప్రతి ఆడబిడ్డకు న్యాయం జరగాలనే ఉద్దేశంతో అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం విద్యకు పెద్దపీట వేయాలనే ఉద్దేశంతో రాష్ట్ర వ్యాప్తంగా అమ్మ ఆదర్శ పాఠశాలల్లో మౌలిక వసతులను అభివృద్ధి చేయడం జరిగింది. గత ప్రభుత్వం ప్రభుత్వ హాస్టల్లో చదువుకున్న పేద విద్యార్థులకు కనీసం భోజనం పెట్టలేని పరిస్థితి.. ఈనాడు ఇందిరమ్మ రాజ్యంలో కోట్లాది రూపాయలు ఖర్చుపెట్టి అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపట్టడం జరిగింది. జిల్లాలో విస్తృతంగా పర్యాటక రంగం అభివృద్ధి చేయాలనే ప్రత్యేక ఆలోచనలతో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ చొరవతో ఈ ఏరు పండుగను రూపొందించడం జరిగిందన్నారు. ఈ పండుగను జనవరి 9న వైకుంఠ ఏకాదశి శుభదినం సందర్భంగా మరియు ఆలయంలో ఉత్తర ద్వార దర్శనం ప్రారంభం సందర్భంగా నిర్వహిస్తున్నారు. ఏరు అనేది ఈ జిల్లాలో మాట్లాడే గిరిజన భాషలో "నీరు" అని అర్థం. ఈ పేరు గోదావరి నది మరియు ఘాట్ల చుట్టూ నిర్వహించే వేడుకలను ప్రతిబింబించేందుకు ఎంపిక చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆలోచనలో భాగంగా, ఈ పండుగ భద్రాచలం కొత్తగూడెం జిల్లాలోని భద్రాచలం ఆలయం, గోదావరి నది మరియు బోటింగ్, కనకగిరి శిఖరం, గిరిజన గ్రామ అనుభవం, కిన్నెరసాని డ్యామ్ మరియు జింకల పార్కు వంటి పర్యాటక ప్రదేశాలపై దృష్టిని సారించేందుకు ప్రత్యేకంగా ఉంటుంది. అనంతరం పాల్వంచ మండలం రెడ్డిగూడెం గ్రామంలో 1 కోటి 70లక్షల రూపాయలతో హై లెవెల్ బ్రిడ్జి కు మంత్రి శంకుస్థాపన చేశారు.పాల్వంచ బైపాస్ రోడ్డుకు కొరకు ప్రత్యేకంగా నిధులు కేటాయించి సీతారాంపట్నం నుండి పాండురంగాపురం గ్రామం వరకు 10 కోట్ల రూపాయల వ్యయం తో పాండురంగాపురం బ్రిడ్జి వద్ద మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శంకుస్థాపన చేశారు.. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురామిరెడ్డి, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ , జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్,ఐటీడీఏ పీవో రాహుల్, కాంగ్రెస్ నాయకులు కొత్వాల శ్రీనివాసరావు, నాగ సీతారాములు, కంచర్ల చంద్రశేఖర్ రావు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్ పాషా, ముత్యాల విశ్వనాథం మరియు ఇతర శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.





# ఎస్టీటీయూ కాలమానిని ఆవిష్కరణ



నంగునూరు, జనవరి 3 (తెలంగాణ పత్రిక):సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయ సంఘం (ఎస్టీటీయూ) నూతన సంవత్సర కాలమానిని నంగునూరు మండల విద్యాధికారి శ్రీతరెడ్డి దేశి రెడ్డి, నంగునూరు స్కూల్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు గొట్టిపర్తి రామస్వామి ఆవిష్కరించారు. నంగునూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎస్టీటీయు నంగునూరు మండల అధ్యక్షుడు బాలకిషన్ మాట్లాడుతూ సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుల హక్కుల పరిరక్షణకై ఎస్ జి టి యు ఏర్పడినదని , ప్రతి ఉపాధ్యాయుడు ఎస్టీటీయూలో సభ్యత్వం తీసుకోవాలని కోరారు. ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు అందరికీ ఎమ్మెల్సీ ఓటు హక్కు కల్పించాలని డిమాండ్ చేశారు. మండల ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాలల పరిరక్షణకు ఎస్టీటి ఉపాధ్యాయులు అందరూ కృషి చేయాలని కోరారు. కోశాధికారి గోవర్ధన్ , యాదవ రెడ్డి, చంద్రం, కల్లాటి శ్రీనివాస్, వెంకటేశం, రాంరెడ్డి, కవిత, యాదయ్య, నాగయ్య చంద్రకాంత్, వెంకటేశ్వర్లు, గడీల శ్రీకాంత్, జైపాల్ యాదవ్, మధుసూదన్, కరుణాకర్ రెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల వరి ధాన్యం పక్కదారి

తెలంగాణ పత్రిక జనవరి 3 దండేపల్లి:దండేపల్లి మండలం కొత్త మామిడిపల్లి గ్రామంలో శుక్రవారం రైతుల వద్ద కొనుగోలు చేసిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం రైతులకు ప్రకటించే క్వింటాల్ 500 బోనస్ కొరకు పక్కదారిని పట్టించారు.. ఎన్ఫోర్స్ మెంటు డీటీలు అయినా అంజయ్య. లింగయ్య. స్రవంతి లు తెలిపిన ప్రకారం కొత్త మామిడిపల్లి గ్రామానికి చెందిన వెండి సురేందర్ దాని శెట్టి నరేష్ ,295 ధాన్యం బస్తాలను కొనుగోలు చేసి జమ్మికుంట లోని ఓ ప్రైవేట్ మిల్లుకు తరలిస్తుండగా పక్కగా అందిన సమాచారం మేరకు మండలంలోని గూడెం వద్ద రెవెన్యూ ఇన్స్పెక్టర్ భూమన్న లారీని ఆపి తనిఖీ చేయగా ఫార్ 10 ఫోర్డరీ సంతకం ఉండటంతో లారీని దండేపల్లి పోలీస్ స్టేషన్ కు తరలించారు. గ్రామంలోని రైతులను విచారించగా తమ అవసరాల నిమిత్తం అమ్ముకోవడం జరిగిందని పేర్కొన్నారు కాగా ఐకెపి ద్వారా అందించే 500 రూ.. బోనస్ కోసం 570 కాళీ గన్ని సంచులను లారీలో తరలిస్తున్నారని వివరించారు ఫోర్డరీ సంతకం చేసిన సురేందర్. నరేష్. బోనస్ నొక్కేందుకు ప్రయత్నించిన సురేందర్. నరేష్. గన్ని సంచులను అందించిన శ్రీలతలపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.,